



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 205: మంగళవారం 24 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





## ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు..

# స్టీల్ సిటీకి..



## ఫౌండేషన్ ఇది

ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు..స్పీడ్ ఆఫ్ డూయింగ్

ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు

ఉత్తరాంధ్ర సరికొత్త చరిత్రరాయబోతోంది

స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**అనకాపల్లి, మార్చి 23 (మనసులో మాట):** ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. సీఎం చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాం ట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది.

మిగతా 2 లో

పారిశ్రామికాభివృద్ధిలో

## మరో ముందడుగు

మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన

హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి

ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం

## పారిశ్రామిక హబ్‌గా విశాఖ

రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్



## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఈహెచ్ఎస్ బిల్లులపై నేరుగా సమీక్ష

2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ నిర్వహణలో సమూల మార్పులు శ్రీకారం చుట్టారు.

పశ్చిమాసియా సంక్షోభం..

## భారత్‌కు సవాళ్లు

యుద్ధ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం

గల్ఫ్‌లో భారతీయుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

ఇంధన సరఫరా, నిల్వలపై కేంద్రం అప్రమత్తం

లోక్‌సభలో ప్రధాని మోదీ

4



## మోదీ రాజీపడ్డారు

పార్లమెంటులో చర్చకు రావడం లేదు.. : రాహుల్



పశ్చిమాసియాలో పరిస్థితిపై లోక్‌సభలో మోదీ చేసిన ప్రసంగంపై రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా కూడా అమెరికా పేరును ప్రస్తావించ లేదని, నూటికి నూరు శాతం ఆయన ట్రంప్ కంట్రోల్‌లో ఉన్నారని విమర్శించారు. పార్లమెంటులో చర్చకు ప్రధాని రావడం లేదని, అందుకు రాజీపడమే కారణమని అన్నారు.

4



డిజిటల్ వోచర్లతో

## ప్రచారం

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ నిర్ణయం

దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో పార్టీలకు ఉచిత ప్రసార సమయం

ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా డిజిటల్ టైమ్ వోచర్లు జారీ

4

## మచిలీపట్నం కోర్టుకు బాంబు బెదిరింపు

ఈ-మెయిల్ ద్వారా జిల్లా జడ్జికి హెచ్చరిక

కోర్టు పరిసరాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు

భద్రతా కారణాల వల్ల ప్రవేశం నిలిపివేత

.. వివరాలు 2లో





## పీజీ మెడికల్ సీట్ల భర్తీ

కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

.. వివరాలు 2లో

## జగన్‌పై ఆరోపణలు దురదృష్టకరం

2



సూపర్ సిక్స్ మోసం..

2029లో జగన్ సీఎం

మాజీ మంత్రి కొడాలి నాని

వైయస్ జగన్‌పై అనవసర ఆరోపణలు చేయడం దురదృష్టకరమని మాజీ మంత్రి కొడాలి నాని తీవ్రంగా మండిపడ్డారు. 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆపగలిగే శక్తి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేశారని నాని విమర్శించారు.



# మచిలీపట్నం కోర్టుకు బాంబు బెదిరింపు

**ఈ-మెయిల్ ద్వారా జిల్లా జడ్జికి హెచ్చరిక**

**కోర్టు పరిసరాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు**

**భద్రతా కారణాల వల్ల ప్రవేశం నిలిపివేత**

**అమరావతి:** కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు జిల్లా జడ్జికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న న్యాయమూర్తి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కోర్టు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా చర్యల్లో భాగంగా కోర్టు ప్రాంగణంలోకి ఎవరినీ అనుమతించడం లేదు. అనుమానాస్పద వస్తువుల కోసం ప్రత్యేక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఈహెచ్‌ఎస్ బిల్లులపై నేరుగా సమీక్ష**

**అమరావతి, మార్చి 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ నిర్వహణలో సమూల మార్పులు శ్రీకారం చుట్టారు. గత కొంతకాలంగా ఈహెచ్ఎస్ బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం ఇకపై అన్ని రకాల లావాదేవీలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం ద్వారా ఆసుపత్రులు అందించే చికిత్స బిల్లులు నేరుగా ఆన్‌లైన్ ద్వారానే ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కార్యాలయానికి చేరుతాయి, తద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చెల్లింపుల పక్రియ వేగవంతం అవుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఈహెచ్ఎస్ విధానాన్ని ప్రభుత్వం సమగ్రంగా పునఃసమీక్షించి, ఉద్యోగులు, పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరింత సరళీకృతమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పాత పద్ధతిలో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలని, తద్వారా ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స నిరంతరాయంగా అందాలని ఆయన స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

**కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ**

**న్యూఢిల్లీ, మార్చి 23:** తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

# మత్స్యకారుల రక్షణకు చర్యలు

**ఏప్రిల్ 15 నుంచి సముద్రంలో వేట నిషేధం: ఆనం**

**నెల్లూరు,మార్చి23:** ఆంధ్రా ప్రాంత మత్స్యకారుల రక్షణకు ఎంతటి వరకైనా వెళ్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. తమిళనాడు, పుదుచ్చేరి మత్స్యకారుల దాడులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఏపీ మత్స్యకారులకు సంపూర్ణంగా అండగా ఉంటామన్నారు. నెల్లూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి ఆనం సమీక్ష నిర్వహించారు. మత్స్యకారుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మాస్టర్ ఎ÷-లాన్ రూపొందిస్తున్నామన్నారు. మత్స్యకారుల సమస్యపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. హైపవర్ బోట్లతో మన సంపదను పొరుగురాష్ట్రాల మత్స్యకారులు దోచుకుంటున్నారు. సముద్ర జలాలపై గస్తీ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశాం. ఏప్రిల్ 14 వరకు సముద్ర జలాల్లో గస్తీ ఉంటుంది. ఏప్రిల్ 15 తర్వాత రెండు నెలల పాటు వేట నిషేధం అమల్లో ఉంటుంది. సీఎం ఆదేశాలతో రేపు ప్రత్యేక బృందం నెల్లూరు జిల్లాకు వస్తోంది' అని మంత్రి తెలిపారు.



# స్టీల్ సిటీకి ఫౌండేషన్ ఇది

మొదటి పేజీ తరువాయి



స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూసేకరణ చేశాం అని అన్నారు. దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం. ఏపీలో ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలి. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుందని చంద్రబాబు అన్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తున్నాం. కేంద్రం సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది.

ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. క్వాంటమ్ వ్యాలీకి కేరాఫ్‌గా అమరావతి మారబోతోంది. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజలకు అధిక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆర్సెలార్ పెట్టుబడులు తమలో విశ్వాసం మరింత పెంచాయని అన్నారు. చంద్రబాబు వంటి దార్శనిక నేత ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, చంద్రబాబు వల్లే ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని అమిత్ షా కూడా చెప్పారని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెడుతున్న స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 'ఆర్సెలార్ స్టీల్‌ఎ÷-లాంట్ పెట్టుబడులు మాలో విశ్వాసాన్ని పెంచాయి. పెట్టుబడులు రావాలంటే దార్శనికత ఉన్న నేత కావాలని ఎన్నికల్లో చెప్పాను. లక్ష్మీ మిత్తల్‌ను ఒప్పించి పెట్టుబడులు తీసుకురావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం. రాజకీయ ధురంధరుడు చంద్రబాబు వల్లే పెట్టుబడులు వస్తున్నాయి.

అదే విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా చెప్పారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ఎ÷-లాంట్ ఏర్పాటు కాబోతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని 2019లోనే ఆదిత్య మిట్టల్‌ను కోరామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే స్టీల్‌ఎ÷-లాంట్ కోసం ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానమన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ప్రపంచ పటంలో అనకాపల్లి ఉంటుందని వెల్లడించారు. ఎ÷-లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. పెట్టుబడిదారుల్లో సీఎం చంద్రబాబు విశ్వాసం నింపారని, ప్లాంట్‌కు కేంద్రమంత్రి కుమారస్వామి వేగంగా అనుమతులు ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనే ఏపీ ప్రజలకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడంటూ ప్రశంసించారు. నారా లోకేశ్ మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉక్కు రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. విశాఖ ఉక్కును ఆర్థికంగా ఆదుకున్నామని వెల్లడించారు. చంద్రబాబు శ్రద్ధ, చొరవతో ఏపీ శరవేగంగా దూసుకుపోతోందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల ఏపీ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థికంగా మద్దతిచ్చాం. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి పెంచేలా చర్యలు చేపట్టాం అని అన్నారు.

# పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

**మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన**

**హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి**

**ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం**



**అనకాపల్లి, మార్చి 23:** ఏపీ పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ప్రపంచంలోనే అగ్రగామి స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రులతో కలిసి, ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట లో ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో 5,465 ఎకరాల్లో 2 దశల్లో దీనిని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు సంస్థ ప్రతినిధులతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ స్టీల్‌ప్లాంట్ మొత్తం పెట్టుబడి రూ.1,35,964 కోట్లు కాగా.. మొదటి దశలో 2,600 ఎకరాల్లో రూ.80 వేల కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు వేశారు. ఈ కర్మాగారంతో లక్ష మందికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆర్సెలార్ మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ రెండు దశల్లో సాకారం కానుంది. ఈ ఫ్యాక్టరీకి అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు నిర్మించనున్నారు. క్యాప్టివ్ పోర్టు ద్వారా మరో 6 వేల ఉద్యోగాలు లభిస్తాయి. ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో విశాఖ రీజియన్ పరిశ్రమల హబ్‌గా మారనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను ఎన్‌హెచ్-16తో కలిపేలా 4 లేన్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# మిట్టల్ స్టీల్‌తో పారిశ్రామిక హబ్‌గా విశాఖ

**రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**





**అమరావతి, మార్చి 23:** ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ పాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.

# డ్రగ్స్ కేసులో నా కుమారుడు నిరపరాధి

**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

**కడప, మార్చి 23:** డ్రగ్స్ కేసులో నా కుమారుడు నిరపరాధి అని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు వివాదంపై కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం కడప జిల్లాలో మీడియాతో ఆయన మాట్లాడారు. తన కుమారుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ డ్రగ్స్ కేసులో చిక్కుకోవడంపై క్లారిటీ ఇచ్చారు. మొయినాబాద్ ఫాంహౌస్ ఘటనపై సుధాకర్ యాదవ్ స్పందించారు. తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి ఎంపీ మహేశ్‌కుమార్ యాదవ్ వెళ్లిన మాట నిజమేనని పుట్టా సుధాకర్ యాదవ్ అంగీకరించారు. అయితే, తన కుమారుడికి ఎలాంటి





చెడు అలవాట్లు లేవని, ముఖ్యంగా డ్రగ్స్ తీసుకునే అలవాటు అస్సలు లేదని స్పష్టం చేశారు. మహేశ్ వద్ద నుంచి కనీసం బ్లడ్ శాంపిల్స్ తీసుకోకుండానే రిపోర్టులో పాజిటివ్ అని ఎలా నిర్ధారిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ధారణ పక్రియపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను తెలుగుదేశం పార్టీ అధిష్ఠానానికి సమర్పించినట్లు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెల్లడించారు. పోలీసుల విచారణ ఇంకా కొనసాగుతోందని, ఇన్వెస్టిగేషన్ ముగిశాక అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. పోలీసుల విచారణ పూర్తయిన తర్వాత, మహేశ్ నిరపరాధి అని నిరూపించే అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# హాస్టల్ పరిస్థితులపై మంత్రి సవిత తనిఖీ

- నేరుగా పరిశీలించి..విద్యార్థులతో ఆరా





**రాజమండ్రి, మార్చి 23 :** విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, హాస్టళ్లలో వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. సోమవారం రాజమండ్రిలోని గణెళిశ్ చౌక్‌లో ఉన్న బీసీ ప్రభుత్వ బాలికల కళాశాల హాస్టల్‌ను ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత హాస్టల్‌లోని ప్రతి గదిని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. అక్కడ అందుతున్న వసతులు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఫార్మసీ, పారామెడికల్ తదితర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థినులు, తమకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో జాప్యం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హాస్టల్ మెస్‌ను తనిఖీ చేసిన మంత్రి, విద్యార్థునుల కోసం వండిన ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూశారు. అనంతరం విద్యార్థినులలో కలిసి కూర్చుని కాసేపు ముచ్చటించారు. భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..'బీసీ హాస్టళ్లలో పరిస్థితులను మెరుగుపరిచేందుకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తాం. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీ హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోంటోంది' అని అన్నారు.

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

- మంత్రి నారాయణ వెల్లడి




**అమరావతి, మార్చి 23:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్ఆర్ రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాం

**ముఖ్యమైన నేతలతోనే ఇవి కొనసాగుతున్నాయి**

**ట్రంప్ ప్రకటన.. తోసిపుచ్చిన ఇరాన్**




**వాషింగ్టన్,మార్చి 23:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని నిలిపివేసే విషయమై రెండ్రోజులుగా ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించడం, అలాంటిదేమీ లేదంటూ ఇ రాన్ తోసిపుచ్చడంపై తాజాగా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఇరాన్ స్పందన అనంతరం తాజాగా మరోసారి ట్రంప్ స్పందించారు. ఇరాన్‌లో ఒక నాయకుడు కాదు, చాలా మంది నేతలతో యూఎస్ మాట్లాడుతోందని ఆయన తెలిపారు. చర్చలకు చొరవ తీసుకున్నది కూడా తాను కాదని, రెండో వైపు నుంచే ప్రతిపాదన వచ్చిందని అన్నారు. 'నేను వారిని పిలవలేదు. వారే మాట్లాడారు. ఒక డీల్ కుదుర్చుకోవాలని కోరుకుంటునట్టు చెప్పారు. అందుకు మేము కూడా సిద్ధంగానే ఉన్నామని చెప్పాం' అని మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. ఒక అగ్రనేతతో చర్చలు జరుగుతున్నాయని, అయితే ఆయన ఆదేశ సుప్రీం లీడర్‌తో మాత్రం కాదన్నారు. ఆయన గురించి ఎవరికీ తెలియదని, ఆయన బతికున్నారో లేదో కూడా తమకు తెలియదని చెప్పారు. ఆయన చనిపోవాలని కూడా తాను కోరుకోవడం లేదని, అయితే ప్రస్తుతం ఆ జాబ్ ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు. ఇరాన్‌లోని ఫేజ్-1 నాయకత్వం, ఫేజ్-2, ఫేజ్-3లో కూడా చాలామందిని తాము మట్టుబెట్టామని, అయితే అందరూ గౌరవించే ఒక నాయకుడితో తాము చర్చలు జరినట్టు చెప్పారు. ఆయన ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అభినందనలు తెలుపుతో ఎక్స్‌లో పవన్ పోస్ట్**



**అమరావతి, మార్చి 23:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం ప్రధాని మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..




# సునీల్ నాయక్ విచారణ పూర్తి

**గుంటూరు, మార్చి 23 :** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ విచారణ ముగిసింది. విచారణ అధికారి ఎస్పీ దామోదర్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఆయన్ను విచారించారు. హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గుంటూరు సీసీఎస్ స్టేషన్‌లో సునీల్ నాయక్ విచారణకు హాజరయ్యారు. అయితే మార్చి 12న విచారణకు హాజరు కాలేదు. తన తల్లి అనారోగ్యం కారణంగా పట్నా వెళ్లేందుకు హైకోర్టు అనుమతి కోరడంతో.. న్యాయస్థానం అందుకు సమ్మతించింది. ఇవాళ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ కేసులో సునీల్‌ను పలు దఫాలుగా విచారించిన అధికారులు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు. అయితే, అతడి నుంచి సరైన సమాధానాలు రాలేదని సమాచారం.

# ఉద్యోగం కోసం మందలింపు

**కోపంతో మామను చంపేసిన అల్లుడు**

**మార్కాపురం, మార్చి 23 :** ఉద్యోగం చూసుకోమని మందలించడంతో కోపం కట్టలు తెంచుకున్న ఓ అల్లుడు యూట్యూబ్‌లో క్రైమ్ వీడియోలు చూసి? మామ హత్యకు స్కెచ్ వేశాడు. పెళ్ళై రెండు నెలలే అయినా.. కుటుంబంలో కలహాల కారణంతో చివరకు నరరూప రాక్షసుడిగా మారిపోయాడు. మార్కాపురం జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ దారుణ ఘటన వెనుక అసలు స్టోరీ ఏంటి. అల్లుడే మామపై దాడి ఎందుకు చేశాడు.. ?మార్కాపురం జిల్లా బేస్తవారిపేట గాంధీ బజార్ ప్రాంతం.. మధ్యాహ్నం సమయం.. ప్రశాంతంగా సాగుతున్న వారి జీవితంలో ఒక్కసారిగా కలకలం రేగింది. దూదేకుల ఖాజావలి అనే వ్యక్తి తనకు వరుసకు అల్లుడు అయ్యే పీరావలి అనే వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. అదే సమయంలో పిల్లనిచ్చిన మామ దూదేకుల రాజా హుస్సేన్‌పై కూడా పీరావలి తీవ్ర దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం తీవ్ర గాయాలతో హుస్సేన్ రాజా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో స్థానికంగా ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. హత్య జరిగిన వెంటనే నిందితుడు పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్య వెనుక కుటుంబ కలహాలే కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.

# ఇంటిపై దాడి, ధ్వంసంపై అంబటి ఫిర్యాదు

**ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం దారుణం**

**న్యాయం చేయకపోతే సుప్రీం కోర్టు గడప తొక్కుతా**




**గుంటూరు, మార్చి 23:** తన ఇల్లు, ఆఫీసుపై జరిగిన దాడిపై చర్యలు తీసుకోవాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి కేసులో విచారణ అధికారిని మార్చాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కస్టోడియల్ టార్చర్ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రెండు ఫిర్యాదులు చేశారు. టీడీపీ నాయకుల దాడికి పోలీసులు పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని తాను ఫిర్యాదు చేసే వరకూ కేసు నమోదు చెయ్యలేదన్నారు. ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసు నమోదు చేసినా జైలులు పంపి తన ఇంటిపై దాడి చేసినవారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారన్నారు. పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు నా కేసు వ్యవహారంలో దారుణంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఇక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టు, అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని తేల్చిచెప్పారు. జనవరి 31న తన ఇల్లు, కార్యాలయంపై సుమారు 7 గంటల పాటు దాడి జరిగిందని ఆరోపణ చేశారు. దాడి తర్వాత తనను అరెస్ట్ చేసి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదల చేసినట్లు వెల్లడించారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయలేదని విమర్శలు చేశారు. పిర్యాదు చేసిన తర్వాతే కేసు నమోదు చేశారని ఆరోపణలు చేశారు. తన ఇంటిపై దాడి, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలన్నారు. సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు జరపాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్ స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ ఘటన వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఉన్నారని ఆయన ఆరోపించిన అంబటి రాంబాబు.. అలాగే టీడీపీ నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారని కూడా విమర్శించారు. తనపై నమోదైన కేసులు, అరెస్ట్ విధానంపై ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినట్లు తెలిపారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

# డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మార్చి 23:** మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టైన నిందితులను పోలీస్ కస్టడీకి ఇవ్వడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్న పైలెట్ రోహిత్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, నమిత్ శర్మలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని ఉప్పర్‌పల్లి కోర్టు ఆదేశించింది. విచారణలో భాగంగా మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసుల అభ్యర్థనపై కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టు అనుమతితో నిందితులను రేపటి నుంచి కస్టడీకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టనున్నారు. ఈ కేసులో డ్రగ్స్ సరఫరా, నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలను వెలికితీయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, కస్టడీ విచారణలో మరిన్ని కీలక వివరాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

# పశ్చిమాసియా సంక్షోభం.. భారత్‌కు సవాళ్లు

- యుద్ధ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం
- గల్ఫ్‌లో భారతీయుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
- ఇంధన సరఫరా, నిల్వలపై కేంద్రం అప్రమత్తం
- లోక్‌సభలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సోమవారం లోక్‌సభలో మాట్లాడిన ఆయన, మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు విసురుతోందని చెప్పారు. భారత్ ఇంధన అవసరాల్లో కీలక భాగం పశ్చిమాసియా నుంచే వస్తోందని గుర్తు చేసిన మోదీ, యుద్ధం ప్రభావం ప్రజల జీవనంపై కూడా పడుతోందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, వారి భద్రతకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. 24 గంటల కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేసి సహాయం అందిస్తున్నామని చెప్పారు. విదేశాల్లో ఉన్న విద్యార్థులు సహా అందరికీ భారత దౌత్య కార్యాలయాలు సాయం చేస్తున్నాయని వివరించారు. ఇంధన సరఫరాపై కూడా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హోర్ముజ్ జలసంధి ఆయిల్, గ్యాస్ సరఫరాకు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం 41 దేశాల నుంచి ఇంధనం దిగుమతి చేసుకుంటున్నామని, దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణ వల్ల 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయ్యిందని, ఇథనాల్ వినియోగం పెంపుతో ముడి చమురు దిగుమతులు తగ్గుతున్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ముప్పు ఉన్నప్పటికీ భారత్‌పై దాని ప్రభావం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మోదీ చెప్పారు. ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు దేశం సిద్ధంగా ఉందని ధైర్యం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని ప్రధాని కోరారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుత పరిష్కారం సాధించేందుకు భారత్ కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# మోదీ రాజీపడ్డారు

- పార్లమెంటులో చర్చకు రావడం లేదు..
- వడోదరలో రాహుల్




వడోదర: పశ్చిమాసియాలో పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా కూడా అమెరికా పేరును ప్రస్తావించ లేదని, నూటికి నూరు శాతం ఆయన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్‌లో ఉన్నారని విమర్శించారు. పార్లమెంటులో చర్చకు ప్రధాని రావడం లేదని, అందుకు ఆయన రాజీపడమే కారణమని అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో సోమవారంనాడు జరిగిన 'ఆదివాసి అధికార్ సంవిధాన్ సమ్మేళన్'లో రాహుల్ పాల్గొన్నారు. 'పార్లమెంటులో 25 నిమిషాలు ప్రధానమంత్రి మాట్లాడినట్టు విన్నాను. కానీ కచ్చితంగా ఒక మాట చెప్పగలను. ఆయన అన్నివిధాలా రాజీపడినందునే పార్లమెంటులో చర్చలో పాల్గొనడం లేదు. 25 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో అమెరికాకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. 100 శాతం ట్రంప్ కంట్రోల్‌లో ఆయన ఉన్నారు' అని రాహుల్ ఆరోపించారు. అమెరికాతో వాణిజ్య డీల్ పేరుతో భారత వ్యవసాయ రంగానికి తెలుపులు బార్లా తెరిచారని, దీంతో దేశీయంగా రైతుల పతనం ఖాయమని అన్నారు. 'ఇక్కడ ఉన్నవారంతా చిన్న రైతులు. అమెరికాలో వేలాది ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఇక్కడ రైతులు చేతులతో పనిచేస్తే, అక్కడ మిషన్లతో పనిచేస్తారు. అమెరికా ఉత్పత్తులు ఇండియాకు రావడం మొదలైతే మన రైతుల పని ముగిసినట్టే' అని విశ్లేషించారు. గిరిజనులకు చెందిన భూములు, నీళ్లు, అడవులను బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ఆదివాసీలు అంటే ఇండియాలో నివసించే వారని, భూములు, నీళ్లు, అడవులపై నిజమైన హక్కులు వారివేనని అన్నారు. నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా విగ్రహం ముందు చేతులు కట్టుకుని నిలబడతారని, నిజానికి బిర్సా ముండా జరిపిన పోరాట సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో వాటిపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలను వనవాసీలుగా సంబోధిస్తూ వారి హక్కులను బీజేపీ కొల్లగొడుతోందని విమర్శించారు.

## 10 కేజీల ఎల్పీజీ సిలిండర్లపై

# కేంద్రం స్పష్టత

- ఆ వార్తలు ఊహాగానాలేనని కేంద్రం వివరణ
- ఎల్పీజీ సరఫరాలో ఎలాంటి నిర్ణయం లేదు
- ప్రస్తుతం 14.2 కేజీల సిలిండర్లే కొనసాగింపు




**న్యూఢిల్లీ:** దేశంలో 10 కేజీల ఎల్పీజీ సిలిండర్లను ప్రవేశపెడతారన్న వార్తలను కేంద్ర పెట్రోలియం శాఖ ఖండించింది. గృహ వినియోగదారుల కోసం తక్కువ బరువు సిలిండర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వచ్చిన వార్తలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ ఈ విషయంపై స్పందిస్తూ, అలాంటి ప్రతిపాదనలు ఏవీ పరిశీలనలో లేవని తెలిపారు. 10 కిలోల ఎల్పీజీ సిలిండర్లపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ కొరత ఏర్పడుతుందన్న వార్తల మధ్య, సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు చిన్న సిలిండర్లు తీసుకురానున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని కేంద్రం పూర్తిగా తోసిపుచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్లే గృహ వినియోగదారులకు సరఫరా అవుతున్నాయని, వాటిలో ఎలాంటి మార్పులు చేయాలనే ఆలోచన లేదని కేంద్రం స్పష్టం చేసింది.

# భారీగా తగ్గిన బంగారం ధరలు

### యుద్ధ ప్రభావంతో దిగివస్తున్న రేట్లు


**హైదరాబాద్,మార్చి 23:** అమెరికా-ఇరాన్ మధ్య దాడులు ముదురుతుండటం, వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు పెరుగుతాయన్న ఆందోళనల వల్ల ప్రపంచ మార్కెట్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దింతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం తీవ్రతరం కావడం, ముడి చమురు ధరలు అధికంగా ఉండటంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం మొదలైన కొత్తలో అందరూ పోటీ పడి బంగారం కొనడంతో ధరలు ఆకాశానికి అంటాయి. ఇప్పుడు అంత రేటు పెట్టి ఎవరూ కొనలేక పోతుండటంతో ధరలు మెల్లగా దిగివస్తున్నాయి. ధరలు బాగా పెరిగినప్పుడు కొన్నవారు, ఇప్పుడు ఆ లాభాన్ని నగదుగా మార్చుకోవడానికి ఉన్న బంగారాన్ని అమ్మేస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో బంగారం నిల్వలు పెరిగి ధరలు తగ్గుతున్నాయి. బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉండటంతో, ప్రజలు బంగారం మీద కంటే డిపాజిట్లు లేదా బాండ్ల మీద పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం మొదలైంది. ఇది కూడా వడ్డీ రేట్లు పెరగడానికి దారితీస్తోంది. సోమవారం 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.595 తగ్గి రూ.14,002, 22క్యారెట్ల ధర రూ. 545 తగ్గి రూ. 12,835, 18 క్యారెట్ల ధర రూ.446 తగ్గి రూ.10,502. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,950 తగ్గి రూ.1,40,020, 22 క్యారెట్ల బంగారం ధర రూ.5,450 తగ్గి రూ.1,28,350, 18 క్యారెట్ల బంగారం ధర రూ.4,460 తగ్గి రూ.1,05,020 వద్ద చేరింది. హైదరాబాద్,వరంగల్,నిజామాబాద్, ఖమ్మంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502కు చేరింది.




విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి ధర రూ.15 తగ్గి రూ.230, కేజీకి రూ.2,30,000 వద్ద రూ.15,000 తగ్గింది.

# డిజిటల్ వోచర్లతో ప్రచారం

- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ నిర్ణయం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో పార్టీలకు ఉచిత ప్రసార సమయం
- ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా డిజిటల్ టైమ్ వోచర్లు జారీ




**న్యూఢిల్లీ, మార్చి 23:** భారత ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కేటాయించేందుకు డిజిటల్ వోచర్ల విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ప్రకటించింది. ఈ ఉచిత ప్రసార అవకాశం దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. త్వరలో జరగనున్న అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 39ఏ ప్రకారం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఈసీ తెలిపింది. ఐటీ ప్లాట్ ఫామ్ ద్వారా డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేసి ప్రసార సమయాన్ని కేటాయిస్తారు. ప్రసార సమయం అభ్యర్థుల జాబితా విడుదలైన రోజు నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండు రోజుల ముందు వరకు కొనసాగుతుంది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించి ప్రసార స్లాట్‌లను నిర్ణయిస్తారు. ప్రతి పార్టీకి 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయించబడుతుంది. గత ఎన్నికల్లో పార్టీల పనితీరు ఆధారంగా అదనపు సమయం కూడా ఇవ్వవచ్చు. రాజకీయ పార్టీలు ప్రసారం చేయబోయే కంటెంట్‌ను ముందుగానే సమర్పించి సాంకేతిక ప్రమాణాలను పాటించాలి. అదనంగా, ప్రసార భారతి ఆధ్వర్యంలో ప్యానల్ చర్చలు, డిబేట్లు కూడా నిర్వహించనున్నారు. ఈ విధానం ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను ప్రజలకు సమర్థంగా చేరవేయగలవని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని ఎన్నికల సంఘం అభిప్రాయపడుతోంది. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు మే 4న వెల్లడవుతాయి.



సంపాదకీయం

# మృత్యుఘంటికలు

## నిర్లక్ష్యమే టీబీకి ఊపిరి.. భారత్‌లోనే అత్యధిక కేసులు

### నేడు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

మానవ చరిత్రలో అత్యంత పురాతనమైన మరియు ప్రమాదకరమైన అంటు వ్యాధుల్లో క్షయ (ట్యూబర్‌క్యులోసిస్) ఒకటి. వైద్యశాస్త్రం అద్భుత ప్రగతి సాధించి, ప్రాణాంతక వ్యాధులను సైతం నియంత్రించగలుగుతున్న ఆధునిక యుగంలో కూడా 'క్షయ' మృత్యుఘంటికలు మోగిస్తూనే ఉండటం సభ్య సమాజానికి సవాలుగా మారింది. ఒకప్పుడు క్షయ సోకితే మరణం ఖాయమని భయపడేవారు. కానీ, నేడు సకాలంలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అత్యాధునిక మందులు, చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అయినా సరే, క్షేత్రస్థాయి గణాంకాలు మాత్రం భిన్నమైన, భయంకరమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయి. నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఇద్దరు ఈ వ్యాధితో కన్నుమూస్తున్నారంటే, లోపం చికిత్సలో ఉందా లేక మన సామాజిక అవగాహనలో ఉందా అన్నది లోతుగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

### చారిత్రక నేపథ్యం - శాస్త్రీయ విజయం

1882 మార్చి 24న జర్మనీకి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన 'మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్' అనే సూక్ష్మక్రిమిని కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ వైద్య ప్రపంచంలో ఒక మైలురాయి. ఈ అద్భుత ఘట్టానికి వంద ఏళ్లు పూర్తయిన సందర్భంగా, 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్ చేసిన ప్రతిపాదన మేరకు ప్రతి ఏటా మార్చి 24ను 'ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం'గా పాటిస్తున్నాం. టీబీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు ప్రపంచవ్యాప్తంగా కృషి చేయడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అయినప్పటికీ, డబ్ల్యూహెచ్ఓ (ఔనూ) గణాంకాల ప్రకారం ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు కేవలం ఎనిమిది దేశాల్లోనే ఉన్నాయి, ఇందులో దురదృష్టవశాత్తు భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

### నిర్లక్ష్యం: వ్యాధి కంటే ప్రమాదకరం

క్షయ అనేది కేవలం ఊపిరితిత్తులకే పరిమితమైన వ్యాధి కాదు. ఇది ప్రధానంగా శ్వాసకోశాన్ని దెబ్బతీసినప్పటికీ, చర్మం నుండి మెదడు వరకు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఏ భాగానికైనా సోకే అవకాశం ఉంది. రెండు వారాల కంటే ఎక్కువ కాలం ఎడతెరిపి లేని దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి మందగించడం మరియు అకస్మాత్తుగా బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. కొంతమందిలో కఫంలో రక్తం పడటం, ఛాతి నొప్పి వంటి తీవ్రమైన సమస్యలు కనిపిస్తాయి. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ బిందువుల ద్వారా ఇది ఒకరి నుండి మరొకరికి సులభంగా వ్యాపిస్తుంది. ముఖ్యంగా పోషకాహార లోపం ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మరియు సిలికోసిస్ వంటి వృత్తిపరమైన అనారోగ్యాలతో బాధపడేవారికి ఈ వ్యాధి త్వరగా సోకుతుంది.

వైద్యులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రధాన అంశం 'రోగుల నిర్లక్ష్యం'. సాధారణంగా 6 నుండి 9 నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీని 100 శాతం నయం చేయవచ్చు. కానీ, చాలామంది రోగులు రెండు మూడు నెలలు మందులు వాడగానే శరీరం పుంజుకోవడంతో వ్యాధి తగ్గిందని భావించి చికిత్సను మధ్యలోనే నిలిపివేస్తున్నారు. ఇది అత్యంత హానికరం. దీనివల్ల శరీరంలోని బాక్టీరియా మందులకు లొంగని 'మల్టీ డ్రగ్ రెసిస్టెంట్' (వీణ=-ఒదీ) గా మారుతుంది. ఈ స్థితికి చేరుకున్న రోగికి చికిత్స చేయడం అత్యంత క్లిష్టతరం కావడమే కాకుండా ప్రాణాపాయం కూడా ఎక్కువే. 2016లో సుమారు 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకడం, అందులో 2.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం వెనుక ఇటువంటి అసంపూర్ణ చికిత్సలే ప్రధాన కారణమని తెలుస్తోంది.

### సామాజిక బాధ్యత - ప్రభుత్వ చొరవ

భారత ప్రభుత్వం 1962 నుండే క్షయ నివారణకు ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. ప్రస్తుతం 'క్షయ ముక్త భారత్' లక్ష్యంతో ప్రభుత్వం రోగులకు ఉచిత పరీక్షలు, మందులతో పాటు 'నిక్షయ్ పోషణ్ యోజన' ద్వారా పోషకాహారం కోసం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోంది. అయితే, ఈ పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండటం అత్యవసరం. ఎందుకంటే టీబీ మందులు కాలేయంపై కొంత ప్రభావం చూపు తాయి, ఆ సమయంలో మద్యం సేవించడం వల్ల కాలేయం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

క్షయ అనేది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య సమస్య కాదు, ఇది ఒక సామాజిక విపత్తు. ప్రపంచ జనాభాలో నాలుగో వంతు మందిలో ఈ బాక్టీరియా ఉందన్న నిజం మనల్ని అప్రమత్తం చేయాలి. లక్షణాలు కనిపించిన వెంటనే సిగ్గుపడకుండా, నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్స ప్రారంభించాలి. పౌష్టికాహారం తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు రోగులకు సామాజిక మద్దతును అందించడం ద్వారానే మనం ఈ మహమ్మారిని తరిమికొట్టగలం. 2025 నాటికి టీబీ రహిత దేశంగా ఎదగాలన్న మన లక్ష్యం నెరవేరాలంటే.. అది ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తిని నిజం చేస్తూ, క్షయపై పోరాటంలో మనమంతా భాగస్వాములవుదాం.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

# అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 24 మార్చి 2026






# వైసిపి టాస్క్ ఫోర్స్ వచ్చేసింది..!!



- పార్టీ బలోపేతమే లక్ష్యంగా సరికొత్త నిర్ణయం
- ప్రత్యేక టాస్క్ ఫోర్సు లో ముఖ్యనేతలు
- రాష్ట్రంలోని అన్నీ గ్రామాలలో ప్రత్యేక వ్యవస్థ
- అన్నీ కమిటీలను కలిపితే 18 లక్షల మంది
- ఎక్కడా కార్యక్రమం జరిగినా వారే 20 వేల మంది
- ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక నెట్‌వర్కు
- టిడిపి దాడులపై లీగల్ టీంములు
- పార్టీ బలోపేతం,ప్రజా వ్యతిరేక చర్యలపై జన జాగృతి
- క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి పెట్టాలని ఆదేశాలు



**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)..** వైసిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోంది. 2024 ఎన్నికల్లో చతికలపడ్డ వైసిపి మళ్ళీ ద్విగుణీకృత ఉత్సాహంతో దూకుడు పెంచుతోంది. ఒక వైపు టిడిపి శ్రేణులు వైసిపి నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులపై దాడులు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో వారికి అభయం ఇచ్చేలా జగన్ కార్యచరణ రూపొందిస్తున్నారు. ముఖ్యంగా పల్నాడులో ఇటీవల జరిగిన సాల్మన్ హత్య, ఆతరువాత దాచేపల్లి మండలం రామాపురం ఎంపిటీసి భర్త ఆకూరి శ్రీనివాసరెడ్డిపై టిడిపి శ్రేణులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నేపధ్యంలో వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి కీలక తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేడర్‌కు, నేతలకు దిశా నిర్ధేశం చేసే విధంగా 'ప్రత్యేక టాస్క్ ఫోర్సు కమిటి' ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.13 ఉమ్మడి జిల్లాలకు కలిపి సుమారు 13 మంది ఉంటారు. ఈ కమిటీకి పార్టీ నేత సజ్జల రామ కృష్ణారెడ్డి పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా మీటింగ్, సమావేశాలు జరిగినా 20 వేల మంది పార్టీల నేతలే ఉంటే విధంగా చూసుకుంటున్నారు. ఇదిలావుండగా, వైసిపి చేపట్టిన టాస్కఫోర్సు కమిటీ ప్రకారం పరిశీలిస్తే...గ్రామానికి 7 కమిటీలతో పాటుగా నియోజకవర్గానికి సుమారు 8 వేల మంది వైసిపి సైన్యం ఉంటారు. దానిలో పార్టీ రాష్ట్ర స్థాయి నేతలు, పార్టీ అనుబందాల సంఘాలు ఉండే విధంగా భావస్తోంది.అంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 13500 గ్రామాలకు కలిపి 14 లక్షల మంది నిరంతరం వైసిపి కోసం పని చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఈ బాధ్యతను పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వైసిపి నేతలను కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకుని వేధిస్తున్నారన్న భావన వైసిపి నేతల్లో వ్యక్తమవుతోంది.ఈ నేపధ్యంలో కూటమి ప్రభుత్వ చర్యలను జన బాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు నియోజకవర్గంలో ప్రత్యేక సైన్యం(కార్యకర్తలు) ఉండాలని వైసిపి భావించింది.ఈ తరుణంలో సోషల్ మీడియా యాక్టివిస్టులను వేధిస్తున్నారని వైసిపి అగ్ర నాయకత్వం భావిస్తోంది. అదే విధంగా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దాలను అమలుపరకుండా డైవర్షన్ పాలిటిక్సు చేస్తున్న వైనాన్ని సైతం ప్రజలకు వివరించాలని వైసిపి భావిస్తోంది. వారంకు ఒక నియోజకవర్గం నేతలను పిలుపించుకని వారికి దిశా నిర్ధేశం చేయనున్నట్లు బుధవారం వైసిపి సమావేశంలో జగన్ వివరించారు. సోషల్ మీడియా వేదికగా ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్నా ఏడాదిన్నర కాలంలో అనేక మందిని వేధించిన కూటమి ప్రభుత్వం చర్యలను ప్రజలకు వివరించి ప్రభుత్వంపై వ్యతిరేకత తేచ్చే విధంగా ప్రణాళిక బద్దంగా కేడర్‌ను రూపకల్పణ చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక కష్టాలను నష్టాలను భరించిన పార్టీ కేడర్‌ను అధికారంలోకి వచ్చిన తరువాత సక్రమంగా గుర్తించలేక పోయామన్న భావన సగటు కార్యకర్తలో వ్యక్తమైన తరుణంలో 2024 ఎన్నికల్లో బారీగా నష్టాన్ని చవిచూడ వలసి వచ్చింది. ఫలితంగా అధికారాన్ని కోల్పోయింది. తప్పు ఎక్కడ జరిగిందో సమీక్షించుకుంది.ఈ నేపధ్యంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఏడాది కాలంగా అనేక సమావేశాలు నిర్వహించారు. ప్రతి సమావేశంలో కార్యకర్తలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ 2.0లో వారికి తగిన ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యచరణను సిద్దం చేస్తున్న చెప్పుకొస్తున్నారు. భౌవిష్యత్తు లో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా కూటమి నేతలు చేస్తున్న చర్యలను ప్రతి గ్రామం నుంచి ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. వైసిపి కార్యకర్తలను వేధించే నాయకుల పేర్లు తెలియజేయటానికి ప్రత్యేక వ్యవస్థను రూపొందించినట్లు వైసిపి కేడర్‌కు వివరించారు.వేధించే నేతల డిజిటల్ బుక్ కు పిర్యాదు చేస్తే తదనంతరం జరిగే పరిణామాలను పార్టీ అధికారంలోకి వస్తే చూపిస్తామని చెప్పుకొచ్చారు. వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత తోన్న పరిణామాలను బేరీజు వేసుకుంటున్న వైసిపి అధిష్టానం కూటమి పై ఇప్పటికే వ్యతిరేకత వ్యక్తమవుతోందని భావిస్తోంది. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న యోజనలో భాగంగానే అధినేత జగన్ ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. పల్నాడులో రాక్షసరాజ్యం కొనసాగుతుందని అనేక మంది వైసిపినేతలను కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జగన్ దృష్టికి తీసుకుళ్ళాడు. ఈవిషయంపై గురువారం జగన్ నిరవహించన ప్రెస్‌మీట్‌లో కూడా పల్నాడులో అఘాయిత్యాలు జరుగతున్నాయన్నారు. వివరించి ప్రభుత్వంపై వ్యతిరేకత తేచ్చే విధంగా ప్రణాళిక బద్దంగా కేడర్‌ను రూపకల్పణ చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక కష్టాలను నష్టాలను భరించిన పార్టీ కేడర్‌ను అధికారంలోకి వచ్చిన తరువాత సక్రమంగా గుర్తించలేక పోయామన్న భావన సగటు కార్యకర్తలో వ్యక్తమైన తరుణంలో 2024 ఎన్నికల్లో బారీగా నష్టాన్ని చవిచూడ వలసి వచ్చింది. ఫలితంగా అధికారాన్ని కోల్పోయింది. తప్పు ఎక్కడ జరిగిందో సమీక్షించుకుంది.ఈ నేపధ్యంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఏడాది కాలంగా అనేక సమావేశాలు నిర్వహించారు. ప్రతి సమావేశంలో కార్యకర్తలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ 2.0లో వారికి తగిన ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యచరణను సిద్దం చేస్తున్న చెప్పుకొస్తున్నారు. భౌవిష్యత్తు లో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా కూటమి నేతలు చేస్తున్న చర్యలను ప్రతి గ్రామం నుంచి ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. వైసిపి కార్యకర్తలను వేధించే నాయకుల పేర్లు తెలియజేయటానికి ప్రత్యేక వ్యవస్థను రూపొందించినట్లు వైసిపి కేడర్‌కు వివరించారు..వేధించే నేతలడిజిటల్ బుక్ కు పిర్యాదు చేస్తే తదనంతరం జరిగే పరిణామాలను పార్టీ అధికారంలోకి వస్తే చూపిస్తామని చెప్పుకొచ్చారు. వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత తోన్న పరిణామాలను బేరీజు వేసుకుంటున్న వైసిపి అధిష్టానం కూటమి పై ఇప్పటికే వ్యతిరేకత వ్యక్తమవుతోందని భావిస్తోంది. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న యోజనలో భాగంగానే అధినేత జగన్ ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. పల్నాడులో రాక్షసరాజ్యం కొనసాగుతుందని అనేక మంది వైసిపినేతలను కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జగన్ దృష్టికి తీసుకుళ్ళాడు. ఈవిషయంపై ఇటీవల జగన్ నిర్వహిస్తున్న కూడా ప్రెస్‌మీట్‌లో కూడా పల్నాడులో అఘాయిత్యాలు జరుగతున్నాయన్నారు.

**నియోజకవర్గంలో 8 వేల మందితో నెట్ వర్కు:**

పార్టీ అభివృద్ధి,కూటమి ప్రభుత్వం వ్యతిరేక చర్యలను వివరించేందుకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించిన వైసిపి ఎనిమిది వేల మందిని ఆ నెట్ వర్కులో ఉండే విధంగా చూస్తున్నారు. ఇప్పటికే కార్యకర్తల పేర్ల నమోదుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వీరందరు గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తారు. అదే విధంగా వేధింపుల పర్వాన్ని వివరించి వారి సానుబూతిని పొందే విధంగా వారికి వివరిస్తారు. వీటిని నిర్మాణ బాద్యతను రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జలకు అప్ప జెప్పినట్లు తెలుస్తోంది. అన్ని కమిటీలను పూర్తిచేసిన వైసిపి ఇకనుంచి క్షేత్రస్థాయిలో సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించుకుంది.



## నరసరావుపేటలో మొబైల్ క్లినిక్ ప్రారంభించిన కలెక్టర్ కృతిక శుక్ల

**పల్నాడు, మార్చి 23,( మనసులో మాట):** పల్నాడు జిల్లాలో పేదలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. కలెక్టర్ కృతికా శుక్ల సోమవారం కలెక్టరేట్లో మీ ఇంటికి మీ డాక్టర్ మొబైల్ క్లినిక్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సౌజన్యంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి ఇంటి వద్దకే వెళ్లి మెరుగైన వైద్యం అందించడమే ఈ మొబైల్ క్లినిక్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

## రైతన్నా - మీకోసం లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**పల్నాడు, మార్చి 23, (మనసులో మాట):** అమరావతి మండలంలోని ధరణికోట లో జరిగిన రైతన్నా - మీకోసం కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.రైతులతో మమేకమై రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మండలంలో 10,259 మంది రైతుల ఖాతాల్లో 20.4 కోట్లు జమ అయిందన్న ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం అంటే దండగా కాదు పండగ అని నిరూపించేలా రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు.రానున్న రోజుల్లో మరింతగా వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసే విధంగా కొత్త పథకాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**పల్నాడు, మార్చి 23, (మనసులో మాట):** అమరావతిలోని అంబేద్కర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వండి పెట్టాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న విద్య,ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల అమలును అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





### రహదారులపై ద్విచక్ర వాహనాలతో

## రేసింగ్ స్టంట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**పల్నాడు, మార్చి 23, (మనసులో మాట):** రహదారులపై ద్విచక్ర వాహనాలతో రేసింగ్ స్టంట్ లు చేస్తే కఠిన చర్యలు తప్పవని నరసరావుపేట డిఎస్పి ఎం హనుమంతరావు హెచ్చరించారు. నరసరావుపేట పట్టణంలో అర్ధరాత్రి బైక్ రేసింగ్, స్టంట్లు దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను అక్కడికక్కడే సీజ్ చేస్తామని అన్నారు. యువత తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టే ఇలాంటి విన్యాసాలకు దూరంగా ఉండాలన్నారు. సీసీటీవీ పర్యవేక్షణలో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పట్టణంలోని ప్రతి కదలికను గమనిస్తున్నట్లు ఆయన తెలిపారు. రేసింగ్ స్టంట్ లు చేస్తూ కెమెరాలకు చిక్కితే వారిపై తక్షణమే కేసులు నమోదు చేస్తామన్నారు. జన సంచారం ఉండే ప్రాంతాలు ప్రధాన కూడలిలో ప్రత్యేక నిఘాఏర్పాటు చేశామన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని తల్లిదండ్రులు వారి నడవడికను గమనించాలన్నారు. ఇంటి నుండి వాహనాలను తీసుకువెళ్లే యువతకు హెల్మెట్ ఇచ్చి పంపించాలని సూచించారు.

### ప్రజల సంతృప్తి మేరకు

## వైద్య సేవలు అందాల్సిందే

### - గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**ప్రత్తిపాడు /గుంటూరు, మార్చి 23 :** ప్రజల సంతృప్తి మేరకు వైద్య సేవలు అందాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపి విభాగం, మందులు ఇచ్చు గది, బిపి మధుమేహం తదితర పరీక్షలు నిర్వహించి గది, ఎక్స్ రే, ఆపరేషన్ థియేటర్, వార్డులు తదితర అన్ని విభాగాలను తనిఖీ చేశారు.



ప్రజలకు సేవలు అందించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, అవసరమగు అన్ని మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మందులు కొరత అనే ప్రశ్న ఉత్పన్నం కారాదని అన్నారు. మందుల అవసరం ఉంటే తన దృష్టిలో పెట్టాలని ఆదేశించారు. కాంబినేషన్ మందులు జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడంలో ఉన్న సంతృప్తిని గ్రహించాలని అన్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు వస్తున్న ఓపీలు, అందులో ఏ విభాగాల్లో అధిక సంఖ్యలో ఉంటున్నారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ గా వస్తున్న వ్యాధులను నమోదు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మంచి వైద్యులు, చురుకుగా పనిచేసే వారు ఉన్నారని చెప్పారు. ప్రసవాలు చేయగల నిపుణులు, అనిస్థీషియా వైద్యులు ఉన్నారని వారి సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. సిహెచ్సిలో ప్రసవాలు చేయడంలో ముందంజలో ఉండాలని, ఎందుకు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం పాటిస్తూ ఎక్కువ ప్రసవాలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉండేందుకు కృషి చేస్తున్నామని మీడియా ప్రతినిధులతో అన్నారు. ఆసుపత్రి నిర్మాణంలో ఉందని వాటిని త్వరగా పూర్తి చేయుటకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, సి.హెచ్.సి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





# దేవాలయాల భూములను కాపాడండి

## - కళ్ళం సంజీవరెడ్డి

**తాడేపల్లి, మార్చి 23 ( మనసులో మాట):** ఉండవల్లి గ్రామంలో వేంచేసియున్నశ్రీవేణుగోపాలస్వామి, శ్రీ భాస్కర స్వామి ,శ్రీ భీమ లింగేశ్వర స్వామి వారి దేవాలయాల 24 ఎకరాల 48 సెంట్లు భూమి ఉందని ఆ భూముల పరిరక్షణ వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు అర్చకుల విషయంలో సీఆర్డీఏ అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు మాజీ ఎంపిటిసి సభ్యులు, దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు కళ్ళం సంజీవరెడ్డి అన్నారు.సోమవారం ఉండవల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దేవాలయాలకు సంబంధించి 24 ఎకరాల 48 సెంట్లు భూమిని అభివృద్ధి చేయటం ద్వారా దేవాలయాల అభివృద్ధి తోపాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కోట్ల రూపాయల విలువచేసే ఈ భూమిని సీఆర్డీఏ స్వాధీనం చేసుకుని నేటికి పది సంవత్సరాలు పూర్తయిందని నాలుగు కిలోమీటర్ల దూరంలో విలువ లేని భూములను దేవాలయాలకు కేటాయించడాన్ని కమిటీ సభ్యులు వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఎండోమెంట్ ఈ దేవాలయాలను ఇప్పటివరకు గ్రామ ప్రజల సహకారంతో దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని వచ్చే 20 లక్షల ఆదాయాన్ని పూర్వికులు ఎండోమెంట్ వారికి అందించడం జరిగిందని భూమిని ఎండోమెంట్ స్వాధీనంలోనే ఉంచి అభివృద్ధి చేస్తే ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని కమర్షియల్ ప్లాట్లుగా చేసి షాపులను ఏర్పాటు చేయాలని కోరారు. సిఆర్డిఏ పరిధిలో 500 ఎకరాల భూమి లేకుండానే కొంతమంది అక్రమార్కులు పత్రాలు సృష్టించి సి ఆర్ డి ఏ వారి వద్ద ప్లాట్ లు తీసుకోని 2000 కోట్లు రూపాయలకు అమ్ముకున్నారు. ఈ అక్రమార్కులు ఇచ్చిన భూమి కృష్ణనదిలో ఉందని అన్నారు. డొంకలు,చెరువులు భూములు 300 ఎకరాల దొంగ పేపర్లు సృష్టించి సి ఆర్ డి ఏ వద్ద ప్లాట్ తీసుకుని అమ్ముకున్నారు. సిఆర్డిఏ ఏర్పాటు చేసిన తర్వాత పేదల భూములను ఈ 36 గ్రామాల్లో కొంత మంది అక్రమార్కులు 10 మూటాలుగా ఏర్పడి ఇష్టానుసారంగా భూములను ఆక్రమించారని వారిపై ,ఏసీబీ, సి ఐ డి, రెవిన్యూ సిట్ వేసి సమగ్ర ఎంక్వైరీ వేసి వారి పై ల్యాండ్ క్యాబేరింగ్ యాక్ట్ క్రింద కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మంత్రి నారా లోకేష్ గారు ,మంత్రి నారాయణ గారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దేవాలయ భూములను, పేదల భూములను కాపాడాలని వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి గ్రూప్ టెంపుల్స్ ఈవో డి.ప్రమీల, ఉండవల్లి వేణుగోపాలస్వామి అర్చకులు శ్రీనివాసాచార్యులు, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల కోసం

# 520 నూతన నియామకాలు

- ఏప్రిల్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- కాలేజీ, ఆసుపత్రుల భవనాల పనులు మే 15లోపు పూర్తి చేయాలి
- 2026-27 సంవత్సరంలో 100 ఎంబిబియస్ సీట్లతో ప్రవేశాల లక్ష్యం
- నియామకాలు, పనులు ప్రగతిని సమీక్షించిన మంత్రి
- బుధవారంనాడు నిర్మాణ పనులను పరిశీలించనున్న కార్యదర్శి




**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)..** పిడుగురాళ్లలోని కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 100 ఎంబిబియస్ సీట్లకు ప్రవేశాలు కల్పించే దిశగా అవసరమైన అన్ని పనులను మే 15లోగా పూర్తి చేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సీనియర్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా జరుగుతున్న చర్యల ప్రగతిని సచివాలయం నుంచి హాజరైన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్, డిఎంఇ డాక్టర్ రఘునందన్, ఎపిఎంఎస్ఐడిసి, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో సోమవారంనాడు వర్చువల్‌గా మంత్రి సమగ్రంగా సమీక్షించారు.

పిడుగురాళ్ల వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించిన నేపథ్యంలో 2026-27లో ప్రవేశాలు కల్పించే దిశగా మంత్రిత్వ శాఖ పనులను శీఘ్రతరం చేసింది. కేంద్ర ప్రాయోజిత పథకం కింద నిర్మిస్తున్న ఈ కాలేజీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.195 కోట్లు మంజూరు చేసింది. రూ.450 కోట్ల ఆమోదిత వ్యయంతో 47 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలేజీ నిర్మాణ పనులు సాగుతున్నాయి.

**కొత్త నియామకాలు**

పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ఎన్ఎంసి ప్రమాణాల మేరకు డాక్టర్లతో సహా దాదాపు 700 మంది సిబ్బందిని నియమించాల్సి ఉంది. ఇందులో భాగంగా బదిలీలు, పదోన్నతులు, రీడిప్లాయిమెంట్ ద్వారా దాదాపు 180 మందిని నియమించడానికి మంత్రిత్వ శాఖ ఇప్పటికే నిర్ణయించింది. దీనికి అదనంగా మరో 520 ప్రభుత్వ నియామకాలను వివిధ కేటగిరీల్లో చేయాల్సి ఉంది. ఈ దిశగా చేపట్టిన చర్యల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. వివిధ దశల్లో ఉన్న ఈ నియామక ప్రక్రియను ఏప్రిల్ మాసాంతానికి పూర్తి చేయాలని మంత్రి ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. కొత్తగా ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల తో పాటు 45 కేటగిరీల్లో సహాయక సిబ్బందిని నియమించాలి.

**మే 15 నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి**

వైద్య కళాశాల, అనుబంధ బోధానాసుపత్రి, నర్సింగ్ కళాశాల, విద్యార్థుల వసతి గృహాల నిర్మాణ పనులను కూడా మంత్రి సమీక్షించి, మిగిలిన పనులను మే 15 కల్లా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పిడుగురాళ్ల వైద్య కళాశాలను సందర్శించి ఈ నిర్మాణ కార్యక్రమాల తీరు, ప్రగతిని అంచనా వేసి స్పష్టమైన ఆదేశాలివ్వాలని కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్‌కు మంత్రి సూచించారు. ఈ మేరకు సౌరభ్ గౌర్ నేతృత్వంలోని అధికారుల బృందం బుధవారంనాడు కాలేజీని సందర్శించనుంది.




### యువత భగత్ సింగ్ ను

# ఆదర్శంగా తీసుకోవాలి

## - గురజాల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి

**దాచేపల్లి, మార్చి 23 ( మనసులో మాట):** నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు సోమవారం దాచేపల్లి సిపిఐ మండల కార్యాలయంలో భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతి జరిపినారు భగత్ సింగ్ చిత్రపటానికి అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ గురజాల నియోజకవర్గం కార్యదర్శి ప్రత్తిపాటి వెంకట నాగరాజు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటం కోసం భగత్ సింగ్ రాజగురు సుఖదేవులు తమ ప్రాణాలను అర్పించారన్నారు నేటి యువత మత్తు పదార్థాలు, అనేక చెడు మార్గాలలో వెళుతున్నారని వాటిని మానేసి దేశం కోసం ప్రజా సమస్యల మీద నేటి యువత పోరాడాలన్నారు మతతత్వం కులతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమెర వెంకటరావు తెలనాకుల సత్యనారాయణ ఎస్కే సైదా వి వెంకటేశ్వర్లు షేక్ హుస్సేన్ టీ కృష్ణమూర్తి టి శ్రీరాములు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ ఆశయాలను

# ముందుకు తీసుకెళ్ళాలి

## - మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు




**గుంటూరు, మార్చి 23,( మనసులో మాట ):** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు కొత్తపేట కూడలి నందు గల భగత్ సింగ్ విగ్రహానికి పలువురు పుర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను పారద్రోలండి, విప్లవం వర్ధిల్లాలి అంటూ భగత్ సింగ్ 23 ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడారని, అదే రోజున భగత్ సింగ్ తో పాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఉరి తీయబడ్డారని, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా ఇప్పుడున్న విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని వచ్చే మార్చి 23వ తేదీ నాటికి ఏర్పాటు చేసేలా కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు.జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపించి దేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న అత్యంత ప్రభావశీల విప్లవకారుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను యువతీ యువకులు తెలుసుకోవాలని, యువత మత్తు పదార్థాలకు, దుర్వసనలకు దూరంగా ఉంటూ భగత్ సింగ్ రగిలించిన స్ఫూర్తిని సాగించాలని హితవు పలికారు. అవగాహన సంస్థ వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి ప్రసంగిస్తూ భగత్ సింగ్ డైరీలోని పలు వ్యాఖ్యలు తన దార్శనిక అవగాహనకు అద్దం పడతాయని, అలాంటి మహనీయులకు ప్రజలు ఏడాదిలో ఒకటి రెండు రోజులు కాకుండా ప్రతినిత్యం నమస్కరించాలని కోరారు. మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ నగరంలో గల స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను పునరుద్ధించడం ద్వారా వారి త్యాగాలను నేటి, భావి తరాలకు తెలియజేయగలమని, భగత్ సింగ్ కాంస్య విగ్రహ నిర్మాణానికి ఏర్పాటు కానున్న పునఃనిర్మాణ కమిటీని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, సంస్కార భారతి కార్యదర్శి శ్రీధర్ బాబు, యోగాచార్యులు ఎ. ఇందుశేఖర్, వి.వి.కె సురేష్, ఎం భగత్, సదా శివన్, ఐ. చంద్రయ్య, ఎల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నకరికల్లులో గ్యాస్ కొరత....
# ఖాళీ సిలిండర్లతో హైవేపై నిరసన



**పల్నాడు, మార్చి 23,( మనసులో మాట):** నకరికల్లులో గ్యాస్ వినియోగదారులు సోమవారం ఉదయం హైవే రోడ్డుపై ఖాళీ సిలిండర్లతో నిరసనకు దిగారు.గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉందని,ఆన్ లైన్ బుకింగ్ కావడంలేదని,ప్రభుత్వం వారు తెలిపిన గడువు పూర్తయిన బుకింగ్ కావడంలేదని వారు వాపోయారు.ఈ దర్నాతో హైవే రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా బుకింగ్ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని,సిలిండర్ల సరఫరాను క్రమబద్దీకరించాలని బాధితులు డిమాండ్ చేసారు.




# గుంటూరులో అంధుల క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

## - అంధుల ఆత్మస్థైర్యం తనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది
## - గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి



**గుంటూరు (మనసులో మాట ):** గుంటూరు నగరంలోని పిచ్చుకలగుంట్ల క్రీడామైదానంలో ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య ఐదు టీ-ఇరవై సమ్మేళిత ఛాలెంజర్స్1 అంధుల క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి ప్రారంభించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం సహకారంతో విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ, అంధుల క్రికెట్ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ అంధుల ఆత్మస్థైర్యం తనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో అంధులు రాణించడం, ముఖ్యంగా క్రీడా రంగంలో ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు గత పదకొండు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అర్జున పురస్కార గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో భారత అంధుల క్రికెట్ జట్టు మూడుసార్లు ప్రపంచ కప్ గెలవడం తమకు స్ఫూర్తినిచ్చిందని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా పెన్షన్‌ను ఆరు వేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు.జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ దర్శకుడు రమణప్ప మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, త్వరలోనే నిల్వ ఖాళీల భర్తీకి ప్రకటన జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

అర్జున పురస్కార గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా ఒక్కో జిల్లాలో పోటీలు నిర్వహిస్తూ అంధుల క్రికెటర్లను జాతీయ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అంధుల క్రికెట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరత్ బాబు,




కార్యదర్శి రవీంద్రబాబు అంధుల క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకం అమలుకు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గుంటూరు జిల్లా అంధుల క్రికెట్ సంఘం కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు.

**మొదటి మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ విజయం.**

సోమవారం జరిగిన తొలి టీ-ఇరవై మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు టాస్ గెలిచి క్షేత్రరక్షణను ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ జట్టు 20 ఓవర్లలో 156 పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ జట్టు లక్ష్యాన్ని 14.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి సులభంగా చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ జట్టులో వైకుంఠ 70 పరుగులతో అత్యధిక స్కోరు సాధించగా, గణేష్ 35 పరుగులు చేశారు. బౌలింగ్‌లో శ్రీనాథ్ రెండు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మధ్యప్రదేశ్ జట్టులో రాంపాల్ 83 పరుగులతో అత్యధిక స్కోరు సాధించాడు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం






### రాజయ్యపేటలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా

# ఉక్కు కర్మాగారానికి చంద్రబాబు శంకుస్థాపన

**- ముఖ్యఅతిథిలు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమార స్వామి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**అనకాపల్లి ప్రతినిధి / నక్కపల్లి , మార్చి 23 (మనసులో మాట) :** నక్కపల్లి మండలం రాజయ్యపేట లో సోమవారం ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిదులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్ హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సె లర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా కొత్త సమీకృత ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేయడంతో ఈ సంస్థ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, "ఆంధ్రప్రదేశ్ ఒక ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఉన్నది అనేందుకు ఈ ప్రాజెక్టు మరొక బలమైన నిదర్శనమన్నారు. అలాగే రాష్ట్రం పై ప్రపంచ వ్యాపార వర్గాల విశ్వాసం మరింత బలపడుతోంది అనడానికి ఇది ఒక ప్రతిబింబం. రాష్ట్ర వృద్ధిని వేగ వంతం చేసే, ఉద్యోగాలను సృష్టించే, భారతదేశ పారిశ్రామిక భవిష్యత్తులో రాష్ట్ర పాత్రను మరింత పటిష్టం చేసే ఈ పెట్టుబడిని సాకారం చేయడంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థకు పూర్తి సహకారాన్ని అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉంది" అని అన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి మాట్లాడుతూ, "ప్రపంచం లో రెండో అతిపెద్ద ముడి ఉక్కు ఉత్పత్తిదారు అయిన భారతదేశం, 'వికసిత్ భారత్ 2047' దార్శనికత కింద తన దీర్ఘకాలిక ఉక్కు సామర్థ్య లక్ష్యాల దిశగా పురోగమిస్తున్నందున, ఈ స్థాయి ప్రాజెక్టులకు నిరంతర పెట్టుబడి, అధు నాతన సాంకేతికతలు, పటిష్టమైన అమలు సామర్థ్యాలు అవసరం. ఈ



సహకారం భారతదేశ ఉక్కు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రపంచ నైపుణ్యాన్ని, దేశీయ ఆకాంక్షను ఒకచోట చేర్చుతుంది. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియాకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ మాట్లాడుతూ, "ఉమ్మడి ఆశయం, శాశ్వతమైన విశ్వాసంపై నిర్మించబడిన భారతదేశంతో మా భాగస్వామ్యంలో నేడు మరో అధ్యాయం ప్రారంభమవుతోందన్నారు. గత యాభై ఏళ్లుగా ఉక్కు పరిశ్రమలో ఉన్నాం. భారతదేశంలో నిర్మిస్తున్నది ఈ 50 ఏళ్లలోని ముఖ్య ఘట్టాలలో ఒకటి అని నిజాయితీగా చెప్పగలను. ప్రపంచ స్థాయి ఉక్కు తయారీ సుస్థిర వృద్ధికి, జాతీయ స్వావలంబనకు ఎలా దోహదపడుతుందో నిరూపిస్తూ, భారతదేశ 'వికసిత్ భారత్' ప్రస్థానానికి ఇంత అర్థవంతంగా తోడ్పడగలుగు తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇది స్థానిక ప్రజలకు, ఇంకా విస్తృతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా పరివర్తనాత్మకంగా ఉంటుందని ఆశిస్తు న్నాను" అని అన్నారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ఛైర్మన్, ఆర్సెలర్ మిట్టల్ సీఈఓ ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ "ఈ ప్రాజెక్టును సాకారం చేయడంలో అందించిన అచంచలమైన సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉక్కు అనేది జీవన నిర్మాణానికి పునాది, మరియు దేశంలో అత్యంత పోటీ సామర్థ్యంతో, ఆధునికంగా ఉండబోయే ఈ అద్భుతమైన కొత్త ప్లాంట్ ద్వారా భారత స్టీల్ సామర్థ్యాలను విస్తరించడంలో భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు. నిప్పన్ స్టీల్ కార్పొరేషన్ ప్రతినిధి డైరెక్టర్, ప్రెసిడెంట్, సీఓఓ తదాషి ఇమై మాట్లాడుతూ, "రాజయ్య పేటలోని ప్లాంట్ మా వృద్ధిలో ఒక ముఖ్యమైన తదుపరి దశకు ప్రతీక. మా పెట్టుబడి జపాన్-భారత సంబంధ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది -- ఇది నమ్మకం, పరస్పర గౌరవం, దీర్ఘకాలిక అభివృద్ధికి ఉమ్మడి నిబద్ధతపై నిర్మించబడిన భాగస్వామ్యం. భారతదేశం పట్ల మా నిబద్ధత కేవలం ఒకే ఒక్క ప్రాజెక్ట్‌తో నిర్వచించబడదు కానీ, ఈ గొప్ప దేశంతో కలిసి పెట్టుబడులు పెడుతూ, ఆవిష్కరణలు చేస్తూ, ఎదుగుతూ దశాబ్దాల తర్వాత మనం ఎక్కడ నిలబడతామనే దాని ద్వారా నిర్వచించబడుతుందని అన్నారు. నిప్పన్ స్టీల్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు తకా హిరో మోరి మాట్లాడుతూ, "భారతదేశం దీర్ఘకాలిక వృద్ధికి ఒక బలమైన పునాదిని వేస్తోందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి దిలీప్ ఊమెన్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియాలోని ప్రతి ఒక్కరికీ ఇది గర్వకారణమైన క్షణం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ స్థాయి ఉక్కు తయారీని అభివృద్ధి చేయడానికి అందిన సమర్థవంతమైన సహకారం, ప్రణాళికకు ఇది ప్రతీక. ఈ ప్లాంట్ ఉద్యోగాలను సృష్టిస్తుంది, సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుంది. పరిశ్రమ, సమాజ పురోగతి రెండూ చేతులు కలిపి ఎలా సాగగలవో నిరూపిస్తుంది. 'స్మార్టర్ స్టీల్స్, బ్రైటర్ ఫ్యూచర్స్' నిర్మించాలన్న మా వాగ్దానం, 'బనాయేంగా మై, బనేగా భారత్' స్ఫూర్తితో, భారతదేశ దీర్ఘకాలిక పారిశ్రామిక వృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఒక అర్థవంతమైన తోడ్పాటుగా మేం భావిస్తున్నాం" అని అన్నారు.

## భూమి పూజ పెద్ద సంఖ్యలో జనం..కార్యక్రమానికి కిక్కిరిసిన సభా ప్రాంగణం






**ఎస్. రాయవరం , మార్చి 23 (మనసులో మాట) :** నక్కపల్లి మండలం చందనాడ సమీపంలో ఎఎం-ఎన్ఎస్ ఉకుక పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి వివిధ జిల్లాలు నుండి పెద్ద సంఖ్యలో అర్టీసీ బస్సులో జనాన్ని తరలించటంతో సభా ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది. దీనితో మహిళలు సభా ప్రాంగణంవరుకు వెళ్ళ కుండానే వినుతిరగవలిసి వచ్చింది. రెండు కిలోమీటర్ల దూరం వరుకు బస్సులు, ఇతరవాహానాలు రోడ్డు కిరుపక్కల నిలిచి పోయాయి. సభా ప్రాంగణం వరకు నడవ లేక బస్సులోనే మహిళలు ఉండిపోయారు. పవన్ కళ్యాణ్ పేరు చెప్పగానే సభ ప్రాంగణం అంతా హోరెత్తింది .సభా ప్రాంగణం లో ఖాళీ లేనందున వృద్ధులు, పిల్లలు వెనుతిర గాలంటూ పోలీసులు సూచన. ఉదయం నుండే సభ వేదిక వద్దకు చేరిన వివిధ ప్రాంతాల మహిళలు పార్కింగ్ స్థలం కేటాయించినప్పటికీ రోడ్డు పక్కన రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు అడగడుగనా స్వాగత బ్యానర్లు ఏర్పాటు పెద్ద సంఖ్యలో బస్సుల్లో విద్యార్థులు తరలింపు.





# విశాఖ స్టీల్‌పై కీలక భేటీ

**కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా**

**గాజువాక , మార్చి 23 (మనసులో మాట) :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి , కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సమక్షంలో నిర్వహించిన కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ సీఎండీ, హెచ్ఓడీలు, డైరెక్టర్లు తదితర ఉన్నతాధికారులు పాల్గొని పునరుద్ధరణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో తొలుత విశాఖ స్టీల్ పునరుద్ధరణ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పల్లా శ్రీనివాసరావు అభినందించారు. ఆర్థిక ప్యాకేజీ అనంతరం ప్లాంట్ పరిస్థితి మెరుగుదల దిశగా సాగుతున్న నేపథ్యంలో, సంస్థపై ఉన్న ఆర్థిక భారం తగ్గడం, ఉత్పత్తి కార్యకలాపాలు క్రమంగా పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలకు కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి. కుమారస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ స్టీల్ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన మాజీ సీఎండీ శ్రీ అజిత్ కుమార్ సక్సేనా సేవలను పల్లా ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే విధంగా సంస్థను లాభదాయక దిశగా తీసుకెళ్లేందుకు సమర్థవంతంగా పనిచేస్తున్న ప్రస్తుత యాజమాన్యం, అధికారుల కృషిని పల్లా అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు మంత్రి మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్‌ను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలంటే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ప్లాంట్ నిర్వహణ ఖర్చులను కట్టుదిట్టంగా నియంత్రిస్తూ,



సామర్థ్యాన్ని పెంచే దిశగా అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సమర్థవంతమైన నిర్వహణతో ప్లాంట్‌ను స్థిర లాభాల దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే విధంగా పల్లా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ముఖ్యంగా నిర్వాసితుల సమస్యలు, =-కార్డు హోల్డర్లకు ఎదురవుతున్న ఆధార్ బ్లాకింగ్ సమస్యలు, అలాగే స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పెండింగ్ జీతాల అంశాలపై దృష్టి సారించి, వీటికి తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. ప్లాంట్ అభివృద్ధిలో కీలక భాగస్వాములైన ఉద్యోగులు, నిర్వాసితులకు న్యాయం చేయడం అవసరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ..విశాఖ స్టీల్ ప్లాంట్‌కు దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ఉందని తెలిపారు. ఇక్కడ తయారయ్యే ఉక్కు అత్యుత్తమ నాణ్యతతో, దీర్ఘకాలిక మన్నికతో నిర్మాణ రంగంలో విశ్వసనీయతను సంపాదించిందని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ఉత్పత్తులు నిర్మాణ రంగానికి బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని, ఈ ప్రతిష్టను మరింత పెంచే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, యాజమాన్యం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే విశాఖ స్టీల్‌ను మరింత బలోపేతం చేసి లాభదాయక సంస్థగా తీర్చిదిద్దవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అణగారిన వర్గాల విద్యా ప్రదాత దొమ్మేటి వెంకటరెడ్డి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం , మార్చి 23 (మనసులో మాట) :** వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి, ముఖ్యంగా శెట్టిబలిజ సామాజిక వర్గ విద్యా వికాసానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి మహోత్సవంలో ఆయన వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలో సమాజంలో నెలకొన్న అంట




రానితనం, నిరక్షరాస్యతను రూపుమాపేందుకు వెంకటరెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. కష్టపడే తత్వం, సామాజిక స్పృహ ఉన్న వెంకటరెడ్డి వంటి మహనీయుల జీవిత చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని అనురాధ, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### జనగణన-2027 పై 3 రోజుల పాటు

# శిక్షణ తరగతులు ప్రారంభం

**జనగణన డిజిటల్ పద్ధతిలో 'హలో యాప్' ద్వారా వివరాల సేకరణ : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**




**పాడేరు రూరల్ , మార్చి 23 (మనసులో మాట) :** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'జనగణన 2027' ఫీల్డ్ ఎన్యూమరేటర్ల శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభి వృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్స్ సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు శిక్షణలో భాగంగా ఈరోజులు అనగా తేది 23 మర్చి నుండి 25 మర్చి 2026 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ జేశారు. ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున 11 మండలాలలోని 22 మంది సమర్థులైన ఉపాధ్యాయులకు, పదవ తరగతి పరీక్ష నిర్వహణలో డ్యూటీలు లేని సెకండరీ గ్రేడ్ స్కూల్ అసిస్టెంట్, స్కూల్ అసిస్టెంట్స్ టీచర్స్ ను జిల్లా విద్యాశాఖ వారి ద్వారా ఎంపిక చేసి వీరికి ఫీల్డ్ ట్రైనర్స్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరికి మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ జానకిరావు డిగ్రీ కాలేజీ లెక్చరర్ , బి.త్రినాధ రావు సెన్సెస్ అధికారి శిక్షణ ఇస్తారన్నారు. 11 మండలాల నుండి వచ్చిన 22 మంది ఉపాధ్యాయులకుఈ మూడు రోజుల శిక్షణ తీసుకుంటారన్నారు. అనంతరం వీరు మండల స్థాయిలో ఎన్యూ మరేటర్లను, సూపర్వైజర్లకు గుర్తించి వారికి ఈ ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనగణన 2027 కు సంబంధించి డిజిటల్ సేకరణద్వారా జరుగు తుందన్నారు. ఈసారి జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వివరాల సేకరణను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. హలో యాప్ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కు క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారాన్ని 'హలో యాప్' ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల తప్పులు లేకుండా వేగంగా డేటా సేకరించవచ్చని సూచించారు. శిక్షణ పొందుతున్న ఎన్యూమరేటర్లు సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమన శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహెత్, ఇన్చార్జి డిఆర్ఓ అంబేద్కర్, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠ రావు,జనాభా గణన సెన్సెస్ అధికారి బి త్రినాధరావు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ పి జానకిరావు, 11 మండలాలకు సంబంధించిన సెకండ్ గ్రేడ్ స్కూల్ అసిస్టెం ట్స్, స్కూల్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**పీజీఆర్ఎస్ కు 70 అర్జీలు..రెవిన్యూకి 18, ఇతర సమస్యలు 52 : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

**పార్వతీపురం , (మనసులో మాట) ప్రతినిధి మార్చ్ 23 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్వో కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ లతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇందులో 7 అర్జీలు అందగా, వాటిలో 18 రెవిన్యూ శాఖవి కాగా, ఇతర శాఖలకు చెందినవి 52 అందాయని అన్నారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని అన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆ సమస్య పునరావృతం కాకుండా అర్జీదారులకు



సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

### ఇతర సమస్యలు

పాచిపెంట మండలం దిగువ మూటకూడు నుండి ఎగువ మూటకూడు వరకు సిసి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డి.ఆనంద కుమార్, గ్రామ ప్రజలు దరఖాస్తు అందజేశారు. జిల్లాలో వన్య ప్రాణుల సంరక్షణకు ఎటువంటి ఆదరణ లేకపోవడం వలన జంతువులు, అడవి పక్షులు అంతరించిపోతున్నాయని కురుపాం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పి.లక్ష్మణరావు అర్జీ అందించారు. కురుపాం మండలం మామిడి మానుగూడ గ్రామానికి సురక్షిత మంచినీరు పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని గ్రామస్తులు కె.బాలరాజు కోరారు. సీతానగరం మండలం మరిపివలస గ్రామానికి చెందిన జి.చంద్రశేఖర్ 2020 సం లో సి సి రోడ్ నిర్మాణ పనులకు సంబంధించిన బకాయిలు మంజూరు చేయాలని కోరారు. పాచిపెంట మండలం గరిసిగుడ్డి గ్రామ పంచాయతీ తాడివలస గ్రామానికి 3కి.మీ బి.టి రోడ్, చీమిడివలస రెండు వీధులకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎం.రామస్వామి దరఖాస్తు అందజేశారు. గరుగుబిల్లి గ్రామంలో ఆశా వర్కర్ పోస్ట్ సెలక్షన్ లో జరిగిన అవినీతి, అర్హత లేని అభ్యర్థి నియామకంపై తగు విచారణ జరపాలని గరుగుబిల్లికి చెందిన వి.నారాయణరావు ఫిర్యాదు చేశారు.

### రెవిన్యూ సమస్యలు

తమ పూర్వీకుల నుండి సాగులో ఉన్న భూమిని (సర్వే నం. 18, వైశాల్యం 0.71 సెంట్లు) వేరొకరు ఆక్రమించుకున్నారని, ఆ భూమిని తిరిగి తమకు ఇప్పించాలని కోరుతూ కురుపాం మండలం మాడలంగి నుండి తిడ్డి కుబేరరావు దరఖాస్తు చేశారు. తమకు చెందిన పట్టా భూమిని (సర్వే నం. 33/27, 75 సెంట్లు) వేరే వ్యక్తులు ఆక్రమించి ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని జియ్యమ్మవలస మండలం గవర్నపేట నుంచి మదు కిరియన్న ఫిర్యాదు చేశారు. తన భర్త (జోగయ్య) చనిపోవడంతో, ఇద్దరు పిల్లల పోషణ భారమైందని, సాగులో ఉన్న 'డి పట్టా' భూమిని (సర్వే నం. 97-2, 0.55 సెంట్లు) తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ పాచిపెంట మండలం పెనులవలస నుంచి చెల్లూరు భాగ్యవతి దరఖాస్తు చేశారు. తోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల పరిహారం కింద గతంలో కేటాయించిన ప్లాట్ల స్థలంలో (ప్లాట్ నెం.138, 139, 124) వేరొకరు ఆక్రమణలు చేస్తున్నారని, తమకు కేటాయించిన ప్లాట్లను చూపించి స్వాధీనం చేయాలని పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి వెలమల సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## టీడీపీ మాజీ వార్డు మెంబర్ వైసీపీలో చేరిక



**కొయ్యూరు , మార్చి 23 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని గదబపాలెం పంచాయితీ మల్లవరం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ వార్డు మెంబర్ తాలాబు బాలరాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు ఆధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే సమక్షంలో పాడేరు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితుడై బాలరాజు పార్టీకి చేరినట్లు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాడి సత్యనారాయణ, గ్రీవెన్స్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గోవర్ధనగిరి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ముసిలి నాయుడు, మండల కార్యదర్శి పెట్లా గాంధీ, మండల నాయకుడు ఉల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లాకు రాక

**పార్వతీపురం , మార్చి 23 (మనసులో మాట) :** రాష్ట్ర ఎస్.సి కమిషన్ సభ్యులు రావాడ సీతారామ్ బుధవారం జిల్లాకు రానున్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 25వ తేదీ ఉదయం 10.30 గం.లకు పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంకు చేరుకుంటారు. 11.30 గం.ల నుంచి మధ్యాహ్నం 1.00 గం.వరకు చింతలబెలగాం, తుమ్మలవలస గ్రామాల్లోని భూసర్వే నెంబర్లను పరిశీలిస్తారు. అనంతరం జియ్యమ్మవలస తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని ఫిర్యాదుదారులు, అధికారులతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 2.30గం.ల నుంచి సాయంత్రం 5.00 గం.ల వరకు పలు ఎస్సీ కాలనీలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శిస్తారని ఆ ప్రకటనలో వివరించారు.

## ప్రజా ఫిర్యాదులు పరిష్కరించుటలో జాప్యం ఉండరాదు

- జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్
- ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో 55 వినతులు



**శ్రీకాకుళం , మార్చి 23 (మనసులో మాట) :** పబ్లిక్ గ్రీవెన్స్‌లో స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పట్ల ఎటువంటి జాప్యం లేకుండా, నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన విచారణ జరిపి, అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ గారు మొత్తం 55 మంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని సమగ్రంగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. స్వీకరించిన అర్జీలు మరియు వివరాలను జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి,చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు. ఈ క్రమంలో ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే,ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత కాలంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు 55 కాగా, వాటిలో కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి వివాదాలు, సివిల్ , సైబర్ , ఇతర అంశాలకు సంబంధించినవి ఉన్నాయి.



## బూరుగుపాలెం హై స్కూల్‌లో వాలీబాల్ కోర్ట్ శంకుస్థాపన

### విద్యార్థుల్లో క్రీడా ఉత్సాహానికి కొత్త దిశ



**మాకవరపాలెం , మార్చి 23 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం బూరుగుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్రీడా అభివృద్ధికి కీలక అడుగు పడింది. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో వాలీబాల్ కోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు సుమారు రూ.3 లక్షల నిధులు మంజూరు కావడంతో, పాఠశాల ప్రాంగణంలో ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. హై స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పోలిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రీడా సదుపాయాలు అం దించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసం సాధ్యమ వుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ లగుడురత్నం, పి.ఈ.టి టీచర్ సిహెచ్ రాజబాబు, ఉపాధ్యాయు లు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంచడంలో ఈ వాలీబాల్ కోర్ట్ కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాలలో క్రీడా మౌలిక వసతులు మెరుగుపడటంతో వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించే అవకాశాలు విస్తరిస్తాయని పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపనతో బూరుగుపాలెం హై స్కూల్‌లో క్రీడా రంగానికి కొత్త ఊపిరి లభించినట్లైంది.

## శానిటరీ ఇన్స్పెక్టర్‌గా నల్లపిల్లి శరత్ ని విధుల్లోకి తీసుకోవాలి

**శ్రీకాకుళం , మార్చి 23 (మనసులో మాట) :** శ్రీకాకుళం నగర పాలక సంస్థలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా నల్లపిల్లి శరత్ ని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు వారంరోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం, అధికారుల్లో చలనం లేదని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.బలరాం ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లాపరిషత్ వరకు మున్సిపల్ కార్మికుల తో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా శరత్ కుమార్ చాలా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నాడని, గతనెల ఫిబ్రవరి 27 నుండి అకారణంగా విధుల నుండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. సమస్యను పరిష్కరించమంటే తాత్సారం చేస్తూ జటిలం చేస్తున్నారని విమర్శించారు. నగర పరిధికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పలు దఫాలుగా నిరసన చేస్తే వందమంది కార్మికులను





ఏజెన్సీ ద్వారా వేసేందుకు ఆర్డర్స్ ఇచ్చారని, కానీ సదరు ఏజెన్సీ కార్మికుల నుండి అక్రమంగా లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. రిటైరైన, 60 సంవత్సరాల, పేరుతో తొలగించిన కుటుంబాల పిల్లలకు, బదిలీ వర్కర్లకి, కోవిడ్ సమయంలో సేవలందించిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్మికులపై పనిభారం తగ్గించి, పని భద్రత కల్పించాలన్నారు. అక్రమంగా తొలగించిన శరత్ కుమార్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. నిరసన అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ డి.పృధ్విరాజ్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, మున్సిపల్ నగర అధ్యక్షులు ఎ.గణేష్, కె.సంతు, రాంబాబు, పురుషోత్తం, ఎ.శంకర్ గణేష్, డి.చిట్టి, ఆర్.యుగంధర్, ఎ.శంకర్, డి.గణేష్, ఎ.రాము, ఎ.జనా, ఎం.రాఘవ, ఎ.సంతు, బి.సరోజ, జె.మాధవి, ఎ.సీతమ్మ, డి.గంగా, పి.మల్లమ్మ, ఎన్.పార్వతి, డి.లక్ష్మీ, ఆర్.ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ ఆశయాలును సాదిద్దాం



**ఎస్.రాయవరం , మార్చి 23 (మనసులో మాట) :** స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరులు భగత్ సింగ్ తొంబై ఐదవ వర్ధంతి సందర్భంగా ఎస్. రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం గ్రామంలో సోమవారం ఆయన చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం. అప్పలరాజు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం. అప్పలరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారు తో పోరాడిన కారణంగా విప్లవ వీరులు భగత్ సింగ్, రాజగుర్, సుఖదేవ్ లను ఇరవై మూడు సంవత్సరాల నూనూగు మీసాల వయసు లో బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తతీసారన్నారు. భగత్ సింగ్, రాజగుర్, సుఖదేవ్ లు విప్లవ వీరులుగా భారత దేశానికి స్వాతంత్ర్యం కావాలని, సమసమాజం రావాలని, అందరికి తిండి, బట్ట, గూడు కావాలని పోరాడిన యోదులని వారు నేటి తరానికి ఎంతో ఆదర్శం, స్ఫూర్తి అన్నారు. వారి ఆశయాలు సాదించడానికి యువకులందరూ ముందుకు రావాలని, ఈ రాష్ట్రం లో గంజాయి, డ్రగ్స్ ను నిర్మూలన చేయడానికి యులకులు పోరాడాలని అప్పుడే భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లకు మనం నివాళులు అర్పించినవారం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. బాబూరావు,సిహెచ్ రమణ, పి. సాయి, ఎస్. భాస్కర్,పవన్,సిహెచ్ అప్పలరాజు,నారాయణ, నరేంద్ర, హారీష్, జగన్,లక్ష్మి, యువ తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ భూముల్లో తవ్వేకొద్ది అక్రమాలు



**శృంగవరపుకోట , మార్చి 23 (మనసులో మాట) :** జిందాల్ కంపెనీ మరియు ప్రభుత్వ కుమ్మక్కు రాజకీయాలతో దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న నిర్వాసిత రైతుల గొంతులో నేడు ఆశ చిగురించింది.. ఈనెల 30వ తేదీన జాతీయ నాకమిషన్ పర్యటన ఖరారు కావడం పట్ల స్థానిక గిరిజన దళిత రైతులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్వతిపురం ఇన్చార్జ్ ఆదాడ మోహన్రావు మాట్లాడుతూ జిందాల్కు రైతులు ఇచ్చిన భూమి విలువ 4000కోట్లు అని.. అందులో యాజమాన్యం పెట్టుబడి 520 కోట్లు పెట్టి 45000 ఉద్యోగాలు ఇస్తామని కంపెనీ యాజమాన్యం చెబుతుందని ఇది నమ్మదగిన విషయం కాదని చెప్పారు... జిందాల్ భూమిని కోసం పోరాడుతున్న రైతుల్లో బినామీలు ఉన్నారని యాజమాన్యం చెబుతుందని.... నిజంగా బినామీలు ఉంటే ఆ బినామీలు అకౌంట్లో డబ్బులు వేయడానికి కారణమైన ఎతీశీ, వీతీశీ, =నశీ లను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలిపారు బాధిత రైతులు దొరలపాలెం



రాములమ్మ మామిడి అప్పలకొండ మాట్లాడుతూ జిందాల్ భూములను కొని ఎవరూ మోసపోవద్దని జిందాల్ యాజమాన్యం మా పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని, మాకు పూర్తి నష్టపరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాట్లాడుతూ జిందాల్ వ్యవహారం ప్రస్తుతం కోర్టులో ఉందని ఈ భూములపై హక్కులు ఇంకా తేలలేదని అయినప్పటికీ జిందాల్ యాజమాన్యం ఈ భూములను విక్రయించడానికి ప్రయత్నశీ చేస్తుందని ఈ మోసపూరిత ప్రకటనలు నమ్మి ఎవరు కూడా భూములు కొని నష్టపోవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్ద కందేపల్లి సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ దంతలూరి రామచంద్రరాజు మరియు గిరిజన దళిత రైతులు పాల్గొన్నారు

## షహీద్ దివస్ సందర్భంగా శ్రమదానం



**శ్రీకాకుళం , మార్చి 23 (మనసులో మాట) :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ మేరా భారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షహీద్ దివాస్ కార్యక్రమం జరిగింది. ముందుగా శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ యాళ్ళ పోలినాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన యువ విప్లవకారులైన షహీద్ భగత్ సింగ్, షహీద్ శివరామ్ రాజ్‌గురు మరియు షహీద్ సుఖ్‌దేవ్ థాపర్‌ల ధైర్యసాహసాలను, త్యాగాలను భారతదేశం స్మరించుకుంటుంది. షహీద్ దివస్ కేవలం ఒక స్మరణ మాత్రమే కాదు, దేశ నిర్మాణ బాధ్యత ఇప్పుడు మనలో ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేసే ఒక శక్తివంతమైన జ్ఞాపిక అని అన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వాల్ మాట్లాడుతూ ఈ స్ఫూర్తితో, మై భారత్ "మేరా భారత్ మేరీ జిమ్మేదారీ" అనే ఇతివృత్తంతో షహీద్ దివస్ సమర్పిస్తోంది. దేశ



భవిష్యత్తును తీర్చిదిద్దడంలో చైతన్యవంతమైన కార్యాచరణ, పౌర బాధ్యత మరియు క్రియాశీల భాగస్వామ్యం ద్వారా త్యాగ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లమని నేటి యువతను ప్రోత్సహిస్తోంది అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస పాత్రో మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం, యువతను భారతదేశ స్వాతంత్ర్య పోరాటంపై ఆలోచింపజేయడం, వారి ఆలోచనలను వ్యక్తపరచడం, మరియు ఐక్య, బాధ్యతాయుత, ప్రగతిశీల భారతదేశం పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించేలా ప్రేరేపించడం అని అన్నారు . తదనంతరం ప్రభుత్వం డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జంక్షన్ వరకు పాదయాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు సిహెచ్ రామ్మూర్తి హిస్టరీ అధ్యాపకురాలు బెందాళం వరలక్ష్మి మేరా యువ భారత్ గణాంకాధికారి మరియు కార్యక్రమ సహాయకులు డి.శ్రీనివాసరావు మై భారత్ వాలంటీర్ అరుగుల దిలీప్ కుమార్ యువతీ యువకులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్



**కొయ్యూరు , మార్చి 23 (మనసులో మాట) :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ లక్ష్యంగా 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌లు అందిస్తున్నామని కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ స్నేహలత రెడ్డి తెలిపారు. సోమవారం పీహెచ్‌సీ పరిధిలో హెచ్‌వీ భూలోక, ఏఎన్ఎంలతో కలిసి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నేడు 11 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌లు వేయగా, ఇప్పటివరకు మొత్తం 18 మందికి టీకాలు అందించినట్లు వెల్లడించారు. 14 ఏళ్లలోపు బాలికల తల్లిదండ్రులు ముందుకు వచ్చి ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సహకరించాలని వైద్యాధికారిణి కోరారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందస్తుగా నివారించేందుకు హెచ్‌పీవీ టీకాలు కీలకమని ఆమె సూచించారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాలు

### - టీబీ వ్యాధిని ఓడించండి దేశాన్ని కాపాడండి



**అనకావల్లి రూరల్ , మార్చి 23 (మనసులో మాట) :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాలలో భాగంగా తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో బ్యానర్లు, ప్లే కార్డులు పట్టుకొని అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది..క్షయ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం,త్వరగా పరీక్షలు చేయించుకోవాలని ప్రోత్సహించడం,పూర్తిగా మందులు తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేయడం వంటి కార్యక్రమాలు ద్వారా ప్రజలలో అవగాహన పెంచి చైతన్యం తీసుకువస్తేక్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి శారద, బి మంగమ్మ, ఎం మరియమ్మ, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఎం పెంటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొమ్మిశెట్టి వెంకట్ రెడ్డి జయంతి ఉత్సవాలు



**పార్వతీపురం , మార్చి 23 (మనసులో మాట) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రముఖ బిసి నాయకులు దొమ్మిశెట్టి వెంకట్ రెడ్డి జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ బిసి సామాజిక వర్గాల నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా దొమ్మిశెట్టి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బిసి నాయకులు, శెట్టిబలిజ సంఘం ప్రతినిధి చోడి గణపతి రావు, వెలమ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, మరియు నాగవంశం నాయకులు హనుమంతు శంకర్ రావులు మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న,డిబిసి డబ్ల్యు & ఇఓ ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిసి వర్గాల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పాపంపేటలో భూసరిహద్దుల పునర్నిర్ణయం ( రీసర్వే)



**రోలుగుంట , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొంతలం పంచాయతీ పరిధిలోని పాపంపేట గ్రామంలో ప్రభుత్వ రీ-సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో రైతుల భూముల సరిహద్దులను పునర్నిర్ధారించేందుకు అధికారులు ఆధునిక సాంకేతిక పరికరాలతో స్థల పరిశీలనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగమ్మ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు ప్రత్యక్షంగా పొలాల్లోకి వెళ్లి భూములను కొలుస్తూ సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు తీసుకుంటుండడంతో ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోంది. పాత రికార్డుల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దడం, భూ వివాదాలను తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ రీ-సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా భూముల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, స్థానికంగా కూడా భూ యజమానులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గంజి రామస్వామి సర్వేయర్ ఎస్.కె అమనుల్లా మరియు సర్వే సిబ్బంది వీఆర్ఏ నూకరత్నం పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో వేసిన ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అనకాపల్లి పట్టణ పోలీసులకు మహిళా రైతు ఫిర్యాదు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై శ్రీనివాస్



**అనకాపల్లి రూరల్ , మార్చి 23 (మనసులో మాట) :** వ్యవసాయ భూమిలో రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్ పోల్స్ ను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళా రైతు ఏ లక్ష్మి చైతన్య ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆమె మాట్లాడుతూ ఏటి అవతల ఖండం జీవం వార్డ్, సర్వే నంబర్ 38/1 లో రెండు ఎకరముల 25 సెంట్లు వ్యవసాయ భూమి ఉందన్నారు. తాతల తండ్రులు నాటి నుండి వారసత్వంగా సంక్రమిస్తున్న ఈ భూమిలో వ్యవసాయం మరియు పశువుల పెంపకంతో జీవనం సాగిస్తున్నానని ఆమె వివరించారు. గత కొన్ని సంవత్సరములుగా పండలు సంచారముతో పంటలకు నష్టము,ఇబ్బంది కలుగుతుందన్నారు. అలాగే రాత్రి సమయాలలో మద్యం సేవించేవారు భూమిలో చొరబడి మద్యం సేవించడమే కాక సీసాలు పగులు కొడుతున్నారు. దీంతో చేసేది లేక ఫెన్సింగ్ వేసుకొని రక్షించుకుందామని పనులు ప్రారంభం చాసన్నారు. పడమట భాగంలో హద్దుగా వేసుకుంటున్న సిమెంట్ స్తంభాలను పల్లి తాతబాబు, పల్లి నాయుడు, పీలా రమేష్, గున్నబత్తుల త్రినాధ్, ముఖ్యంగా పీలా రమేష్ అనుచరులు మాపై దౌర్జన్యంకు, గొడవలకు దిగారని, హెచ్చరికలు జారీ చేశారని, ఆ విధంగానే సిమెంట్ స్తంభాలు ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. వారి నుండి రక్షణ కల్పించి న్యాయం చేయవలసిందిగా పోలీసులను అభ్యర్థించినట్లు మహిళా రైతు లక్ష్మీ చైతన్య తెలిపారు. అనంతరం ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై శ్రీనివాసరావు స్పందించి ధ్వంసం చేసిన సిమెంట్ స్తంభాలు ఉన్న స్థలాన్ని పరిశీలించి, సమీపంలో ఉన్నవారి నుండి వివరాలు సేకరించారు.

## గుంతలు పడిన తారురోడ్డు

- బొంతువలస నుండి బోడి దేవుళ్ళ ఘాట్ వరకు?





**గూడెం/ సీలేరు , మార్చి 23 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం పెదవలస పంచాయతీ బొంతువలస గ్రామం నుండి బోడేశ్వర ఆలయం వరకు రెండు కిలోమీటర్ల దూరం రొడ్డు మొత్తం శిధిలావస్థలో చేరుకున్న నేటికీ ఏ అధికార్లు కూడా ఈ రోడ్డు కోసం శ్రాద్ధ చూపించక పోవడం వల్ల అనేక సార్లు ప్రాణ నష్టాలు జరిగాయి కానీ ఈరోజు వరకు ప్రభుత్వ అధికారులు గానీ రాజకీయనాయకులు గాని నోరు మెదపకపోవడం బాధాకరం ఏదైనా జరగరానిది జరిగితే మాత్రం ఖచ్చితంగా ఈ అధికారి మీద ఆ అధికారి మీద ప్రభుత్వం మీద ఏడ్పులు ఇటు వంటి పరిస్థితుల్లో ఉన్నత అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఈ మార్గంలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రోడ్డు మార్గం లో చాలా మంది మండల అధికారులు జిల్లా అధికారులు ప్రయాణం చేస్తు న్నారు కానీ ఎవరికీ ఈ రోడ్డు కోసం శ్రాద్ధ చూపించక పోవడం వింత విడ్డూరంగా ఉంది. ఈ మార్గం ద్వారా కొయ్యూరు మండల కేంద్రము లో దగ్గర బూదరాళ్ళు పంచాయతీ, తూర్పు గోదావరి జిల్లాలోని వారు కూడా ఈ రోడ్డు మార్గం లో ప్రయాణం చేస్తారు. కానీ రోడ్డు మాత్రం ఎక్కడ చూసినా గుంతలు ఏర్పడి నేటికి సుమారు మూడు సంవత్సరాల అవుతుంది కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని బొంతువలస,బూదరాళ్ళు,మర్రివాడ తదితర గ్రామాలకు చెందిన వారు కోరుతున్నారు.

## నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రీ సాయికృష్ణ



**మునగపాక , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సోమవారం శంకుస్థాపన చేస్తున్న స్టీల్ ప్లాంట్ కు వస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను విశాఖ ఎయిర్పోర్టులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వా హక కార్యదర్శి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సమస్యలు పరిష్కార దిశగా ఆదికారులు పనిచేయాలి : జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**రంపచోడవరం , మార్చి 23 (మనసులో మాట) :** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ , గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఎపిఓ జనరల్ డీఎన్వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్ నిర్వహించారు. ఈ సందర్భంగ పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం సుమారు 90 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి మండలం పీ.ఎం. కోట పంచాయతీలోని గంగా దేవి బంధ కాలువ నుండి కుదూరు మెయిన్ రోడ్డు వరకు మూడు కిలోమీటర్లకు బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని, ఇవంపల్లి గ్రామంలోని విద్యార్థుల కు పక్క స్కూల్ భవనం ఏర్పాటు చేయాలని రేవుల జానకి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీ పట్నం మండలం వెలగపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులు పూర్తిచేయాలని, కమ్యూనిటీ భవన పనులు పూర్తిచేయాలని, సచివాలయం భవన పనులు పూర్తిచేయాలని, గజ్జలమ్మ గుడిగండి దగ్గర రోడ్డుపై ఉన్న బండరాళ్లను తొలగించాలని కోండ్ల రామకృష్ణారెడ్డి, ఏల్లేటి కృష్ణమోహన్, కోసు లచ్చన్న దొర, పండ పోతురాజు దరఖాస్తు సమర్పించారు. గుర్తేడు మండలం బొడ్డగండి గ్రామంలోని పంచాయితీ భవనం ఏర్పాటు చేయాలని,12 గ్రామాలకు సంబంధించిన బాల బాలికలు చదువుకొనుటకు గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని సరం కోట అబ్బాయి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గ్రామంలోని 516ఇ రోడ్లో ఇల్లు కోల్పోయినందుకు నష్టపరిహారం చెల్లించాలని పున్నపు వెంకటేశ్వరరావు దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రక్షేమ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,డిఎం అండ్ హెచ్ఓ పి.సరిత,ఏజెన్సీ, డిఆర్డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం,ఏడిఏ సావిత్రి,పిఏఓ.ఎల్. రాంబాబు,తహసిల్దార్ పి.బాలాజీ,ఎంపీడీవో ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.వి.రమణ, రవికుమార్, డిఆర్డిఏ పిడి డి.కమలాకర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, మల్లికార్జునరావు,సుబ్బారావు, భవాని, చైతన్య, వైద్యాధికారీ స్పందన, డివిజనల్ సివిల్ సప్లై అధికారి విజయ భాస్కర్,డి.ఎల్. పి. ఓ. రామకృష్ణ, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు,డిప్యూటీ తహసిల్దార్లు రవీంద్రబాబు, స్వామి,సునీత, శ్రీధర్,జిసిసి డిఎం జయశ్రీ,డి ఆర్ డి ఏ పి డి దాసరి రత్నాకర్ రావు, సిడిపివోలు కె. ఉమా,చూచరిత,ప్రత్యక్ష లక్ష్మి, శాంతి,సబ్ రిజిస్టర్ ఉపేంద్ర, పీఎంయు అధికారులు చంద్రకళ, సూపర్డెంట్ బి.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.


## పొంగలిపాక నుంచి సిఎం ప్రోగ్రాంకి బయలుదేరిన కూటమి నేతలు



**వి మాడుగుల , మార్చి 23 (మనసులో మాట) :** మాడుగుల మండలం నుంచి సోమవారం పొంగలిపాక గ్రామం నుండి నక్కపల్లి మండలంలో స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ తదితర కేంద్ర రాష్ట్ర మంత్రులతో జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి మాడుగుల మండలం నుంచి పొంగలిపాక గ్రామం కింతలి వల్లపురం వమ్మలి కృష్ణాపురం తదితర గ్రామాల నుండి బస్సుతో వెళ్తున్న కూటమి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉండూరు దేముడు,, పొంగలిపాక సర్పంచ్ నాయన సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి సత్తిబాబు,, పాల సొసైటీ అధ్యక్షుడు నాయన జోగినాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు బంటు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ పల్లికల దేవుడు, గ్రామ పెద్ద ఎర్ర సత్యం,, చింతలి కొల్లాపురం వమలి కూటమి నాయకులందరూ పాల్గొనడం జరిగింది

## జీడీ రైతులు ఉరి తాళ్ళతో ఆందోళన

- మంచు తెగులు అకాల వర్షాలకు పంట నష్టం పోయిన జీడీ రైతులకు పరిహారం చెల్లించాలి



**వి.మాడుగుల , మార్చి 23 (మనసులో మాట) :** మంచు తెగులు అకాల వర్షాలకు నష్ట పోయిన జీడీ రైతులను ప్రభుత్వ ఆదుకోక పోతే ఉరి తాళ్ళే శరన్యమని దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీ లో గిరిజన రైతులు అర్ధ నగ్నంగా ఉరితాళ్ళు మెడకు వేసు కుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు వీరికి మద్దతు గా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్య దర్శి డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షు లు బిటి దొర పల్గొని మాట్లాడారు, ఈసం వత్సరం అకాల వర్షాలు వల్ల,మంచు తెగులుతో జీడీ తోట లు పూర్తిగా నాశనమ య్యాయని తెలిపారు సంవత్సరం కాలం జీడి పైనె అదార పడ్డ గిరిజ న రైతులు అప్పులు పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఎకారకు 30 వేలు చప్పున నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నక్కపల్లి పర్యటన సందర్భంగా జీడీ పంటలకు నష్ట పరిహారం పై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు జిల్లాలోని వరి తరువాత మెట్ట భూముల్లో ప్రదాన పంట జీడీ పంటగా ఉందని తెలిపారు అటువంటి పంటలను కూటమి ప్రభుత్వ గుర్తించక పోవడం దారుణ మన్నారు కోద్దిగోప్పో ఉన్న జీడీ పిక్కలకు మద్దతు ధర కేజీ 200 రూ/- ప్రకటించి ఆర్.ఎస్.కె ల ద్వారా కోను గోలు చేయాల అన్నారు గత 5 సంవత్సరం నుండి వాతావరణ మార్పులు ఉష్ణో గ్రతలు పొగ మంచు,తెగుళ్ల పిండి నల్లి.వంటి తదితరవిపత్తులు వల్ల పూత, పింజ దెబ్బతిని తీవ్ర నష్టాలకు గురయ్యారని పేర్కొన్నారు ఈసంవత్సరం కూడా పూత వచ్చినా కాపు నిలపడక పూర్తిగా అనేక మంది తోటలు దెబ్బతి న్నాయని.తోటలకు గొప్పులు దుక్కులు మందులు కొట్టటానికి ఎకరకు 40,000 రూ పెట్టు బడిపెట్టి నా కాపునిలబడక నష్ట పోయారని తెలిపారు జిల్లాలో 2024-25 సంవత్సరా నికి జీడి పంటల భీమాకు రైతులు వాటవేలాది మందిలక్షలాది రూ/ -భీమా కంపెనీలకు చెల్లించినా పంటనష్టాలు జరిగిన ఇంతవరకు పంటల భీమా చెల్లించలేదని భీమా కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించ పోవటంతో రైతులకు చెల్లించ లేదన్నారు అందువల్ల ఈసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వంతో వాతావరణ భీమాకంపెనీలు ఎగ్రిమెంట్ చేయలేదన్నారు భీమా ప్రీమియం మొత్తం రైతులు చెల్లించిన వారికే భీమాకంపెనీలు చేసుకు న్నవని తెలిపారు,పంటల భీమా వల్ల ప్రభుత్వం నుంచి రైతుల నుంచి భీమా ప్రీమియం చెల్లించిన డబ్బులుతో భీమా కంపెనీలు లాభ పడుతున్నవి తప్ప రైతులను ఆదు కోలేదన్నారు ఈ పరిస్థితిలో రైతులు ప్రతి సంవత్సరం నష్టాలు భరించలేక అనేక మంది జీడీ తోటలను పూర్తిగా తొలగించుకునె పరిస్థితి ఎర్పడుతుందని తెలిపారు జీడి పంటలు ఎస్సీ,ఎస్టి,చిన్న,సన్న కారు రైతులు ఎక్కువగా పండి స్తున్నారని తెలిపారు కనీసం కేజీ 200/-రూ ,,ఇస్తి తప్ప కిట్టుబాటు కదన్నారు అందువల్ల ప్రభుత్వం ఆర్ఎస్.కెల ద్వారా కేజీ 200రూ /కొనుగోలు చేయాలి.

## 'వేదిక మేళా' ప్రదర్శన

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 23 :** నగరంలోని 100 ఫీట్ల రింగ్ రోడ్డులో ఉన్న వేదిక ఫంక్షన్ హాల్ లో ఈ నెల 24వ తేదీ (మంగళవారం) భారీ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 'వేదిక మేళా' నిర్వహించునున్నట్లు నిర్వాహకులు గణపతినీడి నీరజ గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రదర్శనలో చేనేత వస్త్రాలు, సంప్రదాయ ఆభరణాలు, హోమ్ డెకర్, హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, నోరూరించే ఇంటి వంటకాలు అందుబాటులో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. విజయనగరం ప్రజలు ఈ మేళాకు విచ్చేసి తిలకించాలని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## నర్సీపట్నం అభివృద్ధి నిరోధకులపై దళిత, కూటమి నేతల కన్నెర్ర

- పట్టణ అభివృద్ధికి మోకాలడ్డుతున్న మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైఎస్సార్సీపీ నాయకులు



**నర్సీపట్నం , మార్చి 23 (మనసులో మాట) :** నర్సీపట్నం అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ తీరుపై దళిత సంఘాలు, కూటమి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణ ప్రగతిని అడ్డుకునేలా వ్యవహరిస్తున్న వారి వైఖరిని నిరసిస్తూ నర్సీపట్నం అబీద్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకుడు దాసు కూటమి నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత, కూటమి శ్రేణులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించేది లేదని నాయకులు హెచ్చరిం చారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి తన స్వహస్తాలతో రాసిచ్చిన తీర్మానం ప్రతులను చేతబూని వైఎస్సార్సీపీ నేతలకు, మాజీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసనకారులు హోరెత్తేలా నినాదాలు చేశారు. దళితులను కేవలం రాజకీయాల కోసం వాడు కుంటూ, పట్టణ అభివృద్ధికి మోకాలడ్డుతున్న వైఎస్సార్సీపీ నాయకుల తీరును ఈ సందర్భంగా దళిత నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాల మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుడ బండి ఆదిలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ గొలుసు నరసింహమూర్తి, నూకాంబికా ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీను, దనిమిరెడ్డి మధు, డబ్బీర్ శ్రీకాంత్, దళిత నాయకుడు దాసు తదితరులతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 23 :** ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం వెంకటరెడ్డి చేసిన అలుపెరగని పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజ సంఘం జిల్లా అధ్యక్షులు చోడి ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజ సేవనే పరమావధిగా జీవించిన వెంకటరెడ్డి జీవన ప్రస్థానం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారిణి జె. జ్యోతిశ్రీ, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ దుర్గారావు, తూర్పుకాపు సంఘం నాయకులు గంద్రేటి శ్రీను, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి 'శాప్ లీగ' టెన్నిస్ టోర్నమెంట్

- ముగింపు కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీలు, మేడల్స్ అందజేసిన జిల్లా కలక్టరు
- మెన్స్ టెన్నిస్ సింగల్స్ విజేత బి.మహేశ్వరరావు
- మెన్స్ టెన్నిస్ డబుల్స్ విజేతలు టి.రామారావు, ఎ.సుందర్శనరాజు
- టెన్నిస్ టోర్నమెంటులో అందరిని ఆకర్షించిన శాప్ లీగ్స్ మస్కట్
- క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వము ప్రోత్సహం
- జిల్లా కలక్టరు ఎం.రాం సుందరరెడ్డి



**విజయనగరం ,(మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 23 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (SAAP) మరియు విజయనగరం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో స్థానిక సర్ విజ్జీ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి "శాప్ లీగ" టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసాయి. మార్చి 22 మరియు 23 తేదీలలో నిర్వహించిన ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి సుమారు 40 మంది అత్యుత్తమ క్రీడాకా రులు పాల్గొని తమ ప్రతిభను చాటు కున్నారు. తుది పోరులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సోమవారం కలక్టరేటు ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర స్థాయి 'శాప్ లీగ' టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలలో జిల్లా కలక్టరు, జాయింటు కలక్టరు చేతులు మీదుగా ట్రోఫీలు, మరియు మెడల్స్ అందజేసి క్రీడాకారులను అభినందించారు. టెన్నిస్ క్రీడలలో ప్రతిభ చాటిన విజయనగరంనకు చెందిన బి.మహేశ్వరరావు మెన్స్ టెన్నిస్ సింగల్స్ విజేతగా నిలిచారు. విజయనగరంనకు చెందిన టి.రామారావు, ఎ.సుందర్శనరాజు మెన్స్ టెన్నిస్ డబుల్స్ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, ప్రతి మాసం శాప్ లీగ్స్ పేరిట క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టెన్నిస్ సింగల్స్ రనర్ గా జి.ప్రభజనరెడ్డి (నంద్యాల), మూడవ ప్లేస్ లో పి.రామకృష్ణరావు (కాకినాడ) వారు నిలిచారు. అలాగే మెన్స్ టెన్నిస్ డబుల్స్ రనర్స్ గా ఎం.వి.ఎల్.ఎన్.రాజు, కె.రమేష్ (విశాఖపట్నం), మూడవ ప్లేస్ లో ఎన్.రాము, ఆర్.రవి కుమార్ (మన్యం పార్వతీపురం) వారు నిలచారు. శాప్ క్రీడలకు సమన్వయంతో నిర్వహిణలో సహకరించిన సమాచార, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖాల అదికారులకు జిల్లా కలక్టరు ట్రోపిలు అందజేశారు. టెన్నిస్ టోర్న మెంటులో శాప్ లీగ్ మస్కట్ అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ దుర్గ మాంబ అమ్మవారిని దర్శించుకున్న గ్రామ నాయకులు



**పరవాడ , (మనసులో మాట) మార్చ్ 23 :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈ బోనంగి గ్రామపంచాయతీ పరిధిలోని బోద్దపువానిపాలెంలో వెలసిన శ్రీ దుర్గ మాంబ ఆలయం 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వేకువజామున నుండి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయానికి విచ్చేసి శ్రీ దుర్గ మాంబ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పరవాడ మండలం జనసేన అధ్యక్షులు ఈ బోనంగి గ్రామ సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ (కాసులు),తెలుగుదేశం పార్టీ నాయకులు చందక గోవిందరాజులు, దోమరోతి నాగేశ్వరరావు, విశాఖ జిల్లా ఐ ఎన్ టి యు సి నాయుకులు మంత్రి గిరిప్రసాద్, బోద్ధపు బాలాజీ నాయుడు, చందక మురళీకృష్ణ,మత్తుర్తి శ్రీనివాసరావు, దాముగోతి నరసింగరావు,యురోతి రమేష్ తదితరులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సహా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తుల సమక్షంలో ఘనంగా కొనసాగాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## విజయనగరంలో మంగళవారం లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్



**విజయనగరం టౌన్ , మార్చి 23 (మనసులో మాట) :** నగరంలోని 100 ఫీట్ల రింగ్ రోడ్డులో ఉన్న వేదిక ఫంక్షన్ హాల్ లో ఈ నెల 24వ తేదీ (మంగళవారం) భారీ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 'వేదిక మేళా' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గణపతినీడి నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో చేనేత వస్త్రాలు, సంప్రదాయ ఆభరణాలు, హోమ్ డెకర్, హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, నోరూరించే ఇంటి వంటకాలు అందుబాటులో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. విజయనగరం ప్రజలు ఈ మేళాకు విచ్చేసి తిలకించాలని..ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇచ్చే విజయనగరం మహిళా లోకం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్వయం సమృద్ధి కోసం పరితపించే సాటి మహిళల చేతుల మీదుగా ఉత్పత్తి అవుతున్న వివిధ ఉత్పత్తులను ఆదరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## 60 బస్సుల్లో తరలి వెళ్లిన ప్రజలు




**కోటవురట్ల , మార్చి 23 (మనసులో మాట) :** నక్కపల్లి మండలం చందనాడ గ్రామంలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన, బహిరంగ సభ కార్యక్రమానికి కోటవురట్ల మండలంలో 25 పంచా యతీల నుంచి 60 బస్సుల్లో ప్రజలు తరలి వెళ్లారు. కోట వురట్ల, జల్లూరు, రామచంద్రపురం వద్ద ఏర్పాటుచేసిన మూడు స్టాక్ పాయింట్ల వద్ద వారికి అధికారులు, టీడీపీ నాయకులు ఫుడ్ పాకెట్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. ప్రతి బస్సుకు ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించారు. వీరంతా అక్కడకు చేరుకు న్నారు శంకుస్థాపన బహిరంగ సభ అనంతరం తిరిగి బస్సుల్లో స్వగ్రామాలకు బయలుదేరినట్లు అధికారులు తెలిపారు. వచ్చేటప్పుడు కూడా వారికి ఫుడ్ పాకెట్స్ అందజేసినట్లు పేర్కొన్నారు. కార్య క్రమంలో ఎంపీడీ వో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నా యుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు జానకి శ్రీను పాల్గొన్నారు.

## జిల్లాలో మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించి మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**విజయనగరం టౌన్ , మార్చి 23 (మనసులో మాట) :** మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాలు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న రబీ సీజన్లో సుమారు 60 వేల ఎకరాలలో సాగు చేయగా పంట చేతికి వచ్చిన సమయంలో దళారులు ధర తగ్గిస్తూ తమ కష్టాన్ని దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులకు క్వింటాకు మూడువేల రెండు వందల రూపాయలు మద్దతు ధర ప్రకటించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.

## రోలుగుంటలో గాలికుంటు నివారణ చర్యలు వేగం



**రోలుగుంట , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల కేంద్రంలో గాలికుంటు మహమ్మారి నివారణ చర్యలు వేగవం తం అయ్యాయి. ఎనిమిదో విడత కార్యక్రమంలో భాగంగా భోగాపురం, రోలుగుంట మద్దు వారి కళ్లాల్లో ఈరోజు 58 పాడి పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డా. నూకేశ్వరరావు పర్యవేక్షించగా, సిబ్బంది రాజేశ్వరి, కృష్ణ పాల్గొన్నారు. రేపు (మంగళవారం) కొంతలం గ్రామంలో టీకా కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పాడి రైతులు నిర్లక్ష్యం చేయకుండా ఉదయాన్నే పశువులను కళ్లాల వద్దకు తీసుకువచ్చి టీకాలు వేయించు కోవాలని, గాలికుంటు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పశుసంవర్ధక శాఖ పిలుపునిచ్చింది.

## కృత్రిమ మేధస్సు..భాషా బోధనలో కొత్త విప్లవానికి నాంది : ఇఫ్లూ విసి ప్రొ.ఎన్. నాగరాజు

**విజయనగరం టౌన్ , మార్చి 23 (మనసులో మాట) :** కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో "ప్రస్తుత ధోరణులు మరియు కృత్రిమ మేధస్సు ఆవిర్భావంతో సాహిత్యం మరియు భాషా బోధనలో భవిష్యత్ అవకాశాలు" అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభమైంది. అనంతరం విశ్వవిద్యాలయ విద్యార్థులు గిరిజన నృత్యాలు, నాటికలు ప్రదర్శించి సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా ప్రారంభ ప్రసంగం చేస్తూ, ప్రస్తుత విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏ ఐ) ప్రాధాన్యాన్ని వివరించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాల సమన్వయం ద్వారా బోధన విధానాలు మరింత సమర్థవంతంగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ. ఎన్. నాగరాజు మాట్లాడుతూ, "కృత్రిమ మేధస్సు భాషా బోధనలో ఒక కొత్త విప్లవానికి నాంది" అని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా పరిస్థితులు, ఉపాధ్యాయుల పాత్ర, సాంకేతిక వినియోగం అవసరాన్ని ఉదాహరణలతో వివరించారు. అధ్యక్ష ప్రసంగం చేసిన విశ్వవిద్యాలయ






ఉపకులపతి (ఇన్‌చార్జ్) ప్రొ.తంత్రంవాహి శ్రీనివాసన్, జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలను వివరిస్తూ, బహుళశాఖాధ్యయనం, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సమన్వయం అవసరాన్ని ఉద్ఘాటించారు. "విక్సిత్ భారత్ 2047" లక్ష్య సాధనలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర కీలకమని, ముఖ్యంగా భాషా బోధనలో ఎ ఐ వినియోగం ద్వారా ప్రపంచ స్థాయి విద్య అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆంగ్ల విభాగాధిపతి (ఇన్‌చార్జ్) డా. బాలుమూరి వెంకటేశ్వర్లు సదస్సు సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా షిల్లాంగ్ ఇఫ్లూ క్యాంపస్‌కు చెందిన ప్రొఫెసర్ డా. కె. వెంకట్ రెడ్డి, హైదరాబాద్ ఇఫ్లూ ప్రొ. డా. జి. సువర్ణ లక్ష్మి, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ. ఆలపాటి రామనాగ హనుమాన్, హైదరాబాద్ ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి. రాజునాయక్, గీతం విశ్వవిద్యాలయంకు చెందిన డా. పెండ్యాల ఆశ, లెండి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ. తమ్మినేని హరి బాబు, వివిధ విభాగాధిపతులు, అతిథి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలగలగెడ్డ గ్రామస్థులకు న్యాయం చేయాలి : వైస్ ఎంపీపీ కొండలరావు

**పాడేరు రూరల్ , మార్చి 23 (మనసులో మాట) :** జలగలగెడ్డ గ్రామస్థులకు తక్షణం న్యాయం చేయాలని హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన దీక్ష శిబిరాన్ని సందర్శించి,గత 15 రోజులుగా గ్రామస్థు లు చేస్తున్న నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. చిన్నపిల్లలు, మహిళలతో కలిసి గ్రామస్థులు పోరాటం కొనసాగిస్తున్న తీరు హృదయ విదారకమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదిమ పీవీటీజీ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నామని చెప్పుకుంట న్నప్పటికీ, ప్రాథమిక సదుపాయాలు అందించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. జన్‌మన్ పథకం కింద మంజూరైన తారు రోడ్డును కొందరు అక్రమంగా కంచె వేసి



ఆక్రమించుకోవడం, నాటు సారా కాచడం వల్ల గ్రామస్థుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. గ్రామస్థులపై దాడులు జరిగినప్పటికీ ఇప్పటివరకు దోషులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన గిరిజనేతరులు గూడూరు కిషోర్, పండులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామస్థులకు న్యాయం చేయాలని, వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కిల్లో రాజన్, పాంగి దేముడు, నవీన్, భాస్కర్ రావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్కపల్లి తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు

**దేవరాపల్లి , (మనసులో మాట) మార్చ్ 23 :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని చందనాడలో ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంటు శంకుస్థాపన కార్యక్రమానికి దేవరావల్లి మండలంనుంచి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం



ఎంతో మంది రైతులు భూములు ఇచ్చారని, వారితో పాటు ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్ళిన వారిలో పార్టీ సీనియర్ నాయకుడు కర్రి నాయుడు, రెడ్డి శ్రీను, రెడ్డి బలరాం, కిల్లి గోవింద, అన్ని గ్రామాల తెదేపా పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ పెద్దలు, యువత, అధిక సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు.

## ఘనంగా జిల్లా స్థాయి భాషోత్సవ పోటీలు

**నక్కపల్లి,మార్చి 23 (మనసులో మాట) :** సోమవారం జిల్లా స్థాయి భాషోత్స వాల పోటీలను మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు కన్వీనర్ గా గొడిచర్ల హైస్కూల్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు , సత్య కుమార్ వ్యవహరించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారులు కే.నరేష్, రుత్తల నాగన్నదొర లు ఈ పోటీలను పర్యవేక్షించారు. యలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలనుండి వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పద్యపఠనం, స్టోరీ టెల్లింగ్ వంటి



పోటీలను తెలుగు,హిందీ,ఇంగ్లీష్ లలో నిర్వహించారు .ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలైన ముగ్గురువిజేతలు చొప్పున ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయనిర్ణేతలుగా హాజరయిన తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు,స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయుడు వై.వి.రమణ ఈపోటీలకు సంబంధించిన నియమనిబంధనలను తెలియ జేశారు. ఈ పోటీలను తెలుగు విభాగంలో ఎన్.వి.ఎస్.ఆచార్యులు,మాతా సత్యనారాయణ, ఆంగ్ల విభాగంలో వై.వి.రమణ, హిందీ విభాగంలో ఇతర మండలాల ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు హాజరయ్యారు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**గాజువాక , మార్చి 23 (మనసులో మాట) :** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు స్టీల్ మంత్రి శ్రీ కుమారస్వామి గారిని మరియు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ని స్టీల్ ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ లోని సిఎండి కాన్ఫరెన్స్ హాల్లో కలసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలపై స్టీల్ సిఐటి యు ఆధ్వర్యంలో నిర్వహించిన 5000 సంతకాల సేకరణ పతుల ను స్టీల్ మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేసిన నగదును స్థానిక స్టీల్ యాజ మాన్యం అనాలోచితంగా ఖర్చు చేయడం ద్వారా స్టీల్ పరిశ్రమ పూర్తిస్థాయి అభివృద్ధిని అందుకో లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 15 వేల టన్నులు రోజుకు ఉత్పత్తి జరిగితే మంచి రోజులు వస్తాయని చెప్పిన యాజమాన్యం నేడు 19 వేల టన్నులు ఉత్పత్తి జరుగుతున్న కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు చెల్లించలేని స్థితిలో ఉందని వారు వివరించారు.



నైపుణ్యం కలిగిన కాంట్రాక్ట్ కార్మికులను అర్థం తరంగా తొలగించడం ద్వారా ఉత్పత్తి పై తీవ్ర ప్రభావం చూపించిందని వారు అన్నారు. వారందరూ ఈ పరిశ్రమ ఇక్కడ రావడానికి కారకులైన నిర్వాసితులని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారు ఎక్కడ పని చేయని విధంగా ఆధార్ కార్డును బ్లాక్ చేసి వారి ఉపాధిని స్టీల్ యాజమాన్యం గండి కొట్టిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ కార్మికులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లిస్తామని యాజమాన్యం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనేక ఆర్థిక ఇబ్బందులు స్టీల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్నప్పటికీ ఉత్పత్తి లో కీలక పాత్ర పోషించామని వారు తెలియజేశారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడానికి అవసరమైన 6 వ కోకో ఒవన్ బ్యాటరీ నిర్మాణం, సెంటర్ ప్లాంట్ సామర్థ్యం పెంచడం, రోలింగ్ మిల్ నిర్మాణం జరగడం కోసం ప్రభుత్వం తక్షణం పదివేల కోట్లను మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ ఆర్థిక ప్యాకేజీ ఇవ్వడానికి ఆర్థిక శాఖ పెట్టిన నిబంధనలను పాటించామని ఆయన అన్నారు. మీరు చెప్పిన సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కలిసి పని చేయాలని ఆయన అభ్యర్థించారు. ఇకపై ప్రతినెల శ్రీనివాస వర్మ ఇక్కడకు విచ్చేసి పరిస్థితులను సమీక్షిస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ఉన్నతాధికారులు మరియు స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె అయోధ్య రామ్, పివి రమణమూర్తి, కె ఎస్ ఎన్ రావు, యు రామస్వామి, కొమ్ము ప్రసాద్, డొక్కా నర్సింగరావు, వి. ప్రసాద్ పాల్గొన్నారు.

## గురునాధరావు విగ్రహం ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### - వైఎస్సార్సీపీ మునగపాక మండలం కాపు సంఘం నాయకులు డిమాండ్

**మునగపాక , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా తగరంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, కాపు నాయకులు స్వర్గీయ గుడివాడ గురునాథ రావు విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన దారుణమైన, అమానుషమైన, పిరికిపందల చర్యని మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు అనకాపల్లి వంటి శాంతియుత ప్రాంతాల్లో జరగడం చాలా బాధాకరమని



అన్నారు.బాధితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసువారి డిమాండ్ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ సుందరపు తాతాజీ, ఆనందపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ మరియు వైఎస్ఆర్సిపీ సీనియర్ నాయకులు నరాలశెట్టి సూర్య నారాయణ, మునగపాక మండలం తూర్పు కాపు సంఘం అధ్యక్షులు బలిరెడ్డి సూరిప్పారావు,ప్రధాన కార్యదర్శి పల్లె అప్పలనాయుడు, నాగవరం పాలసంఘం అధ్యక్షులు గనిశెట్టి వెంకట్, ఎంపీటీసీ కర్రి మురళి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్

### - స్వాతంత్ర పోరాట యోధుడుకి ఘన నివాళులు

**అనకాపల్లి రూరల్ , మార్చి 23 (మనసులో మాట) :** స్వాతంత్ర సమర పోరాట యోధుడు భగత్ సింగ్ జీవిత చరిత్ర గుర్తుపెట్టుకోవాలని జై భీమ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రేబాక మధుబాబు, అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. విప్లవ వీరుడికీ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్న అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పెద హైస్కూల్ ఆవరణంలో భగత్ సింగ్ 95,వ వర్ధంతి సందర్భంగా



విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్ర విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశ అభిమానం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాము, తల్లాడ కిరణ్, అబ్దుల్ కలాం సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా లక్ష్మణరావు, సిపిఐ యూత్ కార్యదర్శి రాజు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి : జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్

**రంపచోడవరం , మార్చి 23 (మనసులో మాట) :** పోలవరం జిల్లాలోని రీ సర్వే అవ్వని భూములకు వేగవంతంగా రి సర్వే పనులు చేపట్టాలని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో జిల్లా సర్వే అధికారులతో, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే తో 12 మండలాలకు సంబంధించిన సర్వే అధికారులతో రీ సర్వే వేగవంతంగా పనులు పూర్తిచేసే విధంగా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని చింతూరు డివిజన్లో సెకండ్ ఫ్లేస్ లో 159 గ్రామాలకు 22 గ్రామాల లో రీసర్వే పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం డివిజన్లోని 209 గ్రామాలకు 13 గ్రామాలలో రీసర్వే పూర్తి చేయడం తెలిపారు. అదేవిధంగా మిగతా గ్రామాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారం రీ సర్వే చేయాలని ఆయన అన్నారు. చింతూరు డివిజన్లో ప్రైవేట్



నవీన్ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రీ సర్వే చేయడం జరుగుతుందని అదేవిధంగా రంపచోడవరం డివిజన్లోని డ్రోన్ డిస్టినేషన్ ప్రైవేట్ విజన్ ద్వారా రీసర్వే చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రీ సర్వే చేయు గ్రామాలలో ముందుగా రైతులను అవగాహన కల్పించి హద్దులు వేసేటప్పుడు ఎటువంటి వివాదాలు లేకుండా ఇరువురి వర్గాలను ఒప్పించి రీ సర్వే చేయాలని ఆయన అన్నారు. రీ సర్వే చేసే గ్రామాలలో ప్రతిరోజు సర్వే చేసే భూముల్లో ఉదయాన్నే సర్వే టీంలు రిపోర్ట్ చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలంలో ఎంతమంది విలేజర్వేర్లున్నది ఆరా తీశారు అదేవిధంగా విలేజ్ సర్వేయరులు రీసర్వేలో ప్రతిరోజు రీ సర్వే విధులలో విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఏప్రిల్ 15 నాటికి టార్గెట్ ప్రకారం కేటాయించిన గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని సర్వే టీం లో ఉన్నది ఆయన ఆరా తీశారు. ఒక్కొక్క మండలంలో సర్వే కి సంబంధించిన రోవర్లు ఉన్నది ఆయన ఆరా తీశారు. రీసర్వే పూర్తయిన గ్రామాల జాబితా ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆయన అన్నారు. విలేజ్ సర్వేర్ లకు మండల సర్వేర్లు రి సర్వే పై శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ఈశ్వర్ దొర, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ మిరియాల లక్ష్మణ్, తాసిల్దార్లు వి.బాలాజీ,సిహెచ్ శ్రీనివాసరావు,వేణుగోపాల్, అమ్మాజీ, సరస్వతి, ధర్మేంద్ర, కె. శ్రీనివాసరావు , కే సత్యనారాయణ, దొరకయ్య,అన్ని మండలాలకు సంబంధించిన మండల సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఎం కోడూరు అభయాంజనేయ స్వామి తీర్థానికి మాజీమంత్రి బూడి



**విమాడుగుల , మార్చి 23 (మనసులో మాట) :** మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామంలో శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం అతి వైభవంగా కళాసి యూనియన్ ఆధ్వర్యంలో కలిమి గోసమ్మ ఆల కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగింది, ఉదయం నుంచి పూజలు అభిషేకములు నిర్వహించారు అలాగే మధ్యాహ్న నుంచి అన్న సమారాధన భారీ ఎత్తున భక్తులకు జరుపబడినది . మధ్యాహ్నం నాలుగు గంటల నుండి తప్పుడు గుళ్ళ నేల వ్యాసములు పులి వేషాలు బాలసంచాలతో అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ అభయాం జనేయ స్వామి తీర్థానికి ముఖ్య అతిథిగా గౌరవ మాజీ మంత్రివర్యులు రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి అయినటువంటి బూడి ముత్యాల నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లవి సంజీవరావు జిల్లా కార్యదర్శి వైఎస్ఆర్సిపి కలిమి గోపాలు. కలసి యూనియన్ వారు, పోతన జగదీష్ పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు 'కూటమి' వంచన

- ఖాళీలు లక్షల్లో.. భర్తీ వేలల్లోనా?
- వైకాపా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడి శేఖర్ ధ్వజం



**చింతపల్లి , మార్చి 23 (మనసులో మాట) :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం నిలువునా వంచిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అల్లూరి సీత రామ రాజు జిల్లా అధ్యక్షుడు గబ్బాడి శేఖర్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన కేవలం యువతను తప్పుదోవ పట్టించడానికేనని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో సుమారు 1.72 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయంగా గణాంకాలు చెబుతుంటే, ప్రభుత్వం కేవలం 10,060 పోస్టుల భర్తీకి మాత్రమే క్యాలెండర్ జారీ చేసి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ అరకొర పోస్టులను కూడా వచ్చే అక్టోబరు వరకు నాలుగు విడతల్లో భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అటకెక్కించిందని శేఖర్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఏడాదికి 4 లక్షల చొప్పున ఉద్యోగాలిస్తామని నమ్మబలికిన నేతలు.. అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి నెలా రూ. 3000 చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి, గత 22 నెలల కాలంలో ఒక్క రూపాయి కూడా నిరుద్యోగి ఖాతాలో వేయకపోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్లు, ఎంఎస్ఎంఈ సెక్టార్లకు భారీ ప్రోత్సాహకాలు అంటూ సాగించిన ప్రచారమంతా నీటిమూటలుగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ గొప్పలు చెప్పిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో యువతను మోసగించడమే ధ్యేయంగా పెట్టుకుందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

## మాస్ కాపింగు ప్రోత్సహిస్తే ఇన్విజిలేటర్లు తొలగింపు

**చీడికాడ ,మార్చి 23 (మనసులో మాట) :** మాస్ కాపీయింగ్ ప్రోత్సహిస్తే ఇన్విజీ లెటర్లను పబ్లిక్ పరీక్షలు నుండి తొలగిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారాయుడు తెలిపారు మండల కేంద్రమైన చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు ఎటువంటి మాస్ కాపీ జరగకుండా ఉండేందుకు కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి2 బివి రమణ పాల్గొన్నారు

## నెల్లిచెరువులో నిర్మాణాల లెక్కలు తేల్చండి..!

- పక్కా భవనాల నిర్మాణాల ప్లాన్ అప్రూవల్ పరిశీలించాలి..!
- సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- పీజీఆరఎస్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**విజయనగరం, పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 23 :** జిల్లా కేంద్రం పార్వతీపురం నెల్లి చెరువులో నిర్మాణాల లెక్కలు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఓబిసి చైర్మన్లు సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, బోను శంకర్రావు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు డిఆరఓ కె. హేమలత కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న కోట్లాది రూపాయల విలువైన నెల్లిచెరువును పలువురు కబ్జా చేశారన్నారు. ఇటీవల తాము నెల్లిచెరువును పరిశీలించగా అందులో దాదాపు 20 పక్కా భవనాలు నిర్మితమై ఉన్నాయన్నారు. వాటి నిర్మాణానికి సంబంధిత అధికారులు ఇచ్చిన ప్లాన్ అప్రూవ్డ్ పత్రాలను పరిశీలించాలన్నారు. చెరువులో ప్లాన్ అప్రూవ్డ్ చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ప్లాన్ అప్రూవడ్ లేకుండా ఆయా పక్కా భవనాలు నెల్లి చెరువులో నిర్మితమైతే ఆయా అక్రమ కట్టడాలైన భవనాలు, వాటిని నిర్మించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి సమాచార హక్కు చట్టం ద్వారా కూడా సమాచారం అడుగుతున్నట్లు తెలిపారు. కొత్తవూరు సమస్యలు పరిష్కరించండి. పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, పెదమరికి పంచాయతీలో గల గిరిజన గ్రామాన్నివేదిస్తున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కొమరాడ మండలం డంగభద్ర గ్రామంలో తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర నిర్వహించారన్నారు. ఆ యాత్రలో గ్రామానికి చెందిన హిమరిక నూకమ్మ, మెలక రాధ, అడ్డాకుల అమల తదితర గ్రామస్తులు తమ గ్రామాన్ని వేధిస్తున్న పలు సమస్యలను వైఎస్ షర్మిల రెడ్డి వద్ద మొరపెట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో తమ పార్టీ అధినేత ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో దాదాపు 3 వీధులకి ఇంటింటికి కొళాయి లేదన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థుల కోసం గ్రామస్తులే శ్రమదానం చేసి పులిపాకను నిర్మించుకున్నారన్నారు. ఆపురిపాక లోనే ప్రస్తుతం కొంతమంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఆ గ్రామానికి చదువుకునేందుకు బొడ్డవలస, రేవటిగూడ, పెళ్లిగుడ్డి, తమ్మన్నదొరవలస తదితర ఆంధ్ర ఒడిస్సా గ్రామాలకు చెందిన పిల్లలు చదువుకునేందుకు వస్తున్నారన్నారు. పాఠశాల గదినిర్మానం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రహరీ నిర్మాణం లేకపోవడంతో పందులు కుక్కలు విద్యార్థులతో సహవాసం చేస్తున్నాయన్నారు. గ్రామస్తులు శ్రమదానం చేసి వెదురు కంపతో ఎలుగు ఏర్పాటు చేసుకున్నారన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఆ పాఠశాలను మోడల్ స్కూల్ గా మార్చాలని కోరారు. దీంతోపాటు గ్రామంలో వాటర్ ట్యాంక్ లేక గిరిజనులు తాగునీటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గ్రామంలో పలుచోట్ల రోడ్లు, మురుగు కాలువల నిర్మాణము లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నచోట మురుగు కాలువలు మురుగుతో పేరుకుపోయి దోమలు ఈగలకు ఆవాసాలుగా మారాయి అన్నారు. వాటి వలన తరచూ అనారోగ్యానికి గురవుతున్నట్లు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. గ్రామ స్మశానానికి రహదారి సదుపాయం లేక మృతదేహాలను తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే పలువురి ఇల్ల నిర్మాణాలు కూడా నిలిచిపోయినట్లు తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొత్తవూరు గిరిజన పెద్దలు హిమరిక సోధారం తదితరులు తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులతోపాటు డిఆరఓ ను కోరారు.

## ఆర్సెలర్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లపై బంగార్రాజు సమీక్ష

- శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే ప్రజానీకానికి ఎ టువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్న కర్రోతు బంగార్రాజు



**నెల్లిమర్ల , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఆర్సె లర్ మిట్టల్ ఆ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సోమవారం నక్కపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ ఆ నెల్లిమల్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రవాణా, భోజన ఏర్పాట్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి అన్ని అంశాలపై అధికారులతో సమన్వయం చేశారు. గత నాలుగు రోజులుగా మండలంలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అందిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు అన్ని విధాల సౌకర్యవంతమైన వాతావరణంలో కార్యక్రమం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. జరగబోయే కార్యక్రమం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి నాంది పలికేలా ఉండాలని ఆకాంక్షిస్తూ, దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, మరి కొంతమంది అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కిలుములు లో రైతన్న సేవలో



**పెదబయలు , మార్చి 23 (మనసులో మాట) :** మండలం లక్ష్మీపేట పంచాయితీ కీలుములు గ్రామములో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పెదబయలు మండల పిఎసిస్ ఛైర్మన్ నరంజి ప్రసాద్ రావు లక్ష్మీపేట పంచాయితీ టీ డి పి అధ్యక్షుడు మర్రిచేట్టు ఆపలనాయుడు వార్డు మెంబర్ కిముడు బొంజుబాబు వైస్ సర్పంచ్.రంభ. సచివాలయం అగ్రికల్చర్ రవిగోపాల్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని జిల్లా దివ్యాంగుల సంఘం డిమాండ్



**విజయనగరం టౌన్ , మార్చి 23 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని జిల్లా దివ్యాంగుల సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు నేడు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అనేక జిల్లాలలో నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ విజయనగరం జిల్లాలో నోటిఫికేషన్ జారీ చేయకపోవటాన్ని వారు ఆక్షేపించారు. వికలాంగుల కోసం కేటాయించిన జీవో నెంబర్ 77 ప్రకారం దివ్యాంగులకు వెంటనే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయరని వారి డిమాండ్ చేశారు. తక్షణమే విజయనగరం జిల్లా యంత్రాంగం స్పందించి దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, తల్లిదండ్రులపై ఎంత కాలం ఆధారపడి జీవనం సాగిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

- ఆర్టీసీ బస్టాండ్లు, హోటళ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలి
- ఒక్క టైఫాయిడ్ కేసు కూడా నమోదు కాకూడదు
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**పార్వతీపురం , (మనసులో మాట) ప్రతినిధి మార్చ్ 23 :** జిల్లాలోని ప్రజారోగ్యాన్ని కాపాడటంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో ఒక్క టైఫాయిడ్ కేసు కూడా నమోదు కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విధానాన్ని అవలంబించాలని సూచించారు. వీటి తయారీని పాఠశాల విద్యార్థులకు నేర్పించాలని, తద్వారా సామాజిక అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా మలేరియా కేసులు నమోదైతే, అక్కడ 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమం విఫలమైనట్లేనని కలెక్టర్ చెప్పారు. ప్రతి వారం నిర్వహిస్తున్న 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను సకాలంలో అందజేయాలని డిపిఓకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కార్యాలయంలో మరుగుదొడ్లు కూడా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. అలాగే ముస్తాబు' కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి జిల్లా యంత్రాంగం తరపున ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. డీఆర్డిఏ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్టాండ్లలోని మరుగుదొడ్లు, పరిసరాలు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అపరిశుభ్రత కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటల్ మరియు ఆహారం లభించే ప్రదేశాలు అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని, నిబంధనలు ఉల్లంఘించే హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పంచాయతీ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డీఆర్డిఏ, ఆర్.డబ్ల్యూ.ఎస్ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి : కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు , మార్చి 23 (మనసులో మాట) :** జిల్లాలోని అన్ని జన సముదాయలు, కూడలిలో రాబోయే తీవ్రమైన ఎండలు, ఉష్ణగాలుల దృష్ట్యా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సమ్మర్ ఆక్షన్ ప్లాన్ రూపొందించుకోని, చలివేంద్రాలు ఏర్పాటుకు ప్రతిష్టమైన చర్యల రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్ నుండి అల్లూరి పోలవరం జిల్లాల సంబంధించిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఐటీడీఏ, కలెక్టరేట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ప్రజలు, జనాలు ఎక్కువగా మసిలే ప్రదేశాలను, చలివేం ద్రాల ఏర్పాటు ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే సంతలు, ఆర్.టి.సి బస్టాప్‌లు, బస్సు షెల్టర్లు, పర్యాటక ప్రాంతాల్లో తక్షణమే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద, ఏం. జి. ఎన్.ఆర్.జి.ఎస్ పనులు చేసే కూలీలకు, పాఠశాల విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన నీడ మరియు రక్షణ చర్యలు చేపట్టాలి. తాగునీటి సరఫరా సంబంధించి గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించి, తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు, మేకలకు గ్రామ స్థాయిలో ప్రత్యేకంగా వాటర్ పాంట్స్ (నీటి కుంటలు) ఏర్పాటు చేయాలి. వ్యవసాయం, ఉద్యానవనం సాగునీటి ఎద్దడి రాకుండా చెక్ డ్యామ్‌ల ద్వారా పంట పొలాలకు నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. వైద్య సౌకర్యాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (పిహెచ్సి) వడదెబ్బ నివారణకు అవసరమైన ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు కూడా ఎండలు ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఎండల తీవ్రత ఉన్నప్పుడు అందుకు తగిన ఏర్పాటు చేసుకొని, మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన పోస్టర్ను ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అల్లూరి, పోలవరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రెండు జిల్లాల ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిపిఓ,డిఎంహెచ్ఓ, డిఈఓ, డిఎఫ్ఓస్, ఫైర్, ఈఈ ఎస్ఎంఐ, ఈఈ ఆర్డబ్ల్యూఎస్, డిడి గ్రౌండ్ వాటర్, పిడి ఐసిడిఎస్ ఇరిగేషన్, ఎడి సిరికల్చర్, ఏడి ఆర్టికల్చర్, అగ్రికల్చర్, డీఎం,ఆర్ఎం ఆర్టీసీ,ఎస్సీ ట్రాన్స్కోపిడి డిఆర్డిఏ డ్వామా తదితర శాఖలఅధికారులు పాల్గొన్నారు.

## మండలంలో గ్యాస్ కష్టాలు, బారులు తిరిన జనం

- అరకొర గ్యాస్ లు తెచ్చి ఊరట, పట్టించుకోని జీసీసీ అధికారులు



**చింతపల్లి , మార్చి 23 (మనసులో మాట) :** చింతపల్లి మండలంలో గ్యాస్ గోడౌన్ లో బారులు తీరి వున్నా జనం అరకొర గ్యాస్ లు తెచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టె వైనంకనిపిస్తుంది, గత వారం రోజుల నుండి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నారు, కానీ గ్యాస్ లు చాలిచాలని తెచ్చి కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు, అడిగితె స్టాక్ అయిపొయింది, రేపు రండి అని సమాధానం చెపుతున్నారు, దానితో అక్కడికి వచ్చి గ్యాస్ బుకింగ్ చేసుకున్నవారికి ఇచ్చి, ముందుగా గ్యాస్ బుక్ చేసుకున్నవారికి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, ఇది ఎక్కడి న్యాయం, ముందుగా బుక్ చేసుకుంటే వెళ్లిన వెంటనే ఇస్తారని ఆశతో చేసుకుంటే తప్పు, ఇది ఎక్కడి న్యాయం, తెలిసిన వారికీ ఒక న్యాయం, అమాయక గిరిజనులకు ఒక న్యాయం జరుగుతుంది. అమాయక గిరిజనులు బారులు తీరుతుంటే, తెలివైన వాళ్ళు అడ్డదారిలో వెళ్లి గ్యాస్ తీసుకుంటున్నారు.

## లెక్కల పరీక్ష బాగా రాయాలని మోదకొండమ్మ అమ్మవారిని..దర్శించుకుంటున్న విద్యార్థులు



**హుకుంపేట , మార్చి 23 (మనసులో మాట) :** మండలంలోని ప్రసిద్ధ మోదకొండమ్మ ఆలయానికి పదవ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో, ముఖ్యంగా లెక్కల పరీక్షను విజయవంతంగా రాయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

పరీక్షల్లో మంచి జ్ఞానం, స్పష్టమైన ఆలోచన, సరైన సమాధానాలు రాయగల సామర్థ్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు. పరీక్షల సమయంలో భయం, ఆందోళనలను దూరం చేసి మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరుకుంటూ విద్యార్థులు మొక్కులు పెట్టుతున్నారు. తల్లిదండ్రులు, గురువులు కూడా వారికి తోడుగా వచ్చి ఆశీర్వదిస్తూ ధైర్యం చెబుతున్నారు. ఆలయ ప్రాంగణం విద్యార్థులు, భక్తులతో కిక్కిరిసిపోయింది. దర్శనం అనంతరం విద్యార్థులు ప్రశాంతమైన మనస్సుతో పరీక్షా కేంద్రాలకు వెళ్లి లెక్కల పరీక్షను ఆత్మవిశ్వాసంతో రాస్తున్నారు. తమ శ్రమకు తగిన ఫలితాలు సాధించి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశిస్తున్నారు. విద్యార్థుల విజయానికి స్థానికులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## చోడమాంబిక పుట్టుక ఘనంగా జరిగింది




**అచ్యుతాపురం , మార్చి 23 (మనసులో మాట) :** అచ్యుతాపురం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రసిద్ధి చెందిన చోడపల్లి చోడమాంబిక పుట్టక జాతర ఈనెల 23న సోమవారం జరగనుంది. ఈ జాతరకు రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని ఆలయ నిర్వహకులు, గ్రామస్థులు అంచనా వేస్తున్నారు. జాతర సందర్భంగా సోమవారం తెల్లవారుజామున నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయం నుంచి మూడు కిలోమీటర్ల మేర రహదారిని విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు. ఈ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఉంటాయి. జాతర ప్రత్యేక ఆకర్షణగా నిలిచే బాణాసంచా వెలుగులు గంటల పాటు కొనసాగనున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. అర్ధరాత్రి తర్వాత అమ్మవారి మెరుపుల కోసం భక్తులు ఎంతగానో ఎదురుచూస్తూ మెరుపులు మెరిసిన తర్వాత మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా, ఆలయ పరిసర ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పుట్టక జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త కర్రి నాగేశ్వరరావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. భక్తుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపట్టినట్లు గ్రామస్తులు, ఆలయ ప్రతినిధులు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిగా భద్రత ఏర్పాట్లు చేశారు. హరిపాలెం నుండి కొండకర్ల మీదుగా మడుతూరికి ట్రాఫిక్ తరలించారు.

## పింఛన్ దార్ల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నెల్లిమర్ల , మార్చి 23 (మనసులో మాట) :** ప్రభుత్వ పింఛన్ దార్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 70 మందికి కంటి తనిఖీలు నిర్వహించారు. సోమవారం నెల్లిమర్లలో ప్రభుత్వ పింఛన్ దార్ల సంఘం భవనంలో నెల్లిమర్ల, గుర్ల పింఛన్ దార్ల సంఘం ఆధ్వర్యంలో విజయనగరం మ్యాక్షి విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరంలో వైద్యులు సంతోష్, నవీన్ 70మందికి పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు అందజేశారు. కొంత మందినిఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కళ్లాద్దాలు అవసరమైన వారికి అంద జేశారు. కార్య క్రమంలో ప్రభుత్వ పింఛన్ దార్లసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెల్ల చిన్నం నాయుడు, బొమ్మన ఈశ్వరరావు, పింఛన్ దార్లు, కంటిరోగులు పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నాయుడు నియామకం



**దేవరావల్లి , మార్చి 23 (మనసులో మాట) :** మండల తెలుగు యువత అధ్యక్షుడిగా మండలంలోని నాగయ్య పేట గ్రామానికి చెందిన చిటి మిరెడ్డి నాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, కార్య దర్శి డి. డి. నాయుడు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, పిఏసిఎస్ అధ్యక్షుడు పూడి సత్యారావు, మాజీ టీడీపీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్య నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. యువతకి అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. నాయుడు నియామకం పట్ల మండల తెలుగు యువత హర్షం వ్యక్తం చేశారు.

## అనకాపల్లిలో అబ్బురపర్చిన సాంస్కృతిక కళల సమ్మేళనం



**అనకావల్లి ప్రతినిధి , మార్చి 23 (మనసులో మాట) :** అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో సోమవారం నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కళల ప్రదర్శనలు అకట్టుకున్నాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సదరం నాగేశ్వరరావు, కర్రి బాబి, రాపేటి రామ కుమార్, బొడ్డపాటి రామ్ కుమార్, పల్లెల గణేష్,పీలా తాతునాయుడు, ఆడారి గోవింద్, రాయి మురళి, సంధిన సునీల్, పెతకంశెట్టి సుజాత, శ్రీకాంత్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గౌరీ అమృతవర్షిని సంస్థ కోలా టాలు, శివశ్రీ నృత్య కళానికేతన్ బృందం శాస్త్రీయ నృత్యాలు, శ్రీకాకుళం వారిచే అద్భుత శాస్త్రీయ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా “శ్రీనివాస కళ్యాణం”, శివపార్వతుల నృత్యాలు అబ్బురపరిచాయి. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో మైదానం కళకళలాడింది. జాతర నెల రోజుల పాటు ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం ఎల్లపు కుశాల్, (కోరుకొండ సైనిక్ స్కూల్ పరీక్షల్లో అత్యధిక మార్కులు), విల్లూరి శివచంద్ర శ్రీను వాస్, ఏపీసిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం), కోన నూకరాజు, కోన సత్యవతి (సేంద్రియ ఎరువులతో వ్యవసాయం), సిలపరిశెట్టి గౌరీ సౌజన్య (బెల్లం రుచులు ఆదర్శ మహిళ), దేవస్థాన చైర్మన్ పీలా నాగ శీను, పట్టణ సీఐ ప్రేమ్ కుమార్, ఆడారి మధు, ఆళ్ల రామచంద్ర రావు, కోరుబిల్లి రోజా, తాడి శాంతి కుమారి చేతుల మీదగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శీను, ఈవో వై. శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు తిమ్మపాత్రుని చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పితూరు పోస్ట్ మాష్టారు బాబుస్వామి కి సత్కారం



**అచ్యుతాపురం , మార్చి 23 (మనసులో మాట) :** దుప్పితూరు గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకరరావు,ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, దుప్పితూరు పోస్ట్ మాస్టర్ అయిన శ్రీ వసంత వాడ శ్రీనివాస విశ్వేశ్వరరావు, దంపతులను టబాబు స్వామి ఊ గ్రామం లో సన్మాన కార్యక్రమం జరిగింది, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి వర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ చేతులు మీదగా అవార్డు అందుకున్నారు,పోస్ట్ ఆఫీస్ సేవలు అందించడంలో రాష్ట్రంలోనే నాలుగో స్థానం దుప్పితూరు పోస్ట్ ఆఫీస్‌కి అవార్డు అందుకున్న సందర్భంగా ఈ రోజు గ్రామంలో రాష్ట్ర రోడ్లు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు దుప్పి తూరు గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు పిఎసిఎస్ అధ్యక్షులు దేశం శెట్టి వెంకటరమణ మాజీ సర్పంచ్ దేశం శెట్టి పైడియ్యనాయుడు, ఉప సర్పంచ్ దేశం శెట్టి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రగడ రాము తనయుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరావు,ప్రగడ రాజు, బద్ది తాతాజీ,ప్రగడ చిన నాగేశ్వరరావు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు ,దేశంశెట్టి కాసుబాబు, దేశంశెట్టి జగ్గారావు ,దేశంశెట్టి త్రినాథ్, ప్రగడ తాతబాబు,కూనిశెట్టి రమణ, మాడెం సూరి అప్పారావు, దేశం శెట్టి తాతీయ్యలు, దేశంశెట్టి కృష్ణవేణి, మారిశెట్టి వెంకట రమణ,దేశం శెట్టి అప్పల నాయుడు, గ్రామ ప్రజలు మహిళ లు భారీసంఖ్యలో పాల్గొన్ని అవార్డు గ్రహీత అనకాపల్లి డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు దంపతులును ఘనంగా సన్మానించారు.

## శృంగవరపుకోట ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కీలక నిర్ణయాలు : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట , మార్చి 23 (మనసులో మాట) :** శృంగవరపుకోట ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆస్పత్రి ప్రగతికి సంబంధించి పలు కీలక తీర్మానాలకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ముఖ్యంగా ఆస్పత్రి మెయిన్ రోడ్డు లోని సూర్యుడి ఆలయం నుండి ఆస్పత్రి వరకు పంచాయతీ రోడ్డును నిర్మించాలని, అలాగే ఆస్పత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, శానిటేష న్ మెరుగుదల, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ మరియు ఎలక్ట్రికల్ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమం మరియు భద్రతపై కూడా ఎమ్మెల్యే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాన్ని రూ. 11,500 నుండి రూ. 14,500కు పెంచుతూ తీర్మానం చేశారు. అలాగే ఆస్పత్రి ప్రాంగణం లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సెక్యూరిటీ గార్డుల సంఖ్యను పెంచాలని నిర్ణయి ంచారు. దీనిపై సంబంధిత సెక్యూరిటీ ఏజెన్సీతో మాట్లాడి తక్షణమే అదనపు సిబ్బందిని కేటాయించాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఆస్పత్రిని అన్ని సౌకర్యాలతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ గొర్రు పోటు సింహాచలం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు డోకుల చిన్న అచ్చం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వెంకన్న మరియు హాస్పిటల్ సిబ్బంది అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు ఘన నివాళి




**అచ్చుతాపురం , మార్చి 23 (మనసులో మాట) :** భగత్ సింగ్ 95 వర్ధంతి సందర్భంగా కొత్త మోసయ్య పేటలో గల భగత్ సింగ్ విగ్రహానికి జె వి వి నాయకులు బొడ్డేడ రామ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అచ్చుతాపురం బాయ్స్ హాస్టల్ లో చిత్రపటానికి పువ్వుల మాల వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కన్వీనర్ కూంద్రపు సోము నాయుడు ఐద్వా మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవులను బ్రిటిష్ వాళ్ళు ఉరి తీశారు దేశం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని పరదేశుల నుంచి సాధించుకున్న స్వతంత్రాన్ని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకి ఉపాధి అవకాశాలు కల్పించకపోగా డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా చలమనేవుతున్నాయి

వీటిని అదుపు చేయవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు దీంతో యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యా ఉపాధి కై పోరాడాలి సమ సమాజ స్థాపనకై కృషి చేయాలి డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు భగత్ సింగ్ స్ఫూర్తితో పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ మరిడిమాంబ యూత్ సభ్యులు శెట్టి చిన్నబాబు, కిల్లాడి చిన్న, పంచదారల వెంకన్న, ఎస్ రమణ, పి సత్యనారాయణ, ఉరిమి రామకృష్ణ, శివ, రామచంద్ర, స్వరూప్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## అడుగులు పుట్టులో పశు వైద్య శిబిరానికి విశేష స్పందన



**పెదబయలు , మార్చి 23 (మనసులో మాట) :** పెదబయలు మండలంలోని అడుగులపుట్టు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు వ్యాలీ ఏఎంసి చైర్మన్ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మి రైతులకు పశుపోషణపై అవగాహన పెంచడం అత్యంత అవసరమని అన్నారు. అలాగే పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయని, సమయానికి టీకాలు, సరైన పోషణ, వేసవి నిర్వహణపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పశు సంవర్ధక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ శిబిరంలో మొత్తం 126 పశువులకు ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ ఎఫ్ ఎం డి టీకాలు వేయగా, 80 గొర్రెలు మరియు మేకలకు డీవర్మింగ్ నిర్వహించారు.



అదేవిధంగా 40 పక్షులకు ఫౌల్‌పాక్స్ టీకాలు అందించారు. మల విశ్లేషణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే వేసవి కాలంలో పశువుల సంరక్షణ, కాలానుగుణ వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోండా. వరహాలమ్మ, మాజీ ఎం పి పి కొండయ్య , ఏఎంసి మెంబర్ భాస్కర్ రావు , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. కిషోర్ , డి ఏ హెచ్ ఓ డాక్టర్ కరుణాకర్ , ఏఎంసి సెక్రటరీ ఎస్. జగనన్న, సర్పంచ్ , పశు వైద్య సిబ్బంది ఏ హెచ్ ఎస్ లు 1962 టీమ్, సిఏడిడిఎల్ టీమ్ మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన అతిథులను మరియు పాల్గొన్న వారిని డిపార్ట్‌మెంట్ తరపున ఘనంగా సన్మానించారు. శిబిరం విజయవంతంగా నిర్వహించబడినందుకు గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## పూర్తిస్థాయిలో పార్టీ కమిటీలను నియమించాలి

### - అరకులోయ పార్లమెంట్ పరిశీలకులు సిహెచ్ వెంకటరమణ




**అరకులోయ ,మార్చి 23 (మనసులో మాట) :** అరకులోయ అసెంబ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ కమిటీ విభాగ ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అరకులోయ పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకటరమణ మరియు అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ పార్టీ కమిటీలు పూర్తి స్థాయిలో నియామకాలు జరిగేలా అందరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం అందించి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనసు దోచుకున్న కార్యకర్తలుగా మీరంతా స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రమంతటా కూటమి గెలుపొందిన అరకులోయ నియోజకవర్గంలో గతం కంటే ఈ ఎన్నికల్లో 36 వేల ఓట్ల భారీ స్థాయి మెజారిటీతో గెలిపించడం అంటే కార్యకర్తల కష్టం ఎంతుందనేది అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా అరకులోయ ప్రాంతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పూర్తిస్థాయి గుర్తింపు లభిస్తుందని వారుఅభిప్రాయం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎమ్మెల్యే గ దృష్టికితీసుకురావాలనితెలియజేశారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకులోయ మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,మాజీ మంత్రిపసుపులేటి బాలరాజు, పాడేరు నియోజకర్గ పార్టీ ఇంచార్జ్ సత్యారావు, అరకులోయ అసెంబ్లీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు రేగబోయిన స్వామి మరియు మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయితీ, గ్రామస్థాయి వివిధ హోదాల్లో కలిగి ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### - ఎస్ఎఫ్ఐ, సిఐటియు మహిళా సంఘం, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు



**చీడికాడ , మార్చి 23 (మనసులో మాట) :** స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం చీడికాడలో ఎస్ఎఫ్ఐ మహిళా సంఘం, నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేకంగా మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో మానవహారం నిర్వహించి, విద్యార్థులు, ప్రజలు నాయకులు డ్రగ్స్ వ్యతిరేకం గా ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవుల ప్రాణ త్యాగాలు తో స్వాతంత్రం సిద్ధించుకోవడం జరిగిందని వారి స్ఫూర్తితో దేశంలో పెరిగిపోతున్న డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల మాఫియాలను అరికట్టడం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. నేడు డ్రగ్స్ మాఫియాలు పేచ్చి మీరు పోయి విద్యార్థులను, యువతను బలి పశువులను చేసి తప్పుదోవ పట్టించి గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నారని అన్నారు. వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు.

అధికారంలో ఉన్న పార్టీల అండదండలు చూసుకుని మాఫియాలు రెచ్చిపోతున్నారని అన్నారు. అన్ని పార్టీల్లోని డ్రగ్స్, గంజాయి మాఫియాలతో సంబంధం ఉన్న వారిని బహిష్కరించాలని అన్నారు. అనంతరం చీడికాడ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో భగత్ సింగ్ , రాజగురు, సుఖ దేవ్ ల వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకులు ఆర్ మంగమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు భవాని రాణి వరలక్ష్మి కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి భాషోత్సవ పోటీలు



**చీడికాడ , మార్చి 23 (మనసులో మాట) :** సోమవారం జిల్లా స్థాయి భాషోత్సవాల పోటీలు చోడవరం హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు కన్వీనర్ హైస్కూల్ గజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు రామిరెడ్డి వ్యవహరించారు. చోడవరం చీడికాడ మాడుగుల దేవరపల్లి కె కోటపాడు సబ్బవరం రావి సింహాచలం బివి రమణ దేముడమ్మ ఈశ్వరరావు డివిడి ప్రసాద్ ఎన్ బ్రహ్మజీ ఎమ్ఐ రవీంద్ర బాబు విద్యా శాఖ అధికారులు ఈ పోటీలను పర్యవేక్షించారు చీడికాడ మాడుగుల దేవరపల్లి కె కోటపాడు చోడవరం సబ్బవరం రావికమతం మండలాలనుండి వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పద్యపఠనం, స్టోరీ టెల్లింగ్ వంటి పోటీలను తెలుగు,హిందీ,ఇంగ్లీష్ లలో నిర్వహించారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలైన ముగ్గురువిజేతలు చొప్పున ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయనిర్ణేత లుగా హాజరయిన తెలుగు హిందీ ఇంగ్లీష్ ఉపాధ్యా యులు ఈపోటీలకు సంబంధించిన నియమ నిబంధనల ను తెలియజేశారు. హిందీలో ఎజ పురం హైస్కూల్ కు చెందిన ఏడో తరగతి చదువుతున్న ఆడారి ప్రేమలత రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది ఇంగ్లీషులో కేజేపురం హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న కాళ్ళ పూజిత రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ కార్యక్రమంలో పలు మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు హాజరయ్యారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి





**పాడేరు (టౌన్) , మార్చి 23 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం ఈరోజు పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో శాసన సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా అరకు పార్లిమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు,ఏడువాక సత్యారావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసన సభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసి ప్రతి కార్యకర్తకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఉండాలని డిజిటలైజేషన్ ద్వారా కార్యకర్తలకు భద్రత కల్పించే విధంగా దూరదృష్టితో వ్యక్తిగత గుర్తింపు కార్డ్ ఇస్తూ పార్టీ కేంద్ర కార్యాలయంలో నేరుగా సమస్యలు తెలియజేసే విధంగా జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారు. పాడేరు నియోజకవర్గంలో 90% శాతం కమిటీలు పూర్తి చేసుకున్నామని అన్నారు. ఇంకా త్వరగా మిగతా కమిటీలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని నాయకులకు ఆదేశాలు జారీ చేశారు.కావున ప్రతి ఒక్క కార్యకర్తను కమిటీల్లో భాగస్వాములు చేసి భద్రత కల్పించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు హామీలిచ్చి విఫలం అయ్యారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు ఎండగట్టడానికి మండల స్థాయి నుంచి గ్రామ పంచాయితీ వరకు ప్రతి గ్రామాల్లో ప్రజలకు తెలియపరచి నాయకులకు సూచించారు. నాయకులందరూ పార్టీ సిద్ధాంతాలకు తూచతప్పకుండా పాటించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మెజారిటీతో గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాడి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్న దొరా, వంజరి సీతారాం నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, నుర్మాని మత్యకొండం నాయుడు, కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీలు, బడుగు రమేష్, బోయిన కుమారి, కోరభు అనూష దేవి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుబ్బడి శేఖర్, పంచాయితీ రాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బుసారి కృష్ణారావు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు లోచలి వర ప్రసాద్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు వసుపరి తిమోతి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి జయితి రాజులమ్మ, యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొడుగు అచ్యుత్, మాజీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో గల స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి బయలుదేరిన ఆవ సోమవారం గ్రామస్తులు



**అచ్చుతాపురం , మార్చి 23 (మనసులో మాట) :** అచ్చుతాపురం మండలం, ఆవ సోమవరం మరియు ఆవ రాజాం పంచాయతీలు నుండి నక్కపల్లి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం కు విచేయుచున్న సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమం కు బయలు దేరివెళ్లడం జరిగింది ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు ఆవ రాజాం సర్పంచ్ వియ్యపు నానాజీ, మాజీ ఎంపీటీసీ కోలా నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శిరసపల్లి రమణ, కొల్లి దుర్గాప్రసాద్, నర్మాల శ్రీను, కంఠంరెడ్డి అప్పారావు పాల్గొన్నారు

## ఎన్నో ఏళ్లనాటి కళ నెరవేరుతున్న నునపర్తి నల్లమరమ్మా తల్లి గుడికి సిమెంటు రోడ్డు



**అచ్యుతాపురం , మార్చి 23 (మనసులో మాట) :** అచ్చుతాపురం మండలం లో నునపర్తి గ్రామదేవత అయిన నలమారమ్మ గుడికి సీసీ రోడ్డు ఏళ్లనాటి కల ఫలించింది ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 430 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి సోమవారం నునపర్తి సెర్పెంచ్ చుక్క అనురాధ గారు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారం బించారు. ఎన్నో ఏళ్ల నాటినించి నోచుకోని రోడ్డు ని కూటమి ప్రభుత్వం లో మన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మంజూరు చేసిన నిధులతో రోడ్డు అవుతున్నందుకు గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నాణ్యమైన ఆభరణాలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పెట్టింది పేరు : ప్రముఖ నటి శృతి హాసన్



**విశాఖపట్నం , మార్చి 23 (మనసులో మాట) :** దేశంలో నాణ్యమైన బంగారు, వజ్రాభరణాలకు ప్రముఖ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ పెట్టింది పేరని ప్రముఖ సినీ నటి శృతి హాసన్ పేర్కొన్నారు. సోమవారం ఆమె నగరంలోని విఐపి రోడ్లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో నాణ్యమైన, నమ్మకమైన బంగారు, వజ్రాభరణాలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ పెట్టింది పేరన్నారు. ఆంధ్రప్రదేశ్లోని కీలక తీరప్రాంత మార్కెట్లలో ఒకటైన విశాఖపట్నంలో, మలబార్ అండ్ గోల్డ్ సంస్థ తమ రిటైల్ కార్యక్రమాలను గణనీయంగా విస్తరిస్తూ వీఐపీ రోడ్లో తమ అతిపెద్ద షోరూము ప్రారంభించడం ఆనంద దాయక మన్నారు. ఈ షోరూమ్ ను మరింత వ్యవస్థీకృతమైన మరియు ఉన్నతమైన రిటైల్ అనుభవాన్ని అందించేలా అభివృద్ధి చేశారన్నారు. ఇందులో అధునాతన ఇంటీరియర్స్, మెరుగైన స్పేషియల్ ప్లానింగ్, మరియు సౌకర్యవంతంగా వస్తువులను చూడటానికి, వ్యక్తిగత సేవలను అందించడానికి వీలు కల్పించే లేఅవుట్ ఉన్నాయన్నారు. వ్యక్తిగత మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క ప్రపంచ స్థాయి రిటైల్ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ షోరూమ్, సాంప్రదాయ, సమకాలీన అభిరుచులను తీరుస్తూ, బంగారం, వజ్రాలు, ప్లాటినం మరియు విలువైన రత్నాలతో కూడిన విస్తృత శ్రేణి ఆభరణాలను ఒకచోట చేర్చిందన్నారు. ఈ షోరూంలో పెళ్ళి కూతురు ఆభరణాలు, ప్రత్యేక సందర్భాలు, పండుగలు, మరియు రోజువారీ ధరించే విభాగాలలో విస్తృత శ్రేణి కలెక్షన్ను అందిస్తుందన్నారు. ఇక్కడ ఉన్న కలెక్షన్లలో వజ్రాలు, రత్నాలు, చేతితో తయారు చేసిన బంగారు ఆభరణాలు, మరియు పోల్కి ఆభరణాలలో ప్రత్యేకమైన డిజైన్లు ఉన్నాయన్నారు. ఈ షో రూమ్ ప్రారంభోత్సవంపై మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ విశాఖపట్నం ఒక ప్రత్యేకమైన మార్కెట్ అని ఇక్కడ ఆభరణాల కొనుగోలు అనేది బలమైన సంప్రదాయ మన్నారు. ఆధునిక డిజైన్, మన్నిక గల రకాలతో తాము వినియోగ దారుల నమ్మకాన్ని చూరగొంటా మన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, వినియోగదారులు మరింత విశాలమైన, మెరుగైన, మరియు సులభంగా తిరగగలిగే వాణిజ్య వాతావరణంలో ఎక్కువ ఎంపికలను కోరుకుంటున్నా రన్నారు. ఈ ప్రారంభోత్సవంతో పాటుగా తమ బిగ్ బ్రిలియంట్ సేల్ కూడా కొనసాగుతోందన్నారు. ఈ కొత్త షోరూమ్ను సందర్శించే వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లతో కూడిన కొనుగోలు అవకాశాన్ని అందిస్తున్నా మన్నారు. ఈ పథకం కింద, కస్టమర్లు అన్ని బంగారం, అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు చార్జీలపై 40% వరకు తగ్గింపు మరియు వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందవచ్చన్నారు. పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపు, అదే రోజు చెల్లింపుతో గరిష్ట నగదు విలువకు పాత బంగారాన్ని విక్రయించే అవకాశాలు వంటి అదనపు ప్రయోజనా లతో పాటు, కస్టమర్లు అక్షయ తృతీయ ముందస్తు బుకింగ్తో ఉచిత వెండి నాణెం సైతం పొందవచ్చన్నారు. ఈ ఆఫర్లు నిబంధనలు, షరతులకు లోబడి, మార్చి 31, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. తాము అందించే పారదర్శక ధరలు, ఉత్పత్తి గురించిన పూర్తి వివరాలు, హెచ్యుఐడి అనుకూల బంగారం, సర్టిఫైడ్ వజ్రాలు మరియు దేశవ్యాప్తంగా ఏకరూప బంగారు ధరలను నిర్ధారించే 'వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్' విధానం వంటి మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ యొక్క వినియోగదారు- కేంద్రీకృత పద్ధతుల నుండి ప్రయోజనం పొందుతా రన్నారు.

## అవయవ దాత ధర్మాల మాధవ రావుకు రాయల్ సెల్యూట్

**విశాఖపట్నం , మార్చి 23 (మనసులో మాట) :** ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్లో, ఈరోజు పెదగంట్యాడకు చెందిన, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ ఉద్యోగి ధర్మాల మాధవ రావు వీర స్ఫూర్తిని గౌరవిస్తూ ఘనమైన రాయల్ సెల్యూట్ కార్యక్రమం నిర్వహించారు. తీవ్ర విషాద సమయంలోనూ మాధవ రావు భార్య మరియు ఇద్దరు కుమారులు అవయవ దానానికి అంగీకరించారు. ఈ అపూర్వ మానవతా నిర్ణయం ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్లో విజయవంతమైన కిడ్నీ మరియు లివర్ మార్పిడి శస్త్రచికిత్సలకు దారితీసింది. ఈ మార్పిడి ద్వారా ఇద్దరి రోగులకు పునర్జన్మ లభించింది. డా. రాంబాబు మాట్లాడుతూ, "ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులను ఒప్పించడం చాలా కష్టమైన విషయం. ఎందుకంటే వారి ఊరు, కుటుంబంలో అనేక భావోద్వేగాలు, సంప్రదాయాలు, అపోహలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో శవాన్ని ఊరికి తీసుకురావద్దని కూడా చెబుతారు. ఇలాంటి అనేక సవాళ్లను అధిగమిస్తూ భారత్ దేశం అవయవ మార్పిడి రంగంలో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ప్రతి సంవత్సరం దాదాపు 6000 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. 2025 నేషనల్ ఆర్గన్ ట్రాన్స్ప్లాంటేషన్ కాన్ఫరెన్స్లో భారత్ దేశం టాప్ 6వ విశాఖపట్నం





స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ విధంగా మనం ముందుకు సాగుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందని" తెలిపారు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, "ఈరోజు ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్లో ఒక వైపు క్లిష్టమైన కిడ్నీ మరియు లివర్ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా జరగడం విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్కు ఎంతో గౌరవకరం. మరోవైపు ఒక వ్యక్తి మరణించడాన్ని ప్రకటించడం ఆ కుటుంబానికి ఎంతో విషాదకరం, ఎందుకంటే వారు తమ కుటుంబ సభ్యుడిని కోల్పోతున్నారు. అలాంటి సమయంలో ఆ వ్యక్తి అవయవాలను దానం చేసి అనేక మందికి కొత్త జీవితం ఇవ్వడం గొప్ప సేవ. అందువల్ల అవయవ దాత ఒక సైనికుడిలా గౌరవానికి అర్హుడు. ప్రస్తుతం మన సమాజంలో అవయవ దానం గురించి ఇంకా చాలా మందికి అవగాహన లేదు. ప్రతి ఆసుపత్రి అవయవ దానం గురించి కౌన్సెలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1,80,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సందర్భాల్లో ప్రతి బ్రెయిన్ డెడ్ రోగి కుటుంబానికి సరైన కౌన్సెలింగ్ ఇస్తే. మొత్తం దేశంలో ప్రస్తుతం అనేక మంది రోగులు సరైన మార్గం తెలియక తప్పు దారిలో వెళ్తున్నారు ఇప్పుడు ఈ పరిస్థితిని తిరిగి సరిచేయవచ్చు అన్నారు. అవయవ మార్పిడి రంగంలో విశాఖపట్నం నంబర్ వన్ స్థాయికి చేరుకోగలదు అన్నారు. ఈ సందర్భంగా ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ ట్రాన్స్ప్లాంటేషన్ టీమ్, మేనేజ్మెంట్ టీమ్ మరియు అవయవ దాత కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను" అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సురక్షితంగా డ్రైవ్ చేయాలని" ఆయన పిలుపునిచ్చారు. విజయవంతమైన ఈ అవయవ మార్పిడి శస్త్రచికిత్సల ద్వారా మాధవ రావు స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తూ, అవయవ దానం యొక్క గొప్పతనాన్ని మనందరికీ గుర్తుచేస్తోంది.



## గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే వైద్య సేవలు

**- జిల్లాలో మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్టుకు శ్రీకారం**
**- మొబైల్ మెడికల్ యూనిట్ వాహనం ప్రారంభం : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

**పార్వతీపురం , (మనసులో మాట) ప్రతినిధి మార్చ్ 23 :** గిరిజన, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను వారి ఇంటి వద్దకే అందించే లక్ష్యంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లిమీ ఇంటికి - మీ డాక్టర్" అనే వినూత్న ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటుచేసిన సంచార వైద్యశాల యూనిట్ వాహనానికి కలెక్టర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సి.ఎస్.ఆర్ నిధులు రూ. 8.40 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మూడేళ్ల పాటు జిల్లాలో అమలుకానుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో ఈ ప్రాజెక్ట్ ఎంపిక కాగా అందులో పార్వతీపురం మన్యం జిల్లా ఉండటం గర్వకారణమని అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు తగ్గించడం, అంటువ్యాధుల నియంత్రణ మరియు శత శాతం టీకా కార్యక్రమాన్ని సాధించడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాకు ఒక మొబైల్ మెడికల్ యూనిట్ కేటాయించబడిందని, ఇందులో ఒక డాక్టర్, నర్సు, ఫార్మసిస్ట్ మరియు డ్రైవర్ ఉంటారన్నారు. వీరు ప్రతి ఇంటిని సందర్శించి, ముఖ్యం గా ఎస్సీ/ఎస్టీ కాలనీలు మరియు నిరుపేద కుటుం బాలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కొమరాడ మండలంలోని 98 గ్రామాల్లో వైద్యసేవలు అందనున్నట్లు చెప్పారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, 0-6 ఏళ్ల లోపు పిల్లలు, టీబీ, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారు మరియు 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు సేవలందిస్తారని చెప్పారు. నెలకు సుమారు 2,000 మందికి, ఏడాదికి 24 వేల మందికి చొప్పున, మూడేళ్లలో సుమారు లక్ష మందికి వైద్య సేవలు అందించేలా లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు అధ్యక్షులుగా 'ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ కమిటీలు' ఏర్పాటు చేయబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఈ మొబైల్ యూనిట్ ద్వారా గిరిజనులు వారి ఇంటి వద్దే వైద్యం పొందే సౌలభ్యం వచ్చిందని, దీన్ని అందరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా. మంచిపల్లి శ్రీరాములు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎం.వి.ఆర్

**అనకాపల్లి టౌన్ , మార్చి 23 (మనసులో మాట) :** పట్టణములోని డైట్ కాలేజ్ ఎదురుగా నిర్మిస్తున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం దేవాలయ పనులను ప్రముఖ వాణిజ్యవేత్త ముత్యాల గార్మెంట్స్ అధినేత , బిజెపి నాయకులు,సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం.వి.ఆర్ ) పరిశీలించారు. ఆలయ కమిటీ వారిని సాదరంగా ఆహ్వానించారు. ముందుగా బాలా లయంలో ఉన్న రాజరాజేశ్వరి అమ్మవారిని ఎంవి ఆర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కమిటీ ఎంవిఆర్ ను శాలువ తో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పి .కిరణ్ శర్మ మాట్లాడుతూ శ్రీ వేద సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ వారు అమ్మవారి కృపతో సకల జనుల సంక్షేమం కోసం భారతదేశంలోనే ప్రప్రదంగా శ్రీ రాజ మాతంగి, వారాహి , సహిత శ్రీశ్రీశ్రీ రాజ



రాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సుమారు ఎకరా స్థలంలో నిర్మిస్తున్నామన్నారు. ఈ ఆలయ నిర్మాణం అంచనా సుమారు 12.5 కోట్లు అని తెలిపారు. ఎంవిఆర్ మాట్లాడుతూ త్వరలో దేవాలయ నిర్మాణానికి తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ ట్రస్ట్ అనకాపల్లి ఇంచార్జ్ గైపూరి రాజు, యువసేన సభ్యులు, ఆలయ కమిటీ కే సి హెచ్ నందన శర్మ, నదియా, హేమా, త్రినాథ్, కోటేశ్వరరావు, రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో అవినీతి తిష్ట..?

**- కాసులే ముఖ్యం... ప్రభుత్వ ఖజానాకు నష్టం**
**- ధాన్యం మిల్లుల నుంచి అధికారులకు ముడుపులు**
**- చౌక దుకాణ సంఘ పెద్దల ద్వారా అధికారులకు వాటాలు**
**- కేజీకి ఇంత అని చెప్పి రేటు**
**- ఇంత జరుగుతున్నా...జిల్లా యంత్రాంగం ఏం చేస్తుంది..?**
**- అవినీతి వ్యవస్థను ప్రక్షాళన గావించాలి**



**మల్కాపురం , మార్చి 23 (మనసులో మాట) :** విశాఖపట్నం జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థలో అధికారులు పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోయి ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకమైనటువంటి బియ్యం పంపిణీ పక్కదారి పడుతున్న దాన్ని అరికట్టలేని పరిస్థితిలో ఉన్నారని, ఈ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. ఎందుకంటే ఎన్నో ఏళ్ల తరబడి ఏ ప్రభుత్వం వచ్చినా ఈ రేషన్ బియ్యం మాఫియా ముఠాను అరికట్టలేక అవినీతిమయంలో కూరుకుపోయిన అధికారులను ప్రక్షాళన గావించడంలో ఈ శాఖ పూర్తిగా విఫలమైందని పలు ఆరోపణలు ప్రజలు గుప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ బియ్యం అక్రమ రవాణా కట్టడి చేసేందుకు కొన్ని మార్గదర్శకాలు ప్రవేశపెట్టి ముఖ్యమైన ప్రదేశాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అమలుపరుస్తున్న కూడా ఈ రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతుంది అంటే చౌక దుకాణ యాజమాన్యులు ఎంత తెలివితేటలతో వ్యవహరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది.

### దిగువ స్థాయి అధికారులకు ముడుపులు....

భ్రష్టు పట్టిపోయిన ప్రజా పంపిణ వ్యవస్థలో చౌక దుకాణాల ద్వారా ప్రతి సర్కిల్లో పేదలకు అందవలసిన బియ్యం అక్రమంగా ధాన్యం మిల్లులకు తరలిపోవడం సివిల్ సప్లై అధికారులు తోపాటు కింద స్థాయి ఉద్యోగులకు కూడా ప్రతి నెల కేజీ బియ్యానికి ఇంత అని రేటు నిర్ణయిస్తూ అక్రమంగా వ్యాపారం సాగిస్తున్న ధాన్యం మిల్లుల యజమానులు చౌక దుకాణాల సంఘ పెద్దల ద్వారా ప్రతినెల అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు విశ్వస నీయంగా తెలుస్తుంది. ఈ ముడుపులు అందుకున్న అధికారులు మాత్రం తమ ఉద్యోగ బాధ్యతలను విస్మరించి కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడుతూ ఈ వ్యవస్థను పూర్తిగా అవినీతిమయంలోకి కూరుకుపోయేలా వ్యవహరించడం తో ధాన్యం మిల్లుల యాజమానులు మరింత రెచ్చిపోయి తమ అక్రమం బియ్యం వ్యాపారాన్ని ఎటువంటి భయం లేకుండా సాగిస్తున్నారంటే అది ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు.

### జిల్లా యంత్రాంగం ఏం చేస్తుంది....?

రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగంలో ఒక ప్రత్యేకమైన విభాగం (డి ఎస్ ఓ) ఉన్నప్పటికీ కేవలం తమ బాధ్యతలను విస్మరించి ఉత్సవ విగ్రహముల ఉన్నారే తప్ప వాటిని నివారించే పరిస్థితుల్లో లేరు అని చాలామంది ప్రజా సంఘ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ రేషన్ బియ్యం మాఫియా పై ప్రస్తుతం ఉన్న చట్టాలలో మార్పులు తెచ్చి మరింత కఠిన తరంగా వ్యవహరిస్తే ఈ అక్రమ రేషన్ ముఠా ఆగడాలను కొంతవరకైనా అరికట్ట వచ్చు....

*వచ్చే సంచికలో సర్కిల్ -3 శ్రీహరిపురం లో బినామీ పేర్లతో ఒక ఘనుడు చేసిన నిర్వాకంపై... "ఆ ఫైల్ ఏమైంది"అనే శీర్షిక....*

## అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ పంజా..భారీగా ఊట నిల్వలు ధ్వంసం

**చింతపల్లి , మార్చి 23 (మనసులో మాట) :** మన్యం ప్రాంతంలో నాటుసారా తయారీ, విక్రయాల నిర్మూలనే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. గౌరీశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం చింతపల్లి మండలంలోని అటవీ ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని జలగలగెడ్డ గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నాటుసారా, అక్రమ తయారీ కేంద్రాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ షేక్ రహీమ్ తన బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా భారీగా నిల్వ ఉంచిన సారా ఊటను, తయారీకి సిద్ధంగా ఉన్న పరికరాలను అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుళ్లు ఎన్. రాంబాబు, డి. కుమార్, కానిస్టేబుళ్లు డి. రవితేజ, జి. చంద్రరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) ఆయుధ బృందం చురుగ్గా పాల్గొంది. దాడులతోనే సరిపెట్టకుండా నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు వినూత్నంగా ముందడుగు వేశారు. పర్యాటక ప్రాంతమైన లంబసింగితో పాటు కొత్తబయలు గ్రామాల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలను నిర్వహించారు. నాటుసారా సేవించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబాలు వీధిన పడే ప్రమాదాల గురించి గ్రామస్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. అక్రమ మద్యం తయారీకి పాల్పడితే ఎదురయ్యే చట్టపరమైన పర్యవసానాలను వివరిస్తూ, ఎవరైనా సారా తయారీకి పూనుకుంటే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకు సంబంధించిన సంప్రదింపు నంబర్లతో కూడిన



కరపత్రాలను పంపిణీ చేయగా, గ్రామస్థులు సానుకూలంగా స్పందిస్తూ నాటుసారా నిర్మూలనకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ నిబద్ధత మేరకు అక్రమ మద్యం రహిత సమాజం కోసం తమ తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని ఎస్సై రహీమ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పిఠాపురం ప్రగతికి శ్రీకారం

- ▶▶ రూ. 60 కోట్లతో ఇంటింటికీ తాగునీరు!
- ▶▶ రెండేళ్లలో వంద శాతం మౌలిక వసతులు..
- ▶▶ అధికారులతో మున్సిపల్ శాఖ మంత్రి కీలక సమీక్ష




**పిఠాపురం, (మనసులో మాట)మార్చి 23:** పిఠాపురం పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. సోమవారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణ అభివృద్ధి పనులపై ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు పార్కుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**అమృత్ పథకంతో శాశ్వత పరిష్కారం..**

పిఠాపురంలో రూ. 60 కోట్లు, గొల్లప్రోలులో రూ. 80 కోట్లతో అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇళ్లలో వాడిన నీటిని శుద్ధి చేసే ప్రాజెక్టుల కోసం పిఠాపురంలో రూ. 14.6 కోట్లు, గొల్లప్రోలులో రూ. 8 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాబోయే రెండేళ్లలో ఈ పనులన్నీ 100 శాతం పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

**పాలనాపరమైన మార్పులు..**

మున్సిపాలిటీల్లో డివిజన్ల పెంపుపై అధికారులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారని, వచ్చే ఆరు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని మంత్రి నారాయణ తెలిపారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పాడా పీడీ భవానీ శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, మున్సిపల్ కమిషనర్లు కనకారావు, శ్రీనివాసు, జనసేన పార్టీ ఫైనల్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## వాట్సాప్ గవర్నెన్స్ సేవల వినియోగంపై..

# ప్రజల్లో మరింత అవగాహన పెంచండి

- జిల్లాలో 3 రూరల్ అన్న కాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధం
- జిజిహెచ్ లో మరో రెండు అన్నాకాంటీన ఏర్పాటుకు ప్రతిపాదన
- ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు పియం సూర్యఘర్ ముఫ్త్ యోజన ద్వారా
- ఉచిత సోలార్ వ్యవస్థల ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం చేయండి
- కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి నారాయణ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి సమీక్షలో తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మంత్రికి వివరించారు. అనంతరం అజెండా అంశాలుగా వ్యవసాయం, ధాన్యం సేకరణ, నీటి పారుదల, ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, పురపాలన, విద్యుత్, పశు సంవర్ధక శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఇంచార్జి మంత్రి నారాయణ అధికారులతో సమీక్షించి అయా లక్ష్యాల సత్వర సాధనకు అధికారులకు కార్యాచరణలు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో సమీక్షించిన వివిధ అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత సీజనులో రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, వచ్చే మార్కెటింగ్ సీజన్ లో కూడా మరింత సమర్ధవంతంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో రబీ పంటల అవసరాలకు ఈ నెలాఖరు వరకూ నీటి విడుదలకు నిర్ణయించినప్పటికీ, పంటలకు నీటి అవసరం పూర్తయినందున నీటి విడుదల ముందే ఆపి, నిర్వహణ పనుల చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని తెలిపారు. కాకినాడ జిల్లాలో పట్టణ ఆవాసాల్లో మొత్తం 1,70,523 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 28,223 కుటుంబాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను ప్రజల అరచేతిలోకి తెస్తూ అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన పొంది, వినియోగిస్తున్నారని, సౌలభ్యవంతమైన ఈ సేవలపై పట్టణాల్లో మిగిలిన కుటుంబాల తో బాటు, గ్రామీణ కుటుంబాలలో కూడా అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకూ 6,763 కుటుంబాలు ఇంటి కప్పులపై సోలార్ విద్యుత్ పానెళ్లు ఏర్పాటు చేసుకున్నారని, వీటి ద్వారా 21,696 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని మంత్రి పి. నారాయణ తెలిపారు. ఎస్.సి, ఎస్టీ వినియోగదారులకు ఉచితంగా ఈ సోలార్ పానెళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 19,593 ఎస్.సి, ఎస్టీ కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 524 మంది ఈ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారని, మిగిలిన కుటుంబాలకు సౌర విద్యుత్ పథకం ప్రయోజనాలను వివరించి లబ్దిపొందేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో అర్బన్ ప్రాంతాలలో ప్రస్తుతం 11 అన్న కాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తుండగా, జగ్గంపేట, తిమ్మాపురం, ఉప్పాడ కొత్తపల్లి లలో మరో మూడు గ్రామీణ అన్న కాంటీన్ల నిర్మాణాలు పూర్తయిలో త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు సూచనలపై కాకినాడ జిజిహెచ్ లోను, పెద్దాపురం నియోజక వర్గం పరిధిలోని దివిలిలోను మరో 2 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించామ న్నారు. జగ్గంపేట నియోజక వర్గంలో పారిశ్రామిక అవసరాల కొరకు గుర్తించిన 450 ఎకరాల భూముల అభివృద్ధికి ప్రణాళికను చర్చించి, పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో సాయిల్ బ్యాంక్ కోసం సేకరించిన భూములను, పేదల ఇళ్ల స్థలాల కోసం వినియోగంలోకి తెచ్చే అంశంపై ఇరిగేషన్ శాఖ నుండి బదలాయింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలని నిర్ణయించా మన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పేరుకు పోయిన లెగసీ వ్యర్థాల తరలింపు ప్రక్రియ జిల్లాలో కాకినాడ, ఏలేశ్వరం పట్టణాల్లో ఇంకా పూర్తి కావలసి ఉందని, జూన్ నెలలోపు ఈ వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి.తిప్పేనా యక్, ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రినాధ్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్విఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.



## దొమ్మేటి వెంకటరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త

### ఏలూరు కలెక్టరేట్ లో జయంతి వేడుకలు

**దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు, మార్చి , 23(మనసులో మాట)..** ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త ని, స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీయోద్ధరణకు కృషి చేశారన్నారు. ముఖ్యంగా సమాజంలో విద్య ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి, ప్రజలను విద్యావంతులను చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని ఆదేశించిందన్నారు.




## దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి

# స్ఫూర్తిదాయకం

- జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్
- రాజమహేంద్రవరం కలెక్టరేట్లో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు
- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జేసీ జిల్లా అధికారులు
- రాష్ట్ర పండుగగా జయంతి నిర్వహణ సామాజిక సంస్కర్తకు దక్కిన గౌరవం

**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అన్నారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్లో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి జేసీ వై. మేఘా స్వరూప్ జిల్లా అధికారులు నివాళులర్పించారు. రాష్ట్ర పండుగగా జయంతి నిర్వహణ సామాజిక సంస్కర్తకు దక్కిన గౌరవమన్నారు. చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని, విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు.

# అట్టహాసంగా టీవీకే అభ్యర్థి తోట రాజు నామినేషన్

- పలు ఆలయాల్లో విశేష పూజలు - వేలాదిమందితో వెళ్లి నామినేషన్ దాఖలు
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు
- యానాం ప్రజల అభివృద్దే ద్యేయంగా ఎన్నికల్లో పోటీ - ఆశీర్వదించాలని విజ్ఞప్తి



**యానాం: (మనసులో మాట) మార్చి 23:** యానాం టివికే పార్టీ అభ్యర్థి, ప్రజా నేత తోట రాజు వేలాదిమంది అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి వెళ్లి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. యానాం అసెంబ్లీ ఎన్నికలలో బరిలో ఉన్న తోటరాజు టీవీకె పార్టీ నుంచి బీ.ఫారం తీసుకుని తన నామినేషన్ ను దాఖలు చేశారు. తొలుత యానాం ద్రాక్షారామ రహదారిలోని ఆయన కార్యాలయం వద్ద అభిమానులతో బయలుదేరి పిల్లారాయని ఆలయం, వెంకటేశ్వర స్వామి తదితర ఆలయాల్లో భార్య నాగమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనాకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా తోట రాజు భార్య నాగమణి కూడా మరో సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా తోట రాజు మాట్లాడుతూ యానాం అభివృద్ధి, యానాం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు తెలిపారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రముఖ నటుడు టీవీకే పార్టీ అధినేత విజయ్ తనకు యానాం నుంచి టీవీకే పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా విజయ్ అనేక సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించారని వాటి అమలుకు తూచా తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఏప్రిల్ 9వ తేదీన జరిగే యానాం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గుర్తు విజిల్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదలి సుబ్రహ్మణ్యం, కోన సూరిబాబు, విత్తనాల సత్యనారాయణ, తోట పవన్, సూరంపూడి చంద్రశేఖర్, తోట శ్రీనివాసు, తోట పెదకాపు, కృష్ణ, బిక్కు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దొమ్మేటి భవిష్యత్తు తరాలకు

# ఆదర్శం

- అధికారికంగా జయంతి జరపడాన్ని సాధించుకోగలిగాం
- దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహం పెట్టించుకున్నాం
- మహనీయులను గుర్తించి గౌరవించుకుందాం
- అందరం కలసికట్టుగా ముందుకు సాగుదాం
- జయంతి కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** శెట్టిబలిజ జాతికోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయులని, అందుకే విగ్రహాన్ని పెట్టించడమే కాకుండా, ఆయన జయంతిని అధికారికంగా జరిపించాలన్న కోరిక సాధించుకోగలిగామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, బిసిల పట్ల ప్రేమకు నిదర్శనమని ఆయన అన్నారు. శెట్టిబలిజ ఆశాజ్యోతి స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా లాలా చెరువు సెంటర్లోని వాంబే గృహాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శెట్టిబలిజ వర్గానికి చెందిన వాళ్ళు గత ప్రభుత్వంలో ఉన్నప్పటికీ దొమ్మేటి విగ్రహాన్ని పెట్టించడంలో శీతకన్ను వేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దొమ్మేటి విగ్రహం ఆవిష్కరణ అవసరాన్ని గుర్తించి, శెట్టిబలిజ పెద్దలందరినీ సంప్రదించి, కార్యరూపంలోకి తెచ్చుకోగలిగామని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా జరిపిస్తామని ఇచ్చిన హామీ నెరవేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేసారు. తన నియోజకవర్గానికి చెందిన కుడుపూడి సత్తిబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గా ఉంటూ ఈ డిమాండ్ సాధన కోసం మంత్రి వాసంశెట్టి సుభాష్, పితాని సత్యనారాయణ, రెడ్డి సుబ్రహ్మణ్యం లతో కల్సి మంత్రి లోకేష్ దగ్గరకు వెళ్లి విన్నవించడం, మంత్రి సవిత సహకారం తీసుకుని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లడం ఆయన ఆమోదించడం జరిగాయని ఆయన వివరించారు. ఇందులో తాను భాగం పంచుకున్నందుకు ఒక బిసి బిడ్డగా సోదర బిసిలకు సహకరికరించే అదృష్టం దక్కిందని ఎమ్మెల్యే వాసు ఆనందం వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ సవితలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. గతంలో ఎందుకు సాధించలేదని తాను అడగడం లేదని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పుడు సాధించుకొన్నందున అందరం కల్సికట్టుగా ముందుకు వెళదామని, మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరం కృషి చేద్దామని అయన పిలుపు నిచ్చారు. రాజకీయాలు ఉంటాయి, పోతాయని, అయితే పుట్టిన జాతి శాశ్వతమని ఆయన అన్నారు. జాతికోసం ఏమి చేశావన్నదే శాశ్వతంగా గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. విగ్రహావిష్కరణలో దగ్గర ఉండి చూసుకోవడమే కాకుండా దొమ్మేటి జయంతి అధికారకంగా ప్రకటించి, జరిపించే ప్రక్రియలో కూడా తాను భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. ఇంతకన్నా ఏంకావాలన్నారు. అందరం కలసికట్టుగా ఈ నగరంలోని మహనీయులను గుర్తించి గౌరవిస్తూ వెళదామని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రముఖ సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి...

**నివాళులు అర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి మునిస్పల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లా ఇంచార్జి మంత్రి, మున్సిపల్, పట్టాభివృది శాఖ మంత్రి పి.నారాయణ సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని కోర్టు హాల్లో దొమ్మేటి వెంకట రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుక ను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని కోర్టు హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనసీమ ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టి బలిజ సంక్షేమ సంఘం వ్యవస్థపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు , శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారన్నారు . చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని , విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. అదే బాటలో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తు న్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 14,000 మంది ఉపాధ్య నియామకాలు చేయగా,కొత్తగా మరోమారు డి ఎస్ సి ప్రకటించారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి , తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధీశాలి దొమ్మేటి వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల వేళ ఆయనను స్మరించుకుని, స్ఫూర్తి పొందుదామన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డికి ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖరం,కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే లు ఎస్వీఎస్ఎన్ వర్మ,పెండెం దొరబాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ,డి ఆర్ వో డి.తిప్పేనాయక్,బిసి సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాస్,పలువురు ప్రజాప్రతినిధులు, శెట్టిబలిజ నాయకులు నివాళు లు అర్పించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# సామాజిక సంస్కర్తగా విద్యాదాతగా దొమ్మేటి సేవలు చిరస్మరణీయం...

**- ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి వేడుక...**
**- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక విద్యాదాత దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై, దొమ్మేటి వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వెంకట రెడ్డి జీవిత విశేషాలను దేశం పట్ల వారికున్న అంకితభావాన్ని కొనియాడారు. దొమ్మేటి వెంకట రెడ్డి 1853, మార్చి 23వ తేది న కోనసీమ జిల్లా, బోడసకుర్రు గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారని తెలిపారు. పేదరికాన్ని జయించి, విదేశీ గడ్డపై కూడా స్వదేశీయుల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడు ఆయన అన్నారు.

1890లో బర్మా (మయన్మార్) వెళ్ళి వ్యాపారవేత్తగా ఎదిగినప్పటికీ, తన మూలాలను మరువలేదు. 1905లో ప్రవాస శెట్టిబలిజ సోదరులను ఏకం చేసి, సంఘాన్ని స్థాపించి వారి విద్యా, సామాజిక అభివృద్ధికి బాటలు వేశారు. బర్మాలో ప్రాథమిక పాఠశాలలు, గ్రంథాలయాలు మరియు రాత్రి పాఠశాలలను నెలకొల్పి వయోజన విద్యకు అంకురార్పణ చేసిన సంస్కర్త. భారత స్వాతంత్ర్య సంగ్రామం లో భాగంగా జాతీయ ఉద్ధరణ కోసం శెట్టిబలిజ సైన్యాన్ని స్థాపించి, తన వంతు క్రియాశీలక పాత్ర పోషించడం స్ఫూర్తిదాయకమని ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా యువతలో దేశభక్తి మరియు సేవాభావం పెరుగుతాయని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

## రాజమహేంద్రవరం నూతన ఆర్డీవోగా ఆర్. శివ రాముడు బాధ్యతల స్వీకారం

**జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పూల బొకే అందజేత**



**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** నూతనంగా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా సోమవారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించిన ఆర్. శివ రాముడు అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆర్. శివ రాముడిని అభినందించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేయాలని సూచించారు. ఆర్. శివ రాముడు 2007లో అనంతపురం జిల్లాలోని పెద్దవడుగూరు మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఏపీ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా తొలి నియామకం పొందారు. అనంతరం పదోన్నతిపై తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తహసిల్దార్ గా బెతంచర్ల, డోన్, ఆదోని ప్రాంతాలతో పాటు కర్నూలు కలెక్టరేట్‌లో కూడా వివిధ హోదాల్లో సేవలందించారు. అదేవిధంగా కలెక్టర్ ఏవోగా మరియు భూసేకరణ విభాగాల్లో కూడా పని చేసి విశేష అనుభవం సంపాదించారు. ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టరేట్ లో రెవెన్యూ క్లినిక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# 27న శ్రీరామ శోభాయాత్ర భారీ బైక్ ర్యాలీ..

**- జయప్రదం చేయాలని శ్రీరామ ఉత్సవ సమితి పిలుపు**



**రాజమహేంద్రవరం, మార్చి 23:** ఈనెల 27వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి పక్షాన ఆరోజు మధ్యాహ్నం 3గంటలకు శోభాయాత్ర పేరుతొ భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పతివాడ రామరాజు, కార్యదర్శి యడ్లపల్లి అయ్యప్ప, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ తెలిపారు. ఈ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగ గల రజక కళ్యాణ మండపం హాలులో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఐదేళ్లుగా శ్రీరామ నవమి నాడు భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేస్తున్నామని వారు గుర్తుచేసారు. ప్రతియేటా అంచనాలు పెరగడం, అందుకు తగ్గట్టు ర్యాలీలో పాల్గొనడం జరుగుతోందని చెప్పారు.

పతివాడ రామరాజు మాట్లాడుతూ ఈ ఏడాది మరింత శోభాయమానంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. క్యూర్ కోడ్ స్కాన్ చేసి, పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకి పుష్కరాల రేవు దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాల ప్రదర్శన ఉంటాయని, అనంతరం ముఖ్య అతిధి శివ స్వామి ప్రసంగం ఉంటుందని రామరాజు తెలిపారు. ఆతర్వాత ర్యాలీ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ ర్యాలీ విజయవంతం కోసం ఇప్పటికే ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగురవేయాలని, ప్రతి ఇంట్లో రామ నామ జపం చేయాలని పిలుపు ఇచ్చి, కార్యాచరణలోకి తెస్తున్నామని అన్నారు.

యడ్లపల్లి అయ్యప్ప మాట్లాడుతూ గత ఏడాది ఇరవై ఐదు వేల బైక్ లతో ర్యాలీ నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించి విజయవంతమ య్యామని ఈ ఏడాది ఇంకా భారీ సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు పుష్కర ఘాట్ దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభ 4 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభమై, త్రీటౌన్ పోలీస్ స్టేషన్, ఆర్యాపురం, పేపర్ మిల్లు, లాల్ బహదూర్ శాస్త్రి రోడ్డు, శ్రీరామ నగర్, కోరుకొండ రోడ్డు, కంబాల చెరువు, నందంగనిరాజు జంక్షన్, దానవాయిపేట, ఏవి అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్, తిలక్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, షెల్టాన్ హోటల్, అవలో వాంబే గృహాలు, తాడితోట, స్టేడియం రోడ్డు, శ్యామల సెంటర్ వరకు ర్యాలీ కొనసాగుతుందని వివరించారు. ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన చిన్న చిన్న లోపాలు పునరావృతం కాకుండా ముఖ్యంగా ర్యాలీ మధ్య మధ్యలో ఎక్కడా అంతరాయం లేకుండా సక్రమంగా జరిగేలా రూట్ మ్యాప్ తో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఉత్సవ సమితి కోశాధికారి తాడోజు సాయి , ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహ కార్యవాహ్ ఆర్ సుబ్బారావు, బండ్ల శంకర్, కర్రి శ్రీనివాస్, వీర వీరాంజనేయులు, సత్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. కాగా ఆటో ద్వారా శోభాయాత్రకు సంబంధించిన ప్రచారం కూడా ప్రారంభించారు.

# సంచార, అర్ధ సంచార జాతులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

**- కలక్టరేట్ లో 'జనతా వారధి' సమస్యల సమర్పణ**



**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** రాష్ట్రంలోని డీనోటిఫైడ్, సంచార, అర్ధ సంచార జాతుల వారికీ (డి ఎన్ టి /ఎస్ ఎన్ టి ల) ధృవీకరణ పత్రాలు జారీ చేసి సంక్షేమ పథకాల లబ్ధి అభివృద్ధి ఫలాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ను బీజేపీ జనతా వారధి పక్షాన కోరింది. సంచార సమాజంలో కుల ధృవీకరణ పత్రాలు లేక ఎంతో ప్రతిభ ఉండి కూడా వారి బిడ్డల భవిష్యత్ అంధకారం అవుతోందని సంచార సమాజం ప్రజల నుంచి వినతులు వచ్చాయని ఎస్టీ /డి ఎన్ టి /ఎస్ ఎన్ టి ల గుర్తింపు పత్రాలు లేకపోవ డం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం చేరుకోలేకపోతు న్నారని బీజేపీ పేర్కొంది. ఈమేరకు రాష్ట్ర పార్టీ ఇచ్చిన సూచన మేరకు కలక్ట రేట్ లో బలరాం రాజు, శ్రీరాము లు సత్యనారాయణ, యిందుకూరి కోటేశ్వర రాజు, కో కన్వీనర్ యానాపు ఏసు, మీనాక్షి, జిల్లా నాయకులు సోమవారం వినతి పత్రం సమర్పించారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజాస్వామ్యవాదులు**

# అందరూ భాగస్వాములు కావాలి




**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** రాజమహేంద్రవరం పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్ఐఆర్ కార్యాలశాల లో పార్టీ నాయకులకు అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షులు పెట్టి నాగేంద్ర గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఐఆర్ కన్వీనర్ గా వ్యవహరిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై, ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 22 రాష్ట్రాలలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఈ ప్రక్రియ ఏప్రిల్ నెలలో మొదలవుతుందని తెలియజేశారు. తిరుపతి ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి హయాంలో దొంగ ఓట్ల నమోదు ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియను కళంకితం చేశారని అటువంటి అనేక అంశాలు వైఎస్ఆర్సిపి హయాంలో జరిగిన కారణంగా వాటన్నింటినీ ఎత్తు చూపుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా జరిగే ఎన్నికల రివిజన్లో వాటర్ లిస్టులను సరైన విధంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత కార్యకర్తలు అందరిపై ఉందని దానికోసం ఈ మూడు నెలల్లో ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ ,రేలంగి శ్రీదేవి, ఎమ్మెస్ కే రాజు, మద్దిపాటి స్వర్ణ రజిని ,ఏపీ ఆర్ చౌదరి, మాలతీ రాణి, నర్సిపల్లి హారిక, హతిరామ్ క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ ,అడబాల గణపతి పడాల నాగరాజు, రవిశంకర్ వీర వీరాంజనేయులు, యానాపు యేసు ,నాగదేవి, మీనాక్షి రెడ్డి ,ఆకుల శ్రీధర్, కొల్లాపు శీను, అధికారులక్ష్మి డాక్టర్ ఉమా, శ్రీవిద్య మోహిని ఎన్ సత్యనారాయణ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు,

**ఒక మహిళ కుటుంబ సమస్యను**

# వైసిపి రాజకీయం చేయడం దారుణం

**- జగన్ హయాంలో దళితులపై దాడులు... దౌర్జన్యాలు జరిగాయి**
**- మీడియా సమావేశంలో టీడీపీ ఎస్సీ నాయకులు**



**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** ఒక బాధిత మహిళ కుటుంబంలో జరుగుతున్న వివాదంలో వైసిపి నేతలు అనుచితంగా జోక్యం చేసుకొని నీచ రాజకీయాలకు దిగడం దారుణమని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ నాయకులు ధ్వజమెత్తారు. పాలచర్ల కు చెందిన వై విజయ దేవి, ఆమె భర్తకు, అత్తకు, జాన్ అనే మరో వ్యక్తికి మధ్య కాపురానికి సంబంధించిన వివాదం చోటు చేసుకోవడం, పోలీస్ కేసుల వరకు వెళ్లడం, పెద్దమనుషులతో చర్చలు జరగడం తెలిసిందే. ఈ సమస్యపై బాధిత మహిళ కుటుంబం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును సంప్రదించగా, బాధిత మహిళా అత్తతో మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసిపి నేతలు స్వార్థ రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. స్థానిక ఆనం రోటరీ హాల్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ బాధిత మహిళా కులానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అప్పారావు ఆడియోలో మాట్లాడిన మాటలను వైసిపి నేతలు వక్రీకరించి (ఎడిట్) దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2019 -2024 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన మాజీ ఎంపీ, వైసీపీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేక అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆదిరెడ్డి వాసు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారాలు, వక్రీకరించిన వీడియోలు, ఆడియోలతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ హయాంలో డాక్టర్ సుధాకర్ మొదలు దళితున్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన వరకు దళితులపై, మహిళలపై జరిగిన దాడులు దౌర్జన్యాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ దళితులను కించపరిచారని, అన్యాయం జరిగిందని మోసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయంలో దళితులకు జరిగిన అన్యాయాలపై ,అవమానాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మహిళా అయి ఉండి కోడలుకు అన్యాయం చేస్తున్న అత్త చర్యలను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఖండించి వారి కాపురం నిలబెట్టడం కోసం పెద్దమనిషిగా నిలదీయడం సమంజసమేనన్నారు. క్వారీ ఏరియాలో దళితులు అభివృద్ధికి ఆదిరెడ్డి కుటుంబం చేసిన... చేస్తున్న సేవలు నగర ప్రజలందరికీ తెలిసిందేనని వారి కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బ కొట్టడానికి వైసిపి నేతలు చేస్తున్న కుట్రని అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ బాధిత మహిళా అత్త చంద్రకళకు దళిత వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండడం, దాన్నుంచి బయటపడేందుకు కోడలు, కొడుకు కాపురాన్ని విడగొట్టేందుకు చంద్రకళ చేస్తున్న చర్యలను ఆదిరెడ్డి అప్పారావు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఏదో ఒక సంఘటనను అడ్డం పెట్టుకొని నెలకొక ఎపిసోడ్ లా సిగ్గుమాలిన రాజకీయాలు చేయడం వైసీపీ నేతలకు బ్రాండ్ గా మారిందన్నారు. జగన్ హయాంలో ఎంతమంది మహిళలకు ,దళితులకు న్యాయం చేశారో వైసిపి నాయకులు చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు మాట్లాడుతూ ఆదిరెడ్డి అప్పారావు ఆడియోను ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలోనూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ఇదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకుల వ్యక్తి గత సంభాషణలను ఎడిట్ చేశారని గుర్తు చేస్తూ వారికి ఇదొక అలవాటుగా మారిందని అన్నారు. నగరంలో ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాధరణను చెడగొట్టడానికి వైసీపీ నేతలు ఆడుతున్న పన్నాగాలని విమర్శించారు. కులాలపరంగా జరుగుతున్న వివాదాన్ని రాజకీయాల్లోకి లా లాగడం సరికాదని అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసుకుని రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని హితవు పలికారు. సమావేశంలో దళిత నాయకులు నాయకులు కోరుమిల్లి విజయ శేఖరు, మొకమాటి సత్యనారాయణ, ఈతలపాటి రవి, తానేటి కృపామణి, మామిడి శ్రీను, బూరా రమణ, కానేటి ప్రభు, నాగేశ్వరరావు, మోత నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన పిర్యాదులను...

# సత్వర పరిష్కారానికి ఆదేశాలు

**- జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 8, కుటుంబ కలహాలు 3 మరియు ఇతర విభాగాలకు చెందినవి 7 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ వచ్చిన పిర్యాదులను సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని అయన ఆదేశించారు. పరిష్కరించిన ఆ సమస్యల పరిస్థితిని వెను వెంటనే జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ బిందు మాధవ్ ప్రజలకు త్వరి తగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని ఎస్. పి. జి.బిందు మాధవ్ వెల్లడించారు.

# దొమ్మేటి ఆశయాల సాధనకు కృషి చేద్దాం

**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దొమ్మేటి వెంకటరెడ్డి 173.వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన చెల్లుబోయిన వేణు**



**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** స్థానిక బోమ్మూరు వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రముఖ సంఘ సంస్కర్త,విద్యాదాత,స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి 173.వ జయంతి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాన్ని బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని బీసీ ఉప కులాల అభ్యున్నతికి ఎంతగానో పాటు పడిన మహా వ్యక్తి దొమ్మటి వెంకటరెడ్డి అని ఐక్యతతో అందరూ ముందుకు సాగాలని ప్రతి కుటుంబం నుంచి ఒక్కరూ ముందుకు వచ్చి సంఘం కొరకు పోరాడాలని చాటిచెప్పిన వ్యక్తి అని ఆయన ఆశయ సాధన కోసం మనం అందరం పాటుపడాలన్నారు.ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యకు దూరమైన బడుగు బలహీన వర్గాల పిల్లలకు పాఠశాల వద్దే భోజనం ఏర్పాట్లు చేసి విద్యను అందించిన విద్యాదాత దొమ్మేటి వెంకటరెడ్డి ని స్మరించు కుంటూ,ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరజాల బాబు,రేలంగి సత్యనారాయణ, చెల్లుబోయిన నరేన్,వేముల ఏసుబాబు,కట్టా జామిందర్,డా"చోల్లంగి సత్యగిరి,పితాని హరికృష్ణ,చాప రాజా,అయినవిల్లి వెంకటేశ్వరరావు,అనెం శ్రీను,తీగిరెడ్డి శ్రీను,షేక్ సమీరా,ఓడూరి రామకృష్ణ,సుందరపల్లి అనిల్,యాళ్ల కృష్ణంరాజు పాల్గొన్నారు.

**బాధితుల సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి**

# ప్రత్యేక చర్యలు

**- ఎస్పీ రాహుల్ మీనా**




**అమలాపురం(మనసులో మాట) మార్చి 23:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలు బాధితులు పెట్టుకున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. రాహుల్ మీనా జిల్లా అదనపు ఎస్.పి. ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ లు బాధితుల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 34 ఫిర్యాదులు అందాయని వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు సివిల్ కు సంబంధిత సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపిస్తూ, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత పారదర్శకంగా, జాప్యం లేకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్.పి. బాధితులకు భరోసా ఇచ్చారు.

# రూ 5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
## - తోలేరు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు, వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, (మనసులో మాట) మార్చి 23 :** రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో సుమారు రూ 5.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శంకుస్థాపన చేశారు. రూ 2.50 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు, రూ 3 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రాష్ట్రంలోని అన్ని రహదారులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని, రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముందుకు తీసుకెళుతూనే, మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ పేరిట ప్రతి గ్రామంలోనూ వాడవాడల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో గుంటలు లేని రహదారుల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. తోలేరు గ్రామంలో రూ 2.50 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు, రూ. 3 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



# దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయం

## - కొత్తపేట ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట మార్చి 23..** విద్యావేత్త, సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. దొమ్మేటి జయంతి సందర్భంగా సోమవారం నివాళులర్పించారు. శెట్టిబలిజ సమాజంలో విద్యాభివృద్ధికి, ఐక్యత కోసం విశేషంగా కృషి చేశారన్నారు. కోనసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి పలు పాఠశాలలు స్థాపించారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించారని, శెట్టిబలిజ జాతిపితగా ప్రఖ్యాతి చెందారన్నారు. 19వ శతాబ్దం తొలినాళ్లలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మరో హామీ నెరవేర్చారని అన్నారు.

# కుందాలపల్లి ఘటనలో దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

## ఈ ఘటనపై నిర్లక్ష్య వైఖరి చూపిన పోలీస్,రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి
## దళిత సంఘాలు డిమాండ్



**అమలాపురం(మనసులో మాట) మార్చి 23 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామంలో ఒక దళిత వ్యక్తి చనిపోతే ఆ మృతదేహానికి దహన కార్యక్రమాలు చేయడానికి శ్మశాన వాటిక కు తీసుకెళ్లే క్రమంలో రోడ్డుపై అగ్రవర్ణాలకు చెందిన కొంతమంది వ్యక్తులు ఆ మృతదేహాన్ని అడ్డుకోవడంతో దళితులు అగ్రవర్ణాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. మరణించిన ఈ వ్యక్తిని ఈ రోడ్డుపై తీసుకెళ్లకూడదని తీవ్రంగా అగ్రవర్ణాల పరిగణించడంతో పంట పొలాల మధ్య నుండి ఆ మృతదేహాన్ని స్మశాన వాటికి తీసుకెళ్లడంతో ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు ఆగ్రా ఆవేశాలకు గురయ్యారు. ఈ క్రమంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని దళిత సంఘాల వారు ముట్టడించారు. కుందాలపల్లి ఘటనలో దోషులను వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో దళిత సంఘ నాయకులు నిరసనలు నినాదాలు మధ్య కలెక్టరేట్ దద్దరిల్లింది. అనంతరం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పి గన్నవరం మండలం కుందాలపల్లి లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించిన రోడ్డుపై ఎస్సీలను వెళ్లకుండా అగ్రవర్ణాల అడ్డుకోవడాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల అయినప్పటికీ ఇంకా కులావివక్షత వెంటాడుతూనే ఉందని ఇటువంటి వ్యక్తులు సమాజంలో ఉండటం దుర్మార్గమైన చర్యని వారు మండిపడ్డారు. దళిత ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలో దళితులపై అగ్రవర్ణాలు కులవ్యక్షత చూపుతుంటే ఎందుకు మన ప్రజాప్రతినిధులు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనలో దోషులు ఎవరైతే ఉన్నారో వారిపై అట్రాసిటీ కేసులు పెట్టాలని అలాగే పి గన్నవరం మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్థానిక ఎమ్మార్వోలను సస్పెండ్ చేయాలని పలు డిమాండ్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ కు దళిత సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

## - గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 23..** గ్రామీణాభివృద్ధి బలోపేతానికి పంచాయతీ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఎంతో అవసరం అని ఈ దిశగా మంగళవారంమండల ప్రజా పరిషత్ కాజులూరు మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటల నుండి పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ మండల పరిధిలోని ముఖ్యంగా ఎంపీపీ , వైస్ ఎంపీపీలు ,జడ్పిటిసి , ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు వెలుగు సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని గ్రామాభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు

ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం. పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు, శుద్ధి నీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేందుకు మార్గదర్శకాలు ఇవ్వబడతాయనీ ఎంపీడీవో జే. రాంబాబు తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన, మరియు ప్రజల భాగస్వామ్యం మరింత పెరుగుతుందని ప్రతి పంచాయతీ తమ గ్రామ అభివృద్ధికి తగిన విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తే, సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ శిక్షణలో పాల్గొనే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ అమలు ద్వారా గ్రామాలు సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## దేశ స్వాతంత్ర్య సముపార్జన దోపిడీ రహిత సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా

# ఉద్యమించిన భగత్ సింగ్

## - సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు



**తణుకు( మనసులో మాట)మార్చి 23..** దేశానికి స్వాతంత్ర సమపార్జనతో పాటు కుల,మతాలకతీతంగా ధనిక, పేద తేడా లేని దోపిడీ రహిత సమసమాజ స్థాపనే లక్ష్యంగా స్వాత్రంత్రోద్యమంలో వీరోచితంగా పోరాడి 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే తన ప్రాణాలను ఉరికంబాలకు అర్పించిన గొప్ప విప్లవ వీరుడు భగత్ సింగ్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు.సర్దార్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తణుకు వీరనారాయణ సెంటర్లో భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ భగత్ సింగ్ తన సహచరులు రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యోద్యమంలో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉరికంబాలకర్పించిన గొప్ప పోరాట యోధులన్నారు. వారి పోరాట స్ఫూర్తితో కుల,మతతత్వాలకు అతీతంగా అవినీతి, దోపిడీ, పేదరికం,దారిద్ర్యం లేని సమసమాజ నిర్మాణ లక్ష్యసాధనకు ఉద్యమించడమే భగత్ సింగ్ కు మనం అర్పించే నిజమైన నివాళి అంటూ నివాళులర్పించారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ దేశభక్తి, పోరాటపటిమ, త్యాగనిరతి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి సీపీఐ నాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు,పుట్టా అమ్మిరాజు,బండి సత్యనారాయణ, డివిఎన్ హనుమంతరావు, కొంబత్తుల రవికుమార్,బొద్దాని మురళీ, బొద్దాని కృష్ణ కిషోర్, నూనె రాధాకృష్ణ తదితరులు భగత్ సింగ్ కు నివాళులర్పించారు.

# దొమ్మేటి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై హర్షాతిరేకాలు

## - మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం
## - కోనసీమ విద్యా ప్రదాతకు నీరాజనం
## - బి.సి.ల సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు





**అమలాపురం (మనసులోమాట) మార్చి 23:** వెనుకబడిన తరగతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని 'రాష్ట్ర పండుగ'గా ప్రకటించడం బి.సి.ల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉన్న చిత్తశుద్ధి కి ఇది నిదర్శనమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సోమవారం అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు శెట్టిబలిజ సామాజిక వర్గ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో బి.సి.ల కష్టాలను స్వయంగా చూసిన మంత్రి నారా లోకేష్ అప్పట్లో ఇచ్చిన హామీని నేడు నెరవేర్చారని కొనియాడారు. దొమ్మేటి సేవలను గుర్తించి, రాష్ట్ర పండుగగా నిర్వహించడం ద్వారా శెట్టిబలిజ సామాజిక వర్గానికి సముచిత గౌరవం లభించిందన్నారు. నాడు దొమ్మేటి కోనసీమలో విద్యకు వేసిన పునాదిని, నేడు చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బి.సి.లకు వెన్నెముకగా ఉంటుందని, సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, పవన్ కళ్యాణ్ సహకారంతో కోనసీమ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దొమ్మేటి వెంకటరెడ్డి చూపిన మార్గంలో పయనిస్తూ, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, శెట్టిబలిజ సంఘ ప్రతినిధులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కూటమితోనే అభివృద్ధి

**తణుకు (మనసులో మాట) మార్చి 23..** పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బొంతు శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్తుందని, గ్రామ శివారు ప్రాంతాలలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో స్థానిక శాసనసభ్యుడు అరిమిల్లి రాధాకృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రెటరీ పోతిరెడ్డి శ్రీను జిల్లా నాయకులు కునుకు జనార్ధన్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సెక్రెటరీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రౌతులపూడి లో మంచినీటి కోసం కటకట

## - స్పందించని పంచాయతీ అధికారులు



**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 23:** మండలంలోని రౌతులపూడి గ్రామంలో పాత బ్యాంక్ వీధిలో మంచినీటి కోసం మహిళలు కటకటలాడుతున్నారు. మంచినీటి పంపు మరబత్తులు చేపట్టాలని పలుమార్లు పంచాయతీ చుట్టూ తిరిగిన అధికారులు పట్టించకపోవడంతో సోమవారం మహిళలు ఆందోళన చేపట్టారు. వాళ్ల తెలిపిన వివరాల ప్రకారం మా వీధిలోని సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నామని మాకు మంచి నీరు కోసం ప్రధానంగా చేతి పంపు పై ఆధారపడ్డామని సుమారు రెండు నెలల నుండి మంచి నీటి పంపు పనిచేయకపోవడంతో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆ వీధి మహిళలు వాపోతున్నారు. ఇన్ని కష్టాలు పడుతున్న కనీసం పంచాయతీ అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక మంచినీటి పంపు దగ్గర మహిళలు ఆందోళన చేపట్టారు. ఇప్పటికైనా మా సమస్య తీర్చుకుంటే పంచాయతీ కార్యాలయం ముందు బయటఇస్తామని మహిళలు తెలిపారు. రానున్న వేసవి శ్రీరామనవమి దృష్టిలో పెట్టుకుని త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా పంచాయతి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. రేపు లచ్చిరెడ్డిపాలెం జరిగే ప్రజా దర్బారు నందు ఈ సమస్యపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కు వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# కాకినాడలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అదనపు కమీషనర్ కే. టీ. సుధాకర్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె.టి. సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.మెయిన్ రోడ్, దేవాలయం వీధి, సామర్లకోట రోడ్డులో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు ను తనిఖీ చేసి, పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. అనంతరం వివేకానంద పార్క్ సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి నిర్వహణను పరిశీలించారు.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి



**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 23 :** మండలంలోని రౌతులపూడి గ్రామంలో పాత పశువుల హాస్పిటల్ సమీపంలో వర్షం నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి వెంట సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షం నీరు రోడ్డుపై నిలువ ఉండటంతో ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదాల గురి అవుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు కనీసం కనీసం స్పందించకపోవడం ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఒకపక్క దిగిపోవడంతో అక్కడ నీళ్లు నిలువ ఉండడంతో అటువైపు వస్తున్న వాహనదారులు వాహనాలు జారీ ప్రమాదల గురి అవుతున్నారని అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.




రౌతులపూడి మండలంలో

# నేడే ప్రజా దర్బార్

- ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించనున్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ
- రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, యాళ్ళ జగదీష్

**రౌతులపూడి (మనసులో మాట )మార్చి 23:** మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమంను మంగళవారం నిర్వహిస్తున్నట్లు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, ప్రతిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యాళ్ల జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పై ప్రజల నుండి వినతి పత్రాలు స్వయంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్వీకరిస్తారని వారు తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను అర్జీలు పెట్టుకోవచ్చు నని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## భారత్ గ్యాస్ సిలిండర్లను ఆన్లైన్లో ద్వారా బుక్ చేసుకున్న వారికి గ్యాస్

- జీసీసీ మేనేజర్ విజయలక్ష్మి



**రంపచోడవరం మనసులో మాట మార్చి 23..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల భారత్ గ్యాస్ కస్టమర్స్‌కు తెలియజేయునది ఏమనగా, గ్యాస్ సిలిండర్ తీసుకోవడానికి వచ్చే ప్రతి కస్టమర్ తప్పనిసరిగా ముందుగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. ఆన్‌లైన్ బుకింగ్ చేసిన తరువాత మాత్రమే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడును. కావున కస్టమర్లు గ్యాస్ సిలిండర్ తీసుకోవడానికి వచ్చే ముందు తప్పనిసరిగా ఐ వి ర్ ఎస్ ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకొని రావలసిందిగా కోరడమైనది. బుకింగ్ లేకుండా గ్యాస్ సిలిండర్ ఇవ్వబడదు. ఈ విషయాన్ని కస్టమర్లు గమనించి సహకరించవలసిందిగా అడ్డతీగల భారత్ గ్యాస్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి తెలిపారు. అలాగే కస్టమర్లకు సౌకర్యార్థం రాజవొమ్మంగి, వై. రామవరం మండలాల్లోని చవిటిదిబ్బలు పాయింట్ మరియు గంగవరం పాయింట్‌లలో కూడా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంచబడతాయని తెలియజేయడమైనది. ఆ ప్రాంతాల కస్టమర్లు తమకు సమీపంలోని పాయింట్‌లో ఆన్లైన్ బుకింగ్ చేసిన తర్వాత గ్యాస్ సిలిండర్‌ను పొందవచ్చని తెలిపారు. కస్టమర్లు ముందుగా బుకింగ్ చేసి, నిర్ణీత పాయింట్ వద్ద గ్యాస్ సిలిండర్ తీసుకొని సహకరించవలసిందిగా అడ్డతీగల భారత్ గ్యాస్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి కోరారు.

## వాడపల్లి వెంకన్న కళ్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**కొత్తపేట మనసులో మాట మార్చి 23..** వాడపల్లి వెంకన్న వార్షిక కళ్యాణ తీర్థ మహోత్సవములు సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లుపై మంగళవారం సాయంత్రం 4.30 లకు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శాసన సభ్యులు బండారు సత్యానందరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశము నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు తెలిపారు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

### ఎల్పిజి గ్యాస్ బదులుగా

# ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగించుకోవాలి

- జెసి నిశాంతి





**అమలాపురం(మనసులోమాట) మార్చి 23:** ఎల్పిజి గ్యాస్ బదులుగా ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం వల్ల పరాయి దేశాలపై ఆధార పడకుండా స్వయం సమృద్ధి సాధ్యపడి ఆర్థికంగా పర్యావరణానికి చాలా ప్రయోజనక రమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి తెలిపారు. సోమవారం మొట్టమొ దటిసారిగా కోనసీమ జిల్లాలో హోటల్ యాజమాన్యాలు పర్యాటక సంక్షేమ వసతి గృహాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ కు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై మేధో మదన సద స్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త ఇంధన సరఫరా గొలుసుపై, ముఖ్యం గా భారతదేశం వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలపై తీవ్ర ప్రభావం చూపి గ్యాస్ కొరత ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కొరత సంక్షోభాన్ని అధిగమించేందుకు మేధో మథన సదస్సు ద్వారా పలు కంపెనీలు ప్రతిని ధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సౌర శక్తి విద్యుత్ బయోగ్యాసు పైప్ లైన్ గ్యాస్ వంటి ప్రత్యా మ్నాయ మార్గాల ద్వారా యూనిట్ల స్థాపన కై అవగాహన పెంపొందించారు. ఎల్పిజి కొరతను అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలైన విద్యుదీకరణ, ఎలక్ట్రికల్ కుకింగ్
అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న అంశం అన్నారు. గ్యాస్ సిలిండ ర్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇండక్షన్ స్టవ్‌ల వాడకాన్ని పెంచా లని నిపుణులు సూచిస్తు న్నారన్నారు.సౌర శక్తి, ఇతర పునరుత్పాదక ఇంధనాలతో అనుసంధానించినప్పుడు ఈ విధానం అత్యంత చౌకైన మార్గమన్నారు. సౌరశక్తి విద్యుత్ యూనిట్లు ప్రచారాన్ని గ్రామీణ స్థాయికి తీసుకుని వెళ్లాలని సూచించారు.
బయో-సిఎన్‌జి, కంప్రెస్డ్ బయోగ్యాస్ వ్యర్థాల నుండి ఇంధనాన్ని తయారు చేయడంపై సమగ్రమైన చర్చ జరిగిందన్నారు. వ్యవసాయ వ్యర్థాలు, మున్సిపల్ చెత్త మరియు పశువుల పేడ ద్వారా బయోగ్యాసును ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రక్రియ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా దిగుమతుల భారాన్ని తగ్గిస్తుందన్నారు.గ్రీన్ హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనంగా పిలవబడే గ్రీన్ హైడ్రోజన్‌ను వంట గ్యాస్ లో కొంత శాతం కలపడం గురించి చర్చించడం జరు గుతుందన్నారు.ఈ గ్యాస్ మరింత సురక్షితం నిరంతర సరఫ రాను నిర్ధారిస్తుందన్నారు.
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూపొందించిన సూర్య నూతన వంటి ఇండోర్ సోలార్ కుకింగ్ సిస్టమ్స్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించారు.
ఇంధన వైవిధ్యం కేవలం ఒకే రకమైన ఇంధనంపై ఆధారపడకుండా, వంట అవసరాల కోసం వివిధ రకాల ఇంధన వనరులను అందుబాటులోకి తెచ్చుకో వాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింద న్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల దృష్ట్యా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను పెంచినట్లుగానే, గ్యాస్ నిల్వలను కూడా పెంచడం.స్వయం సమృద్ధి విదేశీ గ్యాస్ దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, దేశీయంగా లభించే వనరులను గరిష్టంగా వినియోగించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ భద్రత దృష్ట్యా ఇంధన స్వయం సమృద్ధి అనేది ప్రస్తుత తరుణంలో అత్యంత కీలకమన్నారు. సొంతంగా ఉత్పత్తి చేసుకునే విద్యుత్ లేదా బయోగ్యాస్ ధరలు మన నియంత్రణలో ఉంటాయ న్నారు.కార్బన్ ఉద్గారాల తగ్గింపు వ్రా+ కంటే విద్యుత్ సౌర శక్తి బయోగ్యాస్ వంటివి తక్కువ కాలుష్యాన్ని కలిగిస్తాయన్నారు బయోగ్యాస్ తయారీ ద్వారా పట్టణ గ్రామీణ వ్యర్థాలను సమర్థవం తంగా ఇంధనంగా మార్చవచ్చునని ఇది స్వచ్ఛ భారత్ లక్ష్యానికి కూడా సహకరిస్తుంద న్నారు జిల్లా పౌరసరఫరా ల అధికారి ఏ ఉదయభా స్కర్ ప్రసంగిస్తూ ఇరాన్- ఇజ్రాయెల్ వంటి యుద్ధ వాతావరణం నెలకొన్న ప్పుడు సరఫరా గొలుసు దెబ్బతిన్నా, మన దేశీయ వనరులు మనల్ని ఇబ్బంది ప డ కుం డా కాపాడతాయ న్నారు ది గు మ తు ల పై ఆధారపడటం తగ్గితే, అం త ర్జా తీ య సంక్షోభాల సమయంలో కూడా దేశంలో ఇంధన కొరత ఏర్పడదన్నారు.ప్రతి పౌరుడు బాధ్యతగా కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఆధారిత ఇండక్షన్ స్టవ్ వంటను అలవాటు చేసుకోవాలన్నారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా వంటకు ఇతర అవసరా లకు ఉచితంగా, స్వచ్ఛ మైన ఇంధనాన్ని పొందవచ్చునన్నారు శిలాజ ఇంధనాల కంటే పునరుత్పాదక ఇంధనాల వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాల న్నారు.భారత ప్రభుత్వం కూడా పిఎం సూర్య ఘర్ యోజన వంటి పథకాల ద్వారా రాయితీలతో ప్రజలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహిస్తోందన్నా రు. హోటల్ యజమాన్యా లు ప్రతినిధులు తమకు అవసరమైన ఎల్పిజి గ్యాస్ కు బదులు గా ప్రత్యా మ్నాయ యూనిట్లు నెలకొల్పడంలో ముందుకు వస్తే వాటిని ప్రభుత్వానికి నివేదించి రాయితీలతో ఏర్పాటుకు తగు చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు. అలాగే పర్యాటక రంగం దేవస్థానంలో ప్రత్యామ్నాయ యూనిట్లు ఏర్పా టుకు ప్రభుత్వ పరంగా తగిన సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గోదావరి పైప్ లైన్ గ్యాస్ సౌరశక్తి నెట్ కాప్, ఎలక్ట్రికల్ కుకింగ్ సిస్టం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకిచ్చిన హామీలు నీటిలోని రాతలాగా మారాయి



**తణుకు (మనసులో మాట) మార్చి 23..** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ల ఆశయ సాధన కోసం విద్యార్థులు,యువత కృషి చేయాలని ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో వీరి పాత్ర చాలా కీలకమని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్( ఏ ఐ యస్ ఏ )జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మెరుపో జాన్ రాజు లు అన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ ల 95వ. వర్ధంతి సందర్భంగా తణుకులో స్థానిక కొమ్మాచెరువు సమీపంలో సోమవారం ఉండ్రాజవరపు మురళి అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా టి. అప్పలస్వామి, మెరిపో జాన్ రాజు లు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 అక్టోబర్ 7న పంజాబ్ లోని లాయల్ పూర్ జిల్లా బంగా గ్రామం లో జన్మించారని చిన్ననాటి నుండి బ్రిటిష్ వ్యతిరేక ఆలోచనలు ఏర్పరచుకున్నారని వారు అన్నారు. 1917 లో సోవియట్ విప్లవంతో భగత్ సింగ్ విప్లవ మార్గాన్ని ప్రయణించాలని నిశ్చయించుకున్నాడని 1926 లో సుఖదేవ్ భగవతి చరణ్,యస్ పాల్ తదితరులతో లాహోర్లో యువజన సభ అనే బహిరంగ వేదికను భగత్ సింగ్ స్థాపించారని ఆ తర్వాత ఈ సంస్థను హిందుస్థాన్ సోషలిస్ట్ ప్రజాతంత్ర సంఘంగా మార్చారని వారు తెలిపారు. అనంతరం 1927 లో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా ఆందోళన సందర్భంగా లాలా లజపతిరాయ్ ని తీవ్రంగా కొట్టి చంపిన పోలీస్ అధికారిని కాల్చి చంపారని పారిశ్రామిక వివాదాల బిల్లు ప్రజాభద్రత బిల్లు ద్వారా భారత ప్రజలను మరింత అణిచివేసే బ్రిటిష్ ప్రయత్నానికి నిరసనగా పార్లమెం ట్ ముందు పొగ బాంబు వేసి భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవులు బటకేశ్వర దత్తు కరపత్రా లను పంచుతూ పోలీసులకు లొంగిపోయారని వారు తెలిపారు. అనంతరం కోర్టు విచారణలో బ్రిటీష్ వారి తప్పుడు పాలన తమ సంస్థ ఆశయాలు వివరించారని అయినా సరే బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవులకు మరణ శిక్ష విధించింద న్నారు. దేశ ప్రజలంతా పెద్ద ఎత్తున నిరసనలు తెలిపినప్పటికీ 1931 మార్చి 23 న బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ రాజ గురు సుఖదేవులను అన్యాయంగా ఉరితీసిందని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము అధికారంలోకి రావడం కోసం విద్యార్థులకు యువతకు అనేక రకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వీరికి ఇచ్చిన హామీలు నీటిలో రాతల లాగ మిగిలిపోతున్నా యని ధ్వజమెత్తారు. బి. శివాజీ, కె. షణ్ముఖ్, సి. హెచ్. తనుష్, బి హేమసాయి, బి. లోకేష్, ఎన్. జగదీశ్, ఏ. సుమిత్ పాల్గొన్నారు.

# దొమ్మేటి ఆశయాల సాధనకు కృషి చేద్దాం

- ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఉత్సవం - కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన శెట్టిబలిజ సంఘ నేతలు
- శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి కి ఘన నివాళులు అర్పించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.




**కాజులూరు (మనసులో మాట) మార్చి 23..** శెట్టిబలిజ జాతి పితామహుడు, సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కాజులూరు మండలం దుగ్గదుర్రు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శెట్టిబలిజ సంఘ నాయకులు, కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం కాజులూరు మండలం దుగ్గదూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి అని కీర్తించారు. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని, విద్య యొక్క ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధైర్యశాలి దొమ్మేటి వెంకటరెడ్డి అని కీర్తించారు. జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. శెట్టి బలిజల జాతి గౌరవాన్ని నిలబెట్టిన దొమ్మేటి వెంకటరెడ్డి ఆదర్శప్రాయులన్నారు. దొమ్మేటి జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకు కట్ చేశారుఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, వనుము వీరబ్రహ్మం మేడిశెట్టి పెద్ద మండల తెదేపా అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి చందాల బాబి చీకట్ల సూరిబాబు గుబ్బల నాగేంద్రకుమార్ వల్లు అర్జునరావు రెడ్డి శేషారావు సిరిపురం దుగ్గదుర్రు డీ సీలు వేపకాయల బాబ్జి, కృష్ణ చైతన్య కడలి రాంపండు పింకే భీమన్న స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు..



## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

**ముమ్మిడివరం ( మనసులో మాట) మార్చి 23..** పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ముమ్మిడివరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు సోమవారం పట్టణ అధ్యక్షులు బొంతు సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొంతు సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల అభ్యున్నతికి, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన మహానీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంపీపీ కోలా బాబ్జి, జడ్పిటిసి కుడిపూడి శంకర్రావు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ కార్యదర్శి కోన వెంకట శ్రీనివాస్ ,దొమ్మేటి ఆప్పారావు, వైస్ ఎంపీపీ మట్టపర్తి సురేష్,రాయుడు చిన్న, కాంద్రేగుల త్రిమూర్తులు, సర్పంచులు మట్టపర్తి సత్యనారాయణ, సానబోయిన పులయ్య , ముమ్మిడివరం మండల్ యూత్ విభాగ అధ్యక్షుడు విత్తనాల మహేష్, కోరసిక సత్తిబాబు, వాసంశెట్టి రాంబాబు, దొమ్మేటి జానీ, మట్టపర్తి బుజ్జి, సానబోయిన ప్రసాద్, దొమ్మేటి ప్రసాద్ పాల్గొన్నారు.

## లింగంపర్తి శివారు ములగల మెట్ట రహదారి సమస్యపై ఆందోళన ...



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పరిధిలోని లింగంపర్తి గ్రామం శివారు ములగల మెట్ట ప్రాంత నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత యాభై సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, ఇప్పటికీ సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళనకు ఏలేశ్వరం మాజీ నగర పంచాయతీ చైర్మన్ అలమండ చలమయ్య మద్దతు తెలిపారు. అలాగే సీపీఐ (ఎంఎల్) మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ, ప్రజలకు సరైన రహదారి కల్పించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఆందోళనకారులు ఎమ్మార్వో కుసరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూరెల సత్తిబాబు, కడియం శెట్టి వాసు, తొండారపు రాంబాబు, తదితరులతో పాటు ములగల మెట్ట ప్రాంత నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల దీర్ఘకాల సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ సమస్య లను డి.ఆర్.సిలో తెలిపిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ




**కాకినాడ (మనసులో మాట ) మార్చి 23..** కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డి ఆర్ సి ) సమావేశంలో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రమణయ్యపేట,జె. అన్నవరం రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయలని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కోరారు. అలాగే రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ పంటకు నిరంతరాయంగా సాగునీరు అందించేందుకు కాలువల మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తోపాటు కలెక్టర్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి రిపోర్టర్ పండు అకాల మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



**రంపచోడవరం మనసులో మాట మార్చి 23..** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన సాక్షి మాజీ రిపోటర్ రౌతు పండు ఇటీవల గుండెపోటుతో మరణించారు, గోకవరంలో ఈ రోజు పెద్ద రోజు కావడంతో వారి ఇంటికి వెల్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించరు.మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకోబోతున్న శ్రీనివాసరెడ్డి

**అనపర్తి (మనసులో మాట) మార్చి 23:** సీనియర్ పాత్రికేయుడు, అనపర్తి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరెడ్డిని ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసినట్లు ప్రజాపత్రిక గౌరవ సంపాదకుడు సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరెడ్డి పాత్రికేయ వృత్తిలో చూపిస్తున్న ప్రతిభ నైపుణ్యాలను ప్రశంసిస్తూ, ప్రోత్సహిస్తూ ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈనెల 29న రాజమండ్రి ఆదిత్య డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో జరిగే ప్రజా పత్రిక 99 వ వార్షికోత్సవం కార్యక్రమంలో, ముఖ్య అతిథులు చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డికి పురస్కారాన్ని అందిస్తామని సుదర్శన్ తెలిపారు. రాష్ట్రపతి పురస్కార గ్రహీత డి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగే వార్షికోత్సవ సభకు, అనేకమంది ప్రముఖులు విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. వారిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. కాశీం, 20 లక్షల పుస్తకాలు సేకరించి ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న మైసూర్ కు చెందిన అంకె గౌడ, ఢిల్లీ విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ జె.లక్ష్మీరెడ్డి, ప్రముఖ హేతువాది ఇసనాక మురళీధర్, కడప సి పి బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు శ్రీ జానమద్ది విజయభాస్కర్, 196 దేశాలు చూసి వచ్చిన ప్రపంచ పర్యాటకురాలు, బాట్మింటన్ జాతీయ క్రీడాకారిణి డాక్టర్ నర్మదా రెడ్డి, మోటారు సైకిల్ పై భారత దేశాన్ని చుట్టివచ్చి, ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రశంసింప బడిన ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ ఎల్. ఎన్ ఆర్," ప్రాణహిత " కవి సన్నిధానం నరసింహ శర్మ, తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నట్లు సుదర్శన్ తెలిపారు. ఉత్తమ జర్నలిస్టుగా కర్రి శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కావడం పట్ల, అనపర్తి ప్రముఖులు హర్షం ప్రకటించారు.

## నేటి యువత భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలి..

- సీనియర్ జర్నలిస్ట్ ఎండి అధికార్





**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 23..** నేటి యువత భగత్ సింగ్ ని ఆదర్శం గా తీసుకోవాలని ఏలేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ ఏ.పీ.డబ్ల్యూ. జె. ఎఫ్. రాష్ట్ర నాయకుడు ఎం. డి అధికార్ సోమవారం యువతకి పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో వెంగళరావు కాలనీ లో భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకని మండల కేంద్రం మైన ఏలేశ్వరం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.డి అధికారి మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.

స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో 23 సంవత్సరాల వయసులోనే సాయుధపడటం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో యువతని ఉత్తేజపరిచి ఉరితాన్ని ముద్దాడిన మహా మనిషి భగత్ సింగ్ అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను పూర్తిగా తీసుకొని నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయ అక్రమాలపై అన్యాయాలు అక్రమాలపై పోరాటం సరుపాలని కోరారు. అలాగే సోమరాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సమాజంలో యువత బానిసత్వం వేపు అడుగులు వేయకుండా. పోరాటం వైపు అడుగులు వేసి పోరాటం చేయాలని సమస్యల సాధనకు అడుగులు వేయాలని అన్నారు. ప్రశ్నించేవారు లేకపోతే పాలించేవారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి ప్రజలను బానిసత్వంలోకి నేడుతున్నారంటూ ఆయన అన్నారు. ప్రతి సమస్య సాధనకు సిపిఎం అండగా ఉంటుందన్నారు

అలాగే ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పిల్ల రాంబాబు, గండి వెంకట్రావు ,దేగల సుబ్బయ్యమ్మ ,జామ్ యాకూబ్ ,కొల్లి సుశీల ,టీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్యారి షుగర్ పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- 850 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చెయ్యొద్దు
- పరిశ్రమ మూసివేతపై స్పష్టత ఇవ్వాలి - సిఐటియు కాకినాడ రూరల్ కమిటి డిమాండ్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామ పరిధిలో ఉన్న ప్యారి షుగర్ పరిశ్రమలో దాదాపుగా 850 మంది కాంట్రాక్ట్ కార్మికులు పరిశ్రమ మూసివేత పై స్పష్టత ఇవ్వాలని పని నిరుపదలు చేసి ఆందోళన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.



ప్యారి షుగర్ కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు కాకినాడ రూరల్ మండలం కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ కాకినాడ రూరల్ లో ఉన్న పెద్ద పరిశ్రమల్లో ఒకటైన ప్యారి షుగర్ పరిశ్రమను లో రా షుగర్, అయి పోయిందని పరిశ్రమ నష్టాల్లో ఉందని ప్రచారం చేస్తున్నారు.

ఈ నెల రోజులు కాలంలో ప్యారి సుగర్ పరిశ్రమ పర్మినెంట్ కార్మికులందరూ మెయిన్ బ్రాంచ్ తమిళనాడుకు మరియు ఇతర పరిశ్రమలకు ట్రాన్స్ఫర్ ల మీద వెళ్ళిపోతున్నారు. మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో షుగర్ మొత్తం ఖాళీ అవుతున్న రావలసిన మెటీరియల్ రాకపోవడంతో కార్మికుల్లో ఆందోళన ప్రారంభమైందన్నారు. పరిశ్రమ యాజమాన్యం తక్షణం కార్మికుల అనుమానాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 850 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దన్నారు. కార్మికుల జీవితాలతో యాజమాన్యం ఆటలు సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ సగిలి సమ్మోహన్, జిల్లా లేబర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు.

## స్వాతంత్ర ఉద్యమ విప్లవ వీరుడు..

### భగత్ సింగ్ 95 వ వర్ధంతి

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 23..** స్థానిక వినోద్ మిశ్రా నగర్లో సిపిఐఎంఎల్ నాయకత్వంలో స్వాతంత్ర ఉద్యమ విప్రోకారుడు భగత్సింగ్ 95వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. విప్లవ జ్యోతి ఉరి కంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ సిబిఐ ఎంఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ -రాజు గురు- సుఖదేవ్ ల కు జోహార్ జోహార్లు అర్పిస్తూన్నారు. దేశం కోసం అతి చిన్న వయసు లో భగత్ సింగ్ బ్రిటిష్ మూక లను గడగడ లాడించి వారికీ కంటి మీద కునుకు లేకుండా చేసిన గొప్ప యువ కిషోర్ భగత్ సింగ్ అన్నారు.అతన్ని ఏదో విధంగా ఉరి తీయాలని కుట్ర పన్నిన బ్రిటిష్ తెల్లదొల్లకు సీక్రెట్ గా మద్దతు ఇచ్చిన మన మహాత్మాగాంధీ చేసిన దేశద్రోహం వ్యాఖ్యనించారు.ఆయన్ని ఒక అరాచక వ్యక్తిగా ఉద్యమానికి పనికిరాని వ్యక్తిగా తప్పుడు ప్రసారం చేసిన గాంధీ వాదులు కారణంగానే ఆయనకు ఉరి కాంభం ఎక్కించారని అన్నారు. ఆనాడు భగత్ సింగ్- రాజు గురు, సుఖదేవుల-అల్లూరి సీతారామరాజు వంటి గొప్ప వీరులు లేకపోతే ఈరోజు దేశ స్వాతంత్రం మనకు ఉండేది కాదని అన్నారు. నేటికీ మనకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రం పూర్తిగా రాలేదనికారణం భూస్వాములు పారిశ్రామిక వేత్తలు పెట్టు బడిదారులు దోపిడి పాలకవర్గాల చేతుల్లోనేఉందన్నారు. వారి వల్ల పేద ప్రజలు మధ్యతరగతి వర్గం నలిగిపోతున్నారు.మన దేశానికీ ఇంకా స్వతంత్ర యం రాలేదని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు అన్నారు. మన దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి నాయకులు ఆరోజు బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా ఉన్న వారే అని నేటికీ మనదేశంలో నీతి నిజాయితీని మంట కలిపి విదేశీ పెట్టుబడిదారులతో కొమ్మక్కే దేశానికి నష్టం తీస్తున్నారని అన్నారు యువతరం ఆనాటి భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవుల ఆశయాలతో ఆ స్ఫూర్తితో నేటి యువతరం నడవాలని కానిపక్షంలో మనలను దేశ పాలకులు బానిస వైపు మన జీవితాలను నడిపిస్తారని నేటికీ ఓటుకు నోటుగా జరుగుతున్న దుర్మార్గపు విధానాలను ఎండగట్టాలని గణేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మహిళలు పురుషులు కోసిరెడ్డి గణేశ్వర రావు గునాపు సాయి కందుల వరలక్ష్మి గుమ్మడి పాదాలమ్మ గూనాపూ వరలక్ష్మి అక్కా రెడ్డి భవాని పిల్లకాంతం,వంశీ పచ్చిమళ్ళ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .



## యానాంలో కోలాహలంగా చివరి రోజు నామినేషన్లు

- జాతీయ కాంగ్రెస్ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్
- ఎన్డీఏ కూటమి తరఫున మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు
- టీవీకే పార్టీ తరఫున తోట రాజు - 15 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు
- ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ







**యానాం (మనసులో మాట) మార్చి 23:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. చివరి రోజైనా సోమవారం ప్రధాన అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్లను అటహసంగా దాఖలు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున తన నామినేషన్ ను దాఖలు చేయగా, ఆయన మద్దతుదారులు మరో రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి నుంచి ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లాడి కృష్ణారావు నామినేషన్ను దాఖలు చేశారు అదేవిధంగా టీవీకే పార్టీ అభ్యర్థిగా తోట రాజు తమ నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన అభ్యర్థులు స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించి మద్దతు దారులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనా అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మెల్లం శ్రీనివాసరావు, నాటి బురయ్య, గొల్లపల్లి భారతి, తిరుకోటి ఆదిమూర్తి, జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున గొల్లపల్లి సతీమణి లక్ష్మీ స్నేహ మెడపాటి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే గిడ్డి బాలరాం, అరదాడి పోసయ్య, సూరిమిల్లి సుబ్బారావు, నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా పరివర్తన్ రాజుయితి పార్టీ నుంచి గొల్లపల్లి లీలావతి తమిళగ వెట్రి కళగం పార్టీ నుంచి తోట నాగలక్ష్మి, ఆల్ ఇండియా ఎన్.ఆర్ కాంగ్రెస్ మల్లాడి ఉదయలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా జనిపల్లి వెంకన్న బాబు, టేకుముడి కనకలక్ష్మి, కాళ్ల వెంకటరత్నం, షేక్ అహ్మద్షా ఖాదర్, ఈలప్రోలు విష్ణు వర్ధనరావు ఇండిపెండెంట్గా నామినేషన్లు దాఖలు చేశారు.



## భద్రాద్రి సీతారాముల కళ్యాణానికి సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ చైర్మన్ స్వయంగా నేసిన పట్టు వస్త్రాలు సమర్పణ

- ఇంటెక్ గ్రూప్ ఆధ్వర్యంలో ఎస్.ఎస్. జయరాజుకు ఘన సన్మానం
- సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాల తయారీకి ప్రత్యేక గుర్తింపు

**ఎటపాక( మనసులో మాట)మార్చి 23:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఈనెల 27 న వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి చేనేత కళాకారులు ప్రతి సంవత్సరం తమ భక్తి, నైపుణ్యాలను ప్రతిబింబిస్తూ పట్టు వస్త్రాలను సమర్పించడం ఒక పవిత్ర సంప్రదాయంగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ చైర్మన్ ఎస్.ఎస్. జయరాజు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నేసిన పట్టు వస్త్రాలను శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సమర్పిస్తున్నారు.

ఈ మహత్తర సేవా కార్యక్రమాన్ని సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ చైర్మన్ శ్రీ ఎస్.ఎస్. జయరాజు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. వారి విశిష్ట సేవలను గుర్తిస్తూ భద్రాచలంలోని ఇంటెక్ గ్రూప్ బ్రాంచ్ తరపున ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా, భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటెక్ గ్రూప్ తరపున బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర కుమార్ , బ్రాంచ్ ఇంజనీర్ అభినయ్ దేగల పాల్గొని, జయరాజు ని మరియు వారి బృంద సభ్యులను మొమెంటో మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మంత్రి సవిత దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



**మండపేట (మనసులో మాట ) మార్చి 23..** రాజమహేంద్రవరం నగరంలోని లాస్పిన్ హోటల్లో బస చేసిన రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ని ఆంధ్రప్రదేశ్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ( టి ఎన్ యు ఎస్ ) నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీరుతెన్నులు, పరిపాలన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్న విధానంపై మంత్రి ఉపాధ్యాయ నాయకులను అడిగి తెలుసుకున్నారు. టి ఎన్ యు ఎస్ రాష్ట్ర నాయకులు జయరాజు , ఆర్ ఎస్ ఎన్ మూర్తి జిల్లా ప్రతినిధులు మంత్రి తో సమావేశమై ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ఉపాధ్యాయుల పదోన్నతుల అంశాలపై ప్రత్యేకంగా విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం విద్య సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు సంఘ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి



**తణుకు (మనసులో మాట)మార్చి 23..** ప్రముఖ సంఘసంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా తణుకు పట్టణంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శెట్టిబలిజల ఆత్మగౌరవ శిఖరం, విద్యాప్రదాత దొమ్మేటి వెంకటరెడ్డి సేవలకు దక్కిన గొప్ప గౌరవం అని కొనియాడారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, శెట్టిబలిజల ఆత్మగౌరవ ప్రతీక దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . ఈ నిర్ణయం బడుగు, బలహీనవర్గాల ఆత్మగౌరవానికి లభించిన ఒక చారిత్రాత్మక గుర్తింపు అని పలువురు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేసుకున్నారు.



మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా

## 'భవాని శంకర్' బాధ్యతల స్వీకరణ..

- పాడా పీడీకి అదనపు బాధ్యతలు
- ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియామకం

**పిఠాపురం, (మనసులో మాట)మార్చి 23:** పిఠాపురం ప్రాంతాభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హెచ్. భవాని శంకర్ సోమవారం పిఠాపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ అదనపు బాధ్యతలను స్వీకరించిన ఆయన, పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కొంతమూరు గ్రామ సీనియర్ నాయకులు డాక్టర్ అలీ ని పరామర్శించిన చెల్లుబోయిన వేణు





**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మిర్జా మౌలా అలీ ఇటీవల కాలంలో చిన్నా ప్రమాదం జరిగి నడుముకు దెబ్బ తగిలి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఈరోజు కొంతమూరు గ్రామంలో ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. తూర్పుగోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ వేణు మాట్లాడుతూ త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాలు పంచుకోవాలని ఆ భగ వంతుడిని కోరుకుంటున్నానని అన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం చాలా అవసరం

### - జోనల్ స్థాయి శరీర సౌష్టవ పోటీలు ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం




**కాజులూరు (మనసులో మాట) మార్చి 23..** కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన జోనల్ స్థాయి శరీర సౌష్టవ పోటీలు వైభవంగా జరిగాయి. ఈ పోటీలకు 9 జిల్లాల నుండి భారీ సంఖ్యలో క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని, కూటమి ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో తొలిదశ క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహించగా, న్యాయనిర్ణేతలు వారి ఫిట్‌నెస్, శరీరాకృతి, స్టేజ్ ప్రెజెన్స్ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. మొత్తం 48 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ పోటీలలో కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు 10 విభాగాల్లో నిర్వహించగా, ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.3000, రూ.2000, రూ.1000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని "చాంపియన్ ఆఫ్ చాంపియన్స్" పేరిట ప్రత్యేకంగా నిర్వహించగా, ఇండియన్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్, అమేచ్యూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చుండ్రు వీర్రాజు చౌదరి, తాడి మాచారెడ్డి, కోట తాతబ్బాయి, సనపల ధనరాజు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 23:** స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక విద్యాదాత దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలను సోమవారం తాళ్ళరేవులో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్ పీ డీ ఓ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన జీవిత విశేషాలను వివరించారు. ప్రభుత్వం జీఓ నెంబర్ 629 ని విడుదల చేసి అధికారికంగా గుర్తించినందు కృతజ్ఞతలు తెలిపారు. తోలుత తాళ్ళరేవు చెరువుగట్టు సెంటర్ లో మండల శెట్టి బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి సభ నిర్వహించారు. బీమా బాయి మహిళా మండలి కార్యాలయంలో వాసం శెట్టి నందివర్ధన అధ్యక్షతన దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలను శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, కాదా గోవిందకుమార్, అత్తిలి బాబూరావు, టేకుమూడి ఈశ్వరరావు, గుత్తుల సూర్యనారాయణ, పంపన రామకృష్ణ , పిల్లి సత్తిబాబు, విత్తనాల రామకృష్ణ, వాసం శెట్టి శ్రీనివాస్, గంజా సూరిబాబు, కాలా సూరిబాబు, బొంతు మోహన్, రోళ్ళ చక్రవర్తి , జక్కల ప్రసాద్ బాబు, ఉంగరాల బూరిబాబు, పితాని బాల వెంకటరమణ, విత్తనాల కరిమిల స్వామి, రాయుడు గోవిందు, సూరంపూడి కుమార్, కాలా వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకట్, కందేపల్లి శ్రీనివాస్, మట్టపర్తి శ్రీ నివాస్, కదలి భైరవ మూర్తి, మేడిశెట్టి నారాయణరావు, కొప్పిశెట్టి శ్రీనివాస్, కుడుపూడి మల్లేశ్వరరావు, పిల్లి పరదేశి రావు, బొంతు శ్రీనివాస్, కదలి శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా

# కూటమి ప్రభుత్వ పాలన

### - ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 23..** విద్య,వైద్యం,వ్యవసాయ రంగాలకు ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మండపేట నియోజక వర్గ శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు పేర్కొన్నారు.కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామంలో సర్పంచ్ ఆచంట సత్య నారాయణ ఆద్వర్యంలో సోమవారం జరిగిన పలు కార్యక్రమంలో ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ రెండు విలేజ్ హెల్త్ క్లినిక్ లు, శంకుస్థాపన చేసిన అనంతరం సి సి రహదారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేగుళ్ళ మాట్లాడుతూ... మండపేట నియోజక వర్గంలో గ్రామాలకు రహదారులు, డ్రెయినేజీ లు వంటి మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ వివరించారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు గా సీఎం చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని ప్రశంసించారు. ఏపీ కి జీవనాడులు అయిన అమరావతి, పోలవరం ప్రాజెక్టులు సీఎం చంద్రబాబు పాలనలో పరుగులు పెడుతున్నాయని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండల తీర్మానం ఇవ్వకపోవుట వలన కోరుమిల్లి గ్రామం నకు రావలసిన 75లక్షలు నిధులు ఆగిపోయాయని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ ఆరోపించారు.ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ కోరుమిల్లి గ్రామాభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారు అని సర్పంచ్ ఆచంట సత్య నారాయణ కొనియాడారు. పవన్ కళ్యాణ్ కాలనీ , పర్వతాల వారి వీధిలో 36లక్షల రూపాయలు నిధులు తో రెండు ఆరోగ్య కేంద్రం లు కు ఈ రోజు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ భూమి పూజ చెయ్యడం హర్షించ దగ్గ విషయం అని ఆచంట కొనియాడారు. అలాగే జనార్దన్ స్వామి ఆలయ పునః నిర్మాణంనకు 1.80కోట్లు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం పునః నిర్మాణం నకు 1.50 లక్షలు నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్య నారాయణ, డి సి ఎమ్ ఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్,ఎన్. రాంజీ,ఎంపిటిసి సుంకర వెంకటేశ్వర రావు, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ మోటుపల్లి బాపిరాజు,కొండిశెట్టి నాగేశ్వర రావు, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు బి. సత్తిబాబు, సుంకర బుజ్జి, అరిగెల పాపారావు, వార్డు సభ్యులు వెలుగుబంటి యేసు దాసు, సుంకర మణికంఠ, కాకులపాటి సుబ్రహ్మణ్యం,ఉంగరాలు రాజు, సుంకర శ్రీను, దేంగేటి శ్రీను,వెలుగుబంటి వీర భద్రం, ఎంపిడిఓ బానూజీ, జే ఈ వి.నాగేశ్వర రావు,కార్యదర్శి కామేశ్వర రావు అధిక సంఖ్యలో గ్రామస్తులు, ఎన్ డి ఎ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



### వైసిపి ఆధ్వర్యంలో.. శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి

# జయంతి వేడుకలు

**మండపేట (మనసులో మాట ) మార్చి 23..** శెట్టిబలిజ జాతిపిత దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు వైసిపి టౌన్ ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండపేట విజయ లక్ష్మీ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. శెట్టిబలిజ సమాజానికి ఆత్మగౌరవం, సామాజిక ఐక్యత, విద్యా, సంక్షేమ కృషి చేసిన మహనీయుడిగా పేరుపొందిన దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలను స్మరించుకునేలా ఈ వేడుకలు జరిగాయి.
ఈ కార్యక్రమంలో యాండ్ర ప్రభాకర్ రావు, పిల్లి శ్రీనివాసు, పెంకె గంగాధర్, కాదా శ్రీనుబాబు, పంపన శ్రీనివాస్, టేకుమూడి శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, మట్టపర్తి గోవిందరాజు, మామిడిశెట్టి సురేష్, మేడిశెట్టి సూర్య భాస్కర్ రావు, సానబోయిన శ్రీనివాస్, వైసిపి రూరల్ అధ్యక్షులు అడబాల బాబ్జి, గూటం సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, పలివెల మధు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లా వీరబాబు, మాజీ కౌన్సిలర్ పోతంశెట్టి ప్రసాద్, టపా పుల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### జార్జీపేటలో ఘనంగా

# విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవాలు



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 23:** జార్జీపేట గ్రామ పంచాయతీలోని రెడ్డిపేటలో పునర్నిర్మించిన శ్రీ భద్రాద్రి సీతారామ స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం వేదపండితులు వాడపల్లి గోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వస్తివాచకం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షా ధారణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తు హోమం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన భద్రాద్రి సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి, జయవిజయులు. శ్రీ అయోధ్య బాలరాముడు, శ్రీవారి శిలాపాదుకలు, శిఖర ప్రతిష్ఠ చేయనున్నారు. అనంతరం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి పెంకే ఏడుకొండలు, నిర్వాహకులు తెలిపారు.

# రైతుల రిలే దీక్షకు టిడిపి నాయకులు మద్దతు



**కొత్తపేట మనసులో మాట మార్చి 23..** రైతుల వద్ద నుంచి ఓఎన్జిసి భూములు తీసుకుని నగదు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న క్రమంలో రైతులు చేపట్టిన రిలే దీక్షకు మోదుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూములు తీసుకుని 3 ఏళ్లుగా డబ్బులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఓఎన్జిసి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం స్పందించి నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చుండ్రు శ్రీనివాస్, కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు సుభాకర్, నూని శివ, రెడ్డి వీరేంద్ర, వేగుళ్ల శ్రీధర్, చీకట్ల చిన్నదుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ జిల్లాలోని అక్రిడిటెడ్ జర్నలిస్టుల కోసం...

# మార్చి 26న ఉచిత వైద్య పరీక్షల శిబిరం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ, సమాచార పౌర సంబంధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అక్రిడిటెడ్ పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కొరకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షల శిబిరం సేవలను కాకినాడ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో కోరారు

ఈ వైద్య శిబిరం మార్చి 26 గురువారం, ఉదయం 8 గం.ల నుండి కాకినాడ, రామారావు పేట, రాజా ట్యాంకు ఎదురుగా గల రాఘవ 24 గంటల ఎమర్జెన్సీ హాస్పిటల్ నందు నిర్వహించడం జరుగుతుందని సమాచార శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.రామచంద్రరావు తెలియజేశారు. జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్ కార్డులు, ఆధార్ కార్డు వివరాలతో వచ్చి వైద్య శిబిరం సేవలను పొందాలని ఆయన కోరారు. ఈ హెల్త్ కాంప్ లో వైద్యపరీక్షలు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.
వైద్య శిభిరానికి హాజరైయ్యే జర్నలిస్టులు నమోదు ప్రక్రియ ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవుతుందని, వైద్య పరీక్షల నిమిత్తం జర్నలిస్టులు ఎటువంటి ఆహారం తీసుకోకుండా ఖాళీ కడుపుతో రావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నర్సింహనాయక్ తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, జనరల్ మెడిసిన్, రక్తపోటు పరీక్షలు, జనరల్ సర్జరీ, రక్తంలో చక్కెర పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, వైద్య సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, దంత వైద్యం, ఈసీజీ పరీక్షలు, ,ఆర్థోపెడిక్స్, 2డి ఎకో, టి వైద్యం,నేత్ర పరీక్షలు, పిల్లల వైద్యం, గైనకాలజీ, ఎక్స్ రే, చర్మ వ్యాధుల చికిత్స, లిపిడ్ ప్రొఫైల్, మానసిక వైద్యం, ఆర్ ఎఫ్ టి, ఎల్ ఎఫ్ టి, థైరాయిడ్ పరీక్షలు వంటి సుమారు 60 రకాల పరీక్షలను ఆయా విభాగాల్లో నిపుణులైన వైద్యులు అందిస్తారని డిఎంహెచ్ఓ తెలియజేశారు. ఆయా పరీక్షలు, చికిత్సలకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక చికిత్స అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహణకు ప్రత్యేక వైద్య బృందాలు, పారామెడికల్ సిబ్బంది మరియు మొబైల్ వైద్య వాహనాలు ఏర్పాటు చేసామన్నారు.

వైద్య శిభిరానికి హాజరైయ్యే జర్నలిస్టులకు, కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షల అనంతరం అల్పాహారం తమ ఆసుపత్రిలో అందిస్తామని వైద్య శిభిరం నిర్వహణలో సహయ సహకారాలు అందిస్తున్న రాఘవ 24 గంటల ఎమర్జెన్సీ ఆసుపత్రి చైర్మన్ డా.నెక్కంటి నగేష్ బాబు తెలియజేశారు.
జర్నలిస్టులు, వారి కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లాలోని అక్రిడిటెడ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ,తమతో పాటు ఆధార్ కార్డు తమతో పాటు అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా సమాచార శాఖ డిడి రామచంద్రరావు, డిఎంహెచ్ఓ డా.నరశింహనాయక్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.




## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదాన్ని యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకంగా పోరాడండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు
- అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలంటూ సిపిఐ ఏఐటీయూసీ నిరసన ప్రదర్శన



కాకినాడ **(మనసులో మాట) మార్చి 23..** స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీర యువ కిశోరం సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నేటి యువత ఆయన స్ఫూర్తితో మతోన్మాదాన్ని యుద్మాదాన్నీ సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు

సోమవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని నగరంలో ప్రదర్శన నిర్వహించారు స్థానిక పి ఆర్ భవనం నుండి ప్రారంభమైన ప్రదర్శన సాంబమూర్తి నగర్ ప్లే ఓవర్ కల్పనా సెంటర్ మీదుగా పోస్ట్ ఆఫీస్ వరకు చేరుకుంది

అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ సామ్రాజ్యవాద మతోన్మాద దుష్టశక్తులకు భగత్ సింగ్ సింహ స్వప్నంలా మారారని ఆయన కొనియాడారు దేశ అమరవీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు సామ్రాజ్యవాదం ముద్దా బాద్ ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదాలు ఇచ్చి ఊరుతాడుని ముద్దాడారని ఆయన గుర్తు చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రత్యేకించి డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధికారశీ లోకి వచ్చిన తర్వాత ఆయన ప్రపంచాన్ని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు వెనుజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని మరియు ఆయన భార్యను నిర్బంధించి వారిని అమెరికాకు తీసుకొచ్చి అమెరికన్ చట్టాల ప్రకారం శిక్షిస్తానని జైల్లో పెట్టారని అదేవిధంగా గత 24 రోజులుగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలు పెద్ద ఎత్తున ఇరాన్ పై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. పెద్ద ఎత్తున యుద్ధాన్ని ప్రారంభించారని మధు అన్నారు అందరినీ బెదిరించే స్థాయికి వచ్చారు. ఈరోజు ప్రపంచమంతా గగ్గోలు పెడుతున్నదిని అమెరికన్ పౌరుల్లో కూడా 38 శాతమే యుద్ధానికి మద్దతుగా ఉన్నారు మిగతా 62% మంది యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు అయినా సరే ఆయన యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని పైగా ఇప్పుడు క్యూబాను బెదిరిస్తున్నారని క్యూబాను ఆర్థికంగా దిగ్బంధనం చేసి, వారికి డీజిల్ లేకుండా, విద్యుత్తు లేకుండా చేశారని ఆరోపించారు వారికి సరైన ఆహారం లేకుండా చివరకు మందులు కూడా దొరకని పరిస్థితి కల్పించారని కరోనా సమయంలో క్యూబా తమ దేశ డాక్టర్లను ప్రపంచ దేశాలకు పంపించి వైద్య సేవలు అందిస్తే ఇవాళ అలాంటి దేశంలో కూడా మందులు కూడా లేకుండా ప్రజలు ఆందోళన చెందే పరిస్థితిని కల్పించారని క్యూబా దేశం పై దాడి చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు ఇటీవల ప్రపంచంలో ఏనాడు లేని విధంగా ఉద్రిక్తతలు పెంచి, పోషించి అమెరికన్ సామ్రాజ్యవాదం నిసిగ్గుగా దేశాలపై దాడులు చేస్తున్నారని దాడులు దుర్మార్గాలు జరుగుతూ ఉంటే మన దేశ ప్రధాని మరియు భారత ప్రభుత్వం కనీసం ఈ దాడులను మానవత్వం గానైనా ఖండించలేని దిక్కుతోచని స్థితిలో ఉందంటే ఇంతకంటే సిగ్గుచేటున విషయం మరొకటి లేదని మధు అన్నారు అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా ప్రజలంతా కుడా పోరాడుతున్న తరుణంలో దేశంలో యువత ముందుకు రావాలని మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు అప్పల రాజు, పద్మ, రామయ్య కుమారి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి 'నారాయణ'కు నీటి సెగ..

- సీతారాంపురంలో మంత్రి కాన్వాయ్ ను అడ్డుకున్న మహిళలు
- మంచినీటి సరఫరా జరగడం లేదంటూ మంత్రిని నిలదీసిన వైనం..





**పిఠాపురం, (మనసులో మాట)మార్చి 23:** పిఠాపురం పట్టణం ఐదో వార్డు పరిధిలోని సీతారాంపురం మహిళలు తమ మంచినీటి కష్టాలపై సోమవారం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను నిలదీశారు. అభివృద్ధి సమీక్ష కోసం విచ్చేసిన మంత్రి కాన్వాయ్‌ను సీతారాంపురం గ్రామంలో అడ్డుకుని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

**మున్సిపాలిటీలో ఉన్నా వివక్షేనా?**

"మేము కూడా మున్సిపాలిటీ పరిధిలోనే ఉంటున్నాం.. క్రమం తప్పకుండా పన్నులు కడుతున్నాం.. మరి మాకు నీటి సౌకర్యం కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం?" అంటూ మహిళలు అధికారులను, కూటమి నాయకులను సూటిగా ప్రశ్నించారు. గతంలో రైల్వే గేటు అడ్డంగా ఉందని సాకులు చెప్పారని, ఇప్పుడు అక్కడ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా పైప్‌లైన్ వేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మున్సిపల్ కమిషనర్‌పై ధ్వజం**

మున్సిపల్ కమిషనర్ తీరుపై మండిపడ్డ మహిళలు, తక్షణమే మంచినీటి పైప్‌లైన్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మహిళల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మంత్రి ముందే నాయకులు తడబడ్డారు. స్పందించిన మంత్రి నారాయణ, ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

# ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలి అనే లక్ష్యంతో సర్ పనిచేస్తుంది

- "సర్" రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణారెడ్డి




**అనపర్తి ( మనసులో మాట) మార్చి 23:** రాజమహేంద్రవరంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (సర్ ) జిల్లా కార్యశాల లో పాల్గొన్న ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 2026 జరుగుతోంది. 2025లో భారతదేశంలో 11 రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం 22 రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది.

కొంతమంది ప్రతిపక్ష నాయకులు దీనిపై పలు విమర్శలు చేస్తా ఉన్నారు. ఇదేదో భారతీయ జనతా పార్టీని ఎన్నికల్లో గెలిపించడం కోసం చేపట్టారని, భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని విమర్శించడం జరుగుతోంది. ముఖ్యంగా అవగాహన రాహిత్యంతో కొంతమంది కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు. వారు ప్రతిపక్షపాత్ర కూడా పనికిరాని వ్యక్తులు. కార్పొరేటర్ కి ఎక్కువ ప్రతిపక్ష నాయకులకు తక్కువ స్థాయిలో ఉన్నవారు ఈ విమర్శలు చేస్తున్నారు. 1952 నుంచి ఇప్పటివరకు అనేకసార్లు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ జరిగింది. 11 సార్లు ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను నిర్వహించుకోవడం జరిగింది. ఇది 2002- 2005లో చివరిసారిగా జరిగింది. ఆనాటి నుండి దాదాపు 20 సంవత్సరాలు పాటు ఈ కార్యక్రమం నిర్వహించబడలేదు. మరలా ఇప్పుడు నిర్వహిస్తున్నారు.

వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మనం చూసాం ఆనాడు పార్లమెంటు ఎన్నికల్లో తిరుపతి బై ఎలక్షనులో ఓటర్ల జాబితాను అపహాస్యం చేసారో చూసాం. అదేవిధంగా శాసనమండలి ఎన్నికలలో కూడా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఏ విధంగా చేశారో చూసాం. ఇలా ఓటర్ల జాబితా అపహాస్యం పాలు కాకూడదనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ సవరణ ప్రక్రియజరుగుతుంది.ముఖ్యంగా రాహుల్ గాంధీ మిగతా నాయకులు గ్రహించాల్సింది ఎన్నికల కమిషన్ అనేది స్వయం ప్రతిపత్తి గల సంస్థ. అది ప్రభుత్వానికి లోబడి పని చేయదు. ఈ నాయకులందరూ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కూడా ఈ జాబితా సవరణ ప్రక్రియను సమర్థించి ఎన్నికల కమిషన్ ని స్వతంత్రంగా వాళ్ళ పని వాళ్ళను చేయమని ఆదేశించింది. అందులో భాగంగానే ఈరోజు 22 రాష్ట్రాల్లో 1091 అసెంబ్లీ స్థానాల్లో 420000 బూత్ లలో 37 కోట్ల 50 లక్షల మంది ఓటర్ల కోసం ఈ ప్రక్రియ జరుగుతుంది. దొంగ ఓట్లు తీసేయడం డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు తొలగించడం తద్వారా ఒక పౌరుడికి ఒకే ఓటు ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.ఒక్క భారతీయ జనతా పార్టీ ఏ కాదు అన్ని పార్టీలు ఇందులో భాగస్వాములే. ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంటు ని నియమించాలి. వారందరి సమక్షంలో ఈఆర్వోలు, బిఎల్వోలు గాని సమీక్ష నిర్వహించి ఈ సవరణ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. సర్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించి ఈ వంద రోజులు అందరినీ చైతన్య పరచడం కోసం ఒక కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు,సర్ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలుగా

# గొల్లవిల్లి గంగారత్నం నియమకం



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 23.** ఆశ వర్కర్ల యూనియన్ గండేపల్లి మండలం అధ్యక్షురాలుగా గొల్లవిల్లి గంగారత్నము ను ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పులి ప్రసాద్ నియమించారు. గండేపల్లి మెయిన్ రోడ్ లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు శ్రీ పులి ప్రసాద్ మాట్లాడుతూ రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ కి అనుబంధమైన ఆశా వర్కర్ల సమస్యలపై ఉద్యమించడానికి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ ఆరోగ్య వ్యవస్థకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ముఖ్యంగా మాత శిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర వహిస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచార అందించే ఆరోగ్య వారదులు. ఆశా కార్యకర్తలు గర్భిణీలకు మందులు అందించడంలో క్రీలకపాత్ర వహిస్తున్నారు అటువంటి ఆశ లు వేతన స్థిరీకరణకు నోచుకోని వర్కర్లు అని సర్వేల పేరిట అదనపు భారం మోస్తున్నారు అని అన్నారు ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను గుర్తించడం వారికి నెల నెల టీకాలు వేయించడం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించడం పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వం అందించే ఇతర సేవలు వంటి ఆరోగ్య మరియు ఆరోగ్య సంబంధిత సేవలకు ప్రజల ప్రాక్యాతన సులభతరం చేయడం గ్రామ ఆరోగ్యం పరిశుభ్రం తరహా పరిహారం లేకుండా భారతదేశంలో ఆశ వర్కర్లు గౌరవం మరియు న్యాయం అనువదించబడినది వారి మొదటి సంప్రదింపు సంరక్షణ అందిస్తారు ప్రాథమిక ఔషధాలను అందిస్తారు జనన సంసిద్ధత మరియు తల్లిపాలు వంటి సమస్యలపై మహిళలకు సలహాలు ఇస్తారు ఆశా కార్యకర్తలు అంటే ప్రజలను ఆరోగ్య వ్యవస్థతో అనుసంధానించడంలో సహాయపడడానికి స్వచ్ఛందంగా పనిచేసే శిక్షణ పొందిన స్థానిక మహిళలు అవగాహన పెంచడం ఆరోగ్య సంరక్షణ వంటి పనులు చేస్తున్న వారికి సరైనటువంటి గుర్తింపు ప్రభుత్వాలు ఇవ్వడం లేదు ఆశ వర్కర్లకు నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని పులి ప్రసాద్ అన్నారు మండల మండల అధ్యక్షురాలుగా నియమితులైన గంగారత్నం మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాలు నుండి ఆశ వర్కర్ గా పని చేస్తున్నాను ట్రైనింగులు పొందినాను ఆశ వర్కర్లు ఏ విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు వాటిపై నాకు పూర్తి అవగాహన ఉన్నది వాటిని కోసం నిరంతరం పోరాటం చేస్తానని నన్ను మండల అధ్యక్షురాలుగా నియమించిన పులి ప్రసాద్ నొక్కు భాగ్యవతులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మి మేడపాటి బొల్లాలు గుర్రం జయప్రద మచ్చ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కు 'సిపిఐ' నివాళి

- పవన్ సినిమా పేరుపై నేతల సెటైర్లు!




**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 23:** సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతిని పురస్కరించుకుని పిఠాపురం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక యానాది కాలనీలో ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ నాయకుడు సాకా రామకృష్ణ సహా పలువురు నేతలు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయాలను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ముఖ్యంగా ఇటీవల పవన్ కళ్యాణ్ నటించిన సినిమాకు, భగత్ సింగ్ చరిత్రకు ఏమాత్రం సంబంధం లేని సబ్జెక్టుతో ఆయన పేరు పెట్టడం యోధుడిని అవమానించడమేనని మండిపడ్డారు. భగత్ సింగ్ చరిత్రను తెలుసుకుని పవన్ కళ్యాణ్ ప్రవర్తించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజాల నాగేశ్వరరావు, మేకల పైడిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముడి భూములకు 'లక్షల' ఆదాయం..

- వేలం పాటలో రైతుల ఉత్సాహం
- రూ. 10.05 లక్షల ఆదాయం

**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 23:** యు.కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలో వెలసిన శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బొడ్డేపల్లి ధనలక్ష్మి, ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణి కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. సర్వే నంబర్లు 121, 122 పరిధిలోని 19.92 ఎకరాల భూమికి ఒక ఏడాది కాలపరిమితికి గాను వేలం పాట నిర్వహించగా, సుమారు పది లక్షల ఐదు వేల రూపాయలు (10,05,000/-) ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేలం పాడారు. ఈ కార్యక్రమంలో ఈఓ లు రవితేజ, రమణి, శ్రీనివాస్, సత్యనారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఠాపురం లో శశి యాదవ్ పుట్టినరోజు వేడుకలు..

- ఘనంగా ఎన్ఆర్ఐ నేత జన్మదిన వేడుకలు
- పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కార్యక్రమాలు



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 23:** స్థానిక గోకుల్ గ్రాండ్‌లో ఎన్ఆర్ఐ, జనసేన నాయకులు శశి యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం జనసైనికులు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 1,000 మంది పేదలకు వస్త్రదానం చేయడంతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతానని శశి యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, వీర మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండు మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

### ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండు సంతాప సభలో పలువురు కితాబు






**గోకవరం (మనసులో మాట), మార్చి 23 :** ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు అకాల మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని, జిల్లా వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో ది గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పండు అహర్నిశలు కృషి చేశారని పలువురు సీనియర్ పాత్రికేయులు గుర్తు చేశారు. సోమవారం గోకవరంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పండు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పాత్రికేయులందరినీ సంఘటితం చేసి, వారందరి అభివృద్ధికి పండు చేసిన కార్యాచరణ మరిచిపోలేనిదన్నారు. సామాజిక సేవ పట్ల పండు చూపించిన చొరవ గొప్పదని ప్రసంసించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ ద్వారా పండు ఆశయాలను నెరవేర్చే విధంగా పాత్రికేయ సభ్యులు మెలగాలని సూచించారు. గోకవరంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మొదటి రోజు నుండి సంఘ అభివృద్ధికి, సభ్యుల ప్రాథమిక హక్కులను కాపాడటానికి జిల్లా, రాష్ట్ర నాయకులతో తరచూ సంప్రదింపులు జరిపే వారిని, పండు అకాల మరణం తోటి పాత్రికేయులకు తీరని లోటని ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి మండెల శ్రీరామ్మూర్తి అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్న పండు కుటుంబ సభ్యులకు పాత్రికేయులంతా అండగా ఉండాలని సూచించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ లో ఉన్న సభ్యులందరికీ కనీస అవసరాల కల్పనకు పండు శక్తి వంచన లేకుండా కృషి చేశారని , దాని ఫలితమే జిల్లాలోనే మంచి ప్రెస్ క్లబ్ ఏర్పాటు , జర్నలిస్టులకు నివాస స్థలాల కల్పన సాధ్యమైందని ది గోకవరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కర్రి శివరామకృష్ణ అన్నారు. తమ అధ్యక్షుడు మృతి తమకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గోకవరం, కోరుకొండ, దేవీపట్నం తదితర మండలాలకు చెందిన పాత్రికేయులు, పిఆర్వోలు, వివిధ జర్నలిస్టు సంఘ నాయకులు పండు సంతాప సభలో పాల్గొని, నివాళులర్పించారు

# బీసీలను అణిచివేయడానికే

## పాతకాలం పనిముట్లు అంటున్న కూటమి ప్రభుత్వం

- రాజకీయ కోరుకుంటున్న నేటి బీసీ యువత
- చంద్రబాబు ,లోకేష్ వ్యాఖ్యలు అహంకారపూరితం
- ఆదిరెడ్డి అప్పారావు గత చరిత్ర అంతా ప్రజలకు తెలిసిందే
- అప్పారావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి
- లేదంటే జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆశ్రయిస్తాం




**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట)** : వెనకబడిన జాతులను ఇంకా అణిచివేయడానికి చంద్రబాబు నాయుడు, యాక్టింగ్ సీఎం లోకేష్ లు ఆదరణ పథకంతో పనిముట్లు అందజేసే వారమని మాటలు మాట్లాడటం చూస్తుంటే వారి అగ్రవర్ణ , అహంకారపురితం తత్వం బయటపడుతుందని, ఇంకా బీసీలు పాతవృత్తుల్లోనే కొనసాగాలని, తమ కింద పాలే గాళ్ళు గా ఉండాలని కోరుకుంటున్నారని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గని భరత్ రామ్ మండిపడ్డారు. నేటి మారుతున్న ఆధునిక కాలంలో బిసి యువత ఆలోచన విధానం మారిందని, వారు రాజకీయంగా, వాణిజ్య, సాఫ్ట్వేర్ కంపెనీల, పారిశ్రామి కంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నారని అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబుకు, లోకేష్ లకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహిళలకు 50 సంవత్సరాలు దాటిన బీసీ, ఎస్సీ మహిళలకు పెన్షన్ ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, జగనన్న ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. బి సి, ఎస్ సి విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులకు ముందు ఆందోళనకరంగా ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో నాడు నేడు కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల ప్రభుత్వ విద్యాసంస్థలను మౌలిక వసతులు మెరుగుదల చేసి, ఆధునికరించిందని, క్యాలెండర్ వారీగా అన్ని వర్గాలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన చరిత్ర ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను నాశనం చేసిందని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో సుమారు 85% బీసీ, ఎస్సీ వర్గాలకు మేలు జరిగిందని. చంద్రబాబు లోకేష్ లు బీసీ ద్రోహులుగా మిగిలారని ఆరోపించారు. చిన్నారి అమర్నాథ్ గౌడ్ ఘోరమైన మరణం విచారకరమైన దుర్ఘటనని, ఆ ఘటనలో నిందితులందరిని అరెస్టు చేసి జైలుకు పంపించిన ఘనత వైసిపి ప్రభుత్వమే చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగిన వైసిపి పార్టీకి అంటగట్టడం ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారిందని విమర్శించారు. 2019 24 మధ్య శెట్టిబలిజ కార్పొరేషన్ తో సహా 59 పైగా కార్పొరేషన్లను జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాజ్యసభలో బీసీలకు, దళితులకు వైసిపి ప్రాధాన్యతనిచ్చిం దని, ముగ్గురు బీసీలకు ఒక ఎస్సీకి స్థానం కల్పించి పెద్దల సభకు పంపించిన ఘనత జగన్ కే దక్కుతుం దన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీలు ఆత్మగౌరవంతో మనుగడ సాగించిన రోజులు జగన్ హయ్యాయంలోనే జరిగాయ న్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలు ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం అయ్యారని, ఆధునిక కాలంలో కుడా ఇంకా పనిముట్లు ఇస్తాననడం ఇందుకు నిదర్శనం అన్నారు.

**దళితులను దూషించిన మాజీ ఎమ్మెల్సీ ఆది రెడ్డి అప్పారావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...**

ఆదిరెడ్డి అప్పారావు అంటే ఫిరాయింపుకు బ్రాండ్ అంబాసిడర్ అని తెలుగుదేశం నుంచి బహిష్కరించినప్పుడు వైసీపీ ఆదరించిందని మళ్లీ పార్టీ గౌరవించి ఎమ్మెల్సీ నీ చేసిందన్నారు. అవకాశవాద రాజకీయాలకు పెట్టింది పేరైనా ఆదిరెడ్డి తిరిగి తెలుగు దేశానికి జంపయారని విమర్శించారు. తాను మొదటి నుంచి చెప్తున్నట్లుగానే మాజీ ఎమ్మెల్సీ ఆది రెడ్డి అప్పారావు వ్యవహార శైలి అహంకారపూరి తమన్నారు. గతంలో చాలామంది వ్యక్తుల విషయంలో ఆయన ప్రవర్తన ఇతరులను కించపరిచే విధంగా ఉందన్నారు. ఆయన దళితులను లోకువ మాట్లాడారని, ఆధునిక కాలంలో కుల వివక్షత ప్రదర్శించడం ఏమిటని భరత్ ప్రశ్నించారు. తాజాగా ఒక మహిళ కుటుంబ విషయంలో తమ పార్టీకి సంబంధం లేకపోయినప్పటికీ, దళితుడిని దూషించిన ఆది రెడ్డి అప్పారావు వ్యవహార శైలి అభ్యంతరక రమన్నారు. గతంలో ఆ కుటుంబ వివాదాన్ని అడ్డం పెట్టుకొని ఆ దళితుడిని ఆదిరెడ్డి అనుచరులు చితకబాదారని, హత్య యత్నానికి పాల్పడ్డ దృశ్యాలను వీడియో వీడియో సాక్ష్యంగా ప్రదర్శించారు. రాజా నగరం పోలీస్ స్టేషన్ బాధిత దళితుడు కేసు పెడితే నమోదు చేయలేదని తిరిగి దళిత బాధితుడు పైనే కేసు నమోదు చేశారని మండి పడ్డారు. తాను రాష్ట్ర స్థాయి పోలీస్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన బాధితుడికి న్యాయం దక్కలేదన్నారు. దళితున్ని దూషించి, హత్యాయత్నం చేసిన ఆదిరెడ్డి అప్పారావు పై పోలీసులు ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేదంటే తాను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయిస్తానని స్పష్టం చేశారు. నగరంలో మహిళల భద్రత మా బాధ్యత అని చెప్తున్నా ఈవీఎం ఎమ్మెల్యే సొంత తండ్రి మహిళల పట్ల అసభ్యకరంగా దుర్భాషలాడితే అడ్డు అడ్డుకోలేని వ్యక్తి తండ్రి చేసేది ఒకటి కొడుకు చేసేది మరో కటి అని ఎద్దేవా చేశారు. నగరంలో కిళ్ళి కొట్టు నుంచి ఇసుక, లిక్కర్, పేకాట, వంటి ఇంకా పలు రకాల మాఫియాల వరకు ఈవీఎం ఎమ్మెల్యేకు లక్షల రూపాయలు వాటాలు ఉంటున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం లో ఎంపీ స్థాయి వ్యక్తి డ్రగ్స్ తీసుకూని ప్రత్యక్షంగా దొరికిపోవడం, పనికిమాలిన రాజకీయ నేతలు , ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధుల ప్రవర్తనను, వ్యవహార శైలి నీ ప్రజల దృష్టికి తీసుకు వెళ్తున్నామని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన తెలిపారు.



## పిఠాపురంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి

**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 26:..** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. సూర్యచంద్ర చిట్ ఫండ్ కరస్పాండెంట్ రమణ రావు, జన విజ్ఞాన వేదిక నాయకులు వి.ఎస్. రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు దువ్వ శేషు బాబ్జీ తదితరులు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా శేషు బాబ్జీ మాట్లాడుతూ.. బ్రిటిష్ వారికి లొంగకుండా ఉరికొయ్యలను ముద్దాడిన ఆ వీరుల త్యాగం చిరస్మరణీయమన్నారు. “సామ్రాజ్యవాదం నశించాలి - ఇంక్విలాబ్ జిందాబాద్“ నినాద స్ఫూర్తిని కొనసాగించాలని, అలాగే ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఆపేలా భారత్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. రాజు, వీరబాబు, విశ్వనాథం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వచ్చే ఆరు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు

- మంత్రి నారాయణ



పిఠాపురం, (మనసులో మాట) మార్చి 23: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ స్పష్టం చేశారు. సోమవారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో గొల్లప్రోలు, పిఠాపురం పట్టణాల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల సంఖ్యను పెంచాలని ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని, అందుకే ఎన్నికల ప్రక్రియలో కొంత ఆలస్యం జరుగుతోందని వివరించారు. ప్రస్తుతం అధికారులు వార్డుల పునర్విభజనపై కసరత్తు చేస్తున్నారని, ఈ ప్రక్రియ పూర్తి కాగానే ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

## పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత..

- విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి



**పిఠాపురం, (మనసులోమాట) మార్చి 23:** కాకినాడ జిల్లా పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం భారీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. భోగాపురం గ్రామానికి చెందిన కాదా చంద్రబాబు (35) అనే వ్యక్తి పిఠాపురం బైపాస్ రోడ్డులో ఓలేటి రాంబాబు అనే యజమాని షాపులో ఫ్లెక్సీ ఐరన్ ఫ్రేమ్ చేతిలో ఉండగా ప్రమాదవశాత్తు 11 కిలో వాట్స్ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహాన్ని మార్చురీకి తరలించారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు, బంధువులు ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. ఆందోళనకారులను అడ్డుకునే క్రమంలో పోలీసులు ఆసుపత్రి గేట్లు మూసివేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు గేట్లు మూసివేసిన సమయంలోనే, అత్యవసర చికిత్స కోసం ఒక రోగిని అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. గేట్లు తెరవకపోవడంతో చేసేదేమీ లేక రోగిని స్ట్రెచర్‌పైనే బయటి నుంచే లోపలికి తీసుకెళ్లాల్సి వచ్చింది. చివరకు షాపు యజమాని ఓలేటి రాంబాబును పిలిపించి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

## బాలిపిల్లి అనిల్ జన్మదిన వేడుకలు



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 23:** పిఠాపురం పట్టణ జనసేన ఉపాధ్యక్షుడు బాలిపిల్లి అనిల్ జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం స్థానిక ఓల్డ్ బస్టాండ్ స్కూల్ బాస్కెట్‌బాల్ కోర్ట్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య అనిల్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పట్టణ అధ్యక్షురాలు డాక్టర్ చిక్కాల వరలక్ష్మి ఇతర ముఖ్య నాయకులు అనిల్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి అనిల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ వేడుకలో నాయకులు జోగా వెంకటరమణ, మర్నీడి రంగబాబు, చల్లా లక్ష్మి, పిల్లా రమ్య జ్యోతి పోలుపర్తి శేఖర్, రెడ్డం జనార్ధన్,బాలిపల్లి రాంబాబు, పసుపులేటి గణేష్, పాలిక ప్రవీణ్ కుమార్ బండే కృష్ణార్జున్,పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.

## కాకినాడ జిల్లాలో 47 మంది ఏఎస్ఐ లకు పోస్టింగ్స్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 23..** కాకినాడ జిల్లాలో ఇటీవల హెడ్. కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏ ఎస్ ఐ )లుగా పదోన్నతి పొందిన 47 మంది పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్. పి జి. బిందు మాధవ్ సోమవారం వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ కొత్తగా పదోన్నతి పొందిన అధికారులకు సోమవారం పారదర్శకం గా బదిలీలు నిర్వహించి పోస్టింగ్ లు ఇవ్వటం జరిగిందని ఎస్. పి తెలిపారు. తమకు సకాలంలో ప్రమోషన్లు కల్పించి, పోలీస్ స్టేషన్ లలో బాధ్యతలు అప్పగించినందుకు గాను నూతన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ అంతా ఎస్. పి జి. బిందు మాధవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభినందన

**రాజమహేంద్రవరం, మార్చి, 23 (మనసులో మాట) :** పీసీసీ ప్రధాన కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ నందు కార్యాలయం అడ్మిన్ ఇంచార్జి గా భాధ్యతలు చేపట్టిన గౌరవ కొలనుకొండ శివాజీ ని దుసశాలువా తో సత్కారస్తున్న రాజమండ్రి కాంగ్రెస్ నాయకులు, విశవేశ్వరరెడ్డి, మార్టిన్ లూథర్, బాలేపల్లి మురళీధర్, కాకర్ల హరిబాబు తదితరులు.



KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప






## దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి

# స్ఫూర్తిదాయకం

**అనంతపురం, మార్చి, 23 (మనసులో మాట) :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామసుబ్బారెడ్డి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో జాతీయోద్ధరణకు తన వంతు ప్రయత్నంగా శెట్టిబలిజలతో ఒక సైన్యం తయారు చేశారని, అదే ఉద్యమాన్ని స్వదేశమందు ప్రవేశపెట్టారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించడానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దొమ్మేటి వెంకటరెడ్డి గాంధీ కన్నా ముందే వయోజన విద్యను చేపట్టారని, దూరదృష్టితో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

# 100 సంవత్సరాలు పూర్తి

**అనంతపురం, మార్చి, 23 (మనసులో మాట) :** ఉగాది పండుగ పర్వదినాన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమందేపల్లిలో కవాతు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు. ఈ కార్యక్రమాన్ని ముందుగా సోమందేపల్లి జడ్పీహెచ్ స్కూల్ నుండి సోమందేపల్లి పురవీధులలో కవాతు నిర్వహించి అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కవాతు నిర్వహించడం జరిగిందని, ఉగాది పర్వదినాన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్వాహకుడు హెగ్డే పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సమాజంలో మనం ఎలా నడుచుకోవాలి, సమాజం పట్ల మనం ఎలా గౌరవంగా ఉండాలి అని అన్ని విధాల ఇక్కడ నేర్పించడం జరుగుతుందని దీనికి అందరూ కూడా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు

# సివిల్ పోలీసులకు వార్షిక ఫైరింగ్ శిక్షణ

**అనంతపురం, మార్చి, 23 (మనసులో మాట) :** అనంతపురం జిల్లా ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నీల రేంజ్ లో కానిస్టేబుల్ నుండీ ఏఎస్పైల వరకు పాల్గొని సాధన చేశారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో ఈరోజు అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ మరియు ఇతర విభాగాలకు సంబంధించిన పోలీసు సిబ్బందికి 410 మస్కెట్, 9 ఎం.ఎం



ఫిస్టోల్ ల తో సాధన చేయించారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ , ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , తదితరులు పాల్గొన్నారు.





## దొమ్మేటి వెంకట్ రెడ్డి జయంతి



**పలమనేరు మార్చి 23 (మనసులో మాట) :** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే నందీశ్వరయ్య, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కె నందీశ్వరయ్య మాట్లాడుతూ... దొమ్మేటి వెంకటరెడ్డి సమాజంలోని వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయులలో దొమ్మేటి వెంకటరెడ్డి ప్రాముఖ్యత గణనీయమైందని తెలిపారు. శెట్టిబలిజ వర్గానికి గౌరవప్రదమైన గుర్తింపు తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. విద్యా,ఐక్యత ద్వారా సమాజాభివృద్ధి సాధించవచ్చుని ఇలాంటి చరిత్రలో మహనీయుల చరిత్రలో మనకు తెలియజేస్తాయని విద్యార్థులకు తెలిపారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ షేక్ బెనజీర్ మాట్లాడుతూ... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర వేడుకగా జరుపుకోవాలని ఆయన చేసిన సేవలకు ప్రతిరూపమని తెలిపారు. విద్యార్థులు గొప్ప వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

**పలమనేరు మార్చి 23 (మనసులో మాట) :** చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ఉదయం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని అన్నారు. రూరల్ మండలంలోని జలారు పల్లె గ్రామానికి చెందిన చిన్న రెడ్డమ్మ, మొరం గ్రామానికి చెందిన రమేష్ ప్రతి సోమవారం ఇద్దరూ రైతులు ఆర్గానిక్ తో పండించిన కూరగాయలు సొరకాయ, గుమ్మడికాయ, పాలకూర, వంకాయ, మిరప, బొప్పాయ, పసుపు,నెయ్యి, కులాకర్ రైసు, శివన్ సాంబ, మల్లిక, వంటివి వినియోగదారులకు విక్రయించడం జరిగింది. ఈ పంటలకు ఎలాంటి రసాయనమందులు వాడకుండా పండించిన కూరగాయలు అని తెలిపారు. ప్రజలకు ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన చేయడం జరిగింది. ఇందుకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఆర్గానిక్ తో పండించిన కూరగాయలు ఎంతో ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన, హేమలత పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల రీఓపెన్ అర్జీల పరిష్కారంపై

# కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక దృష్టి





**అనంతపురం, మార్చి, 23 (మనసులో మాట) :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, పద్మావతి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 417 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల రీఓపెన్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రీఓపెన్ గ్రీవెన్స్ కి సంబంధించి మెప్మా, అటవీశాఖ, పశుసంవర్ధక శాఖ, ఆర్డబ్ల్యూఎస్, వాటర్ రిసోర్స్, ఏపీఎస్పీడీసీఎల్, సర్వే శాఖ, పబ్లిక్ హెల్త్, పంచాయతీ రాజ్, తదితర శాఖల పరిధిలో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు రీఓపెన్ గ్రీవెన్స్ పరిష్కారం కోసం కొంత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, రీఓపెన్ గ్రీవెన్స్ ని తగ్గించాలని, త్వరితగతిన రీఓపెన్ గ్రీవెన్స్ ని పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ గ్రీవెన్స్ పై మానిటర్ చేయడం లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ రీఓపెన్ గ్రీవెన్స్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. వీటి పరిష్కారం కోసం కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని సీరియస్ గా పరిష్కరించాలని, రీఓపెన్ గ్రీవెన్స్ పరిష్కారంలో నిర్లక్ష్య చర్యలు తీసుకుంటామన్నారు. వీటి పరిష్కారంలో ఏవైనా టెక్నికల్ సమస్య ఉంటే పిజిఆర్ఎస్ టీంని సంప్రదించాలన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ ఉంచకుండా గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, హౌసింగ్ పిడి శైలజ, ఐసీడీఎస్ పిడి శ్రీదేవి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## . డి. వై.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి ఏం.వి.రమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్. బి.



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )మార్చి 23:** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని డి. వై.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి ఏం.వి.రమణ , ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్. బి. లు పేర్కొనారు.సోమవారం గూడూరు పట్టణంలో నీ టవర్ క్లాక్ సెంటర్ కి జీపు జాతా చేరుకుంది. గూడూరు సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల కట్టడిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. రోజురోజుకి గంజాయి, మత్తు పదార్థాల మాఫియా లో యువత చిక్కుకొని జీవితాలు చిన్నాభిన్నం చేసుకుంటున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో గంజాయి ముఠా కి వ్యతిరేకంగా పోరాడుతున్న సీపీఐ నాయకులు పెంచలయ్యను హత్య గావించడం జరిగిందన్నారు.పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు.ఆయన సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని , అదేవిధంగా కుటుంబ పోషణకు ఐదు ఎకరాలు భూమి నీ ఇవ్వాలని తెలిపారు. భగత్ సింగ్ స్ఫూర్తి తో విద్యార్థులు , యువత కలిసి గంజాయిని నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి. వై. ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షులు బి.పి.నరసింహ , ఐద్వా జిల్లా అధ్యక్షులు టి.శివ కుమారి,ఐద్వా రూరల్ కార్యదర్శి షాహీన , ఐద్వా నగర కార్యదర్శి కె.పద్మ ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి వి.నరేంద్ర , గూడూరు సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ , బి.వి రమణయ్య ,పామంజి మణి , పుట్టా శంకరయ్య , అడపాల ప్రసాద్ , ఎంబేటి చంద్రయ్య , వెంకటరామి రెడ్డి ,గండి కోట మధు , చంద్ర మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రతి రైతునూ ఆదుకుంటాం

- నష్టపోయిన ప్రతి పంటకి నష్టపరిహారం అందిస్తాం
- వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకుంటాం...
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం
- రెండు రోజుల్లో ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**నెల్లూరు,మార్చి 23 (మనసులో మాట)** : నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రతి పంటకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో కలసి ఇటీవలి పంట నష్టాలపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి, కామిరెడ్డిపాడు, మంగుపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, పత్తి, మిరప తదితర పంట పొలాలను మంత్రి స్వయంగా పరిశీలించి వచ్చారు. అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా అనంతసాగరం, మర్రిపాడు, కలువాయి, రాపూరు, సీతారాంపురం, మండలాల్లోని 21 గ్రామాల్లో 1469 మంది రైతులు సుమారు 1289 హెక్టార్లలో పంటలను నష్టపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో తక్షణమే కచ్చితమైన ఎన్యుమరేషన్ పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు అందించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించి, నిబంధనల మేరకు సకాలంలో నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లుగాను, గోతాలు, రవాణా తదితర సమస్యలను అధిగమించి రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు.



## గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా నేటినుండి కిరోసిన్ పంపిణీ మొదలెట్టిన ఏపీ ప్రభుత్వం!

ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా, పశ్చిమ దేశాలలో చెలరేగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో గ్యాస్ కొరత ఏర్పడింది. అయితే ఈ గ్యాస్ కొరతను అధిగమించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్రం గృహ వినియోగదారులకు గ్యాస్ సమస్య లేదని, కమర్షియల్ సిలిండర్లు ఉపయోగించే వారికి కూడా గ్యాస్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించింది. రేషన్ కార్డుదారుల కోసం కిరోసిన్ పంపిణీ ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వంటగ్యాస్ సరఫరా సమస్యలను అధిగమించడం కోసం ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది. వంట గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా రేషన్ కార్డ్ దారుల కోసం కిరోసిన్ పంపిణీని తిరిగి ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో నేటినుండి ఏపీలోని రేషన్ కార్డుదారులకు కిరోసిన్ అందనుంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

2,800 కిలో లీటర్ల కిరోసిన్ ఏపీకి హార్ముజ్ జలసంధిలోని అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల గ్యాస్ నౌకల రాక ఆలస్యమవుతున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 21న విశాఖకు రావాల్సిన నౌక 26కు వాయిదా పడింది. దీంతో ప్రజలకు, గ్యాస్ కొరత ఇబ్బంది కలిగించకూడదని, గ్యాస్ కొరతను నివారించేందుకు కేంద్రం 2,800 కిలో లీటర్ల కిరోసిన్‌ను రాష్ట్రానికి కేటాయించింది. ఏపీలో వారికి కిరోసిన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కిరోసిన్ రహిత రాష్ట్రంగా ప్రకటించినప్పటికీ, ప్రస్తుత అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సౌలభ్యం కోసం ఈ మినహాయింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. ముందుగా గిరిజన మరియు మారుమూల గ్రామీణ లబ్ధిదారులకు రేషన్ కార్డు పైన ఒక లీటర్ కిరోసిన్ ను రేషన్ దుకాణాల ద్వారా అందిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ కొరత పైన పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.

త్వరలో సాధారణ స్థితికి గ్యాస్ సరఫరా గ్యాస్ సిలిండర్ల స్టాక్ లేదని, ముందు ముందు మరింత కష్టంగా ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అయితే ఈ వదంతులను నమ్మవద్దని, స్కూల్స్, హాస్పిటల్స్, హాస్టల్స్ కు గ్యాస్ సరఫరా అంతరాయం లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాను అరికట్టడం కోసం ఓటిపిని అమలు చేస్తూ, బ్లాక్ మార్కెట్ కు పాల్పడేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి చేరుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## డివిజనల్ స్థాయిలో దళిత, గిరిజనుల సమస్యలు
# పునరావృత్తం కాకుండా చూసుకోవాలి

- ఆర్డీవో వి. దేవేందర్ రెడ్డి





**సూళ్లూరుపేట, మనసులో మాట (మార్చి 23):** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ఎంపీడీవో కార్యాలయం నందు డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ లోని అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్డీవో మాట్లాడుతూ వచ్చిన సమస్యను త్వరితగతిన పరిష్కరించి అదే సమస్య మూడు నెలల తర్వాత జరిగే కమిటీ మీటింగ్ లో పునరావృతం కాకుండా చూసుకోవాలని, డివిజన్ లోని రెవెన్యూ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు, దళిత, గిరిజన గ్రామాలలో ఉన్న చిన్నపాటి సమస్యలను గుర్తుతెరిగి వేను వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కమిటీ జిల్లా మెంబర్ అరవ పార్వతయ్య మాట్లాడుతూ డివిజన్ లోని మండల స్థాయి అధికారులు స్పెషల్ గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, వచ్చిన సమస్య మళ్ళీ పునరావృత్తం కాకుండా చూసుకోవాలని సమావేశంలో తెలియజేశారు.

ఈ సమావేశంలో డిఎల్ డిఓ జాలి రెడ్డి, 11 మండలాల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, పోలీస్, ఫైర్ సిబ్బంది, డివిజన్ స్థాయి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులకు
# అవగాహన

### మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తాం - ఎస్సై లోకేష్ రెడ్డి

**పలమనేరు మార్చి 23 (మనసులో మాట) :** పలమనేరు పట్టణం గుడియాత్తం రోడ్డు సర్కిల్ నందు సోమవారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.... చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దుడే,డి.ఎస్.పి డేగల ప్రభాకర్, సిఐ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెహికల్ చెకింగ్ చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించి డ్రైవ్ చేయాలి. ఎట్టి పరిస్థితుల్లో మద్యం, మత్తు పదార్థాలు వినియోగించి వాహనాలు నడపరాదు. వాహనానికి సంబంధించిన రికార్డులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు, అలా ఇస్తే వారి తల్లిదండ్రుల పైన కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రస్తుతానికి రికార్డులు లైసెన్సు హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధిస్తామన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న గంగమ్మ గుడి చైర్మన్ మురుగన్ రేష్మకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం



పలమనేరు మార్చి 23 ( మనసులో మాట) : గంటా ఊరు గంగమ్మ గుడి చైర్మన్ మురుగన్ మానవత్వాన్ని చాటుకున్న నంది అవార్డు గ్రహీత అదే గంటావూర్ చెందిన రేష్మకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జనవరి 31వ తేదీ జరిగిన ఆటో ప్రమాదంలో వెన్నుముక దెబ్బతిన్న రేష్మ కు తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చికిత్స ఖర్చుల నిమిత్తం ఈ సహాయం చేసినట్లు డాక్టర్ మురుగన్ తెలిపారు. బాధితురాలి కుటుంబ సభ్యులు మురుగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## షర్మిల ఆరోపణలపై జగన్ మౌనం వెనుక, అసలు విషయం బయట పెట్టిన కొడాలి నాని..!!



ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వైసీపీ టార్గెట్ గా కూటమి నేతలు కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నారు. ఇటు మాజీ సీఎం జగన్ వచ్చే నెల నుంచి కొత్త కార్యాచరణ అమలు దిశగా సిద్ధం అవుతున్నారు. పార్టీ ప్లీనరీకి నిర్ణయించారు. ప్రభుత్వాన్ని పలు అంశాల్లో నేరుగా జగన్ టార్గెట్ చేస్తున్నారు. మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటుందని పవన్ పదే పదే చెబుతూ వస్తున్నారు. ఈ సమయంలోనే వైసీపీ ముఖ్య నేత.. మాజీ మంత్రి కొడాలి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. వైసీపీ ముఖ్య నేత కొడాలి నాని తిరిగి రాజకీయంగా గుడివాడలో యాక్టివ్ అవుతున్నారు. 2024 ఎన్నికల్లో ఓటమి.. వరుస కేసులు.. అనారోగ్యం కారణంగా నాని రాజకీయాలకు కొంత దూరంగా ఉంటున్నారు. మాజీ సీఎం జగన్ తో సమావేశం.. పార్టీ నేతలకు మంతనాలకే పరిమితం అయ్యారు. ఇక.. ఇప్పుడు తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్న కొడాలి నాని కీలక వ్యాఖ్యలు చేసారు. 2029లో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని మాజీ మంత్రి కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు.

వైఎస్ ఫ్యామిలీ ఆస్తుల వివాదంపై స్పందించిన ఆయన... తన సొంత ఆస్తిలో కూడా చెల్లికి వాటా ఇచ్చారని చెప్పారు. అయిన వాళ్లు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నా తిరిగి ఒక మాట కూడా అనని మానవత్వం ఉన్న వ్యక్తి జగన్ అని కొనియాడారు. జగన్ చెల్లిని తీసుకొచ్చి నిందలు మోపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ విషయంలో లేనిపోని ఆరోపణలు చేశారని చెప్పుకొచ్చారు. కూటమిని దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు.

2029 లో జగన్ తిరిగి సీఎం అవ్వటం ఖాయం తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో దేవుడు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలు వేశాడని.. కూటమి నేతల పరువు పోయిందన్నారు నాని. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు రైతు లు, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. ఆ సమయం లో తనతో సహా పేర్ని నాని సైతం జగన్ ను కలిసి మనం కూడా రుణాలు మాఫీ చేద్దామని జగన్‌ను కోరామని గుర్తు చేసారు. చంద్రబాబు చెప్పే హామీలు నెరవేర్చాలంటే ఏకంగా రూ.1.25వేల కోట్లు కావాలని జగన్ తమతో చెప్పారని.. ఆ హామీలు అమలు చేయడం కుదరదని అప్పుడే తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.1.25వేల కోట్లతో రుణాలు మాఫీ చేసేంత ఆదాయం ఎక్కడ ఉందని ఆ రోజే జగన్ తమను ప్రశ్నించారని వివరించారు. 2019 ఎన్నికల్లో ఆయన చేసిన మోసాన్ని తెలుసుకుని వైఎస్ జగన్‌కు ఓటేశారన్నారు. ఇప్పుడు మళ్లీ అదే తరహాలో కూటమి నేతలు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా వైఎస్ జగన్ పేద ప్రజలకు అండగా నిలబడ్డారని చెప్పారు. కూటమి ఇచ్చిన హామీల వల్ల జగన్ ఓడిపోయారన్నారు. 2029 లో జగన్ తిరిగి సీఎం అవ్వటం ఖాయమని నాని ధీమా వ్యక్తం చేసారు.

## ఏపీలో ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్..!
# ఇకపై ఈ మార్పు..!







ఏపీలో ఉద్యోగులకు మెడికల్ బిల్లుల రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వం (ఖజూ స్త్రశీఙ్) కీలక మార్పు చేసింది. రాష్ట్రంలో ఉద్యోగులకు అందిస్తున్న క్యాష్ లెస్ వైద్య సదుపాయం అందని సందర్భాల్లో ముందుగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని, ఆ తర్వాత ప్రభుత్వానికి మెడికల్ బిల్లులు రీయింబర్స్ మెంట్ కోసం పెట్టుకుంటారు. వీటి చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఇప్పుడు కీలక మార్పు చేసింది. ఉద్యోగుల మెడికల్ బిల్లుల రీయింబర్స్ మెంట్ (ఖజూ స్త్రశీఙ్) ఉద్యోగుల వైద్య బిల్లుల మెడికల్ రీ-ఎంబర్స్ మెంట్ విధానంలో కూటమి ప్రభుత్వం నూతన సంస్కరణలు తెస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులకు ప్రయోజనకరంగా ఉండేందుకు, వారికి వ్యయప్రయాసలు లేకుండా చేసేందుకు వీలుగా పేపర్ లెస్ విధానంలో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే బిల్లుల స్వీకరణ, పరిశీలన, బిల్లుల మంజూరు, చెల్లింపులు జరిగేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు నూతన సాఫ్ట్‌వేర్ ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్ఎస్ఎస్) ద్వారా తయారు చేయిస్తోంది. ప్రభుత్వం కసరత్తు కొత్త సంస్కరణలను త్వరగా అమల్లోకి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోంది. హాస్పటల్ రిజిస్ట్రేషన్, ఇతర చర్యలను ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రాథమికంగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు 5,55,988 మంది, పెన్షనర్లు 2,32,764 మంది ఉన్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 24,33,306 మంది 'ఉద్యోగుల ఆరోగ్య బీమా' (ఈహెచ్ఎస్) పరిధిలో ఉన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ అనుబంధ ఆసుపత్రుల్లో నగదురహిత విధానంలో చికిత్స పొందిన వారు కాకుండా. మెడికల్ రీ-ఎంబర్స్ మెంట్ విధానం (సొంత ఖర్చు) లో చికిత్స పొందిన వారి బిల్లులు ట్రస్ట్ కార్యాలయానికి అందుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.232 కోట్ల విలువైన బిల్లులను మంజూరు చేశారు. ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత విధానంలో ఎన్టీఆర్ వైద్యా సేవల ట్రస్ట్ అనుబంధ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు వీలుంది. ఇవి కాకుండా డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అదనంగా గుర్తించిన మరో 600 ప్రైవేట్ ఆసుపత్రుల్లో సొంత డబ్బుతో చికిత్స పొందిన వారు వాటిని తిరిగి పొందేశీదుకు మెడికల్ రీఎంబర్స్ మెంట్ విధానంలో బిల్లుల వారి 'డీడీఓ లద్వారా ప్రభుత్వానికి పంపుతున్నారు. [illegible] ప్రస్తుత విధానం చికిత్స పొందిన తర్వాత ఉద్యోగులు ఆసుపత్రుల నుంచి ఆరోగ్య వివరాలు, పొందిన చికిత్స, రిపోర్టులు, బిల్లులను సదరు శాఖల 'డీడీఓ'లకు సమర్పిస్తున్నారు. అక్కడి నుంచి ట్రస్ట్ కార్యాలయానికి బిల్లులు వెళ్తున్నాయి. ఇక్కడి వైద్యుల పరిశీలన పూర్తయిన అనంతరం మంజూరు చేసిన బిల్లులను మళ్ళీ సంబంధిత 'డీడీఓ'లకు పంపుతున్నారు. డీడీఓ మళ్లీ హెచ్ ఓడి కార్యాలయానికి పరిపాలనాపరమైన ఆమోదం కోసం పంపుతున్నారు. వివరాల పరిశీలన అనంతరం హెచ్ ఓడి పంపిన పరిపాలనా ఆమోద ఉత్తర్వుల మేరకు డీడీఓ సదరు వివరాలను బిల్లుల చెల్లింపు కోసం సీఎఫ్ఎంఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేస్తున్నారు. దీనికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయి. డీడీఓ నుంచి ట్రస్ట్ వరకు ఆన్లైన్లో వివరాలు పంపుతున్నా, ఆ తరువాత ప్రాసెస్ మాత్రం ఆఫ్‌లైన్‌లో జరుగుతున్నందువల్ల బిల్లుల చెల్లింపుల విషయంలో ఎక్కువ సమయం పడుతోంది. ముఖ్యంగా పెన్షనర్లు మెడికల్ రీఎంబర్స్‌మెంట్ విధానం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో జరుగుతోంది. దీనివల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారు.

ఇకపై చెల్లింపుల ప్రక్రియ ఇలా.. ఎన్టీఆర్ వైద్యా సేవ ట్రస్ట్ సీఈఓ ఈ నెల 18న మెడికల్ రీ-ఎంబర్స్ మెంట్ విధానంలో సంస్కరణలు తీసుకువస్తున్నందున ప్రత్యేక ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించాలని సిఎఫ్ఎస్ఎస్ కు వర్క్ ఆర్డర్ పంపారు. రాబోతున్న సంస్కరణలు, చికిత్స పొందిన ఆసుపత్రుల నుంచి సదరు ఉద్యోగుల ఆరోగ్య, చికిత్స బిల్లుల వివరాలు నేరుగా ట్రస్ట్ కార్యాలయానికి వెళ్తాయి. ఇక్కడ వైద్యుల పరిశీలన అనంతరం బిల్లులు మంజూరు వివరాలు సదరు ఉద్యోగి హెచ్‌ఓడి కార్యాలయానికి పరిపాలనా ఆమోదం కోసం వెళ్తాయి. అనుమతి ఉత్తర్వులు ఇక్కడి నుంచి డీడీఓ కార్యాలయానికి వెళ్తాయి. డీడీఓ కార్యాలయానికి వివరాలు అందిన వెంటనే బిల్లులను చెల్లింపుల కోసం ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తారు. పైన పేర్కొన్న ప్రతి ప్రక్రియ కాగిత రహిత విధానంలో ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. దీనివల్ల ఉద్యోగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. సమయం ఆదా అవుతుంది. జిల్లా స్థాయిలో రూ.50,000 లోపు జరిగే అసుపత్రుల బిల్లుల చెల్లింపు ప్రస్తుతం మ్యానువల్ విధానంలో జరుగుతోంది. దీనిని కూడా పూర్తిగా ఆన్‌లైన్ పరిధిలోకి తీసుకొస్తారు.


KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## సామాజిక చైతన్యానికి దొమ్మేటి వెంకటరెడ్డి కృషి ఆదర్శప్రాయం

- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు
- చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఎస్పీ ఉన్నతాధికారులు
- వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం..

**తిరుపతి, మార్చి 23 (మనసులో మాట) :**సామాజిక చైతన్యానికి దొమ్మేటి వెంకటరెడ్డి కృషి ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఎస్పీ ఉన్నతాధికారులు నివాళు లర్పించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు , శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారన్నారు . చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని , విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు.



## పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు అధికార గర్వం తలకెక్కి ప్రభుత్వాలకు మీరు ఇచ్చే సలహా ఇదేనా

సమ సమాజం మీద అణగారిన బడుగు బలహీన వర్గాల మీద మీకున్న అవగాహన ఇదేనా

మీకు ఇచ్చినటువంటి పద్మశ్రీని అర్జెంటుగా వెనక్కి ఇచ్చేయండి

ఒక కార్యక్రమంలో ప్రభుత్వ మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాల పంపిణీని విమర్శిస్తూ "గుడ్డా గాడిద గుడ్డా" వంటి పదాలు వాడటం మీ విజ్ఞత ఏంటో అర్థం అవుతుంది

మీ వ్యాఖ్యలను ప్రజా సంఘాలు, పౌర హక్కుల కార్యకర్తలు, విద్యావేత్తలు తీవ్రంగా ఖండించారు.

అయ్యో నోరు జారింది తప్పు దొర్లింది అని సరి చేసుకునే కనీస అవగాహన లేని మూర్ఖులు మీరు. అయ్యా అష్టావధాన పండితులు వారు తెలుసుకోవలసిన విషయం ఒకటి ఉంది కళ్ళు తెరిచి చదవండి

మధ్యాహ్న భోజనం పేద పిల్లల ఆరోగ్యం, హాజరు, విద్యాభివృద్ధికి అత్యవసరమని, ఇది దానం కాదని, పిల్లల జన్మహక్కు అని తెలుసుకోండి

1990లలో డ్రాపౌట్ రేటును తగ్గించి, పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకం లక్షలాది మంది జీవితాలను మార్చిందని మేధవి అని చెప్పుకునే మీకు తెలియకపోవడం శోచనీయం

గరికిపాటి వంటి ప్రవచనకర్త ఈ పథకం ప్రాముఖ్యతను గుర్తించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ స్పష్టంగా ప్రవచనం అనే వంక పెట్టి కావాలని మీరు ఈ వ్యాఖ్యలు చేశారని అర్థమవుతుంది. అసలు దేశాన్ని కాపాడేదెవరు. సరిహద్దుల్లో నిలబడి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసేది బడుగు బలహీన కుటుంబాల నుంచి వెళ్లిన వారికి అంతేకానీ రాజకీయ కుమారులకు అక్కడ చోటు ఉండదు గ్రౌండ్లేవల్లో పోలీస్ కూడ పేద కుటుంబం నుండి వచ్చిన వారే. ఈ దేశం బలంగా ఉండాలంటే రేపటి పౌరులు బలంగా ఉండాలి.

ఎక్కువ ప్రభుత్వాలకు ప్రధాన బాధ్యత ఆయన మిడ్డే మిల్స్ విషయంలో మీరు తల దూర్చడం రాజ్యాంగ విరుద్ధం. ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీకి విరుద్ధంగా మాట్లాడినందుకు అసలు ఇప్పటికే మీపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 17 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొని మీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కేసు నమోదు చేయాలి.

దళిత గిరిజన ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు
అల్లు జయరాజ్.

# ఈ నెల 30 నుంచి తిరుమలలో..



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తలనీలాలను సమర్పించుకుంటో న్నారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోతున్నాయి. రద్దీగా మారుతున్నాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి గంటల కొద్దీ సమయం పడుతోంది. కాగా– తిరుమలలో వార్షిక సాలకట్ల వసంతోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 నుండి ఏప్రిల్ 1 వరకు మూడు రోజుల పాటు జరుగుతాయి. వసంత రుతువు రాకను సూచించే ఈ పండుగను చైత్ర మాసంలో (మార్చి–ఏప్రిల్) సంప్రదాయబద్ధంగా త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి దినాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 1,460ల దశకంలో అచ్యుత రాయలు పాలనలో ఉత్సవం మొదలైనట్లు ఆలయ ఐతిహ్యం చెబుతోంది.

" వేసవి తాపం నుండి శ్రీవారికి ఉపశమనం కల్పించడంలో భాగంగా ఈ పండుగలో ఉత్సవమూర్తులకు సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్తరాభాద్ర నక్షత్రం రోజున అంకురార్పణంతో ఈ మూడు రోజుల ఉత్సవాలు ఆరంభమౌతాయి. నవధాన్యాలను మొలకెత్తించే క్రతువును చేపడుతారు. ఆ తర్వాత పుణ్యాహవచనం, వాస్తు శాంతి, సంప్రోక్షణ వంటి పూజలను ఆలయ అర్చకులు నిర్వహిస్తారు. మూడు రోజులూ శ్రీ మలయప్ప స్వామివారు తన దేవేరులతో కలిసి అలంకరించిన వసంత మండపానికి ఊరేగింపుగా వస్తారు. మొదటి రెండు రోజులు ఉత్సవ మూర్తులకు సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.

రెండవ రోజు ఉదయం శ్రీదేవి, భూదేవితో కలిసి మలయప్ప స్వామివారు స్వర్ణ రథంపై నాలుగు మాడ వీధులలో ఊరేగుతారు. అశేష భక్త జనావళిని కటాక్షిస్తారు. ఇది ఉత్సవంలో ప్రధాన ఘట్టం. ఆ రోజున భక్తుల తాకిడి అధికంగా ఉండొచ్చని టీటీడీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది.

మూడవ రోజున శ్రీ మలయప్ప స్వామి, శ్రీదేవి, భూదేవిలతో పాటు సీతారామ లక్ష్మణాంజనేయ స్వామి, రుక్మిణీ సత్యభామా సమేత కృష్ణ స్వామి కూడా ఊరేగింపులో పాల్గొంటారు. ఊరేగింపు అనంతరం, అన్ని ఉత్సవమూర్తులకు వసంత మండపంలో భక్తిశ్రద్ధలతో స్నపన తిరుమంజనం జరుగుతుంది. ఉత్సవాల దృష్ట్యా, టీటీడీ మూడు రోజుల పాటు కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసింది. మార్చి 31న జరిగే అష్టదళ పాదపద్మారాధన సేవను కూడా నిలిపివేసింది.

# పిటిషన్ల పరిష్కారమే తొలి ప్రాధాన్యత

- జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ - అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కు 111 వినతులు
- బాధితులతో ముఖాముఖి మాట్లాడి, తక్షణ పరిష్కారానికి ఎస్పీ ఆదేశం
- ఇస్కాన్ సహకారంతో బాధితులకు ఉచిత భోజన సదుపాయం .. - వడ్డించిన పోలీసు అధికారులు




**అనంతపురం, మార్చి 23 (మనసులో మాట) :** పిటిషన్ల పరిష్కారమే తొలి ప్రాధాన్యతనివ్వాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ అన్నారు. అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కు 111 వినతులు స్వీకరించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి, తక్షణ పరిష్కారానికి అధికారులకు ఎస్పీ ఆదేశమిచారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇస్కాన్ సహకారంతో బాధితులకు ఉచిత భోజన సదుపాయం అందించారు. బాధితులకు స్వయంగా పోలీసు అధికారులు వడ్డించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అర్జీలకు తగు పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

- జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు
- చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ
- సామాజిక సేవలో ఆయన చూపిన బాటలో పయనించాలని పిలుపు



**నెల్లూరు జిల్లా, మార్చి 23 (మనసులో మాట) :** దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఎస్పీ ఘన నివాళు లర్పించారు. సామాజిక సేవలో ఆయన చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు , శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారన్నారు . చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని , విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్
- జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎస్పీ
- వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి స్వయంగా అర్జీలు స్వీకరించిన వైనం
- మొత్తం 92 ఫిర్యాదుల నమోదు - ఫోన్ ద్వారా అధికారులకు తక్షణ ఆదేశాలు



**కడప జిల్లా మార్చి 23 (మనసులో మాట) :** పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎస్పీ. వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి స్వయంగా అర్జీలు స్వీకరించిన వైనం. మొత్తం 92 ఫిర్యాదుల నమోదు – ఫోన్ ద్వారా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. పి జి ఆర్ ఎస్ వచ్చిన పిర్యాదులను సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని అయన ఆదేశించారు. పరిష్కరించిన ఆ సమస్యల పరిస్థితిని వెను వెంటనే జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత

- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్
- ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు
- భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కీలక సమీక్ష
- భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్ మేనేజ్‌మెంట్‌పై దిశానిర్దేశం..




**కడప జిల్లా, మార్చి 23 (మనసులో మాట) :** ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కీలక సమీక్ష నిర్వహించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్ మేనేజ్‌మెంట్‌పై దిశానిర్దేశం చేశామన్నారు.



# విస్తరించిన ఉపరితల ఆవర్తనం

### - ఏపీలో 15 జిల్లాల్లో వర్షాలు

నడివేసవిలో ఏపీని వర్షాలు పలకరిస్తోన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్నటివరకు ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ పలు చోట్ల చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎండ వేడి నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ– రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మామిడి పంట చేతికి అందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు కొంతమేర దెబ్బకొట్టాయి. ఉత్తరాంధ్ర తీరప్రాంతం, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంపై ఈ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది మరింత విస్తరించింది. దీని ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడొచ్చని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. నేడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది.

అలాగే– తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వీటితో పాటు బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. మరో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశాలు లేకపోలేదని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసేటపుడు పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు చెట్ల కింద నిలబడరాదని చెప్పారు. పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని సూచించారు. సురక్షితమైన భవనాల్లో తలదాచుకోవాలని అన్నారు.

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

### బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన నిందితుడు!

### హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన ఏసీపీ నారాయణ




అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన మాట వినడం లేదని, ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు. మాయమాటలతో పిలిపించి.. ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగా, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు. అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి, బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, హత్యకు వాడిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా కు వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్, షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
మంగళవారం 24 మార్చ్ 2026


# గ్యారంటీలకు చట్టబద్ధత.. బీఆర్ఎస్ పట్టు

## అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు నోటీసు

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు.

ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మాణిక్ రావు, దాసోజు శ్రవణ్‌కుమార్, శంభీపూర్ రాజు, మాధవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

# బడ్జెట్‌లో కోతలు.. రైతులకు వాతలు!

- హామీల అమలు ఎక్కడ?
- రైతులకు కాంగ్రెస్ దగా
- హరీశ్‌రావు ధ్వజం
- ఆదాయం పెంపుపై నిలదీత.... !



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దానిని 12 వేల రూపాయలకు తగ్గించారని మండిపడ్డారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడుతూ ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు.

### రైతుబంధుపై నిలదీత

మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని ఆరోపించారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని రెండు బడ్జెట్‌లలో పెట్టినా ఒక్కసారి కూడా ఇవ్వలేదని తప్పుబట్టారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు.

### కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు

అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరుగుతూ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఆపకుండా రైతుబంధు ఇచ్చామని గుర్తు చేశారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సమయంలో తాము అధికారంలోకి వస్తే ఎకరానికి 15 వేల రూపాయల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీశ్‌రావు గుర్తుచేశారు. తొలి బడ్జెట్‌లో ప్రకటించి ఆ తర్వాత దానిని 12 వేల రూపాయలకు తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హామీల ఉల్లంఘన

గతంలో తమ ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒకే పంటకు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలను కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఎన్నికల సమయాల్లోనే రైతులకు వరాలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. రెండు బడ్జెట్లలో ఉన్న పంటల బీమా పథకం ఈ బడ్జెట్‌లో మాయం కావడాన్ని ఆయన ప్రశ్నించారు.

### మాయమైన పథకాలు

రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా అమల్లోకి రాలేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావన ఈ బడ్జెట్‌లో లేకపోవడాన్ని తప్పుబట్టారు. అలాగే ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా 12 వేల కోట్ల రూపాయలు పెంచుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న అబ్కారీ ఆదాయాన్ని 46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని నిలదీశారు. ఇందుకోసం ఊరూరుకు బార్లు తెరుస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### ఆదాయం పెంపుపై నిలదీత

ఈ సమయంలో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో 12 వేల కోట్లుగా ఉన్న ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 36 వేల కోట్లు పెంచిందని చెప్పారు. జూపల్లి జోక్యం చేసుకోవడంపై హరీశ్‌రావు అసహనం వ్యక్తం చేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని కోరారు. తాను బడ్జెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, కేవలం ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అంశం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు.

# పెన్షనర్ల వేదన.. బీఆర్ఎస్ వాకౌట్!

## బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం

## అసెంబ్లీలో గళమెత్తిన విపక్ష సభ్యులు

**హైదరాబాద్, మార్చి 23:** ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా, కల్వకుంట్ల సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు 700 కోట్ల రూపాయల బకాయిలను చెల్లిస్తామని చెప్పి, ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

## ఎవరికీ నష్టం జరగదు.. సీఎం హామీ

# మూసీ ప్రక్షాళన.. సామాన్యుడికి భరోసా!

- మెరుగైన వసతులతో పునరావాసం
- కాలుష్య రహిత నగరమే లక్ష్యం
- భాగ్యనగరానికి పూర్వవైభవం



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు వల్ల పరివాహక ప్రాంత ప్రజలెవరూ నిరాశ్రయులు కారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనమండలి సాక్షిగా భరోసా ఇచ్చారు. ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా వారందరికీ ప్రభుత్వం మెరుగైన వసతులతో కూడిన పునరావాసం కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మండలిలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మూసీ ప్రజలను ఆదుకునే పూర్తి బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ప్రణాళికలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు మేలు చేసే సలహాలు సూచనలు ఇస్తే ప్రభుత్వం వాటిని తప్పనిసరిగా అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతను ఈ సందర్భంగా ఆయన సభ ముందు ఉంచారు.

### మహానగరాల అనుభవాలు

దేశంలోని ఢిల్లీ ముంబై బెంగళూరు చెన్నై వంటి నగరాల్లో తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ముంబైలో వర్షాలు కురిస్తే నివసించలేని పరిస్థితి ఢిల్లీలో తీవ్రమైన కాలుష్యం బెంగళూరులో ట్రాఫిక్ ఇబ్బందులు చెన్నైలో నీటి ముంపు వంటి పరిస్థితులను మనం గమనించాలని సూచించారు. నల్గొండ ప్రజల కష్టాలను వారి ఆవేదనను గమనించే వారెవరూ ఈ ప్రాజెక్టును ఆపాలని కోరుకోరని ఆయన అన్నారు. సలహాలు తీసుకోవడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్‌లతో కూడిన మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిస్తామని ప్రకటించారు. ఏ రాష్ట్ర ప్రగతి అయినా ఆ రాష్ట్ర నగరాలు పెట్టుబడులు ప్రజల జీవన స్థితిగతులపై ఆధారపడి ఉంటాయని గుర్తు చేశారు.

### కాలుష్య రహిత కార్యాచరణ

తెలంగాణను క్యూర్ ప్యూర్ రేర్ అనే మూడు ప్రాంతాలుగా విభజించి సమగ్ర ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. దీనివల్ల నగరం కాలుష్య రహితంగా మారుతుందని హిల్ట్ పాలసీ ద్వారా ఇక్కడి భూములను మల్టీయూజ్ జోన్లలోకి మారుస్తున్నామని చెప్పారు. దీనివల్ల భూ యాజమాన్య హక్కులు మారకుండా మధ్య తరగతి నివాస ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. పరిశ్రమల తరలింపు ద్వారా నగరాన్ని సర్వీస్ సెక్టార్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కులీకుతుబ్ షాహీల కాలం నాటి చారిత్రాత్మక కట్టడాల వైభవాన్ని కాపాడుతూనే ఆధునిక సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు.

### గోదావరి నీటితో ప్రక్షాళన

గోదావరి నుంచి ఇరవై టీఎంసీల నీటిని తరలించి అందులో పదిహేడు టీఎంసీలను జంటనగరాల తాగునీటి అవసరాల కోసం వినియోగిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మిగిలిన మూడు టీఎంసీల నీటిని మూసీ నదిలో నిరంతరం ప్రవహించేలా చూస్తామని దీనివల్ల మూసీ ప్రాజెక్టు నూతన రూపును సంతరించుకుంటుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఒక పటిష్టమైన రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుందని ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో అందరూ సహకరించాలని కోరారు. ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా పారదర్శకమైన పద్ధతిలో పునరావాస పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మానవ తప్పిదాల వల్ల కలిగిన కాలుష్యాన్ని దూరం చేసి రేపటి తరానికి స్వచ్ఛమైన హైదరాబాద్‌ను అందిస్తామని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

# మెట్రో మ్యాజిక్.. హైదరాబాద్‌కు మహర్దశ!

- రూ. 24 వేల కోట్లతో రెండో దశ
- రన్‌వే కింద అండర్ టన్నెల్
- ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో అనుసంధానం
- ట్రాఫిక్ ఫ్రీ సిటీయే లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

హైదరాబాద్ నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగంగా ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి మెట్రో విస్తరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలు చేపట్టడం వంటి బృహత్తరమైన ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఓఆర్ఆర్ లోపలి కోర్ అర్బన్ ప్రాంత పరిపాలన మొత్తం ఒక గొడుగు కిందకు తెచ్చి నగర అభివృద్ధికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. శాసనమండలి సభ్యులు లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి మెట్రో రోడ్ల విస్తరణపై సమగ్రంగా వివరించారు. చివరి ప్రాంతం వరకు రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో రూ. 24 వేల కోట్లతో మెట్రో రెండో దశను 76 కిలోమీటర్ల మేర విస్తరించడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు.

### మెట్రో రెండో దశ విస్తరణ

హైదరాబాద్ మెట్రో ప్రారంభమైనప్పుడు దేశంలోనే రెండో స్థానంలో ఉండగా గత దశాబ్దకాలం ఎలాంటి విస్తరణ కార్యక్రమాలు చేపట్టకపోవడంతో తొమ్మిదో స్థానంలోకి పడిపోయామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి ఎక్కడి నుంచి అయితే ట్రాఫిక్ ప్రారంభమవుతుందో అటువంటి హయత్‌నగర్ రామచంద్రాపురం లాంటి ప్రాంతాలకు మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎల్బీనగర్ వద్ద ఆగిపోయిన మెట్రోను హయత్‌నగర్ వరకు పొడిగించడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయానికి నాగోల్ ఓవైసీ ఆసుపత్రి చాంద్రాయగుట్ట రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్ వరకు మెట్రో కనెక్టివిటీ కల్పిస్తున్నామని వివరించారు. ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉండే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నియోపోలిస్ వరకు కూడా మెట్రోను విస్తరించడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయనున్నారు.

### ఎలివేటెడ్ కారిడార్లు - అండర్ టన్నెల్


ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్లను మూడు రకాలుగా విభజించి అండర్ పాస్ సర్ఫేస్ రోడ్లు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉత్తర తెలంగాణ మార్గంలో బాటిల్ నెక్‌గా మారిన కంటోన్మెంట్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ నుంచి 153 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట విమానాశ్రయ రన్‌వే కింద నుంచి అండర్ టన్నెల్ నిర్మాణానికి అనుమతి తీసుకుని పనులు మొదలుపెట్టామని వెల్లడించారు. నల్గొండ వైపు వెళ్లే వారికి ఇబ్బందిగా మారిన జంక్షన్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ జూన్ లేదా జూలై నాటికి అందుబాటులోకి వస్తుందని ఆయన సభకు వివరించారు.

### పాదచారుల భద్రత - మూసీ ప్రక్షాళన

నగరంలో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించడానికి ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి చెప్పారు. పార్కింగ్ సమస్యల పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ నాంపల్లి వంటి ప్రాంతాల్లో మల్టీలెవల్ కార్ పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా హిమాయత్ సాగర్ జంక్షన్ నుంచి మూసీ వెంట గౌరవెల్లి వరకు సుమారు 43 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ కారిడార్ నిర్మాణం వల్ల నగరంలోని ప్రధాన జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం హైదరాబాద్ సైబరాబాద్ మేడ్చల్ కార్పొరేషన్లతో పాటు నాలుగు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

## మృతుల కుటుంబాలకు 'కోటి' భరోసా

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులు ఓర్సు సురేష్, ముఖ్తార్ బేగ్ కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయల చొప్పున బీమా చెక్కులు అందజేశారు. అసెంబ్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచుతూ ఉద్యోగ కుటుంబాల్లో ధైర్యం నింపారు.



# రైతుభరోసా విడుదల

**సీఎంకు కృతజ్ఞతల వెల్లువ**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):** తొలి విడత రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి విప్ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధన్యవాదాలు తెలిపారు. శాసనసభలోని సీఎం కార్యాలయంలో వీరు ముఖ్యమంత్రిని కలిసి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో రైతులకు సాయం అందజేయడం వల్ల వారికి ఊరట దక్కిందని అన్నారు. కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని నిరూపితం అయ్యిందని పేర్కొన్నారు.

# మీ అప్పుల వడ్డీలకే సరిపోతోంది

**రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత మీదే**

**రుణమాఫీ పేరుతో రైతులను వంచించారు**

**అసెంబ్లీలో బీఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలు వాడివేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు.

**అప్పుల కుప్పగా తెలంగాణ**

పాండవులు సంపాదించింది కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోందంటూ ఆమె ఎద్దేవా చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలోనే రైతులకు అప్పులు ఉన్నాయని చెబుతున్నారని, మరి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారని ప్రశ్నించారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను వంచించిందని, ఇప్పుడు ఆరు నెలల తమ పాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు.

**నియామకాలు.. సంక్షేమ పథకాలు**

తెలంగాణ ఉద్యమమే నిధులు నియామకాల కోసం జరిగిందని గుర్తు చేసిన సీతక్క, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చిందని నిలదీశారు. తాము అధికారంలోకి రాగానే వేల సంఖ్యలో నియామక పత్రాలు అందజేసి పేద కుటుంబాల్లో వెలుగులు నింపామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు నూతనంగా ప్రకటించిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.

**అధికారం కోసమే ఆరాటం**

మీరు పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్క చెప్పండి.. మేము ఈ రెండేళ్లలో ఎన్ని ఇస్తామో చూపిస్తాం అని ఆమె సవాలు విసిరారు. హరీష్ రావు పడుతున్న బాధ అంతా అధికారం పోయిందనే తప్ప ప్రజల మీద ప్రేమతో కాదని వ్యాఖ్యానించారు. సీటు మారగానే చరిత్ర మారిపోదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆమె సూచించారు.

# కీలక బిల్లులకు కేబినెట్ పచ్చజెండా!

**గిగ్ వర్కర్ల భద్రతకు ప్రత్యేక చట్టం**

**అడ్వకేట్ల రక్షణ బిల్లుకు ఆమోదం**

**మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం**

**రోహిత్ వేముల చట్టంపై సబ్ కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో సోమవారం సాయంత్రం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 10 ప్రధాన అంశాలపై చర్చ జరగగా.. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమం, న్యాయవాదుల రక్షణ, మెట్రో స్వాధీనం వంటి విషయాలపై కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత**

రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు'ను ప్రభుత్వం రూపొందించింది. వీరికి సామాజిక భద్రతతో పాటు సంక్షేమ పథకాలు అందించేలా ఈ బిల్లులో ప్రతిపాదనలు ఉన్నాయి. దీనితో పాటు విద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల నిరోధక బిల్లుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా సుదీర్ఘంగా చర్చించారు.

**న్యాయవాదుల రక్షణ.. మెట్రో స్వాధీనం**

న్యాయవాదుల భద్రత కోసం 'తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు'ను కేబినెట్ ఆమోదించింది. మరోవైపు ఎల్ అండ్ టీ నుంచి మెట్రో స్వాధీన ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ ఎం ఆర్ ఎల్ కు అప్పగించింది.

**కులగణన.. రోహిత్ వేముల చట్టం**

కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నివేదికను పరిశీలించే బాధ్యతను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించింది. అలాగే రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పన కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా సబ్ కమిటీని నియమిస్తూ తీర్మానం చేసింది.

# క్యూనెట్ ఘరానా మోసం

- 32 మంది కేటుగాళ్ల అరెస్ట్
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే టార్గెట్
- బాధితుడి ఆత్మహత్యతో వెలుగులోకి..
- సీపీ సజ్జనార్ వెల్లడి!



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు.

**క్యూనెట్ సంస్థ నిర్వాహకుల పన్నాగం**

ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టార్గెట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ. 5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గాలం**

వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దింపుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించుకున్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు.

**32 మంది నిందితుల అరెస్ట్**

నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సెల్లర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రొడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అసెంబ్లీలో 'బియ్యం' పోరు..

## హరీష్ వర్సెస్ ఉత్తమ్!

- ఎగుమతుల్లో కుంభకోణం జరిగిందన్న హరీష్ రావు
- హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ పట్టు
- అవన్నీ అసత్యాలేనని మండిపడ్డ మంత్రి ఉత్తమ్
- సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభ వేదికగా సోమవారం బియ్యం ఎగుమతుల వ్యవహారం సెగలు పుట్టించింది. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపే ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించగా.. అవన్నీ నిరాధారమైన వ్యాఖ్యలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టిపారేశారు. ఈ క్రమంలో ఇద్దరు నేతల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం సాగడంతో సభలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది.

**కుంభకోణంపై విచారణ జరపాలి: హరీష్ రావు**

ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేయడంలో ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కిందని మండిపడ్డారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా ఎలా నియమించుకున్నారని నిలదీశారు. నాఫెడ్‌కు అవకాశం ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేటు సంస్థకు ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాకినాడ పోర్టులో ఏడాది కాలంగా 7,500 టన్నుల బియ్యం ముక్కిపోతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ వేసి విచారణ జరపాలని, అందులో తనను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీష్ రావు గట్టిగా కోరారు.

**తప్పుడు ప్రచారం ఆపండి: మంత్రి ఉత్తమ్**



హరీష్ రావు ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే విషయంలో నేరుగా ఫిలిప్పీన్స్ మంత్రితోనే ఒప్పందం చేసుకున్నామని స్పష్టం చేశారు. షిప్పింగ్ తో పాటు గోదాం ఛార్జీలన్నీ ఆ దేశమే భరిస్తోందని వివరించారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ అసత్య ప్రచారం చేయడం తగదని బీఆర్ఎస్ సభ్యులపై మండిపడ్డారు. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతులకు మేలు చేస్తున్నామని, పండించిన ప్రతి గింజను కొంటున్నామని వెల్లడించారు. ప్రతిపక్షం సిఫారసు చేసిన వ్యక్తులకు బియ్యం ఇవ్వలేదనే అక్కసుతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారా అని హరీష్ రావును ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల రైతులకు మేలు జరుగుతుంటే ఓర్వలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సకాలంలో జీతాలు

**బకాయిల చెల్లింపునకు పక్కా ప్లాన్!**

**ఒకటో తేదీనే వేతనాలు.. మూడు డీఏలు కూడా చెల్లిస్తాం**

**బకాయిల భారం తప్పించుకునేందుకే గతంలో రిటైర్మెంట్ వయసు పెంపు**

**ప్రతి నెలా వెయ్యి కోట్లు చెల్లించేలా ప్రభుత్వ యోచన: భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే వేతనాలు అందేవని.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. గత పాలకులు పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏలను కూడా చెల్లిస్తామని అసెంబ్లీలో స్పష్టం చేశారు.

**పదవీ విరమణ వయసు పెంపు వెనుక అసలు గుట్టు**

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకే గత ప్రభుత్వం పదవీ విరమణ వయసును మూడు ఏళ్లు పెంచిందని విమర్శించారు. ఉద్యోగుల వయసును 58 నుండి 61 సంవత్సరాలకు.. నాలుగవ తరగతి సిబ్బందికి 60 నుండి 65 ఏళ్లకు పెంచడం వల్ల 17 వేల మంది పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రస్తుతం తమ ప్రభుత్వంపై పడిందని వివరించారు. ఇప్పటికే మెడికల్ బిల్లులన్నీ క్లియర్ చేశామని.. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నామని తెలిపారు.

**బకాయిల చెల్లింపునకు భారీ ప్రణాళిక**

గత ప్రభుత్వం మొత్తం 40,150 కోట్ల రూపాయల బకాయిలు వదిలి వెళ్లిందని.. ఇందులో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులే 4,575 కోట్లు ఉన్నాయని శ్వేత పత్రం ద్వారా వెల్లడించారు. ఈ బకాయిలను తీర్చేందుకు ప్రస్తుతం ప్రతి నెలా 700 కోట్లు చెల్లిస్తున్నామని.. దీనిని వెయ్యి కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. ప్రతి సమస్యనూ మానవీయ కోణంలో చూస్తామని.. ఉద్యోగుల బకాయిలన్నీ త్వరలోనే క్లియర్ చేస్తామని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ హామీలకు దిక్కులేదు

**అమలు కాని వాగ్దానాలు.. అవినీతి పాలన**

**అప్పుల లెక్కలపై ప్రభుత్వానికి నిలదీత**

**రైతు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు**

**జడ్చర్ల, మార్చి 23 (మనసులో మాట):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు కావడం లేదని బిఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళా భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు.

**మభ్యపెట్టే రాజకీయాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సగం రోజులు గడిచిపోయినా ఇచ్చిన హామీలు ఏమయ్యాయని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఇంకెన్ని రోజులు ప్రజలను మభ్యపెడతారని నిలదీశారు. కాంగ్రెస్ సర్కార్ అత్యంత అవినీతిమయమైందని మంత్రుల మధ్య వాటా పంచాయితీలే జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజల సంక్షేమం అభివృద్ధిపై పట్టింపు లేదని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెబుతుంటే.. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెండు లక్షల ఎనభై వేల కోట్లు మాత్రమే అప్పు ఉందని కేంద్రం పార్లమెంటులో చెప్పిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కూడా పూర్తి కాకముందే ఇంత భారీగా అప్పు చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసిన అప్పులు కడుతున్నామనేవి అవాస్తవాలని విమర్శించారు. భారీగా అప్పులు చేసినా ప్రాజెక్టులు సంక్షేమం హామీల అమలు ఎక్కడా కనిపించడం లేదన్నారు.రైతు భరోసా నిధులను మూడుసార్లు ఎగ్గొట్టి అన్నదాతలను వంచించారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. బడ్జెట్ లో కేవలం అంకెల గారడీతో అభివృద్ధి సాధ్యం కాదని హితవు పలికారు. పేపర్ లో అంకెలను అటు ఇటు మార్చినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఫలితాలు రావని స్పష్టం చేశారు.

# ముద్దాడిన ఉరికొయ్య.. భగత్ సింగ్‌కు భారతరత్న!

- అమరవీరుల వర్ధంతి వేడుకల్లో ఘన నివాళి
- ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటుకు డిమాండ్
- పాఠ్యాంశాల్లో పోరాట చరిత్ర చేర్చాలని విన్నతి



**ఎల్బీనగర్, మార్చి 23 (మనసులో మాట):**

దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికొయ్యలను ముద్దాడిన మహా వీరులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల 95వ వర్ధంతి వేడుకలను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ హయత్‌నగర్ మండల సమితిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమరవీరులకు విప్లవ నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణిలు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, విప్లవ జోహార్లు అర్పించారు.

### భారతరత్న ప్రకటించాలని డిమాండ్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్‌కు "భారత రత్న" పురస్కారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. నేటి యువతకు ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను తక్షణమే అమలు చేయాలని వారు పేర్కొన్నారు.

### ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు

తెలంగాణ సాయుధ పోరాట గడ్డపై ఆయన స్ఫూర్తి రగిలేలా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే తరాలకు ఆయన పోరాట చరిత్రను తెలియజేసేలా భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, మండల కార్యదర్శి మర్రి శోభన్, సహాయ కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు ఈనపల్లి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిన్నె బన్నీ, గుమ్మడివల్లి గణేష్, గుమ్మడివల్లి లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యానికి ప్రతీక.. భగత్ సింగ్ అమర్ రహే!



- అమరవీరుల వర్ధంతి వేడుకల్లో సిపిఐ నేత బాతరాజు నర్సింహ
- భారతరత్న ఇవ్వాలని, పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్
- సరూర్నగర్‌లో విప్లవ వీరులకు ఘన నివాళి

**ఎల్బీనగర్, మార్చి 23 (మనసులో మాట):**

భయం ఎరుగని భారతీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ పేర్కొన్నారు. సిపిఐ భగత్ సింగ్ నగర్ శాఖ సరూర్నగర్‌లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాతరాజు నర్సింహ మాట్లాడుతూ, ఈ విప్లవ వీర కిశోరాలు విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య కాంక్షతో పోరాటం వైపు అడుగులు వేశారని కొనియాడారు. 1929లో పార్లమెంట్‌పై పొగ బాంబులు వేసి, కరపత్రాలు వెదజల్లి, 'విప్లవం వర్ధిల్లాలి', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ నినాదాలు చేసి బ్రిటిష్ వారిని గడగడలాడించిన చరిత్ర వారిదని గుర్తు చేశారు. ధైర్యానికి ప్రతీక, దేశభక్తికి ప్రతిరూపమైన భగత్ సింగ్‌కు "భారత రత్న" పురస్కారం ఇవ్వాలని, ఆయన పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ బలిదానం దేశంలో విప్లవ ఉద్యమాలను మరింత బలోపేతం చేసిందని, నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఆర్ గోపాల్, సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు జిల్లాల కృష్ణ, ఎండి మహబూబ్, నరసమ్మ, సాయి, సాహెద్, ప్రసాద్, అమీద్, పరుశురాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ పై ప్రమాదం

**ఎమ్మెల్యే మాగంటి కూతుళ్లకు గాయాలు**

**గచ్చిబౌలి నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా ఘటన**

**డీసీఎం వాహనాన్ని బలంగా ఢీకొన్న కారు**

**పెద్ద కూతురు అక్షరకు తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**




దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూతుళ్లు ప్రయాణిస్తున్న వాహనం ఓఆర్ఆర్ పై ప్రమాదానికి గురైంది. ఆదివారం రాత్రి మాగంటి కూతుళ్లు తమ స్నేహితులను ఎయిర్‌పోర్టులో వదిలి తిరిగి వస్తుండగా గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో వీరి కారు ఒక డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కూతురు అక్షరకు తీవ్ర గాయాలు కాగా, చిన్నకూతురుతో పాటు మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన వారు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్షర కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అనుమానంతో భార్య హత్య..

**మూడేళ్ల చిన్నారిని వెంటబెట్టుకుని పొలాల్లో పడేసిన భర్త**

**నిందితుడిని అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు**

**రంగారెడ్డి, మార్చి 23 (మనసులో మాట):**

అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్న ఘటన షాద్ నగర్ లో వెలుగుచూసింది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు అనే వ్యక్తి తన భార్య శోభారాణిని గ్రానైట్ రాయితో తలపై కొట్టి అత్యంత కిరాతకంగా హతమార్చాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేసి, అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని మూటకట్టి బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని రంగారెడ్డిగూడెం శివారులోని పొలాల్లో పడేసి పరారయ్యాడు. పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని లింగంపల్లిలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి హత్యకు వాడిన రాయి, ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

# డ్రగ్స్ కేసులో నిందితులకు మూడు రోజుల పోలీస్ కస్టడీ

**మొయినాబాద్ కేసులో ఉప్పర్‌పల్లి కోర్టు కీలక నిర్ణయం**

**పైలెట్ రోహిత్‌రెడ్డి సహా ముగ్గురిని విచారించనున్న పోలీసులు**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన నిందితులు పైలెట్ రోహిత్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, నమిత్ శర్మలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వడానికి ఉప్పర్‌పల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్ గురించి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు చేసిన అభ్యర్థనను న్యాయస్థానం మన్నించింది. రేపటి నుంచి నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.

# ప్రైవేటు ఆస్పత్రిలో అగ్నిప్రమాదం.. తప్పిన ముప్పు

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**



మాసబ్ ట్యాంక్ పరిధిలోని విజయనగర్ కాలనీలో ఉన్న శ్రుతి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆస్పత్రి మూడో అంతస్తులో ఉన్న ఏసీ ఒక్కసారిగా పేలడంతో మంటలు చెలరేగాయి. దీంతో భయాందోళనకు గురైన రోగులు, సిబ్బంది వెంటనే బయటికి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

# ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు జారీ**

**అనర్హత వేటు వేయాలన్న బీజేపీ పిటిషన్‌పై విచారణ**

**తదుపరి విచారణ ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా**



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి తన పిటిషన్ లో కోరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకెళ్లారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని విన్నవించారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్ రాష్ట్రాల్లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్ తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

# పీజీ మెడికల్ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**కౌన్సెలింగ్ పొడిగింపుపై జాతీయ మెడికల్ కమిషన్‌కు నోటీసులు**

**సీట్లు వృథా కావొద్దన్న ధర్మాసనం.. విచారణ మంగళవారానికి**



**న్యూఢిల్లీ, మార్చి 23 (మనసులో మాట):**

తెలుగు రాష్ట్రాల్లోని పీజీ మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సెలింగ్ గడువు పొడిగింపుపై సుప్రీంకోర్టు సోమవారం కీలక విచారణ చేపట్టింది. ఈ ప్రక్రియలో సీట్లు వృథా కాకుండా చూడాలని, అర్హులైన విద్యార్థులు కోర్సుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. కౌన్సెలింగ్ పొడిగింపునకు అనుమతి ఇవ్వకపోవడానికి గల కారణాలపై వివరణ ఇవ్వాలని జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)ను సుప్రీంకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథేలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టి.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఖాళీగా ఉన్న పీజీ మెడికల్ సీట్ల భర్తీ కోసం వైద్య విద్యా కళాశాలల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ గడువు ముగిసినప్పటికీ.. ఆంధ్రప్రదేశ్‌లో 246, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న వాటిలో దాదాపు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని యాజమాన్యాల తరపు న్యాయవాదులు ధర్మాసనానికి వివరించారు. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్‌కు సంబంధిత విశ్వవిద్యాలయాలు, కళాశాలలు విజ్ఞప్తి చేసినట్లు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. విద్యార్థులు కళాశాలల్లో చేరేందుకు ఆసక్తిగా ఉన్నా.. కమిషన్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కౌన్సెలింగ్ ముగించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దీనివల్ల వందలాది సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అసెంబ్లీలో విపక్షాల నిలదీత

**రైతు సమస్యలపై చర్చ**

**వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి: పల్లా**

**నిమ్స్‌లో మందుల ధరలు తగ్గించాలి: ఎమ్మెల్సీ రమణ**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**



శాసనసభ, మండలి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి ఆస్పత్రుల్లో మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఎమ్మెల్సీ ఎల్. రమణ విమర్శించారు. పేద రోగుల కోసం ప్రభుత్వమే మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. సన్న వడ్ల బకాయిలు 1200 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# నిర్బంధాలతో పోరాటం ఆగదు

**మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డగింత**

**బిజెపి నేతల ముందస్తు అరెస్టు**

**ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం**



**ఎల్బీనగర్, మార్చి 23 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో చేపట్టిన "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రశ్నించకుండా అడ్డుకోవడం అన్యాయమని బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వం భయపడుతున్నదానికి నిదర్శనమని వారు తెలిపారు. ఇటువంటి నిర్బంధాలు తమ పోరాటాన్ని ఆపలేవని ప్రజల హక్కుల కోసం అభివృద్ధి కోసం బిజెపి పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. మాజీ కార్పొరేటర్ తో సహా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ నాయకులు భరత్ కార్యకర్తలు తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అణిచివేత ధోరణిని ఎండగడుతూ పోలీస్ స్టేషన్ లోనే నిరసన వ్యక్తం చేశారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం.. ఒకరి ప్రాణం బలి!

**కీసర ఓఆర్ఆర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న చెత్త లారీ**

**లారీ వెనుక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి**

**కీసర, మార్చి 23 (మనసులో మాట):**

లారీ డ్రైవర్ నిర్లక్ష్యం ఒకరి ప్రాణం తీసింది. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ వద్ద చెత్త లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన రవీందర్ (54) ద్విచక్ర వాహనంపై కీసర మీదుగా తన స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో రవీందర్ నియంత్రణ కోల్పోయి లారీ వెనుక టైర్ కింద పడ్డాడు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# వేముల ప్రశాంత్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ

**మాజీ మంత్రి ఆరోగ్యంపై ఆరా తీసిన బీఆర్ఎస్ నేతలు**

**హైదరాబాద్ లోని నివాసానికి వెళ్లి పరామర్శ**

**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. గత కొన్ని రోజులుగా స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న వేములను సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు వేముల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్ తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ప్రభాకర్

**ఆధ్యాత్మిక అంశాలపై చర్చించిన బీజేపీ నేత**

**స్వామివారిని దర్శించుకున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

తమిళనాడుకు చెందిన కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దత్తేశ్వరానందస్వామి వారిని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కలుసుకున్నారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పీఠాధిపతితో పలు ఆధ్యాత్మిక, సామాజిక అంశాల గురించి చర్చించారు. ప్రభాకర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకున్న స్వామివారు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

# కమ్యూనిటీ ఫౌండేషన్ సేవలు భేష్!

- ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం
- విద్యార్థులకు స్టీల్ బాటిళ్ల పంపిణీ
- సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ప్రశంస



**దేవరుప్పుల, మార్చి 23 (మనసులో మాట):**

జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు రాగి స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో విద్యార్థుల ఆరోగ్య రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పిల్లలందరూ సురక్షితమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలన్నదే ఈ ప్లాంటు ఉద్దేశమని వారు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం

ప్లాస్టిక్ రహిత సమాజానికి పిల్లలే పునాది వేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. నేటి కాలంలో ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయంలో పురుగుమందుల వాడకం వల్ల జలవనరులు కలుషితమై ఫ్లోరైడ్ పెరిగిపోతోందని చెప్పారు. దీనివల్ల పసి పిల్లల నుండి పెద్దల వరకు అనేక రకాల సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని, కాళ్ళ కీళ్ల నొప్పులతో ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సురక్షిత జలాల ఆవశ్యకత

ప్లాస్టిక్ ను వ్యతిరేకిస్తూ సురక్షితమైన నీటిని మాత్రమే తాగాలని ఆయన సూచించారు. ఈ ఫ్లోరైడ్, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చెవిటి శ్రీను, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్యామల, చింత ప్రవీణ్, కమలాకర్ తో పాటు ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యకు నిధుల కోత.. పరిరక్షణ సమితి ఆగ్రహం!

- బడ్జెట్‌ను 15 శాతానికి పెంచాలని డిమాండ్
- మేనిఫెస్టో హామీని విస్మరించిన సర్కార్
- కునారిల్లుతున్న విశ్వవిద్యాలయాల మనుగడ
- ఖర్చు చేయడంలోనూ ప్రభుత్వం వెనుకబాటు





**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.2 శాతం నిధులు మాత్రమే కేటాయించడం పట్ల తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నేతలు తీవ్ర విస్మయాన్ని వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టాలంటే కనీసం 20 శాతం నిధులు ఇవ్వాలని విద్యార్థి, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు కోరుతున్నాయని కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ కె. చక్రధరరావు, ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ఇప్పుడు విస్మరించిందని వారు గుర్తు చేశారు.

## మౌలిక వసతులపై నిర్లక్ష్యం

రాష్ట్రంలోని 2,500 పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను విస్తరిస్తామని ప్రభుత్వం చెబుతున్నా, బడ్జెట్‌లో అందుకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడంపై వారు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పన, తరగతికి ఒక ఉపాధ్యాయుడి నియమించడం వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం టీచర్లకు శిక్షణ ఇవ్వడం గురించి ప్రస్తావించిన సర్కార్, నిధుల కేటాయింపులో మాత్రం మొండిచేయి చూపడం ఎవరి ప్రయోజనాల కోసమని వారు ప్రశ్నించారు. ప్రభుత్వానికి విద్యారంగంపై ఉన్న చిత్తశుద్ధిని ఇది శంకిస్తోందని వారు తెలిపారు.

## విశ్వవిద్యాలయాల మనుగడ ప్రశ్నార్థకం

ఉన్నత విద్యారంగంలో ఒక్కో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కనీసం 500 కోట్లు కేటాయించాల్సి ఉండగా, అత్యంత తక్కువ నిధులతో సరిపెట్టడంపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. కాకతీయ యూనివర్సిటీకి 40 కోట్లు, మహాత్మా గాంధీ యూనివర్సిటీకి 35 కోట్లు, పాలమూరు యూనివర్సిటీకి 35 కోట్లు, తెలంగాణ యూనివర్సిటీకి కేవలం 25 కోట్లు కేటాయించడం చూస్తే వాటి మనుగడ కష్టమవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు. కేటాయించిన అరకొర నిధులతో మౌలిక సదుపాయాల కల్పన ఎలా సాధ్యమని వారు నిలదీశారు.

## ఖర్చు చేయడంలో వైఫల్యం

గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఖర్చు చేయడం లేదని విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు తాము కూడా అదే బాటలో నడుస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ విమర్శించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉన్నత విద్యకు ప్రగతి పద్దు కింద 617 కోట్లు కేటాయించి, కేవలం 46 కోట్లు అంటే 7 శాతం కూడా ఖర్చు పెట్టలేదని వారు గణాంకాలతో వివరించారు. ఇప్పటికైనా అసెంబ్లీలో విద్యారంగ ప్రాధాన్యతలపై సమగ్రంగా చర్చించాలని, బడ్జెట్ నిధులను కనీసం 15 శాతానికి పెంచాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది.

# గ్రామీణ సేవకులకు 'విపంచి' పురస్కారం!

- రవీంద్ర భారతిలో ఉగాది వేడుకలు
- ముఖ్య అతిథిగా ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్
- గ్రామాల్లో గ్రంథాలయాల స్థాపనే ధ్యేయం



**హైదరాబాద్, మార్చి 23 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ ఉగాది 2026' పురస్కారాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవార్డు గ్రహీతలకు ఉగాది పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఆయన ఘనంగా సత్కరించారు.

## సేవకులను గుర్తించడం బాధ్యత

ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ..



వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి అవార్డులు ఇవ్వడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. మరుగున పడిన గ్రామీణ సేవకులను గుర్తించి గౌరవించడం శుభపరిణామమని విపంచి ఫౌండేషన్ కృషిని ప్రశంసించారు. ఉద్దండులను ఒకే వేదికపైకి తేవడం అభినందనీయమన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజీ బాలా చారి మాట్లాడుతూ గ్రామీణ కళలను తట్టిలేపుతున్న ఫౌండేషన్‌ను కొనియాడారు.

## పురస్కార గ్రహీతలు వీరే

వివిధ రంగాలలో విశేష కృషి చేసిన పలువురికి ఈ వేదికపై పురస్కారాలు అందజేశారు. ఆచార్య ఏ ఏ ఎన్ రాజు (జీవన సాఫల్య పురస్కారం), చలపాక ప్రకాష్ (సాహిత్యం), తొర్ర రమేష్ (పాత్రికేయ రంగం), రాయపోలు అనంతనారాయణ (విద్య), దాయం ఝాన్సీ రాజిరెడ్డి (గ్రామీణ గ్రంథాలయం), దేవిన శ్రీనివాస్ (కళా రంగం) తమ పురస్కారాలను అందుకున్నారు.

## గ్రంథాలయాల స్థాపనే లక్ష్యం

విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ "స్టార్ట్ లైబ్రరీ - సేవ్ లైబ్రరీ" నినాదంతో ప్రతి గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను విద్యతోనే బలోపేతం చేయగలమని, అందుకే గ్రంథాలయాలు అత్యవసరమని నొక్కి చెప్పారు. ఉమ్మడి ఏపీలో 10, తెలంగాణలో మరో 30 గ్రంథాలయాల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇటీవల నల్గొండ పోలీస్ స్టేషన్లలో 20 గ్రంథాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు.

## బాధ్యత పెంచిన పురస్కారం

తమను గుర్తించి వెలుగులోకి తెచ్చిన ఫౌండేషన్‌కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలోజు రాజు, వెంకటాచారి, నకిరేకంటి సతీష్, పాండుల ఆటపాటలు అలరించాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, అందోజు నాగభూషణం, గడ్డం సత్యనారాయణ, నరసింహా చారి తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# దలాల్ స్ట్రీట్‌లో బ్లాక్ మండే

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు!

- సెన్సెక్స్ 1,836 పాయింట్లు పతనం.. నిఫ్టీ 600 పాయింట్లకు పైగా నష్టం
- ఒకే రోజులో 15 లక్షల కోట్ల రూపాయల మేర ఆవిరైన మదుపరుల సంపద
- చుక్కలనంటుతున్న ముడి చమురు ధరలు.. రికార్డు కనిష్టానికి పడిపోయిన రూపాయి విలువ
- అమెరికా - ఇరాన్ యుద్ధ ప్రభావంతో భయం గుప్పిట్లో ఇన్వెస్టర్లు
- సోమవారం ట్రేడింగ్‌లో అన్ని రంగాల షేర్లలోనూ వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి




**బిజినెస్ డెస్క్-మనసులో మాట:**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం తొలి రోజైన సోమవారం (మార్చి 23) నాడు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపడంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1,836 పాయింట్లు పతనమై 72,696 స్థాయి వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 602 పాయింట్లు నష్టపోయి 22,513 వద్ద ముగిసింది. ఉదయం నుంచే నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా కోలుకోలేకపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,900 పాయింట్లకు పైగా పడిపోయి ఇన్వెస్టర్లను వణికించింది.

### యుద్ధ మేఘాల ప్రభావం

అమెరికా - ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. హార్ముజ్ జలసంధిని తెరవాలంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు ఇచ్చిన గడువుతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 113 డాలర్లకు పైగా చేరడం భారత ఆర్థిక వ్యవస్థపై భారాన్ని పెంచుతుందనే భయాలు వ్యక్తమయ్యాయి. చమురు ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉండటంతో మదుపరులు తమ వాటాలను విక్రయించడానికి మొగ్గు చూపారు.

### రూపాయి రికార్డు పతనం

స్టాక్ మార్కెట్ల పతనంతో పాటు భారత రూపాయి విలువ కూడా రికార్డు కనిష్టానికి పడిపోవడం ఆందోళన కలిగించింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మొదటిసారి 94 మార్కును దాటి బలహీనపడింది. ముడి చమురు ధరల పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్లు నిరంతరం తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం రూపాయిపై ఒత్తిడి పెంచింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మార్చి నెలలో ఇప్పటివరకు దాదాపు 88 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు ఆసియా మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ముగియడం మన దేశీయ సూచీలను మరింత కిందకు లాగింది.

### రంగాలవారీగా భారీ నష్టం

ఈ రోజు ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, మెటల్, రియల్టీ, ఐటీ రంగాల్లో భారీగా అమ్మకాలు జరిగాయి. నిఫ్టీలో టైటాన్, శ్రీరామ్ ఫైనాన్స్, ట్రెంట్ వంటి దిగ్గజ సంస్థల షేర్లు 5 శాతం నుంచి 6 శాతం వరకు నష్టపోయాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా ఈ అమ్మకాల ధాటికి తలవొగ్గాయి. ఒక్క రోజులోనే బిఎస్ఈ లో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ విలువ 15 లక్షల కోట్ల రూపాయల మేర తగ్గడం ఈ పతనం తీవ్రతను తెలియజేస్తోంది. ప్రస్తుత అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# పసిడి పతనం.. వెండి విలవిల!

- అంతర్జాతీయ మార్కెట్లో భారీగా తగ్గిన ధరలు
- నాలుగు నెలల కనిష్టానికి చేరిన బంగారం
- ద్రవ్యోల్బణ భయాలు, డాలర్ జోరుతోనే క్షీణత
- హైదరాబాద్‌లోనూ దిగొచ్చిన పసిడి మెరుపులు

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

ఏడాది ఆరంభంలో ఆకాశాన్ని తాకిన పసిడి, వెండి ధరలు ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణ భయాలతో ఈ విలువైన లోహాల మెరుపు క్రమంగా తగ్గుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో వీటి ధరలు భారీగా క్షీణించాయి. సోమవారం జరిగిన ట్రేడింగ్‌లో అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 4,138 డాలర్లకు పడిపోయి నాలుగు నెలల కనిష్టానికి చేరింది. పసిడి ధర తగ్గడం వరుసగా ఇది తొమ్మిదో ంో జు కావడం విశేషం. గత వారం ప్రారంభంలో 5,000 డాలర్ల పైన పలికిన బంగారం ధర ఇప్పుడు వేగంగా దిగివస్తోంది. అటు వెండి ధర కూడా 62.47 డాలర్లకు పతనమై ఇన్వెస్టర్లను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.





### దేశీయ మార్కెట్లో భారీ పతనం

దేశీయంగా కూడా ఈ లోహాలకు గిరాకీ గణనీయంగా తగ్గింది. ఏప్రిల్ ఫ్యూచర్ కాంట్రాక్టులలో 10 గ్రాముల బంగారం ధర నేడు 9.8 శాతం తగ్గి రూ. 1,30,300 వద్ద కొనసాగుతోంది. మే ఫ్యూచర్స్‌లో వెండి ధర 10.97 శాతం పతనమై కేజీ ధర రూ. 2.01 లక్షలుగా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో సోమవారం నాడు 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ. 1,36,510గా ఉంది. అలాగే కేజీ వెండి ధర రూ. 2.09 లక్షలు పలికింది. ధరలు దిగిరావడంతో సాధారణ కొనుగోలుదారులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

### ధరల తగ్గుదలకు కారణాలివే

పశ్చిమాసియా యుద్ధ మేఘాల నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. దీనివల్ల వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలు మందగిస్తాయనే అంచనాలు పెరిగాయి. దీనికి తోడు అంతర్జాతీయంగా అమెరికా డాలర్ బలోపేతం కావడం బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యూఎస్ ఫెడ్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వంటి ప్రధాన కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించడం కూడా ఈ పతనానికి ఒక కారణమని బులియన్ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే ధరలు మరికొంత కాలం ఇవే స్థాయిల్లో కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

# రూపాయి రికార్డు పతనం




- డాలరుతో పోలిస్తే 94 మార్కును దాటిన దేశీయ కరెన్సీ
- ముడి చమురు సెగతో విలవిలలాడుతున్న ఆర్థిక వ్యవస్థ
- దిగుమతుల వ్యయం పెరిగి నిత్యావసరాల ధరలకు రెక్కలు
- పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ సంస్థలు
- ఆర్బీఐ జోక్యం చేసుకున్నా అదుపులోకి రాని పరిస్థితి

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

భారత కరెన్సీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రూపాయి విలువ భారీగా పతనమైంది. సోమవారం ట్రేడింగ్‌లో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 94 స్థాయిని దాటి పడిపోవడం దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాలు దేశీయ కరెన్సీని పాతాళానికి నెట్టాయి. విదేశీ పెట్టుబడిదారులు మన స్టాక్ మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున నిధులను వెనక్కి తీసుకోవడంతో రూపాయిపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ అసాధారణ పరిస్థితులు అటు పారిశ్రామిక రంగాన్ని ఇటు సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.

### చమురు సెగ.. ద్రవ్యోల్బణ భయం

ముడి చమురును భారీగా దిగుమతి చేసుకునే భారతదేశానికి రూపాయి పతనం పెను భారంగా మారుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి బలహీనపడటంతో చమురు దిగుమతుల కోసం మనం చెల్లించాల్సిన మొత్తం విపరీతంగా పెరిగింది. ఇది దేశీయంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడానికి దారి తీస్తుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయలు పండ్లు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఫలితంగా సామాన్యుడి బడ్జెట్ తలకిందులై ద్రవ్యోల్బణం అదుపు తప్పే ప్రమాదం కనిపిస్తోంది. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న జనంపై ఈ కరెన్సీ పతనం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది.

### విదేశీ విద్య.. పర్యాటకంపై ప్రభావం

రూపాయి బలహీనపడటంతో విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులపై ఆర్థిక భారం రెట్టింపు కానుంది. డాలర్లలో చెల్లించాల్సిన ఫీజులు నివాస ఖర్చులు ఇప్పుడు భారత కరెన్సీలో మరింత భారంగా మారుతున్నాయి. కొత్తగా విదేశీ విద్య కోసం వెళ్లాలనుకునే వారు తమ ప్రణాళికలను పునరాలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విదేశీ పర్యటనలకు వెళ్లాలనుకునే వారికి కూడా విమాన టిక్కెట్లు హోటల్ ఖర్చులు ప్రియం కానున్నాయి. దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ ఫోన్లు ల్యాప్ టాప్ ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉండటంతో వినియోగదారులు అదనపు భారాన్ని భరించక తప్పదు.

### ఎగుమతులకు ఊతం.. ఆర్బీఐ కసరత్తు

రూపాయి పతనం దిగుమతిదారులకు శాపమైనా ఎగుమతి చేసే కంపెనీలకు మాత్రం కొంత మేర కలిసి వచ్చే అంశమే. ఐటీ ఫార్మా జౌళి వంటి రంగాలు విదేశీ ఆర్డర్ల ద్వారా ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి నెలకొనడం వల్ల ఆ ప్రయోజనం ఎంతవరకు అందుతుందో వేచి చూడాలి. మరోవైపు రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన వద్ద ఉన్న విదేశీ మారక నిల్వలను విక్రయించడం ద్వారా కరెన్సీని నిలబెట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కుదుటపడితే తప్ప రూపాయి మళ్లీ కోలుకోవడం కష్టమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# క్రిప్టో కుదేలు.. మదుపరుల బేజారు!

- భారీగా పడిపోయిన బిట్ కాయిన్ విలువ
- స్టాక్ మార్కెట్ బాటలోనే డిజిటల్ కరెన్సీలు
- నష్టాల భయంతో వెనక్కి తగ్గుతున్న ఇన్వెస్టర్లు
- అనిశ్చితిలో ఆల్ట్ కాయిన్స్ భవిష్యత్తు

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

ప్రస్తుత అంతర్జాతీయ మార్కెట్ల పతనం డిజిటల్ కరెన్సీలైన క్రిప్టోలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. బిట్ కాయిన్ వంటి ప్రధాన నాణేలు గత ఇరవై నాలుగు గంటల్లో గణనీయంగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి ఇక్కడా స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధ భయాలు ఇన్వెస్టర్లను వెనక్కి తగ్గేలా చేస్తున్నాయి. సురక్షితమైన పెట్టుబడుల వైపు అందరూ మొగ్గు చూపుతుండటంతో క్రిప్టో మార్కెట్ వెలవెలబోతోంది.

### పీకల్లోతు కష్టాల్లో డిజిటల్ నాణేలు

బిట్ కాయిన్ విలువ ఒక్కసారిగా కిందకు జారిపోయింది. దీనితో పాటు ఎథీరియం వంటి ఇతర నాణేలు సైతం విలవిలలాడుతున్నాయి. అమ్మకాల ఒత్తిడి పెరగడం వల్ల మదుపరులు తమ చేతిలో ఉన్న డిజిటల్ ఆస్తులను వదిలించుకుంటున్నారు. నిన్నటి వరకు లాభాలు ఇస్తాయని ఆశించిన వారు ఇప్పుడు నష్టాలను చూసి ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ లో స్థిరత్వం లేకపోవడం వల్ల కొత్త పెట్టుబడులు రావడం తగ్గిపోయింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక గందరగోళం ఈ వర్చువల్ కరెన్సీలను పాతాళానికి నెడుతోంది.




### జాగ్రత్తగా ఉండాల్సిన సమయం

ప్రస్తుత పతనం ఎప్పుడు ఆగుతుందో ఎవరూ ఊహించలేకపోతున్నారు. రక్షణ కోసం చూస్తున్న ఇన్వెస్టర్లు వెండి బంగారం వైపు మళ్లుతున్నారు. నియంత్రణ లేని ఈ మార్కెట్ లో నష్టాల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. చిన్న మదుపరులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మారతాయని ఆశించినా అప్పటి వరకు ఓపిక పట్టడం అవసరం. ఈ ఒడిదొడుకుల సమయం ముగిసే వరకు కొత్తగా భారీ పెట్టుబడులు పెట్టకపోవడమే ఉత్తమమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐటీ కొలువులపై 'మందగమన' నీలినీడలు!

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

భారతీయ ఐటీ రంగం ప్రస్తుతం ఒక క్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది. సోమవారం స్టాక్ మార్కెట్ల పతనం టెక్ కంపెనీల షేర్లను భారీగా దెబ్బతీసింది. అమెరికా - ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుండటంతో మన ఐటీ సేవలపై ఆధారపడే విదేశీ క్లయింట్లు తమ వ్యయాలను తగ్గించుకునే పనిలో పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐటీ కంపెనీల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ఈ అలజడి వల్ల రానున్న త్రైమాసికాల్లో కంపెనీల ఆదాయ వృద్ధి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మదుపరులు టెక్ షేర్ల నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం ఈ రంగంపై ఉన్న నమ్మకాన్ని కొంత మేర సడలించింది.

### క్లయింట్ల కోత.. ప్రాజెక్టుల జాప్యం

విదేశీ మార్కెట్లలో నెలకొన్న ఆర్థిక మందగమనం కారణంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, రిటైల్ రంగాల్లోని పెద్ద క్లయింట్లు తమ ఐటీ ప్రాజెక్టులను నిలిపివేస్తున్నారు. యుద్ధ భయాల వల్ల కొత్త పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు వెనకాడుతున్నాయి. ఇప్పటికే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణలో కూడా కోతలు విధిస్తుండటం భారతీయ టెక్ దిగ్గజాల ఆదాయంపై ప్రభావం పడనుంది. రూపాయి విలువ పతనం వల్ల ఎగుమతి ఆదాయం డాలర్ల రూపంలో పెరిగినట్లు కనిపిస్తున్నా, విదేశాల్లో ఆఫీసుల నిర్వహణ ఖర్చు కూడా డాలర్లలోనే ఉండటం వల్ల ఆ సానుకూలత నామమాత్రంగానే మిగిలేలా ఉంది. క్లయింట్లు ధరల తగ్గింపు కోసం ఒత్తిడి తెస్తుండటం కంపెనీల మార్జిన్లపై పెను ప్రభావం చూపుతోంది.

### నియామకాలు.. ఉద్యోగ భద్రత

ప్రస్తుత పరిస్థితుల ప్రభావం నేరుగా ఉద్యోగ నియామకాలపై పడనుంది. కంపెనీలు తమ వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా కొత్త నియామకాలను తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉంది. క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన వారికి కూడా ఆఫర్ లెటర్ల జారీలో జాప్యం జరగవచ్చు. ఇప్పటికే పని చేస్తున్న ఉద్యోగుల పనితీరును కఠినంగా సమీక్షించే ప్రక్రియ మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కృత్రిమ మేధ వంటి కొత్త సాంకేతికతలపై పెట్టుబడులు పెట్టాల్సిన సమయంలో ఇలాంటి ఆర్థిక సంక్షోభం రావడం ఐటీ రంగ భవిష్యత్తును మరింత సవాలుగా మారుస్తోంది.

# క్షయపై మహాయుద్ధం!

## సవాళ్లు దాటేదెలా?

## ప్రపంచ కేసుల్లో పాతిక శాతం మన దగ్గరే




- తెలుగు రాష్ట్రాల్లోనూ భారీగా వ్యాప్తి
- ఉచిత వైద్యంతో తగ్గుతున్న మరణాలు
- భయపెడుతున్న మొండి క్షయ

## నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

**ఫీచర్స్ డెస్క్-మనసులో మాట:**

ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటాం. క్షయ అనేది శతాబ్దాలుగా మానవాళిని పీడిస్తున్న అతిపెద్ద ప్రజారోగ్య సమస్య. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపించే ఈ బ్యాక్టీరియా ప్రధానంగా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భారతదేశంలో క్షయ వ్యాధి నిర్మూలనకు దశాబ్దాలుగా అనేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న రోగుల గణాంకాలు, అందుతున్న వైద్య సేవలు, సాధించిన విజయాలతో పాటు ఇంకా ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి విశ్లేషణాత్మకంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

### రికార్డు స్థాయిలో కేసులు

ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన తాజా నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న క్షయ కేసుల్లో పాతిక శాతం కేవలం భారతదేశంలోనే ఉంటున్నాయి. 2024 సంవత్సరంలో రికార్డు స్థాయిలో దేశవ్యాప్తంగా 26.18 లక్షల క్షయ వ్యాధి కేసులు నమోదయ్యాయి. వైద్య పరీక్షల వ్యవస్థ మరింత బలోపేతం కావడం వల్లే ఇంత పెద్ద సంఖ్యలో కేసులు ముందే బయటపడ్డాయి. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం తాజా లెక్కల ప్రకారం తెలంగాణలో దాదాపు 86 వేల మందికి పైగా క్షయ బారిన పడ్డారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దీని వ్యాప్తి సమాంతరంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా గత ఏడాది నాటికి 83 వేలకు పైగా క్షయ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో వ్యాధి పట్ల సరైన అవగాహన లేకపోవడం ఇక్కడ ప్రధాన సమస్యగా మారుతోంది.

### ఆధునిక పరీక్షలు.. ఉచిత సేవలు

ప్రభుత్వం క్షయ ముక్త భారత దేశం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వ్యాధి నివారణకు విస్తృత చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ నిర్ధారణకు అవసరమైన అత్యాధునిక పరీక్షలను ఉచితంగా







అందిస్తున్నారు.

ఇంటింటి సర్వేల ద్వారా వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తిస్తున్నారు. రోగులు మందులు మధ్యలో ఆపేయకుండా చూడటానికి ఆరోగ్య కార్యకర్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో మందులు మింగించే విధానాన్ని దేశమంతటా పటిష్టంగా అమలు చేస్తున్నారు. రోగులకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ప్రతి క్షయ బాధితుడికి చికిత్స పూర్తయ్యే వరకు నెలకు 500 రూపాయల చొప్పున ఆర్థిక సాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి చికిత్స కాలాన్ని తగ్గించడానికి సురక్షితమైన, తక్కువ వ్యవధిలో పనిచేసే కొత్త ఔషధాలను సైతం అందుబాటులోకి తెచ్చారు.

### తగ్గుతున్న మరణాల రేటు

గత పదేళ్ల గణాంకాలను గమనిస్తే భారతదేశం క్షయ నివారణలో విశేషమైన పురోగతి సాధించింది. పదేళ్ల క్రితం ప్రతి లక్ష మంది జనాభాకు 237 క్షయ కేసులు ఉండగా, ప్రస్తుతానికి ఆ సంఖ్య 187కు తగ్గింది. ప్రపంచ సగటు తగ్గుదల రేటు కంటే మన దేశంలో తగ్గుదల రేటు దాదాపు రెట్టింపు వేగంతో ఉండటం గమనార్హం. ఉచితంగా సరైన సమయంలో చికిత్స అందడం వల్ల మరణాల రేటు కూడా గణనీయంగా పడిపోయింది. ఒకప్పుడు సగం మందికి మాత్రమే సరైన వైద్యం అందే పరిస్థితి నుంచి, ఇప్పుడు 92 శాతం మంది రోగులను గుర్తించి విజయవంతంగా చికిత్స అందిస్తున్న స్థాయికి చేరడం వ్యవస్థ సాధించిన అతిపెద్ద విజయం.

### కొత్త సవాళ్లు.. మొండి క్షయ

ఇన్ని విజయాలు సాధించినప్పటికీ క్షయ రహిత భారతదేశం కల సాకారం కావడానికి ఇంకా ఎన్నో అడ్డంకులు ఉన్నాయి. సాధారణ మందులు పనిచేయని మొండి క్షయ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రోగులు చికిత్సను మధ్యలో ఆపేయడం వల్లే ఈ ప్రధాన సమస్య తలెత్తుతోంది. దేశంలో నమోదవుతున్న కేసుల్లో 35 శాతానికి పైగా రోగులు పోషకాహార లోపంతో బాధపడుతున్నవారే కావడం మరో తీవ్ర సమస్య. మధుమేహం ఉన్నవారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి క్షయ త్వరగా సోకుతోంది. సమాజంలో క్షయ వ్యాధి పట్ల ఉన్న అపోహల వల్ల చాలామంది రోగ లక్షణాలు ఉన్నప్పటికీ బయటకు చెప్పడానికి, పరీక్షలు చేయించుకోవడానికి భయపడుతున్నారు. దీనివల్ల వ్యాధి ఇతరులకు సోకడమే కాకుండా ప్రాణాల మీదకు వస్తోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగుల వివరాలు ప్రభుత్వ లెక్కల్లో సరిగ్గా నమోదు కాకపోవడం వల్ల వ్యాధి వ్యాప్తిని కచ్చితంగా అంచనా వేయడం కష్టమవుతోంది.

### సామాజిక బాధ్యతతోనే నిర్మూలన

క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే కేవలం ప్రభుత్వ వైద్య సేవలకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి. పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాధి లక్షణాలు కనిపించగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ మహమ్మారిని తరిమికొట్టవచ్చు. సామాజిక వివక్షను రూపుమాపి రోగులకు అండగా నిలబడాల్సిన బాధ్యత సమాజంపై ఉంది.

---

# నిజం వెలికితీత..

## బాధితుల గౌరవానికి ప్రాణవాయువు

- అణచివేతపై సత్యమే ఆయుధంగా అంతర్జాతీయ పోరాటం
- బాధితులకు జరిగిన అన్యాయాన్ని వెలికితీసేందుకు ప్రత్యేక దినం
- అదృశ్యమైన వారి ఆచూకీ కోసం కుటుంబాల నిరంతర ఆవేదన
- ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధితుల గౌరవాన్ని కాపాడటమే పరమార్థం
- నేడు మానవ హక్కుల ఉల్లంఘనలపై నిజం తెలుసుకునే హక్కు అంతర్జాతీయ దినోత్సవం

**ఫీచర్స్ డెస్క్-మనసులో మాట:**

ప్రతి ఏటా మార్చి 24న మానవ హక్కుల ఉల్లంఘనలపై నిజం తెలుసుకునే హక్కు అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. తీవ్రమైన హక్కుల ఉల్లంఘనలకు గురైన బాధితుల ఆవేదనను గుర్తించడం, వారికి జరిగిన అన్యాయం వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం. అధికారం పేరుతో జరిగే అణిచివేతలు, ప్రాథమిక హక్కుల కాలరావేతలపై బాధితులు, వారి కుటుంబ సభ్యులు సత్యాన్ని తెలుసుకునే అధికారాన్ని కలిగి ఉండాలనే అంతర్జాతీయ నిబంధనను ఇది గుర్తు చేస్తుంది. మనిషి గౌరవానికి భంగం కలిగించే ఏ చర్య అయినా సమాజానికి హానికరమనే సందేశాన్ని ఈ సందర్భం ఇస్తుంది. పౌరుల ప్రాణాలకు, స్వేచ్ఛకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు కొన్నిసార్లు దారి తప్పినప్పుడు జరిగే పరిణామాలపై ఈ రోజు గళమెత్తుతుంది.



### రోమెరో త్యాగం.. ఐక్యరాజ్యసమితి నిర్ణయం

ఎల్ సాల్వడార్ దేశానికి చెందిన ఆర్చ్ బిషప్ ఆస్కార్ రోమెరో 1980 మార్చి 24న హత్యకు గురయ్యారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన బలిదానాన్ని స్మరించుకుంటూ ఐక్యరాజ్యసమితి ఈ రోజును ప్రకటించింది. అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ, అక్రమ నిర్బంధాలు, రాజకీయ కారణాలతో జరిగే హత్యల వెనుక ఉన్న అసలు రహస్యాలను బాధితుల కుటుంబాలకు తెలియజేయడం రాజ్యాల కనీస బాధ్యతగా ప్రపంచ దేశాలు గుర్తించాయి. ఎన్నో దేశాల్లో అంతర్యుద్ధాలు, నియంతృత్వ ధోరణుల వల్ల లక్షలాది మంది తమ వారిని కోల్పోతున్నారు. వారికి జరిగిన అన్యాయంపై నిజాన్ని నిర్భయంగా బయటపెట్టినప్పుడే నిజమైన న్యాయం జరుగుతుందనేది ఈ దినోత్సవ సారాంశం. కేవలం శిక్షలు వేయడమే కాకుండా, జరిగిన తప్పును సమాజం ముందు ఒప్పుకోవడం బాధితులకు ఇచ్చే అతిపెద్ద గౌరవం.

### భారతదేశంలో హక్కుల రక్షణ స్థితిగతులు

మన దేశంలో మానవ హక్కుల రక్షణ కోసం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో కమిషన్లు నిరంతరం పనిచేస్తున్నాయి. అయినప్పటికీ వివిధ సందర్భాల్లో పోలీసు కస్టడీ మరణాలు, అక్రమ అరెస్టులు లాంటి ఘటనలు అక్కడక్కడా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అశాంతి నెలకొన్న చోట్ల హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు పౌర హక్కుల సంఘాలు తరచూ ఆరోపిస్తుంటాయి. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నుంచి వాస్తవాలను రాబట్టే అవకాశం ఉన్నా, తీవ్రమైన హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు బాధితులకు పూర్తి స్థాయిలో సత్యం తెలియడం లేదనే విమర్శలు ఉన్నాయి. సామాజిక న్యాయం సాధించాలంటే జరిగిన పొరపాట్లను నిష్పాక్షికంగా విచారించి, బాధితులకు గౌరవప్రదమైన భరోసాను అందించడం చాలా అవసరం.

### తెలుగు రాష్ట్రాల్లో పౌర హక్కుల ఉద్యమాలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పౌర హక్కుల ఉద్యమాలకు ఘనమైన చరిత్ర ఉంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, అంతకుముందు జరిగిన పలు సామాజిక పోరాటాల్లోనూ హక్కుల ఉల్లంఘనలపై మేధావులు పెద్ద ఎత్తున గొంతు వినిపించారు. పోలీసు ఎన్కౌంటర్లలో మరణించిన వారి కుటుంబాలు వాస్తవాలను తెలుసుకోవడానికి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఘటనలు నేటికీ కనిపిస్తాయి. పోలీసు కస్టడీలో మరణించిన వారి విషయంలో అసలు ఏం జరిగిందో తెలుసుకునే ప్రాథమిక హక్కు ఆయా కుటుంబాలకు ఉంటుందని సుప్రీంకోర్టు సైతం అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. రాజకీయ వర్గాల ఒత్తిడి, అధికార దుర్వినియోగం వల్ల బాధితులకు వాస్తవాలు అందకుండా పోతున్నాయనే ఆందోళన పౌర సమాజంలో వ్యక్తమవుతోంది.

### నిజం వెలికితీతలో ఎదురవుతున్న అడ్డంకులు

హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు నిజాన్ని దాచిపెట్టడానికి వ్యవస్థలు ప్రయత్నించడం అతిపెద్ద సవాలుగా మారింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలు సత్యన్వేషణకు ఆటంకం కలిగిస్తాయి. బాధితుల గౌరవాన్ని కాపాడటం అంటే వారికి కేవలం ఆర్థిక పరిహారం ఇవ్వడం మాత్రమే కాదు, వారికి జరిగిన అన్యాయాన్ని బహిరంగంగా అంగీకరించి క్షమాపణ చెప్పడం కూడా ఒక భాగమే. బాధితుల తరపున పోరాడే న్యాయవాదులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలకు రక్షణ కల్పించినప్పుడే కఠిన వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్య పౌరుల హక్కులకు పూర్తి స్థాయిలో భద్రత లభిస్తుంది.

---

# సరికొత్త రుచుల కలయిక

## మార్చి 24న అమెరికాలో నేషనల్ కాక్ టెయిల్ డే



### రకరకాల పానీయాల సమ్మేళనంతో కొత్త రుచుల అన్వేషణ
### స్నేహితులు, ఆత్మీయులతో కలిసి గడిపే సరదా సమయం
### బార్లు, హోటళ్లలో ప్రత్యేకమైన ఆఫర్ల సందడి

**ఫీచర్స్ డెస్క్-మనసులో మాట:**

అమెరికాలో ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీని నేషనల్ కాక్ టెయిల్ డేగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వసంతకాలం ప్రారంభంలో వచ్చే ఈ రోజున ప్రజలు తమకు ఇష్టమైన మిశ్రమ పానీయాలను సేవిస్తూ ఆనందిస్తారు. వివిధ రకాల పండ్ల రసాలు, ఇతర పానీయాల కలయికతో తయారయ్యే కాక్ టెయిల్స్ అమెరికన్ జీవనశైలిలో ఒక భాగంగా మారాయి. ఈ రోజున బార్లు, రెస్టారెంట్లు తమ వినియోగదారులకు సరికొత్త రకాలను పరిచయం చేస్తాయి. కేవలం పానీయం సేవించడమే కాకుండా, వాటిని తయారు చేయడంలో ఉండే సృజనాత్మకతను కూడా ఈ సందర్భం కొనియాడుతుంది.

### సరికొత్త రుచుల ఆవిష్కరణ

ఈ పండుగ రోజున అమెరికాలోని ప్రధాన నగరాల్లో పండుగ వాతావరణం కనిపిస్తుంది. ప్రసిద్ధ హోటళ్లు ప్రత్యేకమైన డిస్కౌంట్లను ప్రకటిస్తాయి. పాతకాలపు పద్ధతులతో పాటు ఆధునిక కాలపు రుచులను మేళవించి కొత్త కాక్ టెయిల్స్ రూపొందిస్తారు. సామాజిక మాధ్యమాల్లో కూడా ఈ రోజున కొత్త రెసిపీల షేరింగ్ బాగా జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన పానీయాన్ని బాధ్యతాయుతంగా సేవిస్తూ స్నేహితులతో కలిసి ముచ్చటిస్తారు.

# పీఎస్ఎల్ 2026పై ఉగ్ర నీడ

- వార్నర్, స్మిత్ బ్యాట్ పడితే బాంబులు పేలుస్తాం!
- పీఎస్ఎల్‌ను వణికిస్తున్న ఉగ్రవాదుల ప్రకటన




**ఢిల్లీ:** మరో మూడు రోజుల్లో ప్రారంభం కావాల్సిన పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్‌ను ఉగ్రవాదుల భయం వణికిస్తోంది. పాకిస్థాన్‌లో క్రియాశీలంగా ఉన్న నిషేధిత ఉగ్రవాద సంస్థ 'తహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్'కి చెందిన జమాత్-ఉల్-అహ్రార్ విభాగం డైరెక్ట్‌గా విదేశీ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుంటామని బహిరంగంగా హెచ్చరించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక సీనియర్ కమాండర్ పేరుతో విడుదలైన ప్రకటన ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో కలకలం రేపుతోంది.

### వార్నర్, స్మిత్‌లకు ప్రత్యక్ష హెచ్చరికలు..

ఈసారి పీఎస్ఎల్‌లో ఆస్ట్రేలియా దిగ్గజాలు డేవిడ్ వార్నర్ (కరాచీ కింగ్స్ కెప్టెన్), స్టీవ్ స్మిత్ (ముల్తాన్ సుల్తాన్స్) వంటి స్టార్ ప్లేయర్లు పాల్గొంటున్నారు. ఉగ్రవాద సంస్థ విడుదల చేసిన తాజా ప్రకటనలో వీరిద్దరి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించడం క్రికెట్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. "మీ ఆటగాళ్లను పాకిస్థాన్‌కు పంపకండి. మైదానంలో వారికి ఏదైనా జరిగితే మా బాధ్యత కాదు" అంటూ వివిధ క్రికెట్ బోర్డులను ఉగ్రవాదులు బహిరంగంగా హెచ్చరించారు. వార్నర్, స్మిత్‌తో పాటు మార్నస్ లబుషేన్, మోయిన్ అలీ, డెవాన్ కాన్వే, ఆడమ్ జంపా వంటి స్టార్ ప్లేయర్లు కూడా ఈ లీగ్‌లో పాల్గొంటున్నారు.

### పీసీబీ సంచలన నిర్ణయం..


పరిస్థితి తీవ్రతను గమనించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ అత్యవసర నిర్ణయాలు తీసుకున్నారు.. భద్రతా కారణాల దృష్ట్యా పీఎస్ఎల్ 2026 మ్యాచ్‌లన్నీ ప్రేక్షకులు లేకుండానే నిర్వహించనున్నారు. మార్చి 26న జరగాల్సిన గ్రాండ్ ఓపెనింగ్ సెరిమనీని సైతం పీసీబీ రద్దు చేసింది. ముందుగా నిర్ణయించిన వేదికలను మార్చి, కేవలం లాహోర్, కరాచీ నగరాలకే ఈ మెగా టోర్నీని పరిమితం చేశారు. ఇదే సమయంలో మార్చి 26 నుంచి స్టార్ట్ కానున్న ఈ టోర్నీలో మొత్తం 44 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే, తాజా బెదిరింపుల నేపథ్యంలో విదేశీ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో కొనసాగుతారా లేదా అన్నది సందిగ్ధంగా మారింది. ఇప్పటికే కొందరు ఆటగాళ్లు పీఎస్ఎల్ వదిలి ఐపీఎల్ వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.



# చార్టర్డ్ ఫ్లైట్ కావాల్సిందే..

### విరాట్ కోహ్లీపై చార్టర్డ్ ఫ్లైట్ రూమర్స్ వైరల్
### లండన్--బెంగళూరు ప్రయాణంపై తప్పుడు ప్రచారం
### కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఎమోజీలతో క్లారిటీ..

**ఢిల్లీ:** టీంఇండియా సూపర్ స్టార్ బాట్స్మెన్ "విరాట్ కోహ్లీ" గురించి ఏ విషమైన సరే.. క్షణాల్లో వైరల్ అవుతూనే ఉంటుంది. ఐపీఎల్ 2026 సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో 'విరాట్ కోహ్లీ' సంబంధించి మరోసారి ఓ పెద్ద రూమర్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ లో లండన్--బెంగళూరు మధ్య ప్రయాణానికి చార్టర్డ్ ఫ్లైట్స్ ఆర్సీబీ యాజమాన్యానికి హుకుం జారీ చేసినట్లు కొందరు లేనిపోని వార్తలను సృష్టించారు. అయితే తాజాగా ఈ వార్తలపై కోహ్లీ స్పష్టత ఇచ్చాడు. ఆ పుకారు వార్తలను పూర్తిగా కొట్టిపారేస్తూ.. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రెండు నవ్వుతున్న ఎమోజీలతో చాలా హుందాగా స్పందించాడు. వైరలైన సోషల్ మీడియా పోస్టుల్లో.. ఆర్సీబీ మ్యాచ్ ల మధ్య మూడు రోజుల గ్యాప్ ఉంటే యాజమాన్యాన్ని చార్టర్డ్ విమానం ఏర్పాటు చేయాలని కోహ్లీ కోరాడని ప్రచారం జరిగింది. ఈ వాదనలన్నీ ఆధారంలేనివని కోహ్లీ రెండు ఎమోజిలతో తేల్చేసాడు. ఈ మధ్యనే లండన్ నుంచి భారత్‌కు తిరిగివచ్చిన కోహ్లీ.. బెంగళూరులో జట్టు ట్రైనింగ్ క్యాంప్‌లో చేరాడు. ఎప్పటి లాగే మరోసారి ఐపీఎల్ లో తన మార్క్ బ్యాటింగ్ చూపించేందుకు కఠినంగా మైదానంలో శ్రమిస్తున్నాడు. మార్చి 28న ఐపీఎల్ 2026 మొదటి మ్యాచ్ గా ఆర్సీబీ సన్ రైజర్స్ హైదరాబాద్ తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. కోహ్లీ లండన్ ప్రయాణాలపై చర్చలు కొత్తవి కావు. కోహ్లీ తన కుటుంబంతో కలిసి కొంత సమయం గడపడానికి లండన్ కు వెళ్తూ.. అక్కడ సాధారణ జీవితం గడపడానికి ఇష్టపడతాడు. అయితే ఈ నిర్ణయంపై కొంతమంది విమర్శలు కూడా వ్యక్తం చేసేవారు లేకపోలేదు. దేశానికి చెందిన ప్రముఖ ఆటగాడు విదేశాల్లో ఎక్కువ సమయం గడపడం సరైనదేనా అనే పలు ప్రశ్నలు సోషల్ మీడియాలో ఎప్పుడునుండో వినిపిస్తున్నాయి.




# ముంబై ఇండియన్స్ కెప్టెన్సీపై మళ్లీ చర్చ

- 'ముంబై ఇండియన్స్' కెప్టెన్సీ నుండి 'హార్దిక్ పాండ్య' అవుట్..?
- కొత్త కెప్టెన్ గా సూర్యకుమార్ యాదవ్ !
- కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు వైరల్



**ముంబై:** మరో 5 రోజుల్లో ఐపీఎల్ 2026 సీజన్ మొదలు కానుంది. అయితే ఇంతలో ముంబై ఇండియన్స్ జట్టులో కెప్టెన్సీ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. ప్రస్తుత కెప్టెన్ హార్దిక్ పాండ్య తన నాయకత్వ బాధ్యతలను సూర్యకుమార్ యాదవ్ కు అప్పగించాలంటూ ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ చివరిసారిగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో 2020లో టైటిల్ గెలిచింది. అంటే ముంబై ట్రోఫీ గెలిచి ఐదేళ్లు అవుతుంది. 2024లో గుజరాత్ టైటాన్స్ నుంచి ట్రేడ్ ద్వారా హార్దిక్ పాండ్యా తిరిగి ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చి కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. అయితే ఆ సీజన్ లో జట్టు పాయింట్ల పట్టికలో చివరిస్థానలలో నిలవడం పలు విమర్శలకు దారితీసింది. ఇక ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్లే ఆఫ్స్ కు చేరినా, ట్రోఫీ దక్కకపోవడంతో కెప్టెన్సీపై మళ్లీ రచ్చ మొదలైంది. ముఖ్యంగా రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి వరల్డ్‌కప్ విజేత కెప్టెన్లు జట్టులో ఉండగా హార్దిక్ పాండ్య నాయకత్వంపై ఇప్పుడు అందరూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం, జట్టు మేనేజ్మెంట్, అలాగే హార్దిక్, రోహిత్, సూర్యకుమార్ కలిసి భవిష్యత్‌పై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కృష్ణమాచారి శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్ లో సూచించారు. ఈ పరిస్థితిని "వింత పరిస్థితి"గా ఆయన పేర్కొనడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 టీమ్ ఇండియాకు విజయం అందించిన 'సూర్యకుమార్ యాదవ్' కెప్టెన్సీకి సరైన ఎంపిక అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాదు హార్దిక్ పాండ్యానే స్వయంగా కెప్టెన్సీ నుంచి తప్పుకుని, సూర్యకుమార్ కు బాధ్యతలు అప్పగిస్తే సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని శ్రీకాంత్ సూచించడం కొసమెరుపు. "సూర్యకుమార్ లీడ్ చేయాలి, నేను సపోర్ట్ చేస్తాను" అని హార్దిక్ చెబితే జట్టులో ఉన్న అంతర్గత సమస్యలు పూర్తిగా సర్దుకుంటాయని ఆయన అన్నారు.

# సీఎస్కే హిస్టరీలో మైలురాయి

- ఫస్ట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సురేష్ రైనా, మాథ్యూ హేడెన్ ఎంట్రీ
- ఫైవ్-టైమ్ ఐపీఎల్ ఛాంపియన్స్ సీఎస్కే తన మొదటి హాల్ ఆఫ్ ఫేమ్‌ను ప్రకటించింది
- ఫస్ట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సురేష్ రైనా, మాథ్యూ హేడెన్ ఎంట్రీ


**చెన్నై :** చెన్నై సూపర్ కింగ్స్ తన చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఫైవ్-టైమ్ ఐపీఎల్ ఛాంపియన్స్ సీఎస్కే తన మొదటి హాల్ ఆఫ్ ఫేమ్‌ను ప్రకటించి, ఇందులోకి భారత ఆల్‌రౌండర్ సురేష్ రైనా, ఆస్ట్రేలియా బ్యాటింగ్ దిగ్గజం మాథ్యూ హేడెన్‌లను చేర్చింది. ఈ గౌరవం మార్చి 22, 2026న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన 'రోరా'26' ఫ్యాన్ ఈవెంట్‌లో ప్రకటించింది. సీఎస్కే ఫ్రాంచైజీ తన లెగసీని గుర్తించడానికి ఈ హాల్ ఆఫ్ ఫేమ్‌ను ప్రారంభించింది. ఇది టీమ్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన, భావోద్వేగపూరితమైన క్షణం అని సీఎస్కే అధికారికంగా పేర్కొంది. ఈ ఈవెంట్‌లో మాజీ ప్లేయర్లు, ప్రస్తుత టీమ్ సభ్యులు, ఫ్యాన్స్‌తో కలిసి గత విజయాలను సెలబ్రేట్ చేసుకున్నారు. ఐకాన్ సురేష్ రైనా సీఎస్కేతో 2008 నుంచి 2021 వరకు ఆడాడు. టీమ్ ఇన్సెప్షన్ నుంచి అతను స్టార్ ప్లేయర్‌గా నిలిచాడు. నాలుగు ఐపీఎల్ టైటిల్స్ (2010, 2011, 2018, 2021)లో కీలక పాత్ర పోషించాడు. అలాగే 2010, 2014 చాంపియన్స్ లీగ్ టీ20 టైటిల్స్‌లో కూడా భాగస్వామ్యం వహించాడు. 2014 సీఎల్టీ20లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్నాడు (234 రన్స్). సీఎస్కే ఫ్యాన్స్ 'చిన్న తల'గా ప్రియంగా పిలుచుకునే రైనా, టీమ్‌కు 5528 రన్స్ సాధించాడు. ఫ్రాంచైజీ అత్యధిక రన్ స్కోరర్లలో ఒకరు.

### మాథ్యూ హేడెన్ -- ఓరెంజ్ క్యాప్ విన్నర్, ఓపెనింగ్ దిగ్గజం

54 ఏళ్ల ఆస్ట్రేలియన్ బ్యాటర్ మాథ్యూ హేడెన్ 2010 ఐపీఎల్ విన్నింగ్ టీమ్‌లో భాగస్వామ్యం వహించాడు. సీఎస్కే తరపున ఓపెనర్‌గా భారీ ఇన్నింగ్స్ ఆడి, మొదటి సూపర్ కింగ్స్ ఆరెంజ్ క్యాప్ విన్నర్ అయ్యాడు. అతని అగ్రెస్సివ్ బ్యాటింగ్ సీఎస్కే బ్యాటింగ్ లైనప్‌కు బలం చేకూర్చింది. ఈ ఇద్దరు దిగ్గజాల ఇండక్షన్ సీఎస్కే ఫ్యాన్స్‌కు భావోద్వేగపూరితమైన క్షణం. టీమ్ లెగసీని గౌరవించడానికి ఈ హాల్ ఆఫ్ ఫేమ్ ఒక అద్భుతమైన అడుగు అని సీఎస్కే అధికారులు చెబుతున్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక





## నటి రోజా
# రీ ఎంట్రీ

### 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే దయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్  గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.




# నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

### ఎవరైనా మోసం చేయాలని చూసే  ఫిర్యాదు చేయండి

### గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వార్గ్గి ÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు,్గ ÷నాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు.ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఐఆ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ? 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.

# ధురంధర్2 కలెక్షన్ల దూకుడు

### ప్రపంచవ్యాప్తంగా రూ.750 కోట్ల కలెక్షన్లు

### తన నటజీవితాన్ని గుర్తు చేసుకున్న గౌరవ

ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం చారిత్రక వసూళ్లను సాధించి, హిందీ సినీ చరిత్రలో సరికొత్త మైలురాళ్లను నెలకొల్పింది.నాలుగు రోజుల్లోనే 'ధురంధర్ 2' ప్రపంచవ్యాప్తంగా రూ.750 కోట్ల కలెక్షన్లతో దూసుకుపోతోంది.  బుధవారం జరిగిన పెయిడ్ ప్రివ్యూల ద్వారానే రూ.43 కోట్లు సాధించిన ఈ సినిమా, ఆదివారం ఒక్కరోజే దేశీయంగా అత్యధికంగా రూ.115 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. హిందీ చిత్రసీమలో షారుఖ్ ఖాన్ 'పఠాన్' నెలకొల్పిన రూ. 287 కోట్ల ఓపెనింగ్ వీకెండ్ రికార్డును 'ధురంధర్ 2' సునాయాసంగా అధిగమించింది.  ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా రూ.180 కోట్లు వసూళ్లతో ఈ చిత్రం ప్రభంజనం సృష్టిస్తోంది. ఇకపోతే  'ధురంధర్ 2' సంచలనం సృష్టిస్తోన్న వేళ.. ఇందులో కీలకపాత్రలో నటించిన సీనియర్ నటుడు గౌరవ్  తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రంలో మహమ్మద్ ఆలం పాత్రతో మెప్పించిన ఆయన తాజాగా ఓ లేఖను పంచుకున్నారు. 1998లో తాను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తన తల్లిదండ్రులకు రాసిన లేఖను షేర్ చేశారు. ఢిల్లీ నుంచి ముంబయి వచ్చిన రోజుల్లో తన ఆర్థిక ఇబ్బందులను అందులో ప్రస్తావించారు. 'ఇది 1998లో మా అమ్మనాన్నలకు రాసిన లేఖ. నేను ముంబయికి వచ్చి అప్పటికి నెల రోజులు కూడా కాలేదు. అప్పట్లో ఈమెయిల్‌లు లేవు, కేవలం ఉత్తరాలే. ఆ తర్వాత టీవీ, సినిమాలు, యాడ్స్, రేడియో, రీల్స్.. ఇలా ఎన్నో ఒడుదొడుకులతో నా ప్రయాణం సాగింది. అప్పట్లో నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియదు కానీ, నేనెప్పుడూ ఆశను కోల్పోలేదు. నాకు అండగా నిలిచిన మా అమ్మనాన్నలకు ధన్యవాదాలు' అంటూ లేఖను పంచుకున్నారు. అందులో తన తల్లిదండ్రులకు అప్పటి పరిస్థితిని వివరించారు గౌరవ్. 'ప్రస్తుతానికి డబ్బు పరంగా ఏమీ కలిసిరావడం లేదు. కానీ, త్వరలోనే మంచి జరుగుతుందని ఆశిస్తున్నాను. ఢిల్లీతో పోలిస్తే ఇక్కడ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఖర్చు తగ్గించుకోవడానికి నేను స్నేహితుడితో కలిసి ఓ చిన్న గదిలో ఉంటున్నాను. టెలిఫోన్, విద్యుత్, గ్యాస్, నీటి బిల్లులతో పాటు భోజనం ఖర్చులు కూడా ఇద్దరం  కలిసే పంచుకుంటున్నాం. భవిష్యత్తుపై ఆశతో జీవిస్తున్నాను. కానీ నేను నేర్చుకోవాల్సింది ఇంకా చాలా ఉంది' అని రాసి ఉన్న లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనిపై బాలీవుడ్ ప్రముఖులు స్పందిస్తున్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదో ఒకరోజు గుర్తింపు లభిస్తుందంటూ ప్రశంసిస్తున్నారు.






# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు

టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861